THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

Sixteenth Day of the Third Session of the Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 1st September, 1983.

The House met at Half-Past Eight of the Clock

(Mr. Speaker in the Chair) 16 ... 84

## ORAL ANSWERS TO QUESTIONS

### Providing of Irrigation Facilities to Southern Taluks in Anantapur District

141—

*413- (N) Q:— Sri P. Ranganayakulu (Hindupur):— Will the Minister for Works be pleased to state:

(a) whether it is a fact that the Southern taluks of Hindupuram, Madakasira, Kadiri and Penukonda in Anantapur district, are likely to become desert areas for want of irrigation facilities;

(b) the steps taken by the Government to provide irrigation facilities to these four taluks; and

(c) if it is not possible to provide permanent irrigation facilities to those taluks from the rivers in Andhra Pradesh, whether the Government will take steps to obtain water from the rivers in the neighbouring State Karnataka in order to prevent that area from turning into a desert?

నిర్మాణాల శాఖమంత్రి (శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి):-(ఎ)లేదండి. అనంతపురం జిల్లాలోని ఇతర తాలూకాలకంటే ఈ నాలుగు తాలూకాల్లో వర్షపాతం బాగా ఉంటుది. చెరువుల క్రింద అయ్యే నీటిపారుదలలో 50 శాతం ఈ తాలూకాల్లో ఉంది.

---

An Asterisk denotes Conformation by the Member.

(బి) బావులలోని భూగర్భజల మట్టాన్ని అధికం చేయడానికి, గాను భూగర్భం జలాన్ని రిచార్జి చేయడానికి, బావులనుండి నీటిపారుదల అభివృద్ధిని అధికం చేయడానికి గాను ఊట చెరువులను నిర్మించాలని కూడా ప్రతిపాదించడం జరిగింది. నిధుల లభ్యతను బట్టి, దశల వారీ కార్యక్రమంగా జిల్లాలోని గండ్లు పడిన, నిరుపయోగంగా ఉన్న చెరువులను, కుంటులను, చిన్న తరహా నీటి పారుదల ఊట చెరువులుగా పునరుద్ధరించాలని కూడా ప్రతిపాదించడమైంది.

(సి) కృష్ణా జలాల వివాదాల ట్రిబ్యునలు మహా రాష్ట్ర కర్నాటకు ఆంధ్ర ప్రదేశ రాష్ట్రాలకు కృష్ణానది జలాలను పూర్తిగా కేటాయించింది. లోతట్టు నీటి పారుదల అవసరాలని లెక్కలోనికి తీసుకుని తుంగభద్ర, వేదవతి, కగ్నా సబ్ బేసిన్‌లలోని నీటి వినియోగంపై ఆ ట్రిబ్యునలు నిర్బంధాలను కూడా విధించింది, భద్ర, తుంగ నదుల నీటిని పూర్తిగా కేటాయించినందున ఆ నదులనుండి నీటిని తీసుకునే ప్రశ్నే ఉత్పన్నం కాదు, పెన్నారు జలాల విషయంలో, కర్నాటకలో పెన్న ఆరగాణి ప్రాంతంచాలా పరిమితమైనది. కనుక కర్నాటక వారి వినియోగం దృష్ట్యా అక్కడినుండి ఆంధ్రప్రదేశ్ నీటిపారుదలకు ప్రవాహాల మళ్ళింపును ఆశించడం సాధ్యం కాక పోవచ్చు.

8-30 a.m. శ్రీ పి. రంగనాయకులు:— మంత్రిగారు ఎ. కి సమాధానం చెబుతూ అవకాశం లేదన్నారు. పది సంవత్సరాల క్రింద వాటర్ టేబుల్ 70 అడుగులు వుంటే ఇప్పుడు 150 అడుగులకు పెరిగింది. అలా పెరగడం వల్ల క్రమేపి ఆ ప్రాంతం ఎడారిగా మారే అవకాశం వుంది. అనంతపురం జిల్లా సెకండ్ లోయస్ట్ రెయిన్ ఫాల్ ఇన్ ఇండియా అని రికార్డులో వుంది. అక్కడ ఊట చెరువులు త్రవ్వించి నీటిపారుదల సౌకర్యాలు కలుగచేస్తామని మంత్రిగారు చెప్పారు. వాటర్ పొటెన్షియల్ లేనప్పుడు, వర్షపాతం లేనప్పుడు ఏవిధంగా అటువంటి సౌకర్యం కలుగచేస్తారు? నాలుగైదు సంవత్సరాల నుండి అక్కడ చెరువులు నిండే పరిస్థితి లేదు. కృష్ణానది నీటి నుండి ఆ ప్రాంతాలకు నీటి పారుదల సౌకర్యాలు కల్పించే అవకాశం లేదనీ, కర్నాటక రాష్ట్రం నుండి అవకాశం వున్నా అది సాధ్యం కాదని చెబుతున్నారు. మాకు తెలిసినంతవరకూ భద్రావతి నుండి నీటిపారుదల చేసుకోవచ్చు. బచావత్ ఎవార్డ్ ప్రకారం కర్నాటకకు ఇచ్చే ర టి.ఎమ్.సి. భాగం భద్రావతి దగ్గరగా వుంది కనుక అక్కడ నుండి నీరు తీసుకునే ప్రయత్నం చేస్తారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— అనంతపురం జిల్లాలోని ఇతర తాలూకాల కంటే హిందుపురం, మడకసిర, పెనుకొండ, కదిరి తాలూకాలలో వర్షపాతం మెరుగ్గా వున్నట్లు స్పష్టంగా కన్పిస్తున్నది. ఇతర తాలూకాల కంటే మెరుగ్గా వున్నాయని చెప్పాను కాని పుష్కలంగా వుందని చెప్పలేదు. గ్రౌండ్ వాటర్ టేబుల్ పెంచటానికి 749 పర్క్యులేషన్ ట్యాంక్స్‌కు 3.58 కోట్ల రూపాయలతో ఒక మాస్టార్ ప్లాన్ తయారుచేయడం జరిగింది. విగ్గించబడిన కుంటలు, తెగిపోయిన చెరువులు పర్క్యులేషన్ ట్యాంక్స్‌గా మార్చటానికి ఈ ఏర్పాటు చేస్తున్నాము. 749లో హిందుపురం, మడకసిర, పెనుకొండ, కదిరి తాలూకాలలో 302 పర్క్యులేషన్ ట్యాంక్స్ చేయటానికి నిర్ణయించాము, ఈ

సంవత్సరం ఈ తాలూకాలలో 39 చేయాలని నిర్ణయించాము. భద్రా వాటర్ తీసుకురావాలంటే కర్నాటక టెరిటరీలో 200 మైళ్ల దూరం కాలువ త్రవ్వాలి. రెండు చోట్ల 30 మైళ్ల టనెల్స్ త్రవ్వాలి. ఇది ఇంప్రాక్టికబుల్. భద్ర రివర్ కంటే తుంగ 12 మైళ్లు అవతల వుంది. కనుక ఏ రూపంలో చూసినా ఈ రెండు చోట్ల నుంచి నీరు వచ్చే అవకాశం లేదు.

శ్రీ టి.సి. మారెప్ప (కళ్యాణ దుర్గం):— కర్నాటక జలాలు రాయలసీమ ప్రాంతాలకు రావడానికి వీలులేదనేది నిరాధారమైనది. కర్నాటక రాష్ట్రంలో సూపరింటెండింగ్ ఇంజనీరుగా, చీఫ్ ఇంజనీరుగా పనిచేసిన, సాంకేతిక పరిజ్ఞానం కలిగిన వ్యక్తి అప్పర్ భద్రనుండి అనంతపురం జిల్లాకు నీరు తీసుకోడానికి అవకాశం వుంది. లక్కవల్లి డ్యామ్ దగ్గర 10 టి.ఎమ్.సి. సర్‌ప్లస్ వాటర్ వుంది, ఆ వాటర్‌ను అనంతపురం జిల్లా, బళ్లారి జిల్లా, చిత్రదుర్గం జిల్లా, తుంగూరు జిల్లా ఈ నాలుగు జిల్లాలు తీసుకోడానికి అవకాశం వుంది అని చెప్పారు. దానిని పరిశీలించి ఇన్వెస్టిగేట్ చేయించటానికి చర్య తీసుకుంటారా? పోయిన జులై 12 వ తేదీన ముఖ్యమంత్రిగారు అనంతపురం జిల్లా వచ్చినప్పుడు. అక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో కర్నాటక ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి ఎంతవరకూ నీరు తీసుకోటానికి అవకాశం వున్నదో? అంతవరకూ నీరుతీసుకు రావడానికి ప్రయత్నిస్తాము అని హామి ఇచ్చారు. కనీసం వారు ఇచ్చిన హామీని దృష్టిలో పెట్టుకుని కర్నాటక ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:— పెన్న అహోబిలం అనంతపురం జిల్లాలోది. తుంగభద్ర డామ్ నుండి వాటర్ ఓవర్ ఫ్లో అయ్యేటప్పుడు సర్‌ప్లస్ వాటర్ 4 టి.ఎమ్.సి. ఇవ్వవలసినదని నేను సెక్రటరి నటరాజన్‌గారు బెంగుళూరులో కర్నాటక ఇరిగేషన్ మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని కలసి కోరడం జరిగింది. కాని వారింతవరకూ వారి నుండి ఏమీ రాలేదు. మనం ప్రయత్నంచేయడంలో తప్పులేదు. తప్పకుండా చేస్తాము. కాని ఇంతకుముందు నేను మనవిచేసినట్లు తుంగ, భద్ర, తుంగభద్రకు ట్రిబుటరీస్. తుంగభద్ర కృష్ణకు ట్రిబ్యుటరి. కృష్ణావాటర్ ఎల్లోకేషన్ పూర్తి అయింది. కర్నాటకవారిని అడగవలసిన పరిస్థితి వుంది. అడిగినా కూడా భద్ర రివర్ నుండి 200 మైళ్ల కాలువ త్రవ్వాలి, 30 మైళ్ల టన్నెల్ త్రవ్వాలి. తుంగ భద్ర కంటే 12 మైళ్ల అవతల దూరంగా వుంది. అది ఇంప్రాక్టికబుల్ అని ఇంజనీర్లు చెబుతున్నారు. సంప్రదింపులు జరపడంలో పొరబాటు లేదు. తప్పకుండా జరపటానికి ప్రయత్నిస్తాము.

శ్రీ కె. రామచంద్రా రెడ్డి (నల్లమడ):— ఆ జిల్లాలో 600 చెరవులు వున్నాయి, అనంతపురం జిల్లాకు ఆనుకొని తుంటూరు, కోలారు జిల్లాలు వున్నాయి. ఆ బోర్డర్ వరకూ లక్కవల్లి డ్యామ్ నీరు వస్తున్నది. ఆ బోర్డర్ నుండి నీరు తీసుకురావచ్చు. అది పరిశీలిస్తారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— ఇప్పుడు కృష్ణానదికి సంబంధించి రిఎలొకేషన్ ఆఫ్ వాటర్ విషయం చర్చించకుండా వుంటే బాగుంటుంది. ఎంత వరకూ సాధ్యం అయితే అంతవరకూ ప్రయత్నిస్తాము. గ్రౌండ్ వాటర్

పొటెన్షియల్ పెంచవలసిన అవసరం వుంది. చెక్ డ్యామ్స్ కట్టి, భూమిలో వున్న మాయిశ్చర్‌ను అభివృద్ధిచేయడం, పెర్కులేషన్ ట్యాంక్స్ బావులలో నీరు పైకి తీసుకురావడం వంటి సదుపాయాలు కలుగచేయాలి. అవి చేయటానికి ప్రయత్నిస్తాము, ఇటీవల అనంతపురం జిల్లా కలెక్టరు 25 వేల బావులు త్రవ్వటానికి ఒక ప్రతిపాదన పంపారు 5 కోట్లు రూపాయల ప్రతిపాదన వారు పంపారు, అదికూడా ప్రభుత్వ పరిశీలనలో వుంది. అనంతపురం జిల్లా పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసివుంది, ఎలాంటి చర్యలు తీసుకోవాలో అలాంటి చర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. రామచంద్రా రెడ్డి :— రెండు మూడు సంవత్సరాలలో ఆచెరువులు రిపేరు చేయటానికి పూనుకుంటారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:— 3.58 కోట్లతో ఒక మాస్టర్ ప్లాన్ తయారైంది. ఫేజ్డ్ ప్రోగ్రాం ప్రకారం వీలైనంత త్వరగా అమలు చేయటానికి ప్రయత్నిస్తాము.

డా. వి. కేసన్న (గోరంట్ల):— ప్రముఖ ఇంజనీరు శివరామకృష్ణయ్య గారు తుంగభద్రనదిలో 46 టి ఎమ్.సి. వాటర్ వుందని చెప్పారు. దానిని ఉపయోగించటానికి ప్రయత్నిస్తారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఆ ఇన్ఫర్మేషన్ నా వద్దలేదు.

శ్రీ కె. వెంకటేశ్వర రావు (కొల్లాపూర్):— ఊట చెరువుల నిర్మాణానికి ప్రత్యేకంగా డబ్బు కేటాయించి అనావృష్టి ప్రాంతాలలో ఆ కార్యక్రమాన్ని చేపడతారా? ఏజిల్లాకు ఎంత కేటాయించారో ఆ వివరాలు సభాసమక్షమందు వుంచుతారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:— ఈ మాస్టర్‌ప్లాన్ ఒక్క అనంతపురం జిల్లాకు సంబంధించినది. మొత్తం రాష్ట్రానికి సంబంధించినది కాదు కనుక మొత్తం రాష్ట్రం వివరాలు ఇప్పుడు చెప్పలేను.

శ్రీ ఎ. మదన్ మోహన్ (సిద్ది పేట):— సభాసమక్షమందు పెడతారా అని సభ్యులడిగారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— వేరే ప్రత్యేకంగా ప్రశ్న వేస్తే తెప్పిస్తాను.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు (ఉదయగిరి):— ఎడారిగా మారకుండా వర్షాలు బాగా కురియటానికి సోషల్ ఫారెస్టేషన్ గురుంచి ఫారెస్ట్ డిపార్టుమెంట్‌తో సంప్రదిస్తారా? కర్నాటక ప్రభుత్వంతో సంప్రదించి భద్ర నుండి అనంతపురం జిల్లాకు నీరు తెప్పించటానికి ప్రయత్నిస్తామని ముఖ్యమంత్రిగారు అక్కడ ప్రకటించిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:— అది నేనిప్పుడు చెప్పలేను. సోషల్ ఫారెస్టేషన్ గురించి ఫారెస్ట్ డిపార్టుమెంటుతో తప్పక మాట్లాడతాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల) — ఒక పక్షపాతంలోనే గాక ఇరిగేషన్ ఫెసిలిటీస్ విషయంలో కూడా అనంతపురం జిల్లా వెనకబడివున్నా మాట వాస్తవమా? మైనర్, మేజర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు అనంతపురం జిల్లాలో కేవలం 14.5 పర్సెంటు మాత్రమే వున్న మాట యథార్థమా? అక్కడ ఎక్కువ స్కీములు తీసుకోవటానికి వరల్డ్ బ్యాంకు ద్వారా సహాయం పొంది, మైలవరం మిడ్ పెన్నార్ నుండి, మిగిలిన చోట్ల నుండి వాటర్ ప్రొవైడ్ చేయటానికి ప్రభుత్వం పరిశీలిస్తుందా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—అనంతపురం జిల్లా 20 సంవత్సరాలలో 17 సంవత్సరాలు కరువు కాటకాలకు గురి అయిన జిల్లా, అక్కడ ఏమి చర్యలు తీసుకోవాలో, నీటి వనరులు ఎలా ఏర్పాటు చేయాలో అవన్ని చేయటానికి ప్రభుత్వం వెనుకంజ వేయకుండా ముందుకు పోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

Construc ion Of New Bridge Over Vamsadhara River

142—

*416-(W)—Q—Sarvasri S. Prabhakara Rao (Narasanna Peta), M.V. Krishra Rao(Avanigadda):—Will the Minister for Works be pleased to state:

(a) whether there is any proposal to construct a new bridge over the Vamsadhara river as the estimated life span of the existing bridge is over; and

(b) if so, when?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:— (ఎ) అవునండి.

(బి) 1983-84 సంవత్సరపు వార్షిక ప్రణాళికలో ఈ పనిని చేర్చాలని భారత ప్రభుత్వం ప్రతి పాదించింది.

శ్రీ కె. పి. రెడ్డయ్య (వుయ్యూర్రు):--1983-84 వార్షిక ప్రణాళిలో చేర్చాలనే ఆలోచనలో వున్నట్లు మంత్రిగారు చెప్పారు. Is there any Plan or advanced thinking on the part of the Government?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—వున్న బ్రిడ్జి ప్రమాద పరిస్థితిలో వుందని ప్రభుత్వ దృష్టికి వచ్చింది. త్రుప్పు పట్టటం వల్ల తాత్కాలికంగా రిపేరు చేయడం జరిగింది. కొత్త బ్రిడ్జి నిర్మాణం అయ్యే లోపు అది పడిపోకుండా వుండడానికి ప్రయత్నం చేయడం జరిగింది. కొత్త బ్రిడ్జి నిర్మాణం కొరకు రీసర్వే, అండ్ ఇన్వెస్టిగేషన్ కండక్ట్ చేయడానికి 2 లక్షల 78 వేలు కేటాయించబడింది. ఇప్పుడు వర్షాలు పడుతూవున్నందువల్ల అందుకు ఇబ్బంది కలిగింది. వర్షాలు తగ్గిన తరువాత, నీరు తగ్గిన తరువాత ఇన్వెస్టిగేషన్ కొనసాగించి ఫిబ్రవరి వరకూ పూర్తి చేయడం జరుగుతుంది. జులై నెలలో కేంద్ర ప్రభుత్వం ఒప్పుకున్నది. ఈ ప్లాన్‌లో చేర్చి ఈ సంవత్సరం వర్క్ టేకప్ చేయటానికి కేంద్రం ఒప్పుకున్నది. డిటైల్డ్ ఎస్టిమేషన్స్ సిద్ధంకాలేదు. 2.05 కోట్ల వరకూ కావచ్చు.

శ్రీ కె.పి. రెడ్డయ్య:—త్రుప్పు పడి లైఫ్ అయినప్పుడు ప్రొసీచర్ అంతా ఫాలో కావాలనడం మంచిది కాదు. ప్రొసీచర్ ఫాలో కాకుండా వెంటనే చేయిస్తారా.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతనే ఈ సంవత్సరమే ఈ వర్క్ టేకప్ చేయాలని కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించింది. డిటైల్డ్ ఎస్టిమేట్స్, ఇన్వెస్టిగేషన్ పూర్తి కాకుండా టెండర్స్ పిలవటానికి వీలులేదు. ఫిబ్రవరిలోగా అవి పూర్తి చేసి టెండర్స్ పిలువడం జరుగుతుంది. ఈ సంవత్సరమే పని ప్రారంభించడం జరుగుతుంది. ఈలోపు బ్రిడ్జిని కాపాడటానికి ప్రయత్నిస్తున్నాము.

8-50 a. m. శ్రీ వి. నాగేశ్వరరావు (నందిగామ):— శ్రీకాకుళం జిల్లాలో ఈ వంశధార వరదలు వచ్చినప్పుడు చాలా ప్రాంతాలు మునిగిపోతున్నాయి చాలామందికి తీవ్రమైన సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ వంతెన కట్టేప్పుడు అక్కడ ఇరుగేషను ఫెసిలిటీసుకు కూడా రూపకల్పనచేసి శ్రీకాకుళం జిల్లాలోని వెనుకబడిన తాలూకాలకు నీళ్ళు అందించడంతోబాటు వరదలను కంట్రోలు చేయడానికి ప్రభుత్వం దగ్గర ఏమైనా ప్రతిపాదన ఉందా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—అది వేరే ప్రశ్న. వంశధార స్టేజ్ 2 వేరే ఉంది. అది ఇరిగేషనుకు సంబంధించింది. అది మన ముఖ్యమంత్రి గారు, ఒరిసా ముఖ్యమంత్రిగారు ఒక అగ్రిమెంటుకు రావాలి. వేరే ప్రశ్న వేస్తే చెబుతాము.

## Construction of Bridge on Manair River of Sirsilla Tq.

143—

*413—(Z)—Q.—Sri K. Mruthyuunjayam (Karimnagar):—Will the Minister for Works be placed to state:

(a) whether it is a fact that 25% of work was not completed in the construction of bridge on Manair river of Sirsilla taluk in Karim—nagar district;

(b) the reasons for not completing the same;

(c) when it will be completed; and

(d) the reasons for delay?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—(ఎ) కాంట్రాక్టు విలువలో దాదాపు 80% పని జరిగింది,

(బి) (డి) నిర్మాణపు పనిని అప్పగించిన మొట్టమొదటి కాంట్రాక్టరు, దాదాపు 80% పనిని చేసిన తర్వాత విడిచిపెట్టి వెళ్ళిపోయాడు. పైకం చెల్లింపుకై ఒక పిటిషన్‌ను ధాఖలు చేశాడు. ఆ తర్వాత మధ్యవర్తి సమక్షంలో కూడా పిటిషన్‌ను ధాఖలు చేసినాడు. నోటీసు ఇచ్చినప్పటికి కంట్రాక్టరు పని

తిరిగి ప్రారంభించనందువల్ల నియమావళి ప్రకారం కంట్రాక్టు రద్దుచేశారు. రద్దుపై అతను కరీంనగరు సబ్–కోర్టు నుండి ఇచ్చిన స్టే ఉత్తర్వులు సంపాదించాడు. సబ్–కోర్టు ఇచ్చిన స్టే ఉత్తర్వులను తొలగింపజేశారు. పని తిరిగి ప్రారంభించడానికి చీఫ్ ఇంజనీరు (రోడ్లు, పరిపాలన) చర్య తీసుకొంటున్నారు. శీఘ్రంగా వంతెన పని పూర్తి చేసే నిమిత్తం శాఖ, టెండరును పరిష్కరించేందుకు చర్య తీసికొన్నది.

(సి) వంతెన నిర్మాణపు పని 12 నెలలలోపల అంటే 31–12–1984 నాటికి పూర్తి చేస్తారు.

శ్రీ కె. మృత్యుంజయం:—అధ్యక్షా, ఇది వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనచేత శంకుస్థాపన చేసిన కార్యక్రమం. ఇది అగ్రిమెంటు లేకుండా డిపాజిట్ లేకుండా అధికారులు కంట్రాక్టరుకు ఇవ్వడంవల్ల, అతనికి ప్రభుత్వం అడ్వాన్సు ఇవ్వకపోవడంవల్ల ఈ ఇబ్బంది జరిగింది. ప్రభుత్వం ఆ కాంట్రాక్టరు నుంచి పని చేయించలేని పరిస్థితులలో ఆయన ఈ పని వదలిపెట్టిపోయిన మాట వాస్తవమా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:— ఈ పనికి 8–5–1975న 40 లక్షల 39 వేలకు రాష్ట్ర ప్రభుత్వం అడ్మినిస్ట్రేటివ్ శాంక్షను ఇచ్చింది. ఈ పనిని 1977 లో శెనర్జి అనే కాంట్రాక్టరుకు 38 లక్షల 5 వేల 25 రు. లకు అప్పగించారు, ఆయన 11 లక్షల 28 వేల 376 రు.ల పని చేసి ఆ పనిని వదిలేసారు. ఆ కాంట్రాక్టు 1979 లో టెరిమినేట్ చేయడం జరిగింది. ఆనాడు ఉన్నటువంటి ప్రభుత్వం మళ్లీ ఆయనకు అదే టరమ్స్ అండ్ కండిషన్సుతో 8–5–1980న అప్పగించారు. ఆయన 1981 డిశంబరు వరకు పని ప్రారంభించ లేదు. అప్పుడు మళ్లీ ఆ కాంట్రాక్టు టెరిమినేట్ చేయడం జరిగింది. ఆయన కరీంనగర్ కోర్టుకు పోయి స్టే తెచ్చుకున్నాడు. ఆ స్టే ఉత్తర్వులు వెకేట్ అయినాయి. ఇప్పుడు ఎప్రోచెస్ లాండు ఎక్విజిషన్‌కు సంబంధించి ఒక రిట్ పిటిషన్ కోర్టులో పెండింగ్ ఉంది — ఒక సంవత్సరం నుంచి. దానిని కూడా పర్‌స్యూ చేయడం జరుగుతున్నది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మళ్లీ టెండర్లు పిలిచి 28–4–1983న సెకండు కాంట్రాక్టరు పి.వి. రాజ్యం అండ్ కో. కు అప్పగించడం జరిగింది. 44 లక్షల 55 వేల రు.ల ఎస్టిమేట్‌తో, ఏప్రిల్ నుంచి జూలై కి 6.18 లక్షల ఖర్చు పెట్టడం జరిగింది. పని తొందరగా జరుగుతున్నది. ఏ పరిస్థితులలో కూడా డిశంబరు 1984 లోపల ఈ పని పూర్తి చేయించే ఏర్పాటు చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. మృత్యుంజయం:—ప్రభుత్వంవారు ఆయనతో చేసుకున్న అగ్రిమెంటు సక్రమంగా లేనందువల్ల ఎగగొట్టిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇంత డబ్బు ఇస్తేనే చేస్తాము లేకపోతే చేయను అని వెళ్లిపోయాడు,

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—ఏవో కొన్ని పొరపాట్లు ఉండవచ్చు ఇది ఎందుకు జరిగినదా అనిపిస్తున్నది. ఒకసారి టెరిమినేట్ చేసిన కాంట్రాక్టరుకు మళ్లీ అదే టరమ్సు అండ్ కండిషన్స్‌తో వర్కు ఎన్‌ట్రెస్టు చేసారు. మరల

ఆయన పనిచేయక పోతే మళ్లీ టెర్మినేట్ చేశారు. ఇవన్నీ ఎందుకు ఉత్పన్నం. అయ్యాయో పరిశీలించడం కూడా జరుగుతుంది. ఇప్పుడు ఈ పని మంచి వ్యక్తికి ఎన్‌ట్రస్టు చేయడం జరిగింది. ఈ పని తొందరగా పూర్తి చేయించే ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె. మృత్యుంజయుం:—అసలు ఈ విధంగా జరగడానికి బాధ్యులు ఎవరు? దీనికి అప్పటి ప్రభుత్వంలోని మంత్రిగారా? లేక ఇంజనీర్లా? ప్రభుత్వానికి నష్టం రావడానికి బాధ్యులు ఎవరు? ఇప్పుడు ఎవరిమీద చర్య తీసుకుంటారు?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—కాంట్రాక్టరుకి పొరపాటు ఉందని తెలుస్తున్నది. ఇది పోయిన ప్రభుత్వంలో జరిగిన వ్యవహారం. ఈ బెనర్జీ అనే కాంట్రాక్టరు యొక్క ఇ.ఎమ్.డి. 75వేల రు.ల ప్రభుత్వం దగ్గర ఉంటే అది ఆపడం జరగింది. 75 వేల రు.ల సెక్యూరిటి డిపాజిట్ ఉంటే అది ఆపడం జరిగింది. అది ఫోర్‌ఫిట్ చేసినట్లు నాకు ఇన్‌ఫర్మేషన్ ఉంది. అది సబ్జక్టు టు వెరిఫికేషను, అది ప్రభుత్వంలో కలుపుకున్నట్లు ఇందులో వ్రాసి ఉంది. అది ప్రభుత్వపరంగా ఉంది. అది ఫోర్‌ఫిట్ చేసి ఉంటే ఇంకా సంతోషము అని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. రాజిరెడ్డి (హుజూరాబాద్):—అధికారులు కాంట్రాక్టరు కుమ్మక్కయి ఇటువంటి పనులు తీసుకొని మధ్యలో ఆపివేయడం జరిగింది. ఆ నష్టాన్ని ఇప్పుడు ఎవరు భరిస్తారు? ఆ కాంట్రాక్టరుకు చట్టరీత్యా శిక్ష యిచ్చారా? దీనికి సంబంధించిన అధికారులపై ఏమి చర్య తీసుకున్నారు? ఇకముందు అయినా గట్టి చర్యలు తీసుకుంటారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—ఇది గత ప్రభుత్వంలో జరిగింది. ఇప్పుడు కాంట్రాక్టరుది ఒక లక్ష 50 వేల రు.లు ప్రభుత్వపరంగా ఉంది. దానిని ఫోర్‌ఫిట్ చేశాము ఇక్కడ ఇన్ఫర్మేషను ఉంది ఆ కాంట్రాక్టరు నుంచి ఇంకా రాబట్టవలసింది ఏమైనా ఉంటే తప్పకుండా ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: (మలక్‌పేట):—ఈ కాంట్రాక్టరుతో రెండుసార్లు అగ్రిమెంటు అయ్యాయి. అయినా పని చేయలేదు. ఇది 8 సంవత్సరాల నుంచి నడుస్తున్నటువంటి చరిత్ర. అడ్వాన్సు ఇస్తేనే పని చేస్తాను అని అర్జి పెట్టుకున్న తరువాత గవర్నమెంటు 5 లక్షలు అడ్వాన్సు ఇచ్చిన విషయం వాస్తవమేనా? ఒక వేళ ఇస్తే ఈ రకమైన పద్ధతి అన్నిచోట్లా ఉందా లేకపోతే ఈ కేసులోనే ఇచ్చారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—ఈ గవర్నమెంటు ఇవ్వలేదు. ఈ గవర్నమెంటు వచ్చిన తరువాత వేరే టెండరు పిలిచి ఏర్పాటు చేయడం జరిగింది. అడ్వాన్సు ఆ గవర్నమెంటు ఇచ్చిందా లేదా అంటే ఆ ఇనఫర్మేషన్ లేదు.

శ్రీ ఇంద్రసేనా రెడ్డి:—ఈ ప్రభుత్వం దగ్గర ఇన్ఫర్మేషన్ లేదంటే ఎలాగ? అడ్వాన్సు క్రింద 5 లక్షలు ఇచ్చారా లేదా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—ఆ ఇన్ఫర్మేషన్ ఇక్కడ లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అడ్వాన్సులు ఇవ్వడం లేదు

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:—ఇన్ఫర్మేషను లేదని అంటున్నారు. అప్పుడున్నటు వంటి ఇంజనీర్లు ఆ కాంట్రాక్టరుతో కుమ్మక్కయి ఈ రకంగా అడ్వాన్సు ఇచ్చారు. ఆ రకంగా అగ్రిమెంటు అయిన తరువాత ఆ కాంట్రాక్టరు వదలి పెట్టి పోయాడు. దానికి బాధ్యులైన ఇంజనీర్లమీద ఏమైనా యాక్షను తీసుకున్నారా? లేకపోతే ఇప్పుడు తీసుకుంటారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—ఎవరు తప్పు చేసినా వారిమీద చర్య తీసుకుంటాము. 9-00 a. m.

శ్రీ బి. సమ్మయ్య (పరకాల):-అధ్యక్షా, ఇది 1977 లో మొదలుపెట్టినపుడు 35 లక్షలు పైబడి దీనికి ఎస్టిమేట్ ఉంది. మరి అది జాప్యము జరిగింది కాబట్టి ఈ ఎస్టిమేట్ లో ఏమైనా మార్పు జరిగిందా? ఎందుకంటే ఎవరైతే ఈ కాంట్రాక్టరు ఉన్నాడో రెండు సార్లు ఎగ్రిమెంటుకి వచ్చి మళ్లీ పని కావాలని కూడా ఆయన జాప్యము చేశాడు కదా ఆయన నేరస్తుడు అని ఏమైనా తేలితే ఆయనని బ్లాకు లిస్టులో చేర్చడానికి ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకుంటుందా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి: తప్పకుండా తీసుకుంటుంది.

### Construction Of Bus Depot And Bus Station At Gadwal

144—

*410-(V) Q—Sri D.K. Samarasimha Reddy (Gadwal):—Will the Minister for transport be pleased to state :

(a) whether it is a fact that Bus Depot and Bus Station were sanctioned for Gadwal and foundation stone was also laid;

(b) if so, the original cost of the said bus station and depot and when it was sanctioned ;

(c) whether it is also a fact that only bus station in a truncated manner and in a sub-standard way was constructed and Bus Depot construction was not taken up ;

(d) whether it is also a fact that the General Manager of A.P.S.R.T.C. has been acting in utter voilation of the original plans with regard to this Bus Station and Depot ; and

(e) if so, the action proposed to be taken against the erring officials in this regard ?

రవాణ శాఖ మంత్రి (శ్రీ ఎస్. సత్యనారాయణ) :— (ఎ) అవునండి.

(బి) గద్వాల్ లో బస్ స్టేషను నిర్మాణానికి రు 3.30 లక్షలు, బస్ డిపో నిర్మాణానికి రు 6.90 లక్షలు కలిపి మొత్తం రు. 10.20 లక్షల మొత్తానికి ఈ సంస్థ 1980 ఫిబ్రవరి 18వ తేదీన పరిపాలనా మంజూరు ఇచ్చింది.

(సి) సాంకేతిక మంజూరు ఇచ్చి, టెండర్లను పిలిచినపుడు అనుకొన్న బస్ స్టేషను సైజు తగ్గించలేదు. భూమి సేకరణలో ఆలస్యం మూలంగా బస్ డిపో నిర్మాణం పనిని ఇప్పటి వరకు చేపట్ట వీలు కాలేదు. ఇటీవలే భూమిని సేకరించడమైంది. 2–7–1983 న పనికి టెండర్లను కోరడం జరిగింది.

(డి) లేదండి.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎ.జి.కృష్ణ (ఇబ్రహీంపట్నం) :— రంగారెడ్డి జిల్లాలో ఇబ్రహీం పట్టణం నా కాన్‌స్టిట్యుయన్సీలో బస్సు డిపో గురించి ఫౌండేషన్ స్టోను వేసినది వాస్తవమేనా ?

మిస్టర్ స్పీకర్ :— మీరు ప్రత్యేకమైన క్వశ్చన్ వేయండి.

Ban To Ply Lorries During Night Times

145—

*1087 Q–Sri Koneru Nageswara Rao (Kothagudem) :—Will the Minister for transport be pleased to state :

(a) whether there is any proposal before the Government to ban plying of Lorries during night time ;

(b) if so, when it will come into force ;

(c) whether it is also a fact that the power of check on Lorries will be restored to the Police Sub-Inspectors ; and

(d) if so, the reasons for the same ?

రవాణాశాఖమంత్రి (శ్రీ ఎస్. సత్యనారాయణ) :—

(ఎ) రాత్రి సమయాలలో లారీలు తిరగకుండా నిషేధించే ప్రతిపాదన ఏది లేదు.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(సి) ప్రస్తుతం అట్టి ప్రతిపాదన ఏది లేదు.

(డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ ఎ. మదన్ మోహన్ :—మొన్న మాట్లాడుతూ ట్రాన్స్‌పోర్టు డిమాండుమీద మంత్రివర్యులు, అటువంటి సలహాలు ఎప్పుడైతే గౌరవసభ్యులు ఇచ్చినారో దాని విషయం తప్పకుండా ఆలోచిస్తాను అని అన్నారు. దాని తరువాత ఈ ప్రశ్నకు సభలో జవాబు చెబుతున్నారు. దయచేసి ఒకసారి తిరిగి జ్ఞాపకం చేసుకోమని చెబుతున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఇంతకు ముందు కూడా ఈ విషయంపైన పాత ప్రభుత్వంలో ఉండగా సభలో చర్చ జరిగింది. పక్సిడెంటు బాగా ఎక్కువ

అవుతున్నాయి అనే ఉద్దేశంతో రాత్రి 12—30 తరువాత ఉదయం నాలుగు గంటల లోపల లారీ ట్రాఫిక్‌ని ఎక్కడ ఉన్నదానిని అక్కడ ఆపి ఇప్పుడు చెక్పు డిపోలు అవి కడుతున్నారు. అక్కడ ఉంచినందువలన ప్రమాదాలు తగ్గుతాయని, ప్రజలకు కూడా నష్టము రాకుండా ఉంటుంది. తరువాత డ్రయివర్ని కూడా ఇద్దరిద్దరిని పెట్టే పద్ధతి ఏర్పాటు చేస్తామని ఆ రోజు పాత ప్రభుత్వము సభలో సభ్యులకు హామీ ఇచ్చింది. సరే వీరు కొత్తగా మంత్రిగా వచ్చారు. ఈ హామీలు గుర్తించి ఆలాంటి చర్య తీసుకునే విషయం త్వరగా నిర్ణయానికి రావడం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా? ఏక్సిడెంట్లు రాష్ట్రంలో నానాటికి అధికం అవుతున్న సంగతి మంత్రిగారి దృష్టికి వచ్చిందా?

శ్రీ ఎస్. సత్యనారాయణ :— అధ్యక్షా, గౌరవసభ్యులు అన్నట్లుగా ఇదివరకు అసలు ఇద్దరు డ్రైవర్లు ఉండవలెను అని ఆ తరువాత కేబిన్‌లో డ్రయివరు వెనకాల పడుకునేందుకు కూడా స్థలము ఉండవలె. ఆ విధంగా దీనిని మార్పు చేస్తూ కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకొని గడువు 30—6—1983 వరకు పెట్టినది. ఆ విధంగా అందరికి విజ్ఞాపనలు పంపింది అంటే అప్పుడు ఆ విధంగా చర్య తీసుకుంటున్నాము. ఇక పోతే ఏక్సిడెంటుల విషయంలో కూడా స్పెషల్ స్క్వాడులను పెట్టి వాళ్ళని అదుపులో పెట్టాలి అనే అభిప్రాయంలో ప్రభుత్వం ఉన్నది. ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— 12—30 నుండి 4—00 గంటల వరకు ఆపే విషయం ఇంతకు ముందు హామీ ఇచ్చారు. దానిని గురించి ఏమైనా ఆలోచించారా? లేకపోతే ఇప్పుడైనా ఆలోచించి వెంటనే నిర్ణయం తీసుకుంటారా? అంటే అది మంత్రిగారు కన్‌వీనియంటుగానో ఇన్‌కన్‌వీనియంటుగానో వదలి వేశారు.

శ్రీ ఎస్. సత్యనారాయణ:— లేదండి. ఆ విధంగా ఆపకూడదు అనే ఇద్దరు డ్రైవర్లు ఉండవలెను. ఇప్పటికే అసలు రద్దీ ఎక్కువ అయింది రాత్రుళ్ళు ఆపితే మళ్లీ పగలు ఆపితే ఎక్కువ రద్దీ అవుతుందని అభిప్రాయంతోనే ఆ విధంగా ఏర్పాటు చేశాము.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి (కల్వకుర్తి):—సి.కి మంత్రిగారు ఇచ్చినసమాధానం నేను వినలేకపోయాను తిరిగి చెబుతారా?

శ్రీ ఎస్. సత్యనారాయణ:—సి. ప్రస్తుతం అట్టి ప్రతిపాదన ఏమీ లేదు.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:—అధ్యక్షా, ఇంతకు ముందు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్సుకి ఆ అధికారాలు తీసివేయడం జరిగింది, ఉంటే అధికారాలను దుర్వినియోగం చేస్తున్నారు అనిచెప్పి. మళ్లీ ప్రస్తుతం అనేప్పటికి అనుమానం వస్తుంది. అలాంటి అధికారాలు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్లకు ఎప్పుడూ ఇవ్వకుండా తగు విధానం నిర్ణయం ఖచ్చితంగా ప్రకటిస్తారా?

శ్రీ ఎస్. సత్యనారాయణ:—ప్రభుత్వం ఇపుడైతే ఇవ్వవద్దు అని ఆలోచనతోనే ఉన్నాము.

శ్రీ ఎన్. విజయరామరాజు (నాగూరు):— రాత్రిపూట నిషేధం చేయమని చెప్పారు, బాగానే ఉంది. కాని రాత్రిపూట లారీ డ్రయివర్లు చిత్తుగా త్రాగి లారీలు నడుపుతారు. అందుచేత అటువంటి వారి లారీ లైసెన్సు కేన్సిల్ చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా? రెండవది, ఈ సాలూరు దగ్గర ఘాట్ విషయంలో రాత్రిపూట ఈ బస్సులు, లారీలు, కారులు కూడా వారు ఎలా చేయడంలేదు అది ఏమైనా మంత్రిగారికి తెలుసా?

శ్రీ ఎస్. సత్యనారాయణ:— తెలియదు.

శ్రీ ఎన్. విజయరామరాజు:— డ్రైవర్లు సారా త్రాగి డ్రైవ్ చేస్తున్నారు. దానికి?

శ్రీ ఎస్. సత్యనారాయణ:— అది చూస్తున్నాము.

శ్రీ ఎన్. విజయరామరాజు :— అటువంటి చెకింగులు ఏమీ జరగడం లేదు.

శ్రీ కె. పి. రెడ్డయ్య:— ప్రస్తుత పరిస్థితి ఏమిటంటే సబ్ఇన్స్పెక్టర్లు ఆ హక్కుని అమలు చేస్తున్నారు. మంత్రిగారు చెప్పిన సమాధానం మీద నాకు నమ్మకం లేదు. ఇప్పుడు అది కాన్‌స్టేబుల్సుకి ఇవ్వాలి అని ప్రభుత్వ ఆలోచనలో ఉంది. బెజవాడ విషయం చూస్తున్నాను. ఇప్పటికి 9 గంటల తరువాత లారీలు అన్నీ ఆపుతున్నారు. కానిస్టేబులుతో ఏదో శిక్ష విధించడానికి పవర్సు ఇచ్చినారు. 150 రూపాయలు అక్కడ పెట్టి లారీ తీసుకు పోవాలి. మంత్రిగారు, పోలీసు డిపార్టుమెంటుకి లారీలు చెక్ చేసే అధికారం ఇప్పుడుగాని ఇక ముందుగాని సంక్రమించబోము అని హామీ ఇస్తే చాలా మంచిది.

మిష్టర్ స్పీకర్ :— అదే జైపాలరెడ్డిగారు అడిగారు.

శ్రీ కె. పి. రెడ్డయ్య:— ఇప్పుడు విజయవాడలో జరుగనున్నది. ఎంక్వయిర్ చేయించమనండి.

శ్రీ ఎస్. సత్యనారాయణ:— అధ్యక్షా, లారీలవాళ్ళ ఎసోసియేషన్ నుంచి అసలు పోలీసు వాళ్ళకి అధికారాలు లేకుండా మేము సంఘముగా ఉంటాము అని ఫిర్యాదులు వచ్చినాయి. ఆ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. తీసివేసింది మళ్ళీ వాళ్ళకు వర్తింపచేసే ఆలోచన లేదు.

శ్రీ ఎం. ఎం. జె థామస్‌చౌదరి(డిచ్పెల్లి):— అధ్యక్షా, ఏ రోడ్డులో వచ్చినా కూడా అక్కడ ఒక లారీ నిలబెట్టి, మేడిచర్ల దగ్గర లారీలు ఆగి పాస్ కావడానికే వీలు లేకుండా ఉంది. అట్లా లారీలను రోడ్లమీద ఆపకుండా ఒక ఎకరమో రెండు ఎకరాలో తీసుకుని అక్కడ ఆపే దానికి ఏర్పాట్లు చేసే దానికి మంత్రిగారు ఏమైనా ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఎస్. సత్యనారాయణ :— చేస్తాము. అది పోగా ఇప్పుడు చెక్‌పోస్టు దగ్గర సిబ్బంది తక్కువ ఉన్నందువల్ల ఈ ఇబ్బంది జరుగుతున్నది. సిబ్బంది కూడా ఎక్కువ చేస్తున్నాము.

శ్రీ ఎం. ఎం. జె. థామస్ చౌదరి:— రోడ్డుల మీద లారీలు ఆపకుండా చూడమనండి. దానివల్ల ఏక్సిడెంట్లు అవుతున్నాయి.

శ్రీ ఎస్. సత్యనారాయణ:— తప్పకుండా చూస్తాము.

Muralidhar Rao Committee Report On Backward Classes

146—

*1522 Q—Sri M. Venkaiah Naidu :—Will the Minister for Social Welfare be pleasd to state :

(a) whether the Government have accepted the report of Muralidhar Rao Committee on backward classes ; and

(b) if so, whether a copy of the report will be placed on the Table of the House ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:—

(ఎ) (బి) నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు:— ఆ నివేదిక ప్రభుత్వాకి ఎప్పుడు అందింది? మీ పరిశీలన ఎప్పటికి పూర్తి అవుతుంది? ఈ సభ అయిపోయే లోపల సభా సమక్షంలో పెట్టిస్తారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :—అధ్యక్షా, 30-9-1982న నివేదిక అందింది. ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. సాధ్యమయినంత తొందరలో ప్రవేశ పెడతాము. 9-10 a. m.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—1982లో యీ రిపోర్టు సబ్‌మిట్ చేశారు. మీ పరిశీలన యెప్పుడో మాకు తెలియదు. కనీసం పరిశీలన అయ్యేవరకు రిపోర్టు హౌవున్‌కుతెలపకూడదనే విధానం మంచిది కాదు. కొన్ని కాపీలు లైబ్రరీలో పెట్టించడానికి ప్రయత్నం చేస్తారా? లేకపోతే యీ సభకు ఆ రిపోర్టు యొక్క ప్రధానమైనటువంటి సిఫార్సు యేమిటో తెలవిస్తారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :—అధ్యక్షా, సిఫార్సులను సాధ్యమయినంత తొందరలో హౌవున్‌లో పెడతాము.

శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్) :—ఈ వెనుకబడిన తరగతులు దానిపైన మురళీధరరావుగారి కమిటీ రిపోర్టు యిచ్చినారు. 1982, సెప్టెంబరులో యిచ్చిన రిపోర్టు 1882లో సెప్టెంబరు 1వ తేదీ నుంచి సంవత్సరం గడిచిపోయింది. ఆ రిపోర్టు వెనుకబడి పోతోందా? లేకపోతే వెనుకబడిన తరగతుల వారు వెనకబడిపోయేవరకు ఆగుతారా? లేకపోతే యెప్పుడు యిస్తారు? పాత ప్రభుత్వం పరిశీలించి పోయింది. క్రొత్త ప్రభుత్వం వచ్చింది. ఎప్పుడు యిస్తారో ఒక స్పష్టమైన తేదీ చెప్పండి.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :—సిఫార్సులన్నిటిపైన పరిశీలించవలసిన అవసరం ఉంది. ఫలానా తేదీన అని చెప్పలేను. కాని సాధ్యమైనంత తొందరలో తప్పకుండా పెడతాను.

Expenditure incurred on the Journal 'Andhra Pradesh'

147—

* 1424—Q. Dr. Y. S. Rajasekhara Reddy (Pulivendla) :—Will the Minister for Information be pleased to state ;

(a) what is the purpose of publishing the monthly journal Andhra Pradesh by the Government and how many paid subscriptions are there at present ;

(b) monthly expenditure incurred on each language journal of Andhra Pradesh ; and

(c) whether there is any proposal to stop its publication ?

సమాచార శాఖా మంత్రి (శ్రీ సి.హెచ్. వెంకటరామజోగయ్య) :— (ఎ) ప్రభుత్వం విధానాలను, కార్యక్రమాలను ప్రచారం చేయడంతోపాటు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యకలాపాలను గురించి తెలియజేయడమే 'ఆంధ్రప్రదేశ్' మాసపత్రికను ప్రచురించడంలోని ఉద్దేశం. తెలుగు, ఆంగ్లం, హింది, ఉర్దూ నాలుగు భాషల్లో కలిపి ఈ పత్రికకు ప్రస్తుతం 20,373 చెల్లించిన చందాదార్లు ఉన్నారు.

(బి) ప్రస్తుతం ముద్రణకు అయ్యే ఖర్చు ఇలా ఉంది :

| | | |
|---|---|---|
| 1. | తెలుగు | రూ. 56,350 |
| 2. | ఆంగ్లం | రూ. 6,300 |
| 3. | హిందీ | రూ. 6,510 |
| 4. | ఉర్దూ | రూ. 5,115 |

( సుమారు వ్యయం )

(సి) లేదండి.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :—మొత్తం మీద యీ పత్రికను రన్ చేసే విషయంలో ప్రభుత్వానికి నష్టం వస్తోందా? నష్టం వస్తూ ఉంటే ఆ నష్టం యెంత?

శ్రీ సి.హెచ్. వెంకటరామజోగయ్య :—ఇది నెలకు యీ 4 భాషలలో యీ ఆంధ్రప్రదేశ్ ఖర్చుల నిమిత్తం రూ. 74,275 ఖర్చు అవుతోందని మనవిచేస్తున్నాను. ఎక్స్‌పెన్‌డిచర్ ఆన్ ది పార్ట్ ఆఫ్ ది గవర్నమెంటు యిది నష్టమా, లాభమా అనేది యీ పేపరుకు వర్తించదు. కారణం యేమిటంటే యిది కమర్షియల్ లైన్‌లో మేము నడపడం లేదు. ఈ రూ. 74,275, లో ప్రతి నెల మనకు ఖర్చవుతున్నది.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :—ఆ పత్రికకు చందాదార్లు ఉన్నారు. ఆ చందాదార్లు పుల్ చందాదార్లా? డబ్బు కట్టడం లేదా? ఒక వేళ డబ్బు కడుతూ ఉంటే చందాదార్ల వల్ల యెంత వస్తోంది? ఈ పత్రికకు నెలకు అయ్యే ఖర్చులో ఆ చందాదార్ల వచ్చే ఆదాయం తీసివేస్తే నష్టం తేలుతుంది కదా? దీనిని తెలపడం కష్టం, బాధ యెందుకు?

శ్రీ సి.హెచ్. వెంకటరామజోగయ్య :—రూ. 74,275 లు ప్రతి నెల యిన్‌కం అయితే రూ. 10,214 లు చందాదార్ల వల్ల వస్తోంది. రూ. 64,061 లు వారు అనుకున్నటువంటి నష్టం అవుతుంది.

## Non-Release of Essential Commodities Regularly To Fair Price Shops

148—

*567 Q.–Smt. Grandhi Madhavi (Visakhapatnam):— Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Government are not regularly releasing the Essential Commodities to Fair Price Shops at the same days every month;

(b) whether it is also a fact that in view of the above reason the Fair Price Shop Dealers are causing inconvenience in getting ration etc. to the card holders;

(c) if so, whether the Government will take any steps to set right the same; and

(d) if not, the reasons therefor?

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్.టి. రామారావు):—(ఎ) లేదండీ. చౌకధర దుకాణాలకు ఏ నెలకా నెల ప్రారంభానికి ముందే అవసర సరుకుల కేటాయింపు తప్పనిసరిగా జరుగుతున్నది.

(బి) లేదండీ.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

(డి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీమతి గ్రంధి మాధవి:—ఇప్పుడు ముఖ్యమంత్రిగారు యీ నిత్యావసర వస్తువులు కేటాయింపు తేదీలలో తేడా లేదని చెప్పినారు. కాని వాస్తవానికి అవి ఒకే తేదీలో విడుదల చేయడం జరగడం లేదు. అయితే దీనివల్ల 10 వ తేదీ తర్వాత కాని 15వ తేదీ తర్వాత కాని వారి సరుకులు విడిపించడం జరుగుతోంది. ఏదయితే సామాన్య జనానికి, పేదవారికి నిత్యావసర వస్తువులు అందించాలనే ఉద్దేశ్యంతో యేర్పడినారో అవి సక్రమంగా జరగడం లేదు. ముఖ్యంగా వారు విడిపించడం 15వ తేది తర్వాత లేటు కావడం వల్ల వారు విడిపించేప్పటికి వీరి దగ్గర డబ్బు లేకపోవడం వీరి దగ్గర డబ్బు ఉన్నప్పుడు వారు విడిపించక పోవడం జరుగుతోంది. దానివల్ల వీరికి ప్రతి నెల నిత్యావసర వస్తువులు అందడం లేదు. ముఖ్యంగా ముఖ్యమంత్రిగారిని కోరేదేమిటంటే మొదటి వారంలోనే యీ నిత్యావసర వస్తువుల కోటాలు విడిపించే విధంగా అన్నీ ఒకేసారి విడిపించే విధంగా అమలు చేయాలి. లేకపోతే 7వ తేదీ లోగా వారు ఒక బియ్యమే విడిపించడం తరువాత వీరికి డబ్బు అయిపోయినప్పుడు మానె యెప్పుడో 15వ తేదీన విడిపించడం జరుగుతోంది. దీనిని సక్రమంగా ఒక వారంలోనే యివన్నీ విడిపించే విధంగా తగిన యినస్ట్రక్షన్స్ ముఖ్యమంత్రిగారు యివ్వాలి.

శ్రీ ఎన్. టి. రామారావు:—ఇదివరకు అయితే ఆ ఉత్తర్వులు వచ్చేవరకు ఆ వస్తువులు రిలీజ్ చేయడం ఆగిపోయేది. ఇప్పుడు ఆ విధంగా జరగడం లేదు. ఒకవేళ ఉత్తర్వు ఆలస్యంగా వెళ్ళినప్పటికి కూడా క్రితం నెలలో వీరు ఉపయోగించుకున్నటువంటి సరఫరా చేసినటువంటి కోటా ప్రకారంగా ప్రతి నెల 25వ తేదికి ఆ నిత్యావసరం వస్తువులు విడుదల చేయడం జరుగుతోంది. కొన్నిటిలో ముఖ్యంగా కిరసనాయిలు ఉంది. ఒకవేళ ఎలాట్‌మెంటు రానప్పటికి కూడా 50 పర్సెంటు కలక్టరు వెంటనే విడుదల చేయడానికి అధికారం ఉంది. కాబట్టి యీ విషయంలో యే మాత్రం ఆలస్యం కావడం లేదు. ఎప్పటికప్పుడు సరఫరా వస్తువులు ప్రజలకు సకాలంలో అందించడానికి ప్రభుత్వం పని చేస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజబాలీ (సుజాతానగర్):—ఇప్పుడు సక్రమంగా విడుదల అవుతున్నాయనేది ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. ప్రాక్టికల్‌గా చాలా యిబ్బందులు ఉన్నాయనే విషయం తెలుసుకోవాలి. రెండు ప్రశ్నలు అడుగుతున్నాను. డీలర్స్ రెగ్యులర్‌గా ఎలాట్‌మెంటు ప్రకారం లిఫ్ట్ చేయడం దీనిలో రిజర్వేషనులు ఉన్నాయన్న విషయం అందరికి తెలిసినదే. 1300 గ్రామాలలో 500 కన్నా యెక్కువ ఎత్తడం లేదు. ఎందుచేతనంటే యీ రిజర్వేషను పాయింట్ ఆఫ్ వ్యూతో కోయలు, ట్రైబ్స్ లేకపోతే హరిజనులు యిటువంటి వారు, వారి దగ్గర ఒక గ్రామానికి లిఫ్ట్ చేయాలంటే రూ. 20,000 లు కావాలి. వారి దగ్గర రూ. 20,000లు ఫైనాన్స్ లేదు. అందువల్ల వారూ ఎత్తడం లేదు. ఎలాట్‌మెంటు ప్రకారంగా అక్కడికి అక్కడనే తీసుకోవడం మాల్‌ప్రాక్టీస్ జరుగుతోంది. ఇది ప్రజలకు అందడం లేదు. దీనిని గురించి ముఖ్యమంత్రి గారు చెప్పాలి.

శ్రీ ఎన్. టి. రామారావు:—ఇదివరకు అయితే తాలూకాల నుంచి ఫెయిర్ ప్రైస్‌షాప్ డీలర్స్ వచ్చి వస్తువులు తీసుకొని పోవడం జరుగుతూ వచ్చేది. ఆ విధంగా కొంతవరకు ఆలస్యం జరుగుతోంది. ఇప్పుడు వారికి యిచ్చేటటువంటి సదుపాయాలు యేర్పాటు చేశారు. కనుక ఆ విషయంలో ఆలస్యం జరగడానికి వీలులేదు. ఏ విధంగా అయినా సరే అనుకున్న కాలానికి నిత్యావసర వస్తువులు వారికి అందచేయాలనే ప్రయత్నంలోనే ప్రభుత్వం పని చేస్తోంది. ఏదైనా మా దృష్టికి వస్తే, ఫలానా చోట అందచేయలేదని తెలియజేస్తే దానిమీద శ్రద్ధ తీసుకుంటాను.

శ్రీ మహమ్మదు రజబాలి:—ఫైనాన్షియల్‌గా ఒక కష్టమైన పాయింటు దీనిలో యిమిడి ఉందని మనవిచేసినాను. డీలర్స్ దగ్గర తీసుకొని వెళ్లి దానిని సరఫరా చేయడానికి హరిజనులు, గిరిజనులు ఆ ప్రాంతాలలో ఖమ్మంలోనే 1300 గ్రామాలు ఉంటే 800 మంది 800 గ్రామాలలో లిఫ్ట్ చేస్తున్నారు. అర్బన్ యేరియా, కొత్తగూడెం, ఖమ్మం అటువంటి దానికి ఎగ్జెంప్ట్ చేస్తున్నాను. జిల్లా పరిషత్తులో దాని పైన రెవ్యూ జరిగింది. కలక్టర్లు లీడింగ్ బ్యాంకులను డబ్బు యివ్వాలని వ్రాశారు. బ్యాంకులు ఖాతరు చేయడంలేదు. వారిదగ్గర డబ్బులు లేక వాటిని ఎత్తడం లేదు. ఇది రెండు నెలల నుంచి ఉన్న ప్రాక్టీసు, స్పష్టంగా అనుభవిస్తున్న విషయాన్ని తెలియజేస్తున్నాను. ఇది ఎంటైర్ రాష్ట్రంలోనే ఉంది

అందువల్ల దీనికి న్యాయం కలిగించాలి. లేకపోతే ప్రభుత్వం మంచి శ్రేయస్సుతో యేదైతే పెట్టిందో అది సక్రమంగా ఉపయోగపడటం లేదు. కనుక దీనిని పరిష్కారం చేయకపోతే న్యాయం జరగదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు:—గౌరవ సభ్యులు చెప్పినట్లుగా అక్కడ వారికి ఆర్థికంగా మంచి స్థితిలేనందువల్ల ఎస్.సి లు, ఎస్.టి లు ఫైయిర్ ప్రైస్ డీలర్స్ కొంత యిబ్బంది పడిన మాట వాస్తవమే. ఈవిధమైన యిబ్బంది వచ్చినప్పుడు యే విధంగా బలహీనవర్గాలను ఆదుకోవాలనే దృష్టి ప్రభుత్వం తీసుకొని వెంటనే బ్యాంకుల నుంచి వారికి రుణ సౌకర్యాలు యిచ్చే యేర్పాటు చేశారు. దురదృష్టవశాత్తు అటువంటివి అందకపోతే గౌరవనీయ సభ్యులు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని, ఆ విషయంలో యే మాత్రం వెనుకాడడం ఉండదని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. రాజిరెడ్డి:—అధ్యక్షా, ప్రభుత్వము నిర్ణయించిన క్రమమునకు విరుద్ధంగా తాలూకాలలో, జిల్లాలలో చౌక దుకాణాలలో జరుగుచున్న కుంభకోణం చాలా అధ్వాన్నంగా వుంటున్నది. ప్రభుత్వము తలపెట్టిన కే.జి. రు. 2/-ల బియ్యం పథకము విషయంలో తహశీల్‌దారులు, డీలర్లతో కుమ్మక్కయి బియ్యాన్ని బ్లాక్‌లో అమ్ముతున్నారు. లారీలు లారీలు బ్లాక్ చేస్తున్నారు. పామాయిల్ అందుబాటులో లేదు. చెక్కర, గ్యాసుమానే విషయంలో గ్రామాలలో, తాలూకాలలో దొరకడం లేదు. కుంభకోణం జరుగుచున్నది. గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి ఉదాహరణాగా మా ఉజారాబాదు తాలూకాలో కుంభకోణం జరుగుచున్నది. అన్ని ప్రజలకు అందుబాటులో వుండేటట్లు సి.బి.సి.ఐ.డి. వారు కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని కోరుతున్నాను. 9-20 a.m.

శ్రీ ఎన్.టి.రామారావు:—ఈ విషయంలో శ్రద్ధ తీసుకోడానికి ప్రజా సంక్షేమంలో పాల్గొనడానికి ఒక కమిటీని యేర్పాటు చేశాము. అందులో యువకులు మహిళలు కూడా వుంటారు. వారి పర్యవేక్షనలో ఈ కార్యక్రమం జరిగితే అంటే ప పిణి విధానము జరిగితే సక్రమంగా అమలు జరుగుతుందని ఆశించి కమిటీని వేయడం జరిగింది. ఏదయినా రిపోర్టు వస్తే తక్షణమే శిక్షాస్మృతి కూడా అమలు చేయడానికి వీలుంది. (పలువురు సభ్యులు లేచి మాట్లాడుటకు ప్రయత్నించిరి)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: — ముఖ్యమంత్రిగారు చెబుతూ 25వ తేదీ లోపల సరకు రానట్లయితే ఇస్తున్నామని అంటున్నారు. ఎప్పటికి యివ్వవలసింది అప్పటికి రాకపోతే, కోటా లాస్ట్‌లో వస్తుందని అంటున్నారు. లాస్ట్‌లో రాకపోతే వచ్చేనెలలో వస్తుందని చెప్పి, వచ్చే నెలలో యివ్వడం లేదు. ముఖ్య మంత్రి గారు కమిటీని వేశామని అన్నారు. ఎక్కడ వేశారో మాకు తెలియదు. వేసిన కొన్నిచోట్ల వారికి అనుకూలంగా వున్నా వారిని వేశారు. అన్ని పార్టీల సభ్యులను ఫుడ్ కమిటీలలో వేయాలని అన్నాము. ఇంతవరకు ఏమి చర్య తీసుకొన్నారు?

శ్రీ ఎన్.టి.రామారావు:— వచ్చేనెల సరకుల పంపిణీ ఈ నెల 25వ తేది లోపల 5-6 రోజులు ముందుగానే సప్లయి చేయడం జరుగుతుంది. అవకతవకలు జరిగినట్లు ఏదయినా గౌరవ సభ్యుల దృష్టికి వస్తే, ప్రజలను ఏ విషయములోనైనా కష్టపడితే, ఇది అందరి సమస్య కాబట్టి, దీనిని దయచేసి నా దృష్టికి తెస్తే తప్పకుండా చర్య తీసుకుంటాను.

శ్రీ ఎ. మదన్‌మోహన్ :— గౌరవ సభ్యులు ఇంద్రసేనా రెడ్డి గారు ఫుడ్ కమిటీలలో అన్ని పార్టీల సభ్యులను కలిపి చేయాలనె ప్రతిపాదన వుందా అని ప్రశ్నించారు. దానికి సమాధానము రాలేదు. నిత్యావసర వస్తువుల పంపిణి విషయంలో చాలా అవకతవకలు జరుగుచున్నాయి కాబట్టి, నిజంగా చాలా ఆందోళనగా వుంది కాబట్టి, దీనికై వేరె టైం కేటాయించి, డిస్కస్ చెస్తారా? This touches the core of the common man and we have to take this aspect into consideration.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— క్వశ్చన్ అవర్‌ని తమరు రెగ్యులేట్ చేస్తున్నారు తమరు సభ్యుల కష్టాన్ని అర్థముచేసుకొని టైం యిచ్చారు. ఒక మెంబరు ప్రశ్న వేసిన తరువాత, సమాధానము చెప్పించవలసిన బాధ్యత మీమీద వుంది. వేసిన ప్రశ్నకు సమాధానము లేదు. గ్రామాలలో సప్లయి లేదు. అసెంబ్లీలో రిప్లయి లేదు. మీరేమో కూర్చోమంటున్నారు.

శ్రీ ఎన్. టి. రామారావు:— ఆహార సమస్య దేశానికి సంబంధించింది. బాధ్యతాయుతమైన నియోజక వర్గాలనుండి వచ్చిన ప్రజా ప్రతినిధులు అందరూ కలిపి కమిటీలలో వుండడం తప్పులేదు. వారిని కలపడానికి నాకేమి అభ్యంతరము లేదు.

## Appointment to Educated Unemployed Youth for Distributing Essential Commodites

**149—**

*988 Q- Sri Vasanta Nageswararao:—Will the Chief Minister be Pleased to state:

(a) Whether there is any proposal before the Government to open Government Shops for distributing essential commodities to the public by appointing educated unemployed youth instead of establishing Fair price Shops run by private dealers: and

(b) if so, the action taken by the Government in the matter?

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్ టి రామారావు) :—

(ఏ] అవసర వస్తువుల పంపిణీ చేయడానికి ప్రభుత్వ దుకాణాలు ప్రారంభించే ప్రతిపాదన ఏది లెదు. సహకార సంస్థలకు ప్రాధాన్యత ఇవ్వాలనేదే ప్రభుత్వ విధానం అయితే, అటువంటి సంస్థలు లేనిచోట్ల లేదా సరస ధరల దుకాణాలు నడపడానికి అవి ముందుకు రానపుడు ఈ దుకాణాలు నడిపే నిమిత్తం

యితర వ్యక్తులను ఎంపిక చేయడం జరుగుతుంది. అటువంటి సందర్భాలలో విద్యావంతులైన నిరుద్యోగులకు ప్రాధాన్యత నిస్తారు.

[బి] ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు

శ్రీ వసంత నాగేశ్వరరావు :—ఈనాటి నిత్యావసర వస్తువుల పంపిణి చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంది. ఇప్పుడున్న డీలర్సు ఎక్కువమంది హరిజన గిరిజనులు, ఇతర బలహీన వర్గాలు వుండడంవల్ల ఆర్థిక స్తోమతలేక, రెండు రూపాయల పథకము క్రింద వచ్చే విలువగల బియ్యాన్ని 15 వేలు కట్టి తీసుకునే స్తోమత లేదు. వారికి తగిన ఆర్థిక స్తోమత కలిగించేదానికి చర్యలు తీసుకొంటారా? రాష్ట్రములో నిరుద్యోగులైన యువకులు చాలా మంది వున్నారు. ఈ పథకము ద్వారా వారికి నెలకు 200—300 ఉపాధి సౌకర్యము కలిగించే విధంగా గ్రామీణ ప్రాంతాలలో ఈ పంపిణి విధానము అప్పగించే యోచన వుందా? వారికి ఆర్థిక సహకారము చేసే ఆలోచన వుందా?

శ్రీ ఎన్.టి. రామారావు:—ముందే యీ ప్రశ్నకు సమాధానం మనవి చేసాను. ఆర్థిక స్తోమతులేనివారికి, వెనుక బడినవారికి యిచ్చిన దుకాణాల వారికి ఆర్థిక సహాయం కోసము బ్యాంకులవారిని సహాయం కోరడం జరిగింది. ఎవరు అయినా ఉత్తర్వులు అధిగమించి చేయకపోతే నా దృష్టికి వచ్చినపుడు నేను యాక్షన్ తీసుకుంటాను. 9–30 a.m.

శ్రీ వసంత నాగేశ్వరరావు:—3 వేల రూపాయలు యీ వెనుకబడిన తరగతులవారికి యిచ్చిన దుకాణాలమీద అప్పుగా యిస్తున్నా ఏ డీలరు సరుకు విడుదలచేసుకొని తీసుకురాలేదు. కనీసం ఒక్కొక్క షాపు డీలరుకు 15 లేక 20 వేల రూపాయలు ఉంటేగాని గ్రామప్రజలకు అందజేయడానికి కె.జి. 2 రూపాయలు స్కీము సఫలం కావడానికి సాధ్యంకాదు. అందువల్ల ఎస్.సి., ఎస్.టి షాప్ డీలర్సుకు బ్యాంకుల ద్వారా కనీసం 15,000 రూపాయలు యిప్పిస్తారా? లేక పోతే నిరుద్యోగులైన యువకులు కూడా యీ షాప్స్ పెట్టుకోవడానికి సిద్ధంగా ఉన్నారు, వారికి యిస్తారా?

శ్రీ ఎన్.టి. రామారావు:—ఎస్.సి. ఎస్.టి. షాప్స్ ఓనర్సుకు 3,000 రూపాయలు కాకుండా 10,000 రూపాయలు లోన్సుగా యిచ్చే సౌకర్యం ఉంది. ఇంకా ఎవరు అయినా యువకులు ముందుకు వస్తే వారికి అవకాశాలు యివ్వడం జరుగుతుంది.

Sri A. Madan Mohan:— I am bringing a specific incident to the notice of the Chief Minister. In Siddipet Super Bazar, which is a Co-operative Institution, inspite of representation made by them, the middlemen were given opportunity to indulge into this. This matter was brought to the notice of the Collector. I request the Government to take note of this and issue instructions to see that the middlemen are eliminated and re-allocation is made to the Co-operative Institution.

Sri N.T. Rama Rao:— We are not interested to encourage the middlemen. We will take into consideration the Co-operative institutions. If there is a representation, forwarded to me, I will take action.

Sri A. Madan Mohan:— I have already brought this matter to the notice of the Collector; and this may be taken as a representation and necessary instructions may be issued.

Sri N. T. Rama Rao:—Yes Sir. It shall be attended to.

శ్రీ కె. ఆర్. కృష్ణస్వామి (వికారాబాద్):— రాబోయే వినాయక చవితికి గోధుమలు మొదలైనవి ఎక్స్ట్రా కోటా ఏమైనా యిస్తారా?

శ్రీ ఎన్. టి. రామారావు:— గోధుమలు ఎక్స్ట్రా కోటా యివ్వడానికి నిర్ణయం తీసుకున్నాము.

శ్రీ బి. హెచ్. భూపతిరావు (పాలేరు):-ముఖ్యమంత్రిగారు సమాధానంతో ఎస్.సి., ఎస్.టి. షాప్ ఓనర్సుకు 10 వేల రూపాయలు ఋణం యిస్తామన్నారు. ఈ బడ్జెటుతో 35 కోట్లు రూపాయలు బ్యాంకుల ద్వారా ఋణాలు యివ్వడానికి వెసులుబాటు కలిగించడానికి ప్రయత్నం చేసామని వ్రాసారు. ఈ నిర్ణయం సక్రమంగా ఫుల్ ఫిల్ జరిగితే తప్ప యీ బియ్యం సక్రమంగా పంపిణీ జరుగదు. గవర్నమెంటువారు చెప్పిన తరువాత బ్యాంకులవారు ఎన్ని చౌకదుకాణాల వారికి డబ్బు యిచ్చారు? ఆ సమాచారం ముఖ్యమంత్రిగారు తెప్పించుకోవాలి. ఆ సమాచారం వారికి వచ్చిందో లేదో తెలియదు. గ్రామాల్లో పామలిన్ ఆయిల్ కె.జి. 21 రూపాయలు కంటేవప్పు కె.జి. 9-20 రూపాయలు అమ్ముతున్నారు. ఇతర నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగాయి. కె.జి. బియ్యం గ్రామాల్లో 4 రూపాయలకు అమ్ముతున్నారు. ఈ ధరలను ప్రభుత్వం అదుపు చేయాలంటే యీ నిత్యావసర వస్తువుల పంపిణీ గ్రామాల్లో సరిగా జరగాలి.

శ్రీ ఎన్. టి. రామారావు:—నిత్యావసర వస్తువుల ధరలు కంట్రోలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈ విషయంలో ప్రభుత్వం అశ్రద్ధ వహించదు. తప్పకుండా నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో తేవడానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):— పైర్ ప్రెయిస్ షాపులవారికి 10,000 రూపాయల ఋణం మంజూరు చేసామని అంటున్నారు. కాని 3,000 రూపాయలకంటే ఎక్కువ డబ్బు యివ్వడానికి బ్యాంకులవారు అంగీకరించడంలేదు. 10,000 రూపాయలు యివ్వాలని కలెక్టర్సుకు, బ్యాంకులవారికి ఆర్డర్సు జారీ చేసారా? ఈ విషయంలో ఏమైనా కంప్లెయింట్సు వచ్చాయా? రెండవది బియ్యం కిలోసిను పైర్ ప్రెయిస్ షాపులకు తీసుకవచ్చి యిస్తున్నారు కాని పామాలిన్ ఆయిల్ షాపులవద్దకు తీసుకు వచ్చి యివ్వడంలేదు. అందువల్ల షాపులవారు హెడ్ క్వార్టర్సుకు వెళ్లి తీసుకోవలసిరావడంవల్ల చాలా యిబ్బందులు పడుతున్నారు కాబట్టి పామాలిన్ ఆయిల్ కూడా షాపులకు అందించే ఏర్పాటు ప్రభుత్వం చేస్తుందా?

శ్రీ ఎన్. టి. రామారావు:— 10,000 రూపాయల రుణం మంజూరు విషయంలో ఆయా కలెక్టర్లకు ఆర్డర్సు యిచ్చినవి అమలు చేయమని చెప్పాము. పామాలిన్ ఆయిల్ విషయంలో భారతప్రభుత్వం వారు ఎప్పుడు కోటా యిస్తే అప్పుడు విడుదల అవుతుంది. వారు యిచ్చిన కోటా సక్రమంగా పంపిణీ జరగడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి) :— ఫైర్ ప్రయిస్ షాపులలో ఫలానా కార్డుల వారికి ఫలానా టైములో ఫలానా రోజులలో సరుకు తప్పకుండా యివ్వగలమని చెప్పగలరా?

శ్రీ ఎన్. టి. రామారావు:—ప్రతి నెల 25వ తేదీకే ముందు నెల కోటా యివ్వడం జరుగుతుంది. ఆ తేదీలోపల కోటా యిస్యూ అయితే పంపిణీలో అవకతవకలు ఉండవు. అన్ని కార్డులమీద సరైన టైములో సరుకు యిప్పించే ప్రయత్నం చేస్తాము.

కుమారి టి. వెంకటరత్నం(చీపురుపల్లి):—ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతూ నిత్యావసరవస్తువుల పంపిణీకి ప్రయివేటు వారికి, కోఆపరేటివ్ సొసైటీలకుకూడా దుకాణాలు పెట్టుకోవడానికి అనుమతి యిస్తున్నామని అన్నారు. స్తోమతులేని షాపు ఓనర్సు ఎవరైన ఉంటే ఎసంషియల్ కమోడిటీస్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ వారు క్రెడిట్ బేసిస్ మీద సరుకు యిచ్చేలా చూడాలి. లేని పక్షంలో చౌకదుకాణాలవారు సరుకు రిలీజ్ చేసుకోకపోతే వారి డీలర్ షిప్ కాన్సిల్ అవుతాయి. డీలర్సు నెలాఖరులోపల సరుకు తీసుకోవడంలేదనే కొన్ని కంప్లైయింట్స తహాశిల్ దారులకు చేయడం జరిగినా దానిమీద ఏమీ యాక్షన్ తీసుకోవడంలేదు.

శ్రీ ఎన్. టి. రామారావు:—కోఆపరేటివ్స్ ద్వారానే యీ నిత్యావసర వస్తువుల పంపిణీ జరుగుతోంది. ఆ సొసైటీలు లేనపుడు ఫైర్ ప్రయిస్ షాపులకు అనుమతి యివ్వడం జరుగుతోంది, తరువాత సరుకును తీసుకోవడం విషయంలో షాపులవారికి అందించే ఏర్పాటు ప్రభుత్వ పరంగానే జరుగుతోంది, గ్రామాలలో షాపులకు తహాశిల్ దారులు సరుకు అందజేస్తారు.

శ్రీ కె. లక్ష్మారెడ్డి (చేవెళ్ళ) :— గ్రామాలలో కిరోసిన్, బియ్యం అందినా పామాలిన్ ఆయిల్ అందడంలేదు. శాసనసభ్యులు అందరూ గ్రామాల నుండి ఎన్నిక అయి వచ్చాము. అందువల్ల గ్రామాలలో వస్తువుల పంపిణీ సరిగా జరిగేటట్లు చూడాలి. సిటీలో యిచ్చే విధంగా గ్రామాలలో కూడా ఒక కె.జి. పామాలిన్ ఆయిల్ యిచ్చే ఏర్పాట్లు చేస్తారా?

శ్రీ ఎన్. టి. రామారావు:— భారత ప్రభుత్వం వారు యిచ్చే కోటా బట్టి ఉంటుంది. అయినా యింకా కోటా ఎక్కువ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ వి. వెంకటేశ్వరరావు (మెట్‌పల్లి):- ప్రభుత్వ ఫైర్ ప్రైయిస్ షాపు డీలర్సుకు ఎస్.సి. ఎస్.టి. లవారి 10,000 రూపాయలు అప్పు యిచ్చే సౌకర్యం కల్పించినా బ్యాంకులవారు ఆ షాపులవారికి అప్పులు యివ్వడంలో యితర విధాలా సపోర్టు చేయడంలేదు. అందువల్లనే గ్రామాలలో యీ పంపిణీ వ్యవస్థ ఫైల్ అయింది.

9-40 a.m. ప్రత్యేకంగా ప్రభుత్వం తరపున చాలా పెద్ద బాధ్యతను నెత్తిన వేసుకున్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం పంపిణీ పథకం చాలా పెద్ద బాధ్యత. దానిలో ప్రజా ధనం చాలా దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉంది. దుర్వినియోగం జరుగుతోంది కూడా. దాదాపు 50 శాతం సబ్సిడీ ధనం బ్లాక్ మార్కెట్ అవుతోంది దయచేసి ఈ పంపిణీ వ్యవస్థను సమూలంగా మార్పు చేసే ఆలోచన ఏమైనా ఉందా?

శ్రీ ఎన్. టి. రామారావు: — షెడ్యూల్ కులాల వారి వద్ద ఎక్కువ దుకాణాలే ఉన్నాయి. వారందరకూ కూడా రుణ సౌకర్యం కల్పించబడింది. ఆ మేరకు జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేయబడినాయి. పంపిణీలో కానీ సహకారం అందించే విషయంలో కాని ఏమైనా అవకతవకలు జరిగితే పరిశీలిస్తాము. రెండు రూపాయల కంటే ఎక్కువ ఇచ్చి కొనరాదు అనే సంగతి అందరకూ తెలిసినదే. దురదృష్టవశాత్తు ఏదైనా గూడుపుఠాణీ జరిగితే, రిపోర్టు అందినట్లయితే తప్పకుండా కట్టుదిట్టమైనా చర్యలు తీసుకోవడం మాత్రమే కాకు శిక్షించడం కూడ జరుగగలదని మనవి చేస్తున్నాను.

## Reservation For S.Cs and S.Ts in Alloting Fair Price Shops in Villages

150—

*577 Q—Sri M. J. Thomas Chowdary:- Will the Chief Minister be pleased to state:

(a) whether there is any reservation for S.Cs and S.Ts in alloting the Fair Price Shops in the villages;

(b) whether the Government will allot the said Fair Price shops to other castes candidates in case no S.C. and S.T. candidates are available;

(c) No. of appeals of Fair Price Shops dealers pending in Nizamabad taluk;

(d) since how many years they are pending;

(e) the reasons for not taking action for disposing them off; and

(f) the number of Fair Price Shops not functioning in Nizamabad taluk; and the reasons therefor?

శ్రీ ఎన్. టి. రామారావు:—(ఎ) అవునండీ, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో వ్యక్తులకు ఉద్దేశించిన చౌకధరల దుకాణాలలో 20 శాతం దుకాణాలను షెడ్యూల్డు కులాలు, తరగతుల వారికి రిజర్వు చేశారు.

(బి) అవునండీ, వాస్తవంగా షెడ్యూల్డు కులాలు, తరగతుల అభ్యర్థులు లభ్యం కాలేదని సంతృప్తి చెందినప్పుడు మాత్రమే.

(సి) నిజామాబాదు జాయింటు కలెక్టరు వద్ద నాలుగు అప్పీళ్లు పెండింగులో వున్నాయి.

| (డి) సంవత్సరం | పెండింగులోవున్న కేసుల సంఖ్య |
|---|---|
| 1981 | 2 |
| 1982 | 1 |
| 1983 | 1 |
| మొత్తము : | 4 |

(ఇ) ఈ నాలుగు కేసులలో రెండు కేసుల అంతిమ విచారణ పూర్తి అయింది. తీర్పు రావలసి వుంది. రెండు కేసులలో అంతిమ విచారణకు తేదీ నిర్ణయించారు.

(ఎఫ్) ముగ్గురు వర్తకులు తమ డీలరు షిప్పుకు రాజీనామ సమర్పించటం వల్ల మూడు చౌకధరల దుకాణాలు పని చేయటం లేదు. ఆలస్యం లేకుండా దుకాణాలను తెరిపించవలసిందిగా నిజామాబాదు కలెక్టరును ఆదేశించారు.

శ్రీ. ఎం. ఎం. జె. థామస్ చౌదరి:— గ్రామాలలో ఎస్. టి. లకు 27 శాతం రిజర్వేషన్ ఇస్తున్నాము. ఎక్కడైతే ఆ కాండిడేట్స్ ఉండరో, ఆయా చోట్ల వేరే కులాల వారి నుండి దరఖాస్తులు వచ్చి, ఎలిజిబిలిటి ఉన్నా కూడ పరిశీలించడం జరగడం లేదు. ఇది వాస్తవమేనా?

శ్రీ ఎన్.టి. రామారావు :— ఎక్కడైనా ఎ.సి.లు ముందుకు రాకపోతే ఆయా దుకాణాలను ఖాళీగా ఉంచడం లేదు. ఎవరైనా దరఖాస్తులు పెట్టుకున్నట్లయితే వారికి మంజూరు చేయటం జరుగుతుంది.

శ్రీ ఎం.ఎం. జె. థామస్ చౌదరి:— కలెక్టర్లకు ఆదేశాలు జారి చేశారా? చేయకపోతే ఇప్పుడైనా చేస్తారా?

శ్రీ ఎన్.టి. రామారావు:— గవర్నమెంటు అర్డరే ఇచ్చాము.

శ్రీ డి. సాంబశివరావు చౌదరి (బోధన్):—చౌక దుకాణాలకు ఉగాది నాడు ప్రకటించిన 12 కిలోల బియ్యము నిజామాబాదులో దాదాపు 20 గ్రామాలకు ఇప్పటి వరకు కూడా అందలేదు. ఒక్కొక్క గ్రామంలో రెండు కిలోలు లేదా అయిదు కిలోలు ఇస్తున్నారు అక్కడి ప్రజలకు ప్రభుత్వం ఎన్ని కిలోలు ఇస్తుందో కూడా సరిగ్గా తెలియదు. కార్డ్సు ఎన్యూమరేషన్ విషయంలో అవకతవకలు జరిగాయి, ఆరు ఎకరాలు ఉన్న రైతుకు పచ్చ కార్డు ఇచ్చారు. సామాన్యుడికి

కార్డు లేదు. ఆర్.డి.వో కు, జాయింట్ కలెక్టరుకు ఎన్ని వందల అప్లికేషన్స్ ఇచ్చినా వారు ఏమీ చేయలేక పోతున్నారు, ప్రభుత్వానికి చెప్పుకోండి అంటున్నారు. కనుక వారికి నిర్దిష్టమైన ఆదేశాలు ఇచ్చి ఈ పంపిణీని సక్రమంగా జరిగేట్లుగా చూడాలి. సొసైటీలు మూత పడడం వల్ల, ఈ పంపిణీ సక్రమంగా జరగడం లేదు. చాలా గ్రామాలలో వరద బాధితుల కార్డులు కొట్టుకుపోయాయి. వారికి తిరిగి కార్డులను ఇవ్వలేదు. దయచేసి ఈ అవకతవకలను సరిదిద్ది, కార్డులు లేని వారికి తిరిగి కార్డులను ఇప్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు:— అవినీతి అనేది పోవాలంటే ప్రభుత్వమే కాదు, ప్రజల నుండి ముఖ్యంగా ఉద్యోగస్తుల నుండి కూడ సహకారం రావాలి. ఈ విషయం అందరకూ తెలిసినదే. ప్రభుత్వ విధానం దుర్వినియోగం అవుతోందంటే అధికారుల వలనో లేదా అమాయకులైన ప్రజల తెలియనితనం వలనో జరుగుతుంది. నిజామాబాదులో దొంగ సరుకు కూడా రవాణా జరుగుతోందని ప్రభుత్వ దృష్టికి వచ్చింది. అధికారులకు ఈ విషయంలో ఉత్తర్వులు ఇవ్వడం కూడ జరిగింది. దురదృష్టవశాత్తు ఈ రెండు రుపాయల కిలో బియ్యం పథకం సరిగ్గా అందరకూ అందక పోతే, ఎవరైనా సరే ప్రభుత్వ దృష్టికి తీసుకు రావాలి. గౌరవ సభ్యులు కూడా బాధ్యత వహించి ప్రభుత్వానికి రిపోర్టు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామనీ, అందులో జాప్యం జరగదనీ మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం.వి. శివరామకృష్ణారెడ్డి:—(దుగ్గిరాల) నేరారోపణ మీద తొలగించ బడినట్లయితే ఆ స్థానంలో వ్యక్తులకు ఇస్తారా లేక సంస్థలకా లేక సర్పంచ్ నియమించిన వారికా?

శ్రీ ఎన్.టి. రామారావు:— ముఖ్యంగా సంస్థలకు, లేకపోతే సరైన అర్హత ఉన్న వ్యక్తులకు ఇస్తాము.

శ్రీ పి. చంద్రశేఖర్:— 27 శాతం ఎస్.సి, ఎస్.టి.లకు రిజర్వేషన్ ఉందన్నారు. దానిలో బి.సి. లు కూడా ఉండవచ్చును. హైదరాబాదులో పోయిన నెలలో నిరుద్యోగులకు ఈ చౌకదుకాణాలు ఇచ్చారు. దానిలో ఈ నిష్పత్తి సరిగ్గా అమలు జరగలేదని కొంతమంది కంప్లయింట్ కూడా చేశారు. ఒక ఉదాహరణ: ఒక అబ్బాయి ఇంటర్ మీడియట్ పాసయినాడు. ఇంటర్ కాస్ట్ మారేజ్ చేసుకున్నాడు. 79 లో అతనికి చౌక దుకాణం వస్తే అప్పుడు డబ్బులేక తీసుకోలేదు తిరిగి అప్లికేషన్ పెట్టుకున్నా ఇవ్వలేదు. బి.ఎ నో ఎం.ఎ.నో చదివిన వ్యక్తికి ఇచ్చాడు. పై చదువులు చదువుకున్న వారికి ఉద్యోగం వస్తే వెళ్ళిపోతారు. ఆ షాపు వేరే వారు నడుపుతారు. దానివల్ల కూడా అవకతవకలు జరుగుతాయి. కనుక నిరుద్యోగులకు ఈ చౌకదుకాణాలు ఇచ్చేటప్పుడు ఏవైనా ప్రమాణాలు పాటిస్తే బాగుంటుంది.

శ్రీ ఎన్.టి. రామారావు:—సివిల్ సప్లయిస్ కమీషనర్ గారు ఉన్నారు. ఈ విషయంలో వారు సరైన కట్టుదిట్టాలు తీసుకుంటారు. ఈ విషయాలు వారి దృష్టికి తీసుకువస్తే, నివారించడం జరుగుతుంది

శ్రీ ఎ. సత్యనారాయణ:— చౌక దుకాణాల డీలర్లను నియమించడానికి ఏమైనా నియమ నిబంధనలు ఉన్నాయా? దానిని పాటించడం లేదు. కిరాణాషాపు ఉన్నవారికే చౌక దుకాణం ఇస్తున్నారు. చౌక దుకాణం ఉన్నవారు, తిరిగి వారి బంధువుల పేరిట ఏదో పెట్టి ఇస్తున్నారు. అనేకంగా కావలసిన ప్రత్యేకమైన నియమాలను పాటిస్తే బాగుంటుంది.

శ్రీ ఎన్. టి. రామారావు:— ఇదివరకే ఉన్న చౌక దుకాణ డీలర్లను తీసివేయడం మంచిది కాదని అభిప్రాయపడుతున్నాము. వారి మీద ఏమైనా కంప్లయింట్స్ వస్తే చర్య తీసుకోవడం జరుగుతుంది. కిరాణా దుకాణాలు ఉన్న వారికి మాత్రం ఇక మీదట చౌక దుకాణాలు ఇవ్వడం జరగదు. వారు మంచి బియ్యం బయట అమ్ముకొని, పురుగులు పట్టిన బియ్యం పంపిణీ చేస్తున్నట్లుగా రిపోర్టులు అందుతున్నాయి. వాటన్నిటిని దృష్టిలో ఉంచుకుని, కిరాణా దుకాణాలు ఉంటే, చౌక దుకాణాలు ఇవ్వరాదని నిర్ణయించాము.

శ్రీ ఎ.జి. కృష్ణ:— ఎస్.సి., ఎస్.టి.లు ముందుకు రాలేదని అన్నారు. ఏ జిల్లాలలో ఎంత మంది రాలేదో తెలియచేస్తారా?

శ్రీ ఎన్.టి. రామారావు:— ఆ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎ. జి. కృష్ణ:— ఎస్.సి., ఎస్.టి.లు కొన్ని జిల్లాలలో ముందుకు రాలేదు. అందువల్ల వేరే వారికి ఇచ్చామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఏ ఏ జిల్లాలలో రాలేదు? 9–50 a.m.

శ్రీ ఎన్.టి.రామారావు:— రాని చోట ఏమి చేశారని అడిగితే రానిచోట వేరే వారికి ఇచ్చామని చెప్పాను.

శ్రీ ఎ.జి. కృష్ణ:— ఏ ఏ జిల్లాలలో, ముందుకు రాలేదు?

(సమాధానం లేదు)

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్):— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. ముఖ్యమంత్రిగారు ఈ ప్రశ్న ఉత్పన్నం కాదన్నారు. మేము అడిగింది దీనికి సంబంధించిన అనుబంధ ప్రశ్న. ఒకవేళ వారి వద్ద ఇన్ఫర్మేషన్ లేకపోతే లేదని చెప్పమనండి.

శ్రీ ఎన్.టి. రామారావు:— వేరే ప్రశ్న వేస్తే తరువాత తెలుపుతాను.

Sri S. Jaipal Reddy:—One submission, Sir. You have seen the degree of interest evinced by Members in the question on distribution of civil supplies. Having regard to the sense of urgency felt by the entire House would the Speaker consider allotting two hours discussion on this question.

Mr. Speaker:—I have no objection provided the Chief Minister agrees and if time permits.

Sri S. Jaipal Reddy:—After all time must permit.

శ్రీ ఎన్. టి. రామారావు :—ప్రశ్న వేస్తే వివరాలు తెప్పిస్తానని మనవిచేశాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:—ఈ ప్రశ్న గురించే కాదు. చాలామంది సభ్యులు చాలా ప్రశ్నలు అడగాలని అనుకుంటున్నారు కాని మీరు సమయం లేదంటున్నారు. నేను కూడా అడగాలని అనుకుంటున్నాను....

Mr. Speaker:—You want separate discussion?

Sri. S.Jaipal Reddy :—I think most Members really want it.

శ్రీ ఎన్. టి. రామారావు:—9 వ తేది ఈ డిమాండు వుంది. అప్పుడు మాట్లాడ వచ్చు.

మిస్టర్ స్పీకర్:—సివిల్ సప్లయిస్ డిమాండు వచ్చినప్పుడు మాట్లాడవచ్చు. ఆ రోజు సమాధానం చెబుతారు.

శ్రీమతి ఎమ్. స్వరాజ్యం (తుంగతుర్తి) :—ఎస్.సి., ఎస్.టి.లకు రిజర్వ్ చేయడం మంచిదే కాని ఆచరణలో ఇబ్బంది వస్తున్నది. వారికి లోన్స్ ఇచ్చేటప్పుడు సబ్సిడి కూడా ఇచ్చే విషయం ఆలోచిస్తారా?

శ్రీ ఎన్. టి. రామారావు:- డి.ఆర్.డి.ఎ క్రింద ఆల్ రెడీ సబ్సిడి వుంది.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

150—A

### Unprecedented Price Rise of Rrice in the open Market

S. N. Q. No. 2584-H Sarvasri M. Venkaiah Naidu, N. Raghava Reddy (Nakrekal), M. Ramkrishna Rao (Khammam), M. Omkar (Narsampeta), M. Yerraiah Reddy (Bhadrachalam), and Smt. M. Swarajyam:—Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the rate of rice sold in open market has raised unprecedently in the recent months;

(b) if so, the reasons therefor and the steps taken by the Government to control the price of rice;

(c) whether it is also a fact that the Chief Minister has assured that the Government will take all necessary steps to control the price at Rs. 2–50 in the open market; and

(d) if so, the action taken ?

శ్రీ ఎన్. టి. రామారావు :—(ఎ. బి. సి. డి.) వివరణ సభా సమక్షములో వుంచడమైనది.

Considering that 1982–83 was a year of acute drought not only in Andhra Pradesh but in the neighbouring State especially Tamilnadu, Kerala and Karnataka, considering the unprecedented levels of procurement of rice we made to provide rice at Rs. 2/- per Kg. to the vast majority of our population, who constitute the poorest of the poor in the State and, therefore, anticipating that the prices in the open market could go up, the State Government took a decision to restrict the movement of levy free rice outside of Andhra Pradesh of the Khariff season, production in which season accounts for most of the State's internal requirements, to half the levy free eligibility of the rice mills with the determination of ensuring the sale of such rice within Andhra Pradesh. The policy was to augment thus the availability of rice in the domestic market and check the rice in price of rice during the year. This decision was taken in February, 1983. It was at this juncture, the Government thought of an open market price of around Rs. 250/– per quintal for rice.

In April, 1983 as part of the Rabi policy, with a view to ensuring that the farmers of the State secured a share in the high prices that prevailed in the market of the neighbouring States this year the Government encouraged the Co-operative Marketing Societies in the State to pay the farmers price of not less than Rs. 20/– per quintal above the prices notified by the Government of India. The rice Milling Industry was also directed to pay the farmers similar prices. This policy had a salutory affect in firming up the prices of paddy and the farmers received a higher price from then onwards not only for the Rabi paddy but also for the Khariff paddy stocks held by them.

With the resulting prices for the farmers going up to about Rs 166/– per quintal, that is Rs. 20/– above the price notified for Massoori paddy by the Government of India during the months subsequent to April, 1983, its influence on open market price of rice to at least Rs. 35/– per quintal was inevitable. As the Honourable Members are aware the prices of paddy per quintal in most parts of the State have ruled at an average Rs. 175/– per quintal for Massoori paddy and in some parts it was even higher. Today's ruling Price for Mussoori paddy in the State is ranging from Rs. 175/–to Rs. 187.50/– per quintal. Considering that the Government visualised the open market Prices at around Rs. 250/-per quintal at a time when the paddy Prices were ruling a little above the prices notified by the Government of India, namely Rs. 126/--per quintal for Mussoori paddy, the average rate in the State for Mussoori variety of rice at present of Rs. 3.22 per K. G. cannot be said to be high in the context of prevailing prices for paddy at between Rs.175/–and Rs. 187.50/–per quintal.

As part of the Rabi policy, the State Government directed that a quantity of 2.50 lakh tonnes of rice should be sold within the State in addition to the 4.31 lakh tonnes of Kharif rice, which represented half the quantity of Kharif levy from raw rice. This entire quantity of 6.81 lakh tonnes of rice was directed to be sold in the domestic market from April to October, 1983 Rs.265/–per quintal. While this quantity of rice was to be sold by the Rice Milling Industry in the open market in the State quantity of 1.72 lakh tonnes was actually purchased by the A. P. State Civil Supplies Corporation Ltd., so far at even lower rates of between Rs.245/–and Rs.265/–per quintal, depending upon the variety of rice, and distributed through the Public Distribution system. As a result, in addition to the increased availability of rice in the open market, because of this arrangement, more quantities of rice were dumped into public distribution system for sale @ Rs.2/- per K.G. which cannot but have the most salutory effect on the price levels of rice in the open market.

Having fulfilled the targets set for procurement (and infact reaching a record procurement of 16.20 lakh tonnes of rice), which a view to augmenting the open market availability of rice Government have also permitted the millers to sell their entire production in the open market but within the State of Andhra Pradesh.

All these measures were taken to increase the availability of rice within the State and to curb the Price rise in the open market.

So unprecedented have been the efforts made by the Government in this direction that all these policies of the Government were resented by the Rice Milling Industry and these policies were challenged by the millers of some important Districts before the Honourable High Court of Judicature. I am happy to report to this Honourable House that all these policies which have been formulated with a view to maintaining the supplies and securing equitable distribution and controlling the prices of essential commodities have been upheld by the Honourable High Court. The Honourable High Court has, however, observed that the millers can not be compelled to sell their levy free rice at rates prescribed by us. Nevertheless, we arefontinuing to secure the required quantities of rice at the prices agreed to namely Rs. 245/-to Rs. 260/- per quintal from the rice milling industry so that distribution of larger quantities of rice through the public distribution system may also keep the open market prices under check.

In addition to all this and, more importantly to protect the interests of the middle class consumers in the three Corporation cities of Hyderabad and Secunderabad and such areas of Ranga Reddy District that come under the urban agglomeration Visakhapatnam

and Vijayawada, Government are distributing rice at Rs. 2.65/- Rs 2.70/ and Rs 2.62/- per kg. respectively even to the yellow card holders to the extent of 25 kg. per family.

I would like to submit for the consideration of this House that the quantities of rice that we are distributing through the public distribution system, which has amounted to a total of about 2.10 lakh tonnes for the green and yellow cardholders in the month of August and our providing 25 kg of rice at Rs. 2/- per kg. for all the green card holders has no parallel anywhere in the country.

Compared to the prices of 1st sort of rice obtaining in the months of April to August, 1982 the price of rice this year has shown an upward trend as shown below:

(Retail prices per KG.)

| Month | Ist sort rice | | 2nd Sort rice | |
|---|---|---|---|---|
| | 1982 | 1983 | 1982 | 1983 |
| | Rs. P | Rs.P | Rs. P | Rs. P |
| April | 2.73 | 3.08 | 2.46 | 2.66 |
| May | 2.75 | 3.04 | 2.44 | 2,62 |
| June | 2.78 | 3.10 | 2.43 | 2 66 |
| July | 2 85 | 3.12 | 2.49 | 2.68 |
| August | 2.92 | 3.22 | 2.55 | 2.77 |

(Source : Directorate of Bureau of Economics & Statistics).

Considering that Government ensured a price of not less than Rs. 146/- per quintal of paddy of Mussoori and considering that the present ruling price of Massuri paddy range between Rs. 175/- and Rs. 187.50/- and the present ruling rate for quintal of Hamsa paddy ranges from Rs. 170/- to Rs. 175/- the prevailing rates of rice cannot be described as high.

Government, however, continue to keep a close watch on the open market prices of rice and will take all possible steps to hold them at reasonable levels.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— సభాసమక్షమందు పెట్టిన వివరణపత్రం చూశాము. దానిని చాలా తెలివిగా డ్రాఫ్ట్ చేసినట్లు కన్పిస్తున్నది. పరిస్థితి యొక్క తీవ్రతను ముఖ్యమంత్రిగారు గుర్తించినట్లు లేదు. ఓపెన్ మార్కెట్టులో రెండున్నర రూపాయల కంటే పెంచకుండా చూస్తామని ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. ముసోరి బియ్యం మార్కెట్టులో మూడున్నర రూపాయలకు అమ్ముతున్నారు. ముఖ్యమంత్రిగారు స్పష్టంగా ఈ రేటును మెన్‌టైన్ చేయగలము అని చెప్పగలరా?

శ్రీ ఎన్. టి. రామారావు :— 6 వేల రూపాయల లోపు ఆదాయం వున్నవారికి కిలో రెండు రూపాయలకు ఇవ్వడం జరుగుతున్నది. మొత్తం ఈ బియ్యం పంపకం క్రింద 101 కోట్లు సబ్సిడిగా ఇస్తున్నాము. హైదరాబాదులో రు. 2.65, విశాఖపట్టణంలో రు. 2.70, విజయవాడలో రు. 2.60, కి సప్లయి చేయబడుతున్నాయి. సాధ్యమయినంతవరకూ ధరను అదుపు చేయటానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. లక్షా 72 వేల టన్నులు కొనుగోలు చేసి నిలవ వుంచడం జరిగింది. అవసరము వచ్చినప్పుడు వీటిని రిలీజ్ చేసి మార్కెట్టులో బియ్యం రేటును కంట్రోలు చెయ్యటానికి చర్యలు తీసుకుంటాము. ఈ విషయంలో, ధరను అదుపు చేయడంలో పరిపూర్ణమైన శ్రద్ధ వహిస్తాము.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— ప్యాడి ధర 175 పైసలు వుండేలని చెప్పారు. రైతులు అమ్ముకునేటప్పుడు ఈ రేటు లేదు. గత సంవత్సరం ఆగస్టులో రు. 2.92 వుంది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రైస్ ఎసెన్షియల్ కమ్మోడిటి కనుక దానిని కంట్రోలు రేటుకు అమ్ముతాము అని చెప్పారు. అయితే గత సంవత్సరం కంటే ఇప్పుడు 30 పర్సెంటు ఎక్కువ అయినట్లు వారిచ్చిన వివరణలో వారే ఒప్పుకున్నారు. అదొక ప్రశ్న. రెండవది, మీరు 101 కోట్లు రెండు రూపాయల స్కీము కొరకు ఖర్చు పెడుతామని చెబుతున్నారు. ఈ సంవత్సరము 17 లక్షల
10-00 a.m. టన్నులు ప్రొక్యూర్ చేశారు. దానిలో 5 లక్షలు కేంద్ర ప్రభుత్వానికి పోతుంది. మిగతా 12 లక్షలు మీకు వస్తాయి. అయితే యీ రెండు రూపాయల స్కీములో ఒక కోటి కుటుంబాలకు 25 కిలోల చొప్పున యివ్వాలంటే 20 లక్షల పైచిలుకు టన్నులు కావాలి. మిగతా 8 లక్షల టన్నులు అంతకుమించి ప్రొక్యూర్ చేయడానికి ఏ రేటు ప్రకారము రైస్ మిల్లర్సుకు యిచ్చారు? దాని వల్ల ఎంత ఖర్చు అయింది? యీ 12 లక్షల టన్నుల కొరకు ఎంత ఖర్చు అయింది. ఆ వివరాలు చెబుతారా?

శ్రీ ఎన్. టి. రామారావు :— అప్పుడు నిర్ణయించిన రేటు 126 రూపాయలు క్వింటాల్ కి. తరువాత రైతులకు గిట్టుబాటు లేదు ఆ ధర అనే వుద్దేశముతో 20 రూపాయలు ధాన్యం ధర ఎక్కువగా పెంచడం జరిగింది. ఒకవేళ ఆ ధరకు మిల్లులకు పడకపోతే కోఆపరేటివ్ సంస్థల వారు కొనాలని ఆదేశాలు యివ్వడం జరిగింది. ఆ తరువాత యీనాడు 175—185 మధ్యన ధర పెరిగింది. రైతుకు పరిశుద్ధమైన ఎక్కువ ధర లభిస్తుంది. కాబట్టి బియ్యం ధర పెరగడములో ఏమి ఆశ్చర్యం లేదు. ఎందుకంటే రైతుల సంక్షేమం చూచినప్పుడు రైతులకు ఎక్కువ మద్దతు చెప్పాలనుకున్నప్పుడు దానికి అనుగుణంగా బియ్యం ధర పెరుగుతుంది. అయినప్పటికి యీనాటికి మూడు పట్టణాలలో ప్రజా సౌకర్యం కొరకు చేస్తున్నాము. హైదరాబాదులో హంస బియ్యం రూ. 2-65, విశాఖపట్టణములో రు. 2-70, విజయవాడలో రు. 2-60 వుంది. ఎంతవరకు ధరను అదుపులో అంతవరకు అదుపులో పెట్టడానికి ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. అంతేగాకుండా ఖరీఫ్ పంట యితర రాష్ట్రాలకు పోనీయకుండా ఆపినందువల్ల 4 లక్షల 31 వేల టన్నుల బియ్యం వున్నవి, పోతే రబీ పంట 2 లక్షల 50 వేల టన్నులు వున్నవి. ఇతర రాష్ట్రాలకు యీ బియ్యం పోనీయకుండా

ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. దానివల్ల మన రాష్ట్ర వినియోగార్థం వుంచిన బియ్యం మొత్తం 6 లక్షల 81 వేల టన్నులు ఇంకా రావలసి వున్నవని మనవి చేస్తున్నాను. ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు మన ధర చాలా అదుపులో వుంది, ఇంకా అదుపులో పెట్టడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:—అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు సుదీర్ఘంగా సమాధానం చెప్పినా నా మూటి ప్రశ్నకు సమాధానం రాలేదు. ఇప్పుడు 101 కోట్లు ఖర్చు అవుతూ వుంటే 12 లక్షల ప్రొక్యూర్‌మెంటుకు ఎంత ఖర్చు అయింది? మిగత వాటికి ఎంత ఖర్చు అయింది అంటే సమాధానం రాలేదు. ఈనాడు మసూరి 175-180 వుందని చెప్పారు. రైతులకు ఎక్కువ ప్రైస్ రావాలని మొట్టమొదటి నుండి మేము కోరుతున్నాము. రు. 175-185 రైతులకు ఎక్కువ ధాన్యము అమ్ముకున్నప్పుడు లేని విషయం ప్రభుత్వం గ్రహించిందా? ఇప్పుడు వుండే ప్యాడి ప్రైస్‌కు రైస్ అమ్మే ప్రైస్‌కు ఎలాంటి లింక్ లేని విషయం ప్రభుత్వం గుర్తిస్తుందా? That cannot be an explanation for the current soating prices of rice in the market.

శ్రీ ఎన్.టి.రామారావు:— ఈనాడు మొత్తం లెవీ క్రింద తీసుకున్న బియ్యం 16 లక్షల 20 వేల టన్నులు. ఆ ధర పెరగడం వల్ల బియ్యం ధర పెరిగిందని మనవి చేశాను. అయినప్పటికి ధరలను అదుపులో పెట్టడానికి చేతిలో వున్న నిలవను కూడ చెప్పాను. ప్రత్యేకంగా మిల్లర్సుకు మాత్రమే యీ ధర లభించలేదు. అప్పుడు వున్నంతలో వారు కొనుక్కున్నారు. ఈ ఎక్కువ ధర రైతులకు అందిందని సభవారికి మనవి చేస్తున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు:— ఇప్పుడు మార్కెటులో వున్న రేటు రైతులకు రేటు పెంచినందు వల్ల వుందంటారా లేకపోతే బ్లాకుమార్కెటులో రేటు పెంచినందువల్ల పెరిగింది అంటారా? దాని మీద ఏమి యాక్షను తీసుకోబోతున్నారు? దీనికి రిలేషను—యితర రాష్ట్రాలకు అక్రమ రవాణా చేస్తునందువల్ల విపరీతంగా బ్లాకు మార్కెటు చేయడం వల్ల ధరలు పెరుగుతున్నవి. అట్లా రైస్ మిల్లర్సు చేస్తున్న మాట వాస్తవమా? ఆంధ్రదేశములో యిలాంటి అక్రమ రవాణా జరిగిన సందర్భములో గత మూడు మాసాల్లో ఎన్ని లారీలను పట్టుకున్నారు? కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్రలకు పోతున్న అక్రమ రవాణాను పట్టుకొని ఏ రకమైనటువంటి చర్య తీసుకున్నారు? ఇక్కడ బ్లాకు మార్కెటు చేస్తూ అక్రమ నిలువలు చేస్తున్నారు కొన్ని లక్షల టన్నులు. ఇవాళ మార్కెటులోకి రానివ్వకుండా విపరీతంగా కంట్రోలు చేసి బ్లాకు హోర్డింగు చేసి కృత్రిమమైనటువంటి కొరతను సృష్టించి ధరలను పెంచడానికి ప్రయత్నము చేస్తున్నారు. ఈ అక్రమ నిలవలను బయటకు లాగడానికి, అక్రమ రవాణాను అరికట్టడానికి ఏ రకమైనటువంటి చర్యలను ప్రభుత్వం తీసుకుంటుంది?

శ్రీ ఎన్.టి. రామారావు :— బియ్యం నిలువ ఎంత వుందో వివరాలు అన్ని కలెక్టర్ల వద్ద విశదంగా వున్నవి. అక్రమ రవాణా విషయములో నిఘాసిబ్బందిని ఎక్కువ చేయడం జరిగింది. చాలా బియ్యపు లారీలను పట్టుకోవడం జరిగింది. ఏది

ఏమైనా సైనికంగా మనలను మనము రక్షించుకోకపోతే అటువంటి దుర్భిక్ష కరమైనటువంటి విధానం జరుగవచ్చు. లేదనడం లేదు, కాని ప్రభుత్వ దృష్టికి వచ్చినప్పుడు కట్టుదిట్టమైనటువంటి చర్యలు తీసుకుంటున్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:— ప్రధానమైనటువంటి విషయం, ముఖ్యమంత్రిగారు దాటవేస్తున్నారు. ఇవాళ మార్కెటులో వుండే రేటు రైతులకు ముట్టలేదని పదే పదే చెబుతున్నా, వారికి తెలియడం లేదా, లేకపోతే తెలిసినా కావాలని గమ్మున వూరుకుంటున్నారో అర్థం కావడం లేదు. మార్కెటులో ప్యాడి వచ్చినప్పుడు రైతులవద్ద వున్నప్పుడు కొన్న రేటు 146. వ్యాపారస్తులు కొన్నారు. ఇవాళ మార్కెటులో వున్న రేటు 185 రూపాయలు వాస్తవమా? దానివల్ల లాభపడేది ఎవరు? కొనుకున్న వ్యాపారస్తులు, మిల్లరు. ఆరోజు రైతు 146 చొప్పున యిచ్చి దెబ్బతింటే యివాళ వ్యాపారస్తులు 185 రూపాయలకు అమ్ముతూ, కంజ్యూమరుపైన రు. 3-50 లు వేసి చేస్తుంటే, ఎందుకు పెరిగిందంటే రైతుకు లాభం వచ్చింది గాబట్టి పికు పెరిగిందని లింక్ పెట్టి సమాధానం చెప్పే పద్ధతి వాస్తవానికి దూరంగా వుందని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. కావాలంటే స్టాటిస్టిక్స్ తెప్పించుకోండి. In January and February when the paddy has come into the market the price was 146. ఈ రోజు మార్కెటు ప్రైస్ 185 రూపాయలు వుంది. ఈ లాభం మిల్లర్ల చేతిలోకి పోతుంది. దానిని అదుపు చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారంటే ముఖ్యమంత్రిగారు స్పష్టమైనటువంటి సమాధానం యివ్వడం లేదు. రైతులకు 20 రూపాయలు ఎక్కువ యిచ్చినా కే. జి 20 న. పై. పెరిగిన అర్థం చేసుకోవచ్చు. Here there is an abnormal increase of Rs.1/- per K.G. The same profit has not gone to the farmer. వారి లెక్కల ప్రకారం లాస్టు యియర్ రు.2-92 పైసలు వుండినది. At that time the price of paddy per quintal during previous Govt was around 136. అంజయ్యగారు వున్నపుడు రు. 36 కు అమ్మినారు—20 రూపాయలు ప్రభుత్వం యిచ్చినప్పుడు—అప్పుడు రు.2-92 కిలో అమ్మినారు. మీరు వచ్చిన తరువాత 20 రూపాయలు పెంచారు, బాగానే వుంది ఇప్పుడు 146 అయితే మీరు చెప్పిన దాని ప్రకారము 322 వుంది. Why this difference? who is exploiting the consumer as well as the farmer అనే విషయం ప్రభుత్వం గుర్తిస్తున్నదా? మీ వద్ద వున్న స్టాకును మార్కెటులోకి రిలీజ్ చేసి హైదరాబాదు విశాఖపట్టణము, విజయవాడలో రు.2-65 లకు అమ్మించవల్లే ఇన్ని మేజరు టౌన్సులో అమ్మించడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎన్.టి. రామారావు:— అందుకే బఫర్ స్టాక్సు పెట్టుకోవడం జరిగింది. ఎప్పుడైనా అవసరమైతే మార్కెటులో ధరలు పెరిగితే వాటిని రిలీజ్ చేసి ధరలను అదుపులోకి తీసుకురావడానికి ఏదైనా ధర పెరిగిన మాట యథార్థము. ఏ విధంగా ఎంత మంది వ్యాపారులకు లాభం వెళ్ళి పోతుందనే దాని కంటే రైతు సంక్షేమానికి 20 రూపాయలు యిచ్చినప్పుడు ధాన్యం ధర పెరిగి పోతుంది. ప్రభుత్వానికి వచ్చిన వివరణ ప్రకారము రైతులకు యీ ధర పెరుగుతున్నది అనుకుంటున్నాము. మొన్న నెల్లూరులో కూడ బయట రవాణాకు ధాన్యానికి

పర్మిట్లు యివ్వమంటే పనికిరాని రద్దీ తాలూకు పంట ధాన్యానికి ప్రత్యేకంగా పర్మిట్లు యివ్వడం జరిగింది. రైతు సంక్షేమమే ధ్యేయంగా పెట్టుకొని వారికి పరిపూర్ణంగా ఎక్కువ ధరలు లభించాలనే భావముతో ప్రభుత్వం ఆచరణ విధానాన్ని చేపట్టిందని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి (శ్యాంపేట):— అధ్యక్షా, సివిల్ సప్లయిస్ కార్పొరేషను బ్లాక్ మార్కెట్ చేస్తున్నది. బజారులో క్వింటాలు బియ్యం 365 రు. లకు అమ్మడంవల్ల ఈ ధరలు పెరుగుతున్నాయి. కనుక దానిని తగ్గించడానికి ప్రయత్నం చేస్తారా? 10 10 a.m.

శ్రీ ఎన్. టి. రామారావు:— ప్రభుత్వం అన్ని విధాల కట్టుదిట్టమైన చర్యలు తీసుకొంటుంది. కోర్టు ఆర్డరు కూడా వచ్చింది. లెవీకి సంబంధించిన బియ్యం వరకు ప్రభుత్వం ఎటువంటి ధర అయినా నిర్ణయించవచ్చు కాని లెవీ ఫ్రీ రైసుకు ప్రభుత్వం ధర నిర్ణయించే అధికారం లేదని ఆర్డరు కోర్టువారు ఇచ్చారు. ఆ కోర్టు ఆర్డరు కొంచెము ఇరకాటముగా ఉందని సభవారికి మనవి చేస్తున్నాను.

శ్రీ కె. నరసింహా రెడ్డి (భువనగిరి):— రైతులకు 20 రు. లు సబ్సిడీ ఇచ్చినప్పుడు వ్యాపారస్థులు కొనుగోలు చేయుటకు ముందుకురాని పరిస్థితులలో కోఆపరేటివ్ సంస్థల ద్వారా ధాన్యం కొనిపించారు. అప్పుడు 142 రు. ల నుంచి 146 రు. ల వరకు రైతులు అమ్ముకున్నారు. ఆనాడు పెద్ద పెద్ద వ్యాపారస్థులు కొనుక్కొన్న ధాన్యానికి ఇప్పుడు 180 రు. ల ధర ఉంది. ఇది రైతుల సంక్షేమానికి పనికి వస్తుందా లేక వ్యాపారస్థుల సంక్షేమానికి పనికి వస్తుందా? ఈ విషయం ఆలోచించి ఈ ధరలను కంట్రోలు చేయడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు:— అలాగే.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :— ఈనాడు సెప్టెంబరులో ఉన్నాము. ఇంకా 8 మాసాల కొరత. ఇప్పుడు ధరలు పెంచడం అంటే ఉన్నవాళ్లకు లాభం చేయడమే. ఫ్రీ మార్కెట్‌లో బియ్యం కిలో 3-50 పైసలవరకు వెళ్ళిపోయింది. దీనివల్ల వ్యవసాయదారులకు కొంత లాభమేనని ముఖ్యమంత్రి గారు అంటున్నారు. ఆనాడు మధ్యదళారీలు, మిల్లర్లు చౌకగా హార్వెస్టు టైములో కొనుక్కున్నారు. ఈ పద్ధతివల్ల మధ్యదళారి లాభపడతాడు. సామాన్యమైన కొనుగోలుదారులు. ఎంతో నష్టపోతారు. ఈ విషయాన్ని క్యాచ్ చేయడానికి మీరు తటపటాయిస్తున్నారు. ఈ పరిణామం అంతా ప్రభుత్వం మీద రిఫ్లెక్టు అవుతుంది. డిసెంబరువరకు ఈ విధంగా ఉంచి రైతులకు లాభం కలిగించే స్థితిలో ఉన్నారా? దీనిమీద చర్చించాలి. లేకపోతే కిలో 4 రు. లు అమ్ముతుంది. కేరళ కాని మద్రాసు కాని స్కేర్సిటీ ఉన్న ప్రాంతాలు. మనకు పంట అదనంగా ఉంది. ఇది ఆలోచించండి. అపార్థాలకు దారితీసే పరిస్థితి ఉందని మనవి చేస్తున్నాను.

MISAPPROPRIATION OF RS. 5 LAKHS IN NANDYAL SUGAR FACTORY

150–B

S.N.Q. No. 2584–R :—Sarvasri Md. Rajab Ali, G. Mallesh (Asifabad) B. Bhupathi Rao, V. Abbaiah (Burgumpahad), G. Venkateshwara Rao (Vinukonda), M. Omkar, Smt. Mallu Swarajyam, M. Ramkishan Rao, M. Sanjeeva Reddy (Nandyal), V. Rama Bhupal Chowdary (Kurnool), N. Prakash Jain (Adoni), B. Narsimha Reddy (Koilakuntla):—Will the Chief Minister be pleased to S'a'e:

(a) whether it is a fact that a missappro priation tothe exten t of Rs. 5 lakhs have taken place in Nandyal Sugar Factory;

(b) Whether any enquiry has been conducted and if so, the action taken thereon;

(c) Whether it is a fact that a sum of Rs. 28,000/- was lost in theft in that factory previously; and

(d) If so, the action Government has taken in this regard?

శ్రీ ఎన్. టి. రామారావు:—

(ఎ) చెరకు తూకంలో అవకతవకలు జరుగుతున్నట్లు, రాని చెరకు వచ్చినట్లు లెక్కలలో చూపినట్లు కొన్ని ఆరోపణలు అందాయి

(బి) ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టరు, ఈ విషయమై విచారణ జరుపవలసిందిగా ప్రధాన వ్యవసాయ అధికారిని ఆదేశించారు. పై ఆరోపణలను ప్రత్యేకంగా దృష్టిలో వుంచుకొని ఫ్యాక్టరీ వ్యవహారాలను 1964, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 52వ విభాగం క్రింద తనిఖీ చేయవలసిందిగా కడపలోని చెరకు ఇన్‌స్పెక్టరును చక్కెర శాఖ డైరెక్టరు, చెరకు కమీషనరు ఆదేశించారు. విచారణ, తనిఖీ ఇంకా పూర్తి కావలసి వుంది.

(సి) 4–3–1982వ తేదీన రూ. 29,952.46 పైసలు నగదు దొంగతనం జరిగింది.

(డి) 5–8–1982వ తేదీన ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టరు స్థానిక పోలీసులకు ఫిర్యాదు దాఖలు చేశారు. నగదు దగ్గర వుంచుకొనేటందుకు బాధ్యుడైన క్యాషియరును దొంగతనం జరిగిన మీదట సస్పెండు చేయడం జరిగింది ఆయన ఇంకా సస్పెన్షనులోనే వున్నారు. పోలీసులు ఆ కేసును "ఆచూకీ తీయలేని నేరంగా" పరిగణించి ముగించారు. ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టరు శాఖాపరమైన విచారణకు ఆదేశించగా విచారణ చురుకుగా కొనసాగుతున్నది. ఈ సహకార చక్కెర ఫ్యాక్టరీకి దొంగతనం మూలంగా సంభవించిన నష్టానికి బాధ్యులైన వారిని నిర్ణయించే విషయం ప్రత్యేకంగా దృష్టిలో వుంచుకొని 1964, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం (52)వ విభాగం క్రింద ఫ్యాక్టరీ వ్యవహారాలపై తనిఖీ జరపవలసిందిగా కడపలోని చెరకు ఇన్‌స్పెక్టరును చక్కెర శాఖ డైరెక్టరు చెరకు కమీషనరు ఆదేశించారు. తనిఖీ నివేదిక ఇంకా అందవలసి వుంది.

శ్రీ బి. భూపతి రావు:— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతూ దుర్వినియోగం జరిగిందనీ అన్నారు. నంద్యాల షుగర్ ఫ్యాక్టరిలో 5 లక్షల రూ. ల దుర్వినియోగం జరిగిందని మేము చెప్పాము. అది యదార్థం అవునా కాదా? అక్కడ దొంగతనం 28 వేల రు.లు జరిగిందని చెప్పాము. అది ఎంత జరిగిందో చెప్పలేదు. వారిమీద చర్య తీసుకొంటున్నామని అన్నారు. ఆ కర్మాగారంలో లక్షల కొలది దుర్వినియోగం జరుగుతూ ఉంటే, దొంగతనాలు జరుగుతూ ఉంటే ప్రభుత్వ ధ్యేయం ఎట్లాగ నెరవేరుతుంది.

శ్రీ ఎన్.టి.రామారావు:— 28,952-46 పైసలు దొంగతనం జరిగిన మాట వాస్తవం. దీనికి ఒక విధమైన కుట్ర, మోసం జరిగిందని నేను సభ్యులకు మనవి చేస్తున్నారు. 360 వాహనాల మీద ఈ చెరకు రవాణా అయిందని లెక్కలు ఉంటే ఆ వచ్చిన వాహనాల నెంబర్లు పరిశీలిస్తే అవి మోటరు సైకిళ్ల నెంబర్లు, అంబాసిడర్ కార్ల నెంబర్లు— ఈ విధంగా ఉన్నాయి. వీటినిబట్టి ఎంత దూరుపమైన అన్యాయం జరిగిందో మనకే అర్థం అవుతుంది. ఇప్పటికి ఆ మొత్తం వచ్చినటువంటి ఈ 360 వాహనాలలో 128 మాత్రం పరిశీలించడం జరిగింది. ఈ 128 నంబర్లు పరిశీలించగా 10-20 a.m. ఆ 128 వాహనాల వల్ల ఫ్యాక్టరీ లోనికి చేరబడింది. అనుకుంటున్నటువంటి ఆ చెరుకు మొత్తం కాలుక్యులేషన్ వేస్తే అది సుమారుగా 92,000 రూపాయలు అంటే 595 టన్నులు చెరకు వచ్చినట్లు వారు అక్రమ లెక్కలు వ్రాశారు. దీని వల్ల సంభవించిన నష్టము 92 వేలుగా తేలింది. ఇది ముందు మనవి చేశాను. 320 వాహనాలలో ఇప్పటికి ఎంక్వయిరీ చేసింది. 128 వాహనాలు. ఇప్పుడు ఇంకా ఎంక్వయిర్ చేయువలసింది 232 వాహనాలు ఉన్నాయి. అది మొత్తం వీటి ఎంక్వయిరీ జరిగితే గాని ఎంత మొత్తము నష్టము వచ్చిందో కూడా తెల్పడానికి వీలు కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— ఈ నంధ్యాల షుగర్ ఫ్యాక్టరీ యొక్క ఎగ్జిక్యూటివ్ చీఫ్ ఎవరు? Since Prima-facie allegations have been proved, what action has been proposed, pending further enquiry. For the purpose of facilitating a fair enquiry, this concerned person must be suspended. Has it been done?

శ్రీ ఎన్.టి. రామారావు :— ఇప్పుడు క్రొత్త ఎం.డి.గారు వచ్చిన తరువాత ఈ విషయం ఎంక్వయిరీ చేయడం జరిగింది. వారు ఎంక్వయిర్ చేయడంలోనే ఈ యదార్థాలు అన్ని బయట పడ్డాయి. కాబట్టి విచారణ పూర్తి అయిన తరువాత ఏ విధమైనటువంటి చర్య తీసుకోవాలి, ఎవరు బాధ్యులు దీనికి, ఇది వరకు కొంత కాలము అసలు మేనేజింగు డైరెక్టరుగా నియమించడం జరగలేదు, కొంతమందిని, ఇద్దరిని వేస్తేనేమో వారు అక్కడ ఉండము అని చెప్పి నిరాకరించడంతో ఆ పదవి ఖాళీగానే ఉంటూ వారి చేతనే అది నిర్వహించబడుతూ వచ్చింది. ఇప్పుడు క్రొత్త మేనేజింగు డైరెక్టరుగా సోమేశ్వర శర్మ గారిని వేసిన తరువాత 4 ఏప్రిల్ నుంచి వారు పదవి బాధ్యతలను స్వీకరించిన తరువాత ఈ అవకతవకలన్నీ దృష్టికి తీసుకురాబడిన తరువాత వారు ఎంక్వయిరీ

చేస్తే తెలినటువంటి విషయాలు కాబట్టి విచారణ పూర్తి అయిన తరువాత ప విధమైనటువంటి చర్య తీసుకోవాలి, ఎవరు దీనికి బాధ్యులు అనే విషయంతో తగు చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి సమాధానము ద్వారా మేము అర్థము చేసుకున్నది ఏమిటంటే ఈ అవకతవకలు జరిగినప్పుడు రెగ్యులర్ ఎం.డి. లేరు అని అప్పుడు ఇన్ చార్జి ఎం.డి. ఎవరు? వారు ఇంకా ఆ ఫ్యాక్టరీలోనే ఉన్నారా? వారి పేరు ఏమిటి? వారిపైన ఏమైన చర్య తీసుకున్నారా?

శ్రీ ఎన్.టి. రామారావు:— ఎం.డి. నాయుడుగారు అని ఉండే వారు అక్కడ ముందు. వారిని నిజామాబాదు ట్రాన్స్ఫరు చేశారు. ఆ తరువాత ఎల్.ఎన్. రెడ్డి గారు అని అక్కడ ఉద్యోగానికి పోస్టింగు ఇస్తే వారు అక్కడికి వెళ్లలేము అని చెప్పారు. ఈ లోగా ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుని ఇన్‌చార్జిగా ఉండమనడం జరిగింది. ఆయన శ్రీ పి. బసిరెడ్డి గారు. 1982 ఆగస్టు 6 నుంచి 8 ఫిబ్రవరి 1983 వరకు ఆ బాధ్యతలో ఉన్నారు. ఆ తరువాత కె. సూర్య నారాయణ, జనరల్ మేనేజర్ డిస్ట్రిక్టు ఇండస్ట్రీస్ సెంటరును ఆ ఎం.డి. గా ఎడిషనల్ చార్జి ఇస్తూ వారిని నియామకం చేయడం జరిగింది. ఈ 4 ఏప్రిల్ నుంచి అసలు పెర్మనెంటు ఎం.డి.గా ఆ పోస్టులో పూర్తి కాలంగా అక్కడ ఉండ డానికి టి. వి. హెచ్. సోమేశ్వర శర్మగారిని రెగ్యులర్ ఎం. డి. గా నియమించడం జరిగింది. వారి హయాము లోనే ఈ విచారణ అంతా బయటికి రావడం, కొన్ని అవకతవకలు ఉన్నాయని తెలియజెప్పడంతో విచారణ చేయడం జరిగింది. విచారణ జరుగుతున్నది అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:— అసలు పాయింటు ఏమిటంటే ఈ అవకతవకలు జరిగిన కాలములో ఎవరు ఎగ్జిక్యూటివ్ చీఫ్ గా రెగ్యులర్ గా గాని ఇన్‌చార్జిగా గాని ఉన్నారు? అది చెప్పలేదు. ఆ టైములో ఎవరు ఉన్నారు అనేది చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్:— ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు అని చెప్పారు.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:— ఆ ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు ఆ ఫ్యాక్టరీలో ఉన్నారా? ఉన్నట్లయితే ఫెయిర్ ఎంక్వయిరీ ఎలా అవుతుంది.

శ్రీ ఎన్.టి.రామారావు:— సూర్యనారాయణగారు ఉన్నారు. అప్పుడు ఆ కాలం పెర్మనెంటు ఎం.డి.గా ఎవరు లేరు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— ఇన్‌చార్జిగా ఎం.డిగా ఉన్నప్పుడు జరిగింది.

శ్రీ ఎన్.టి. రామారావు:— ఆ ఎంక్వయిరీ పూర్తి కావాలి.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— ఇన్ చార్జి ఎం డి. గా ఉన్న ఆయన ఎవరైతే ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుగా ఉన్నారో ఆయన యింకా అదే ఫ్యాక్టరీలో

ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుగా ఉంటే అప్పుడు ఎంక్వయిరీ జరిగేప్పుడు అనుమతి ఎంక్వయిరీలో కలగచేసుకునే అవకాశం ఉంది కాబట్టి వారిపై చర్య తీసుకుంటారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎన్.టి.రామారావు :— ఇప్పుడు ఆయన అక్కడలేరు, అధ్యక్షా. ఆ పదవిలో పెర్మనెంటు ఎం.డి.గా ఇంకొకరు పోస్టు అయి వచ్చారు. సోమేశ్వర శర్మగారు అని మనవిచేశాను. బసిరెడ్డిగారు ట్రాన్స్‌ఫరు అయిన తరువాత ఎడిషనల్ చార్జిగా వెస్తేసూర్యనారాయణగారిని ఇక్కడ నియమించారు. ఆ కాలంలోనే జరిగింది అది. అవకతవకలు అన్ని కూడాను. ఆ విషయాలను తరువాత పెర్మనెంటుగా వచ్చినటువంటి సోమేశ్వర శర్మగారు కండక్టు చేస్తున్నారు అని మనవి చేస్తున్నాను.

శ్రీ బి.హెచ్. భూపతిరావు :— మేము అడిగింది ఏమిటంటే 5 లక్షలు రూపాయలు దుర్వినియోగం అయింది అని అన్నారు. ముఖ్యమంత్రిగారు రు. 98 వేలు దుర్వినియోగం అయింది అన్నారు. తరువాత 28 వేలు దొంగతనము జరిగింది అంటే రు. 29 వేలు చిల్లర అని చెప్పారు. సంతోషం. రు. 98 వేల రూపాయలు దుర్వినియోగం 29 వేల రూపాయలు దొంగతనం. ఇది ప్రాథమికంగా తేలిపోయింది. ఈ తేలిన వారిని కనీసం సస్పెండు చేశారా? అని అడుగుతూ ఉన్నాము.

శ్రీ ఎన్.టి.రామారావు :— అధ్యక్షా, ఇప్పుడు ఒకరి హయాములో జరిగింది. వారేమో ఇక్కడ ఉద్యోగంలో లేరు. ఎలాగో వారి ఉద్యోగంలోనికి వారు వెళ్లారు. వీరు ఎం.డి గారు వచ్చారు కాబట్టి ఇక సస్పెండు చేయవలసిన అవసరం లేదు. ఇక కేష్ 29 వేలు విషయంలో ఎవరైతే కేషియరుగారి చేతిలో ఈ దొంగతనము జరిగిందని అరోపించబడిందో ఆయనని వెంటనే సస్పెండు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్.సంజీవరెడ్డి (నంధ్యాల్) :—అధ్యక్షా, ఈ నంధ్యాల షుగర్ ఫ్యాక్టరీ అనేది నా నియోజక వర్గంలో 1964 వ సంవత్సరంలో ఏర్పరచారు. కాని రెండు సంవత్సరముల క్రిందట అక్కడ బోర్డు ఆఫ్ డైరెక్టర్సు ఎన్నుకోబడ్డారు. ఆ బోర్డు ఆఫ్ డైరెక్టర్సు వచ్చినప్పటినుంచి అక్కడ ఒక పెద్ద గూడుపుఠాణిగా తయారయి ఒక దౌర్జన్యం చేస్తూ ఈ మిస్‌ఎప్రోప్రియేషన్సు ఈ తెప్పుకి వారు కారకులు అయినారు అని నేను ముఖ్యమంత్రిగారికి విన్నవిస్తున్నాను. ఈ 5 లక్షలు నష్టము వచ్చింది అంటే వారు అక్కడ ట్రాన్సుపోర్టు చార్జెస్ 364 వరకు అని ముఖ్యమంత్రిగారు చెప్పారు. వాటిలో కొన్ని స్కూటర్సు, కార్సు, జీపులు ఇక్కడ హైదరాబాదులో నివశించే మాజీ మంత్రుల కార్లు నంబర్లు కూడా వీటిలో ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు 98 వేలు నష్టము అయింది అన్నారు. కాని రూ. 98 వేలు నష్టము అంటే ట్రాన్సుపోర్టు చార్జెస్ మాత్రము రూ. 98 వేలు కాని కేసుకి ఇచ్చిన ప్రయిసు వారు లెక్క కట్ట లేదు. ముఖ్యమంత్రి కేసుకి ఇచ్చినడబ్బు లెక్కకడితే దగ్గర దగ్గరగా 125 వెహికిల్సులో 64 వెహికిల్సు తేలాయి, ఫాల్సు క్రింద. వాటి ఖరీదు ఇప్పటికి దగ్గర దగ్గర నాలుగు లక్షల రూపాయలు

నష్టము అయింది ఆ ఫ్యాక్టరీకి ఇంకా 364 వెహికిల్సుని అట్లా లెక్క వేస్తే వాటిలో ఇంకా ఎన్ని తప్పు నంబర్లు వస్తాయో? అది తరువాత ఇంకా దగ్గర దగ్గర 10 లక్షల వరకు నష్టానికి స్కోపు ఉందని కూడా నేను ముఖ్యమంత్రిగారికి ఈ సందర్భంలో విజ్ఞప్తి చేస్తున్నాను. అంతేకాకుండా అక్కడ అవుట్ గేట్ దగ్గర ఒక నంబరు లోపల వేయింగు దగ్గర ఇంకో నంబరు అక్కడ దాకా తీసుకుపోయిన తరువాత ఇంకో నంబరు ఈ విధంగా వేరు నంబర్లు వల్ల 1981-82 లో 40 లక్షలు నష్టము వచ్చింది. 1982-83 లో 65 లక్షలు నష్టము వచ్చింది. నేను లెక్కలు వేశాను దీనికి నేను చెప్పేది ఏమిటంటే బోర్డు ఆఫ్ డైరెక్టర్సు అక్కడ నిర్లక్ష్య భావముతో రైతులను నానా బాధలు పెడుతూ వారి ఇష్టము వచ్చినట్లు అక్కడ నడవడిక చేస్తున్నారు. నేను ముఖ్యమంత్రిగారికి విన్నపం చేసినట్లుగా త్వరగా అక్కడ బోర్డు ఆఫ్ డైరెక్టర్సును రద్దు చేయడము. లేకుంటే ఒక స్పెషల్ ఆఫీసరుని వేసి — ఇప్పుడు ఆ సుగర్ ఫ్యాక్టరీ మూత పడే స్థితికి వచ్చింది. సిబ్బందికి జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదు. దావాలు కూడా వేశారు. రైతులకు 20 లక్షల రూపాయలు బాకీలు పడినారు. సుగర్ ఫ్యాక్టరీ వారు. కంట్రాక్టర్సుకి కూడా 45 లక్షల రూపాయలు ఇవ్వవలసి ఉంది. చాల అవకతవకలు జరుగుతున్నాయి. వీటిని రెక్టిపై చేయాలని ముఖ్యమంత్రిగారికి ఈ సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్.టి.రామారావు:— అధ్యక్షా, గౌరవ సభ్యులు వారికి తెలిసిన వివరాలు ఇంకా ఏవైనా కనుక ఉంటే వారిని దయచేసి నాకు అందివ్వవలసిందిగా కోరుతున్నాను. ఎంక్వయిరీ జరిగే సమయంలో వారు కనుక అటువంటిది ఏదైనా వారికి పూర్తిగా తెలిసిన విషయాలు ఉంటే అందజేస్తే చాల సహకారిగా ఉంటాయి. తగు విధమైనటువంటి శ్రద్ధతో ఈ విషయం పరిశీలన చేయబడుతుంది. శిక్షాస్మృతి కూడా అమలు చేయబడుతుందని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను.

శ్రీ పి. రాజగోపాలు (గూటి):— అధ్యక్షా, స్టేటు కమిషనరుగారికి డైరెక్టరుకి ఒక విజ్ఞాపన ఇచ్చాను. దానిపై వెంటనే ఏక్షను తీసుకుని ఉంటే 5 లక్షల రూపాయలునష్టము వచ్చేది కాదు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— అధ్యక్షా, ఇప్పుడు ఆ మేనేజిమెంటువారు దాదాపు 20 లక్షల రూపాయలు ఇవ్వవలసి ఉంది. ఆ రైతులకు 20 లక్షలు ఇవ్వడానికి ప్రభుత్వం ఏమైనా ఏక్షను తీసుకుంటుందా? రెండవది, ఈ సుగర్ ఫ్యాక్టరీకి 5 వేల ఎకరాలు అవసరం ఉంటుంది షుగర్ కేన్ పండించడానికి, కాని ప్రస్తుతం ఆ మేనేజిమెంటు అవకతవకలవల్ల 500 ఎకరాలలోనే షుగర్ వేశారు. కాబట్టి ఫ్యాక్టరీ మూత పడే అవకాశం ఉంది. మరి ప్రభుత్వం ఫ్యాక్టరీ రన్ చేయాలి అంటే ఏమి చర్యలు తీసుకుంటుందో గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పాలి.

శ్రీ ఎన్.టి.రామారావు:— ఈ విషయం పూర్తిగా పరిశీలిస్తామని మనవి చేస్తున్నాను.

## MATTERS UNDER RULE 329:

**re:** Illegal lock-out from 6-8-83 in Coal Chemical Complex of Singareni Collieries, Ramakrishnapuram, Adilabad District.

శ్రీ ఎన్. టి. రామారావు:— అధ్యక్షా, కోల్ కెమికల్ కాంప్లెక్స్ కర్మాగారంలోని బాయిలర్‌లో ఇంకా ఎక్కువ ఫైరు వచ్చేందుకు వీలుగా మరికొంత బొగ్గు వేయవలసిందని బాయిలర్ అటెండెంటు 6-8-1983 తేదీన బాయిలర్‌లో బొగ్గువేసే ఇద్దరు మజ్దూరను కోరాడు. 'ఫైర్ బెడ్' (కొలిమి) ను నిర్వహించడానికి తాము ఇదివరలో ఎంత బొగ్గు వేస్తున్నామో అంతే బొగ్గు వేస్తాము అంటు, ఎక్కువ వేసేందుకు ఆ మజ్దూర్లు నిరాకరించారు. ప్రతిషిఫ్టుకు అదనంగా మరొక మజ్దూరును నియమించాలని వారు కోరారు. ఈ అంశం మీదకోల్ కెమికల్ కాంప్లెక్సులోని పనివారు 6-8-83 తేదీ రెండవ షిఫ్టు నుండి చట్టవిరుద్ధంగా పనిని నిలిపివేశారు. ఈ అక్రమ సమ్మెను విరమించుకోవలసిందిగా పనివారికి నచ్చజెప్పడానికై అధికారులు చేసిన ప్రయత్నాలు ఏమీ ఫలించలేదు.

సమ్మె చేస్తున్న పనివారు 8-8-83 తేదీన ఆపరేటింగ్ సిబ్బంది, నిర్వహణ సిబ్బంది వంటి అత్యవసర కార్మికులను కూడా కర్మాగారంలోనికి పోనీయకుండా అడ్డుపడి, రెచ్చిపోవడంతో యీ పరిస్థితిని గురించి పోలీసులకు తెలియచేశారు. పోలీసువారు అచ్చటి పరిస్థితిని సమీక్షించి ముగ్గురు నాయకులను అరెస్టు చేశారు.

ఈ కర్మాగారం నిర్విరామంగా పనిచేసే రసాయనిక పరిశ్రమ అయినందువల్ల ఆపరేటింగ్, నిర్వహణ సిబ్బందిరాని కారణంగా దీనిని కూడా మూసివేయాల్సి వచ్చింది. హైదరాబాదులోని రీజనల్ లేబరు కమీషనరు, మంచిర్యాలలోని అసిస్టెంటు లేబరు కమీషనరుకు తెలియజేసిన తరువాత లాకౌట్ ప్రకటించడం జరిగింది.

19-8-1983 తేదీన రాజీ ప్రొసీడింగులు జరిగాయి. సమ్మె విరమించి 23-8-1983 తేదీ మొదటి షిఫ్టు పనికి హాజరయ్యేందుకు యూనియను ప్రతినిధులు అంగీకరించారు. బాయిలర్ హౌవుస్‌లో అదనపు మజ్దూరను నియమించాల్సిన అవసరం వుందా లేదా అనే అంశాన్ని పరిశీలించి వారు పనిలో చేరిన ఇరవై రోజుల్లోగా నిర్ణయించే విషయం కంపెనీకి చెందిన పారిశ్రామిక ఇంజనీరింగు శాఖకు అప్పగించడానికి, ఆ శాఖ నిర్ణయాలకు బద్ధులై వుండడానికి యాజమాన్యం అంగీకరించింది.

కోల్ కెమికల్ కాంప్లెక్స్‌లో 23-8-1983 తేదీన లాకౌట్ ఎత్తివేశారు. పని మామూలుగా జరుగుతున్నది.

శ్రీ జి. మల్లేష్:—అధ్యక్షా, ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న కోల్ కెమికల్ కాంప్లెక్స్‌లో చాలా కుంభకోణాలకు పుట్టినిల్లుగా తయారయింది. అది సింగ 10-30 a.m.
రేణి కాలరీస్ ఆధ్వర్యంలో జరుగుతోంది. కనుక రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగారికి చెప్పేదేమిటంటే అక్కడ రూ. 13 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి

చేసినటువంటి ఒక పెద్ద సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కోల్ కెమికల్ కాంప్లెక్స్ యేదైతే ఉందో దీనిలో అధికారుల అవినీతి తీవ్రంగా పెరిగిపోతోంది. అక్కడ చాలా చిన్న చిన్న సమస్యల మీద కార్మికులను రెచ్చగొట్టి సమ్మెలు చేయించి తాము చేసేటటువంటి ఆగడాలు బయటకు రానీయకుండా చేసేదానికి చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు చెప్పిన దానిలోనే వచ్చింది. ఇద్దరు కార్మికులు చేసే పనిని ముగ్గురు చేయాలనే అదనపు భారం అక్కడ మేనేజ్‌మెంటు చేయడం వల్ల సమ్మె ఒక షిఫ్ట్ జరిపితే 8 గంటలు సమ్మె జరిపితే వెంటనే యిల్లీగల్ లాకౌట్‌ను ప్రకటించవలసిన పరిస్థితి అక్కడ మేనేజ్‌మెంటుకు యేర్పడడం జరిగింది. ఇప్పుడు ఆ లాకౌట్‌లో కార్మికులు తమ జీతాలు పోగొట్టుకొని ఆర్థికంగా దెబ్బతిన్నారు. ఆ రకంగా దెబ్బకొట్టిన కార్మికులకు జీతాలు యిచ్చే విషయంలో యీ ప్రభుత్వం చర్య తీసుకుంటుందా? రెండవది ముగ్గురు ప్రాంతేయేతర వ్యక్తులను యెటువంటి ప్రకటనలు లేకుండా సి.సి. పర్సనల్ డిపార్టుమెంటు వారు యీ మధ్య రిక్రూట్ చేయడం జరిగింది. ఆ విధంగా ప్రకటనలు లేకుండా ఆ ముగ్గురిని రిక్రూట్ చేయడం వల్ల అక్కడ అసంతృప్తికి దారితీసింది. అందులో విపరీతమైన లంచగొండితనం వగైరా జరుగుతున్నాయి. దానిపైన ముఖ్యమంత్రిగారు యెటువంటి చర్య తీసుకుంటారో చెప్పాలి.

శ్రీ ఎన్.టి. రామారావు:— సింగరేణి బొగ్గుగనులలో చాలా అవకతవకలు జరుగుతున్నాయని విన్నాము. దానికి సంబంధించినంతవరకు అక్కడ మేనేజ్‌మెంటు, కార్మికులు కలిసి అసిస్టెంట్ లేబరు కమీషనరుగారి దగ్గర సెటిల్‌మెంటు చేసుకున్నారు. ఆ విషయం సెటిల్ అయిపోయింది. ఆ బొగ్గు గనులను క్రమబద్ధం చేసేందుకు యే విధానం తీసుకోవాలో ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అది కూడా కొద్ది రోజులలోనే నిర్ణయం చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ బి.హెచ్. భూపతిరావు: — రూ. 13 కోట్లతో పెట్టినటువంటి సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కాంప్లెక్స్‌లో ముగ్గురు ప్రాంతేయేతరులను నియమించినారు. అక్కడ మేనేజింగు డైరెక్టర్లు, ఆ ప్రాంతములో ఉన్నటువంటి ముగ్గురు అధికారులు కలిసి అక్కడున్న డబ్బును దుర్వినియోగం చేస్తున్నారు. అక్కడ ఉండే కార్మిక వర్గానికి రావలసిన లాభాలు రాకుండా చేస్తూ ఉంటే దానిని బయట పెడతారనే నెపముతో ముగ్గురు కార్మికులను సస్పెండు చేయడం దాని మూలంగా లాకౌట్ చేయడం, దానివల్ల కార్మికులు కొన్ని వేల రూపాయలు ఉపాధి కోల్పోవడం జరిగింది. రూ. 13 కోట్లు దుర్వినియోగానికి సంబంధించి విచారణ జరిపించడం ఒకటి, రెండవది లాకౌట్ టైములో జీతాలు ఇప్పించడం. కార్మికులు, మేనేజ్‌మెంటు కలిసి అసిస్టెంట్ లేబరు కమీషనరుగారి దగ్గర సెటిల్‌మెంటు చేసుకుంటే చేసుకోవచ్చును. కాని ముఖ్యమంత్రిగారి ద్వారా కాని లేబరు మినిష్టరుగారి ద్వారా కాని మరల సమగ్రమైన విచారణ చేయించి, యిప్పుడు నేను చెప్పిన దానిని ఎంక్వయిరి చేయించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా?

శ్రీ ఎన్.టి. రామారావు:—ఇదివరకే అవకతవకల గురించి ఒక కమీషన్‌ను యేర్పాటు చేయడం జరిగింది. గత ప్రభుత్వంలోనే ఆ అవకతవకలు యేమిటో నివేదిక అందచేశారు అది కూడా పరిశీలిస్తున్నాము. ఇంకా అవసరం అనుకుంటే ప్రత్యేకంగా అనుమానాలు ఉన్నటువంటి సంస్థల మీద వివరాలు అందచేయగల గిందని, యింకొక కమీషన్‌ను యేర్పాటు చేయడానికి యేమీ అభ్యంతరం లేదని దాని విషయం పరిశీలిస్తామని మనవిచేస్తున్నాము.

re: Alleged killing of Sri Yadgiri in Bachannapet Panchayat Samithi, Cheriyal Taluk, Warangal Dist.

Sri S. Jaipal Reddy:—Sir, I wish to draw the attention of the House to the killing of Sri Yadagiri by the police in a police station in Cheriyal taluk of Warangal District. We have been witnessing one frightening phenomenon i. e., increase in the rate of deaths of persons in police stations. Sri Yadagiri was by no means a gentleman. He was known to be a criminal. He was a person with a known criminal record. We have no sympathy with the record or background of the person. There is no need to draw a distinction between the background of the person and the manner of treatment to be meted out by the State to any citizen even if he be a criminal. He was kept in illegal confinement for 45 days. I can understand a minor, marginal violation of law to deal with criminals, but not a person being kept in illegal confinement for 45 days. He was subject to torture resulting in his death. The local people also knew the record of Mr. Yadgiri. But the treatment meted out to him was so brutal, so inhuman that not with standing his reputation, the people revolted and reacted and there ensued a clash, an inevitable clash between the police and the people. This had occurred after the new Government took over. After installation of the new government, one expected a welcome change in term and tenor of functioning of the police department. One expected the police department would respect the civil liberties of persons more. But, I am afraid, on the pretext of maintenance of the morale in the police department, all kinds of activities are sought to be swept in that garb. I, therefore, would like the Chief Minister not only to explain to the House, the circumstances leading to the death of Mr. Yadgiri but also given an assurance firmly that the police department would be instructed strictly in this regard, that the police department would henceforward desist from such patently illegal and inhuman activities.

శ్రీ సి. జంగారెడ్డి:—అధ్యక్షా, యాదగిరి అనే వ్యక్తిని 15-7-83న అరెస్టు చేశారు. అతను నాగిరెడ్డి పల్లె నుండి అత్తగారి యింటికి వస్తున్నపుడు జరిగింది.

మూడు దినాలు పోలీసుస్టేషన్‌లో వుంచారు. అతను హైదరాబాదులో రిక్షా లాక్కొని బ్రతుకుతుండేవాడు. నాగిరెడ్డిపల్లెకు వెళ్ళేదానికి మూడు రోజులు ముందుగా హైదరాబాదులో వున్నాడు; అది స్పష్టంగా కనబడుతున్నది. కొన్ని వేల రూపాయలు తీసుకొన్నాడనే అనుమానంపై అరెస్ట్ చేయడం, డబ్బు యివ్వక పోవడంతో పోలీసుస్టేషన్‌లో బాగా కొట్టడంతో కాలెయందగ్గర దెబ్బలు తగిలినట్లు నిన్న వరంగల్ మెడికల్ రిపోర్టు తెలుపుతున్నది. 45 రోజులు ఇతన్ని పోలీసు స్టేషన్ లో వుంచవలసిన అవసరము ఎందుకు వచ్చింది. ఇష్టమువచ్చినట్లు కొట్టడం వల్ల దెబ్బలు బాగా తగలడంవల్ల, అవి మానేవరకు స్టేషన్‌లో వుంచినట్లు ఆ తరువాత కొత్త లుంగీ తీసుకొని వచ్చి ఉరివేసుకొన్నట్లు మెడికల్ రిపోర్టు తెలుపుతున్నట్లు బుకాయించి చెబుతున్నారు. యాదగిరి పేద వాడు. అతను పోలీసు స్టేషన్‌లో చనిపోయాడని వినడంతో అక్కడి మాస్ అతని శవాన్ని అసెంబ్లీకి తీసుకొని రావాలని తొల్లి పెడితే, 144 సెక్షన్ పెట్టి, శవాన్ని అసెంబ్లీకి తీసుకొని రానియకుండా పోలీసులు అటకాయింపు చేశారు. చెరియాలలో వురివేసుకొన్నప్పుడు, పంచనామా చేశారాయని అడుగుతున్నాను? అది చేయలేదు. కనుక ఉరి వేసుకొన్నాడనేది వట్టి కట్టుకథ. దీనిపై న్యాయ విచారణ జరగాలి. పోలీసులు ఇదేవిధంగా ఇంకా కొన్నిచోట్ల చేశారు, అది కూడా రేపోమాపో రాబోతున్నది. పోలీసులే భక్షించే పరిస్థితి వచ్చింది. గత నెల 6వ తేదీన డి.ఎస్.పి. ఇంటి మీదదాడి చేస్తే అతనికి రక్షణ లేకుండా జరిగితే, ఇక సామాన్య ప్రజానీకానికి ఏమి రక్షణ వుంటుంది. ఈ విధంగా పోలీసులపై కఠిన చర్య తీసుకోవాలని, తీసుకుంటారని ఆశిస్తున్నాను.

**Sri A. Madan Mohan**:—One Mr. Yadgiri who was a rickshaw puller and eking out his livelihood for the past three years in Hyderabad was unfortuntely suspected of a petty theft and was taken into custody. Well, it is often said here that is a known K.D. May be, he was an habitual offender. There is a famoud maximum which you know, "Every. sinner has a past and every sin has future..." So, just because he was a habitual offender, he cannot be treated, the way he was treated by the local police. According to the representation that was made to us by the local people, it was not for a day or two or three, but continuously for 45 days he was kept in police lock-up without FIR being issued, he was kept in illegal confinement, subjected to third degree methods-tortured mentally and physically. And then this fact of having been kept in illegal confinement came to be known by the local people. I know the local area since it is a constituency adjoining mine. Not only have I spent number of years in those areas both as a student and a lawyer, I had my public life there. They are peace-loving people who do not unnecessarily like to get confronted or create confrontation themselves with the administration much less with the police department. Nevertheless, if the police has to take them for granted thinking that they will lie low, they

are sadly mistaken. They have justifiably risen to the occasion with anger and fury with this sort of injustice having been perpetrated by the police which cannot be forgotten by any civilised society. It is unfortunate that a government which had been advocating, vouch, safing in the name of the people that it will certainly be able to administer better, it would create protection to the common man, it would also fight for the civil rights of the citizen, such a party having come to power, if these things are continued to be perpetrated against an individual, I do not know how far this Government would justify its existence. I do not know how far this Government would be able to protect itself. There is vast difference from what they have said and what they are doing. When you are kicked up into power, a responsibility is also cast on your shoulders to see that what all you stood for is implemented as long as you are allowed to continue in power. It is an unfortunate situation.

The difficult part of the situation could be well appreciated by you and the Members of the House. When they wanted to bring the dead-body to the Assembly to focus the attention of the Assembly and also bring it to the notice of the great Chief Minister and impress on him to see that such injustices are arrested forthwith, they were not allowed by the local police to get even a vehicle not only from Cheriyal, Jangaon, Warangal but even from Siddipet, my constituency. If this type of harassment by the police continues, I do not know what will.... I do understand that the morale of the administration should be kept high. But that does not mean that they should take law arbitrarily without having regard to law and its recourse. That has to be protested by every individual who has a sense of civic consciousness and belief in democratic rights. The body, I am told was examined by a Medical Officer in a highly suspicious manner and they were forced to cremate the body so that there may not be traces to-morrow of a murder. The police wanted to justify that it was a matter of suicide and not murder.

This is an issue where a person has a lost his valuable life in the Police Station. I do not know the value of the human life. What is the value system of the present Government towards the human lives ? The S.P. is trying, to pursuade the local people about this incident. It is not too late for the Chief Minister to order Judicial Enquiry since no other enquiry could serve any purpose in eliciting the truth. In the meantime, let the S.I. and other Constables concerned be suspended since the suspension is not a punishment. As represented by the Hon'ble Member, if the local people or the 10-50 a. m.

Members of the Family are not satisfied with Magisterial or any other, Enquiries, the Government should be prepared for a Judicial Enquiry.

శ్రీ ఎమ్. రామకృష్ణారావు :— ఇది పౌరసత్వ హక్కుకు సవాలు. వరంగల్ జిల్లాలో చెరియాలలో జరిగిన విషయం ఇది. పోలీసులు చిత్త స్థైర్యము నిలబెట్టాలన్నపుడు ప్రజల స్థైర్యాన్ని కూడా నిలబడాలి. ఎందుకంటే చెరియాలలో యాదగిరి అనే రిక్షా పుల్లర్ పోలీసు స్టేషన్‌లో ఉరి తీసుకున్నట్లు చెబుతున్నారు. పోలీసు స్టేషన్స్‌లో అనేక చోట్ల యీ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత కూడ యిటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. పోలీసులు పౌర హక్కులు నిలబెట్టాలనే ఆలోచన చేయకుండా పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చి కొట్టడం. తరువాత గాయాలు నయమైన వరకూ పోలీసు స్టేషన్స్‌లో ఉంచడం జరుగుతోంది ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత 8 నెలలలో ఏమి చేయగలిగింది? ఈ పోలీసు వైఖరిలో ఏమీ మార్పురావడంలేదు. రెండు పార్టీలకు కొట్లాట వచ్చినపుడు ఒక పార్టీని తీసుకువచ్చి పోలీసులు కొట్టడం జరుగుతోంది. సూర్యాపేటలో మా పార్టీ సభ్యుడు తీసుకు వెళ్లి కొట్లాట జరిగిన తరువాత సరండర్ చేసినపుడు అతనిని కొట్టడం జరిగింది. అట్లాగే తాడేపల్లిలో పోలీసు స్టేషను పరిధిలో ఒక భూస్వామికి వ్యతిరేకంగా కరపత్రము వేస్తే భూస్వామి కాళ్లమీద పడి క్షమాపణ చెప్పుకునేదాకా పోలీసు స్టేషన్‌లో ఒకతనిని కొట్టడం జరిగింది ఆ విషయం డి. ఎస్. పి.కి, ఎస్. పి.కి చెప్పినా ఏమీ యాక్షన్ తీసుకోలేదు. ఇప్పటికేసులో యాదగిరి పోలీసు స్టేషనులో ఉరిపెట్టుకున్నాడు అంటున్నారు. పోలీసుస్టేషన్‌లో ఉరిపెట్టుకోవలసిన అవసరం ఏమిటి? 45 రోజులు పోలీసుస్టేషన్‌లో బ్రతికి ఉండి తరువాత యాదగిరి ఎందుకు ఉరిపోసుకున్నాడు? 45 రోజులు పోలీసు స్టేషన్‌లో ఉంచడంవల్ల యాదగిరి ఉరిపోసుకునే పరిస్థితిని పోలీసులే కల్పించారని ప్రభుత్వం గుర్తించుకోవాలి. ఇపుడు ఉరిపెట్టుకోవడం అనేది అబద్ధమని యిక్కడి సభ్యులు జంగారెడ్డిగారు చెప్పారు. ఉరిపోసుకోవడం అబద్ధమైనా, నిజమైనా 45 రోజులు యాదగిరిని పోలీసు స్టేషన్‌లో ఎందుకు ఉంచుకోవలసి వచ్చింది. అనేది విచారణ జరగాలని కోరుతున్నాను.

శ్రీ బి. సమ్మయ్య:—ఇపుడు చనిపోయిన యాదగిరి హరిజనుడు, పేద వాడు. రిక్షా లాగుకునేవాడు. పోలీసు స్టేషన్‌లో అతనిని 45 రోజులు ఉంచడంవల్ల యిది హత్య అని చెప్పకతప్పదు. అందువల్ల ఆ ప్రాంతంలోని పబ్లిక్ చాలా రియాక్షన్ అయినారు. ఇది పోలీసు స్టేషన్‌లో జరిగింది కాబట్టి కలెక్టరు, ఆర్. డి. ఓ. ల ద్వారా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేటు ఎంక్వయిరీ ద్వారా విచారణ జరిగితే నిజం తెలుస్తుందనే నమ్మకం లేదు కాబట్టి జుడిషియల్ ఎంక్వయిరీ ద్వారా విచారణ జరపాలి. అంతేకాకుండా సబ్ ఇనిస్పెక్టరును ఢిస్మిస్ చేసి అతనిని ప్రాసిక్యూట్ చేయాలి. యాదగిరి బీద కుటుంబంనుంచి వచ్చినవాడు కాబట్టి

ముఖ్యమంత్రిగారు అతని కుటుంబసభ్యుల పట్ల దయాదాక్షిణ్యాలు చూపి వారికి ఆర్థిక సహాయం చేసి, కుటుంబసభ్యులలో ఒకరికి ఉపాధి కల్పన చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు:—ఈనాడు సాంఘిక పరిణామాలు చూస్తే నేర ప్రవర్తన ఎక్కువ అవుతున్నది. సమాజంలోని అన్ని వ్యవస్థలలోనూ, సంస్థలలోనూ అశాంతి ఎక్కువగా ఉంది. నేరాల సంఖ్య కూడా పెరుగుతున్నది. ముఖ్యంగా యాదగిరి విషయంలో ఆలోచన చేస్తే 45 రోజులు పోలీసు స్టేషన్‌లో ఉండడం జరగలేదు. 27–8–1983వ తేదీన అతనిని అరెస్టు చేయడం జరిగింది. అతనిని అనుమాన పరిస్థితులలో అరెస్టు చేసారు. అతను 10,000 రూపాయలు తన భార్యకు యిచ్చినట్లు చెప్పడం అక్కడ సబ్ ఇన్‌స్పెక్టర్ అతని ఇంటికి వెళ్లి చూస్తే ఆ డబ్బు అక్కడ లేదు. అతను డైరెక్టుగా స్టేషన్‌కు వచ్చి చూసినప్పుడు యీ విధంగా ఉరిపోసుకున్నట్లు తెలిసి మెజిస్ట్రేట్‌ను తీసుకురావడం జరిగింది. యాదగిరి మధ్యాహ్నం 12 గంటల సమయంలో 8 అడుగుల ఎత్తునుంచి రెండు అడుగుల ఎత్తున ఉన్న కిటికీ ప్లాట్‌ఫారమ్ ఎక్కి లుంగీతో ముడివేసుకొని చచ్చిపోయినట్లు తెలిసింది. శవపరీక్ష జరిగింది. మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ జరుగుతున్నది. నేరాల సంఖ్య పెరుగుతున్నదనే భావంతో పోలీసు డిపార్టుమెంటును పటిష్ఠం చేసి ఆ డిపార్టుమెంటు క్రమశిక్షణతో మెలిగేలా చేయాలనే ఆలోచన చేస్తున్నాను. ఇక్కడ అనుమానాలు వ్యక్తం చేశారు కాబట్టి సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ చేయించి నివేదిక అందజేస్తానని మనవి చేస్తున్నాను.

Sri A. Madan Mohan:–C.B.,C.I D. enquiry itself is not enought The Chief Minister has to go little further and see that a Judicial Enquiry is ordered. In the meantime, action should be taken against the concerned Police S.I. and the Constables by placing them under suspension. There must be a Judicial enquiry on this incident.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :—యాదగిరి ఎందుకు చనిపోయాడు అని అడిగితే క్రైమ్ రేటు పెరిగిపోతోంది, ఆ విషయాన్ని అందరూ గుర్తించుకోవాలని ముఖ్యమంత్రిగారు అన్నారు. క్రైమ్ రేటు పెరగడానికి యాదగిరి చనిపోవడానికి ఏమి సంబంధం ఉందో నాకు అర్థం కావడం లేదు. మదన్ మోహన్‌గారు చాలా ఆందోళన వెలిబుచ్చుతున్నారు. నిజమే, ఎవరైనా ఆందోళన చెందుతారు. కానీ వారి హయాంలో కూడా పోలీసు స్టేషన్లలో ఉరి వేసుకున్న సంఘటనలు జరిగాయి. తెలుగు దేశం ప్రభుత్వంలో కూడా జరుగుతున్నాయి. పరిస్థితి అప్పుడు ఇప్పుడు ఒకేరకంగా ఉంది. మదన్ మోహన్‌గారు అంత బాధపడవలసిన పనిలేదు. 11-00 a.m.

శ్రీ ఎ. మదన్ మోహన్ :—తెలుగు దేశం వచ్చి 8 మాసాలు అయింది. ఇంకా వెంకయ్య నాయుడు గారు విశ్వదాభిరామ వినుర వేమ అనే ఉపన్యాసం ఇవ్వడం లేదు.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :— గతాన్ని మరచిపోవడం విజ్ఞుల లక్షణం కాదు. గతాన్ని మరచిపోవడం కొంత మంది అలవాటు. ఎవరి లక్షణం వారిది. పాత ప్రభుత్వంలో ఇటువంటి అన్యాయాలు, పోలీసు స్టేషన్లలో అక్రమాలు జరిగాయి. పోలీసు స్టేషన్లలో జనం ఉరి వేసుకోవడమేమిటి అంటూ మన ముఖ్యమంత్రిగారు ఎలక్షన్ సమయంలో ఎన్నో ఉపన్యాసాలు ఇచ్చారు. అయినా ఈ నాడు కూడా అటువంటి సంఘటనే జరిగింది. ఈ సంఘటన పట్ల ప్రభుత్వం యొక్క అప్రోచ్‌ను చూస్తే, మదన్‌మోహన్‌గారు చెప్పినట్లుగా, సైక్లోస్టయిల్డ్ పేపర్ ఉంటుంది. దాని మీద ఎవరు ఉరి వేసుకున్నా, వ్రాసి పంపుతారు పోలీసు డిపార్టుమెంటువారు. అదే రకంగా ఉంది. అటువంటి పద్ధతినే తిరిగి ఈ ప్రభుత్వం కూడా కొనసాగిస్తే, ప్రజల లిబర్టీ, ప్రాణానికి వారు ఇచ్చే ప్రాధాన్యత ఏమున్నదో అర్థం కావడం లేదు. నాకు 5 సంవత్సరాల అనుభవం ఉంది. పోలీసు స్టేషనులో జనం ఉరి వేసుకుంటూనే ఉన్నారు. మామూలుగా అయితే ఉరి వేసుకోవాలంటే, ఏ పడమట గదికో పోయి, ఎవరూ చూడకుండా, ఎత్తయిన దూలానికి ఉరి వేసుకోవడం జరిగేది. కాని ఈ సంఘటన చాలా విచిత్రంగా ఉంది. పోలీసు స్టేషనులో ఉరి వేసుకుంటె సేఫ్టిగా ఉంటుందనా? ఇటువంటి సమాధానం చెపితే ప్రజలు ఏమనుకుంటారో అనే కనీస జ్ఞానం కూడా పోలీసు డిపార్టుమెంటుకు లేదా? ప్రజల రక్షణ పట్ల ప్రభుత్వానికి నిజమైన బాధ్యత ఉండాలి. ఈ యాదగిరి పాత నేరస్థుడే కావచ్చును, ఎటువంటి వాడైనా నేరం రుజువు అయ్యే వరకూ మనుషులందరిని సమానంగా చూడాలి, ఆ వ్యక్తిని కొట్టి, చనిపోయే పరిస్థితికి తీసుకు రావడం అనేది చాలా దురదృష్టకరం.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—అసెంబ్లిలో ఒక సమస్య వచ్చినప్పుడు పోలీసు డిపార్టుమెంటు పంపిన స్టిరియో టైప్ వర్షన్‌నే ముఖ్యమంత్రి గారు అందించడం వల్ల సమస్య పరిష్కారం కాదు. ప్రయోజనం ఉండదు, ముఖ్యమంత్రిగారి మనసుకు ఏమనిపించిందో కాని, 27—8—83న అతడు అరెస్టయినాడు. ఇంత కంటే సత్యదూరమైన, హాస్యాస్పదమైన, సభకు అగౌరవం కలిగించేది మరొకటి ఉండదు. విషయం బయటకు వచ్చిన 24 గంటలకు ముందు అరెస్టు చేసినట్లు పోలీసు వారు రాస్తారు. అది అందరకూ తెలిసినదే. అయితే ఆ డేట్‌న అరెస్టు చేయలేదు. మేమందరం కూడా బాధ్యతాయుతంగా 45 రోజుల క్రితమే ఇల్లిగల్ కన్‌ఫైన్‌మెంట్ పెట్టారన్నాము. జంగా రెడ్డి గారు ఆ జిల్లా ఎం. ఎల్. ఎ. వారు కూడా చెప్పారు. లుంగీతో వెళ్ళలేదు. పాంటుతో వెళ్లాడు అది క్రొత్త లుంగీ అన్నారు. ఇదంతా చూస్తే, ఇదొక స్టేజ్ మానేజ్ అఫైర్‌గా కనబడుతోంది. సర్వరోగ నివారిణిగా అన్నిటికి ముఖ్యమంత్రిగారు సి.బి.సి.ఐ.డి. అంటారు. పౌరులు ఇటువంటి వాటిలో ఇరుక్కుంటె సి.బి.సి.ఐ.డి. అంటే అర్థం ఉంటుంది. కాని పోలీసు డిపార్టుమెంటు వారే ఇరుక్కుంటే, వారి మనస్తత్వం మనకు తెలిసినదే కనుక ఏ విధంగానైనా సరే పోలీసు డిపార్టుమెంటు మోరేల్

ప్రొటెక్ట్ చేయాలంటే, సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీవల్ల ప్రయోజనం ఉండదు. అందుచేత కనీసం ఒక ఇండిపెండెంట్ మెజిస్ట్రియల్ ఎంక్వయిరి చేయించాలి. తిరిగి మెడికల్ ఎగ్జామినేషన్ చేయించాలి. ఈ రెండూ చేయించమనండి.

శ్రీ ఎ. మదన్ మోహన్ :—నేను మరొక ఆల్టర్ నేటివ్ సజెషన్ ఇస్తాను. జ్యుడిషియల్ ఎంక్వయిరీకి ఏదైనా అభ్యంతరం ఉంటే, ఈ పరిస్థితులను అవగాహన చేసుకోవడానికి, ఒక హౌస్ కమిటి వేసి సత్సంప్రదాయాన్ని సృష్టించండని మనవి చేస్తున్నాను. ఇది ప్రభుత్వాన్ని కించపరచడానికి కాదు. దీనికి అంగీకరించినా అభ్యంతరం లేదు.

శ్రీ బి.హెచ్. భూపతి రావు :— పోలీసు స్టేషనులో ఉరి వేసుకున్నాడు. 10 వేల రూపాయల దొంగతనం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మొట్టమొదటిసారిగా తుపాకి కాల్పులు టంగుటూరులోనూ, అన్నపరెడ్డిపల్లెలోనూ తరువాత అనేక చోట్ల జరిగాయి. ఎప్పుడైనా బాధ్యత కలిగిన ముఖ్యమంత్రి గారు, ఈ నిండు సభలో టంగుటూరులో కాల్పుల పైన పోలీసులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోతారని అన్నారో అప్పటి నుంచే పోలీసులు విచ్చలవిడిగా చెలరేగిపోయారు. ఇంతకంటే దారుణం మరొకటి ఉండదు. ఇక ముందైనా అటువంటి సంఘటనలు జరగకుండా తెలుగుదేశం ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రిగారు హామి ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :—రిపోర్టు అన్నారు, ఏదైనా రిపోర్టు మీదే ఆధారపడాలనేది తెలియనిది కాదు. అక్కడ ఉన్న అధికారులు రిపోర్టు పంపాలి. అది నేను చదవాలి. దీని మీద విభేధాలు అవసరం లేదు.

శ్రీ ఎ. మదన్ మోహన్ :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ అధికారులు రిపోర్టు ఇవ్వడం, దాని మీదే ఆధారపడడం అనేది సబబే. కానీ అధికారులు ఇచ్చినదే చదవడం అనేది ధర్మం కాదు. There were number of occasions when the officials gave me certain report; I did not agree with them and I applied my mind to do Justice. I took an independent decision as Minister when I was in the Cabinet. So, you apply your mind and do accordingly.

శ్రీ ఎన్. టి. రామారావు:—ఆ రిపోర్టును గురించే నేను ఆలోచిస్తున్నాను. గౌరవసభ్యులు చెప్పినట్లుగా ఇండిపెండెంట్ మెజిస్ట్రియల్ ఎంక్వయిరీకి కూడా నాకు అభ్యంతరం లేదు. దానికి కూడా ఉత్తర్వులు జారీ చేస్తాను. అధికారులను క్షమించేది లేదు. న్యాయం జరగాలనేదే తెలుగుదేశం ప్రభుత్వ ధ్యేయం అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:— ఇండిపెండెంట్ మెజిస్ట్రియల్ ఎంక్వయిరీ అంటే ఏమిటి? 11-10 a.m.

Mr. Speaker:–What is your conception when you say 'independent magisterial enquiry'.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:— హైకోర్టు జడ్జి చేత కాని, సెషన్స్ జడ్జి చేత కాని చేయించండి. మెజిస్ట్రియల్ ఎంక్వయిరి అంటే ఆర్.డి.ఓ చేయవచ్చు. అందువల్ల ప్రయోజనం వుండదు. He is a part of the administration. Therefore let a sessions judge be asked to enquire.

శ్రీ ఎస్. ఇంద్రాసేనా రెడ్డి:—ఎంక్వయిరి చేసేటప్పుడు అతన్ని సస్పెండ్ చేస్తున్నారా లేక ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారా? ఈ రెండూ చెయ్యకపోతే ప్రయోజనం వుండదు. సస్పెండ్ అయినా చేయాలి, లేదా ట్రాన్స్‌ఫర్ చేయాలి.

Sri A. Madan Mohan:- My persuasion has cut little ice with the Chief Minister. I have made it very clear. There is nothing new that he is making in the form of announcement. There is no improvement. In his own report he has said there is a magisterial enquiry that has been ordered. He is reiterating the same thing. I don't think the appeal made by all these Members have had no effect on him. Either he should be able to prepare for a judicial enquiry or he should be conceding for the constitution of a House Committee. In the absence of these two things, I don't think there is any improvement he is making except repeating the same thing that is supplied.

శ్రీ ఎన్.టి. రామారావు:— నేను ఇండిపెండెంట్ మెజిస్ట్రియల్ ఎంక్వయిరి అన్నాను. From outside the district one independant magistrate shall be sent to enquire into the matter.

Sri A. Madan Mohan:-No Sir, We can't take so lightly and in a casual way. The magistrate is an executive magistrate an R.D.O is an executive magistrate, even Tahsildar is empowered with certain magesterial powers. If there is any inconvenience or embarassment to the Government or to the Chief Minister in trying to come forward for a judicial enquiry or House Committee, a person not less than a district and sessions judge may be appointed in this case.

Sri N.T. Rama Rao: There is no embarassment for the Government regarding this. We want only justice and as the hon'ble Member has suggested, I have already told about an independant magistrate from outside the district shall be appointed in this matter to probe and give a report.

(Interruptions)

Sri S. Jaipal Reddy:- He must be able to clarify.

Sri A. Madan Mohan:–We said a person of a district sessions judge cadre.

Mr. Speaker:-When you say judge it amounts to judicial enquiry.

Sri S. Jaipal Reddy: —Will the Chair clarify as to what is meant by an independant magesterial enquiry. Is there anything like dependant magesterial enquiry?

(శ్రీ) ఎమ్. వెంకయ్యనాయుడు:-ఇండిపెండెట్ మెజిస్ట్రియల్ ఎంక్వయిరి అంటే ఆర్.డి.ఓ. కాని, తహసిల్దారు కాని చేస్తారు. ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రియల్ ఎంక్వయిరి అయితే మునిసిఫ్ మెజిస్ట్రేట్ చేస్తారు. ఆయన జ్యుడిషియల్ అథారిటి. అటువంటి వారి చేత చేయించాలి.

Sri S Jaipal Reddy:- Let us not quarrel about expressions and phrases. Normally a High Court Judge is appointed to enquire into such incidents. We are not insisting on the appointment of a High Court Judge. We don't want any executive officer to be associated with the enquiry. Whether the executive Officer is within the district or outside the district makes little difference, because it is a part of the administration. This is a charge against the Government, against the establishment, against the administration of which the Police is a part.

Sri N.T. Rama Rao:—As the Hon'ble Member has suggested I have accepted for an independant magesterial enquiry and it shall be done and let us see the result.

(interruptions)

Sri S. Jaipal Reddy:—We are entitled for a clarification.

Sri A. Madan Mohan:–I would humbly submit that we have been trying to persuade ourselves as to the intelligent reply given by the Chief Minister as to what it means. Now we request the Chief Minister through you to enlighten us as to what does he mean by independent magesterial enquiry.

Sri N.T. Rama Rao:—Who is not in the office and is not from the district, from outside the district, we will ask an independant magistrate to probe into the matter and give a report.

Sri S. Jaipal Reddy:—The House cannot be kept under dark. If the Speaker has followed the content of the assurance of the Chief Minister we will be glad to learn from the Speaker. If the Speaker is as much in the dark as the House then what has to be done. What is independent outside the district magesterial enquiry? What is the individual magesterial enquiry? What is the concept? What are the terms of reference?

Mr. Speaker:—There are two types of magistrates one is executive and the other is judicial. In this case which one you are asking.

Sri S. Jaipal Reddy:—Any judicial maigstrate or any rank.

Mr. Speaker:—Not executive magistrate.

Sri S. Jaipal Reddy:—No.

Sri N.T. Rama Rao:—Executive Magistrate.

Sri S. Jaipal Reddy :—In the instant case the charge is levelled against the Police department which is a part of the Police establishment.

Mr. Speaker :—Executive Magistrate is not part of the Police. Why do you doubt?

Sri S. Jaipal Reddy : —We know what fate the magesterial enquiries had earlier met with. Having regard to our bitter experience we are asking for some kind of judicial magesterial enquiry.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:—ఇండిపెండెంట్ మెజిస్ట్రియల్ ఎంక్వయిరి అంటే ఆయనకు డైరక్టుగా గవర్నమెంటు డే టు డే ఎడ్మినిస్ట్రేషనుతో సంబంధం వుంటుంది.

(ఇంటరప్షన్స)

శ్రీ ఎన్. టి. రామారావు:—అధ్యక్షా, అది వారు ఒప్పుకోకపోతే సి.బి. సి.ఐ.డి. చేత ఎంక్వయిరి చేయిస్తాను.

(Interruptions)

Sri A. Madan Mohan :—It is not our intention to create a rumpus here or waste the time of the House. You know how we have been very responsible and responsive to your suggestions. When a satisfactory answer does not come from the Chief Minister we have no other alternative but to persistently pursue the issue. We have made it very clear. He is shifting his stand saying that he will get it enquired by the C.B. C.I D. Investigation part of it is different and enquiry part is different. As far as enquiry is concerned we all insisted for a judicial enquiry. He has not conceded. Then we asked for the constitution of the House Committee, for which he is not prepared to fase the situation. Now we have asked that atleast a person not lower the rank of a District and Sessions Judge, should hold the enquiry. To that extent he must have no reservations. Now ultimately we are asking that atleast a person of the rank of Asst. Sessions Judge from the judiciary should be able to hold enquiry.

Justice is not only done but it should appear to have been done. The executive magistrate, today he is in the Government. For the last 13 years I was a part of the Government and I can say what it means by executive magistrate and what it means by judicial magistrate. This has to be understood and appreciated by him. So, I would again emphasise that the Chief Minister if he has to really prove that he is above board and he is not there to shield and protect those who are found to be guilty. He should say that by his action and prove that he is really above board.

Sri S. Jaipal Reddy :—We should to be able draw upon the wisdom of confession of an Ex-Minister about the nature of magisterial enquiry. I think the Chief Minister would appreciate this point. 11-20 a. m.

Sri A. Madan Mohan :—I said that when he has not conceded. If Mr. Jaipal Reddy has all the parliamentary repartees he will try to hurl them at the other benches.

(Laughter)

Sri S. Jaipal Reddy :—I appreciate the good sense of Madan Mohan for having made his confession. I want the Chief Minister to display equal amount of good sense by capitalising it.

శ్రీ ఎన్. టి. రామారావు:—అధ్యక్షా, డిపార్టుమెంటులో కొంతమంది చెడ్డవారు, కొంతమంది మంచివారు వుంటారు. అందరికీ యిది అంటకట్టడం శ్రావ్యం కాదు. యధార్థానికి ప్రభుత్వ నిర్వాహణ బాధ్యత అధికారులకు అప్ప చెప్పబడింది. ఒకరు తప్పు చేస్తే వారిని శిక్షించడానికి న్యాయ విచారణ జరిపించ డానికి ఏది అవసరమో ప్రభుత్వం నిర్ణయిస్తుందని మనవి చేస్తున్నాను. పోలీసు డిపార్టుమెంటు ఆధీనములో మెజిస్టీరియల్ ఎంక్వయిరీ జరుగుతుంది. వారు స్వతం త్రంగా జరుపుతారు గనుక దీని విషయములో ఏమీ అనుమానించనక్కరలేదు. ఇంతకంటే పెద్ద కేసులను సి.బి. సి.ఐ.డి. ఎంక్వయిరీ చేస్తున్నది ప్రభుత్వపరంగా. వారు బాగా కృషి చేస్తారనే నమ్మకంతో ఆ డిపార్టుమెంటును ప్రభుత్వం పోషి స్తున్నది. అదే అనుమానం ఆ డిపార్టుమెంటు మీద వుంటే ఆ డిపార్టుమెంటు అక్కర లేదు. కాబట్టి గౌరవ సభ్యులకు మనవి. ప్రత్యేకంగా మిమ్ములను కించపరచాలని కాదు. మన ప్రభుత్వములో మనము నమ్మకముతో న్యాయ విచారణ జరిపిస్తామనే విశ్వాసముతో నడవడం మన ధర్మమని సవినయముగా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎ. మదన్ మోహన్ :—అది ఎట్లా? సి.బి. సి.ఐ.డి. అంటే వారు యిండిపెండెంట్ ఏజన్సీగా యిన్వెస్టిగేషను చేస్తూ వుండవచ్చు, నేరస్థులను ప్రాసిక్యూట్ చేస్తూ వుండవచ్చు. కాని ఎంక్వయిరీ యాస్పెక్ట్ వచ్చేసరికి దానిని

దీనిని రెంటిని మిక్సప్ చేసి కన్ఫ్యూజ్ చేస్తే ఎట్లా? దయచేసి మీరు మార్గదర్శకులు కావాలి. అధ్యక్షా, You will have to direct the Chief Minister to be specific in his answer. Let him not confuse the whole House. Let there be no ambiguity in his answer.

Sri S. Jaipal Reddy :— C.B C.I.D. is a part of Police establishment. This is an allegation concerning the Police department. C.B. C.I.D. enquiry can always be ordered in regard to other crimes. This is the charge of crime aginst the police department itself. Therefore, how does the C.B. enquiry serve any purpose? Let him agree for some kind of independent enquiry, even if it be by munsif magistrate but not by executive magistrate.

Sri N. T. Rama Rao :— But the magistrate is not under the sway of the police department. So, that can also be accepted.

Sri S. Jaipal Reddy :— Chief Minister has not considered the demand ordering another enquiry into medical aspects of the case. Just now Janga Reddy had said that the circumstantial evidence suggests that whole thing had been stage managed. The manner in which the post-martem report was obtained shows that it is profoundly suspicious. What is to be done?

Sri A. Madan Mohan :— We have made a suggestion for exhumation of the body, but the Chief Minister has not come forward with any answer. We have asked for the suspension of the concerned police officers. He has not made anything on that. What has he to say on these two things. After that I have a right to make my observations. If he still does not concede about an enquiry by the judicial magistrate I deserve my right.

శ్రీ ఎన్.టి. రామారావు: — అధ్యక్షా, నేరం నిరూపణ చేయబడితే సస్పెన్షనే కాదు, అంతకంటే ఎక్కువ శిక్ష తీసుకోబడుతుందని, డిపార్టుమెంటు నుండి డిశ్చార్జ్ చేయడానికి కూడా సిద్ధమేనని మనవి చేస్తున్నాను. నేరం నిరూపించకముందు మనం దోషిగా నిర్ణయించడం కూడ అంత మర్యాద కాదని సభవారికి మనవి చేస్తున్నాను.

Sri A. Madan Mohan :— Exhumation of the body by another Medicale expert, has he considered that?

శ్రీ ఎన్.టి. రామారావు:—ఆల్రెడీ బాడీ హాండోవరు చేయడం జరిగింది.

Sri A. Madan Mohan :—The body was handed over under very highly suspicious circumstances. It was not cremated but buried with the hope that the Chief Minister who always vouchsafes Justice

land and order and protection would rise to the occasion and come orward. On their representation we have requested the Chief Minister so that he would be able to order for a medical expert and exhumation of the body. I leave it to him. Once he say that he is going to order, then I am reserving my right to make my own observations to go on record.

శ్రీ ఎన్.టి. రామారావు:—శవాన్ని అప్పుడే పాతిపెట్టడం జరిగింది. ఒక వేళ తిరిగి దానిని త్రవ్వి తీయడం మంచిది అనుకుంటే అలాగే మీరు కోరిన విధంగా యింకొక మెడికల్ పరీక్ష జరిపిస్తాము.

శ్రీ సి. జంగారెడ్డి:—అటువంటివి ఎన్నో తీశారు, లాస్టు యియరు అసెంబ్లీలో చర్చకు వచ్చినవి. ఇద్దరి విషయములో తీసి పరీక్ష చేస్తే మర్డరు అని ప్రూవ్ అయిపోయింది.

శ్రీ ఎ. మదన్ మోహన్ :—బాడీని ఎగ్జూమ్ చేసి మళ్ళీ ఎక్స్‌పెర్టు మెడికల్ ఒపీనియన్ కొరకు పోస్ట్‌మార్టం కొరకు పంపించడం కొరకు అడగడం గాని బాడీని ఎగ్జామ్ చేయాలనే అమర్దా లేదు మాకు.

శ్రీ ఎన్.టి. రామారావు:—ఒకసారి పాతిపెట్టిన శవాన్ని వారు కావాలని బయటకు తీయడం సబబు, న్యాయం అనుకుంటే అలాగే జరిపిస్తాము.

Sri A. Madan Mohan:—I would like to go on record. The Chief Minister has conceeded that the crime rate is on the increase in the State. He also made it clear he is not there to shield anybody. Inspite of our persuasion he has not accepted for an enquiry by the judicial magistrate. That is why I charge this Government for its failure to hold a Judicial enquiry. Probably the Chief Minister is more pretentive in his assertions than what he merely means by his actions.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—మేము ప్రభుత్వం మీద విరద వేసి ఏదో రకంగా ఆరోపణలు చేసి సంతృప్తి పడాలని అనుకోవడం లేదు. మేము అన్న విషయం కూడా వారి మనస్సుకు రావాలి, అసలు సి. యం. కుర్చీలో కూర్చుంటేనే బయట ప్రపంచానికి సంబంధం లేకుండా పోయేట్లుగా వుంది. నేను ఒక పాలసీ నిర్ణయం గురించి అడిగాను. ఎక్కడైనా పోలీసుస్టేషన్‌లో మనిషి చచ్చిపోతే వెంటనే జ్యుడిషియల్ ఎంక్వయిరీకి ఆర్డరు వేస్తారా? అక్కడ వున్న అధికారిని ట్రాన్స్‌ఫర్ చేయడమో, సస్పెండ్ చేయడమో చేస్తారా అని యీనాడు మార్పు వుంది, We are more concerned about civil liberties. అనే విషయం యీ ప్రభుత్వం చెప్పాలనుకుంటే — వారు ఒక మాట చెప్పారు. ఎవరైనా తప్పు చేయకుండా వున్నప్పుడు ఎందుకు అనవసరంగా అనుమానించాలని. తమరు విచారణ జరిపించాలి. తప్పు చేయనప్పుడు

విచారణకు భయపడవలసిన అవసరం ఏముంది? When they have not committed crime why should they feel shy of judicial enquiry or an independant magisterial enquiry. What is the objection of the Government? Let the House understand it. I am really at a loss to know the Govrnment's point of view. What is the difficulty of the Government in ordering a judicial enquiry even by an Assistant Sessions Judge. What is the difficulty? నా పాయింటు ఏమంటే, What is the difficulty, let him explain to the House. విషయం చెప్పాలిగదా. అయ్యా, మాకు యీ యిబ్బంది వుంది, కష్టం అని చెప్పాలిగదా.

శ్రీ ఎన్. టి. రామారావు:— నాకు ఏమీ యిబ్బంది లేదు. చేసే విధానం గౌరవసభ్యులకు తెలియజేశాను. వారి యిష్టము శవపరీక్ష జరిపించాలంటే జరిపిస్తామని ఒప్పుకున్నాను. అందులో ఏదైనా విరుద్ధమైనటువంటి డాక్టరు రిపోర్టు వస్తే ఏ విధమైనటువంటి చర్య తీసుకోడానికి అయినా నేను సిద్ధమేనని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:— జంగారెడ్డిగారు చెప్పింది ఏమంటే ఆయన చనిపోయే సమయములో కొత్తగా లుంగీ తెచ్చి పోలీసువారే ఉరి పెట్టారనే అనుమానం ప్రజలలో వున్నదని. కేవలం పోస్టుమార్టం వల్ల ప్రయోజనం లేదు.

Mr Speaker:—You cannot compel the Government to answer it.

శ్రీ యన్. యతిరాజారావు (చెన్నూర్) :—హైకోర్టు జడ్జి, సెషన్సు జడ్జి అక్కరలేదు, మేజిస్ట్రేట్ అక్కర లేదన్నారు. పోనీ రిటైర్డు ఐ. ఎ. ఎస్. ఆఫీసర్ చేత ఎంక్వయిరీ చేయిస్తారా?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:— దానికి సంబంధించిన పోలీసు ఆఫీసరును
11-30 a. m. సస్పెండు చేశారా? జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేయిస్తారా? చెప్పమనండి.

(Interruptions)

Sri A. Madan Mohan:—Sir, after this there won't be any discussion. In spite of our persuation, and inspite of our bringing to the notice of the Chief Minister and prevailing upon his good sence, good conscience, he has miserably failed and that too when a human life is involved. I really suspect that all is not well with the administration and as a protest, since we are mentally agitated as our basic and judicious demand is not met, we are staging a walk out.

(The Members belonging to Congress-I Party staged a walk out)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:—ఆ పోలీసు ఆఫీసరును సస్పెండు చేసారా, లేక ట్రాన్స్‌ఫర్ చేసారా? ట్రాన్స్‌ఫర్ లేక సస్పెన్సను చేయకుండా ఎంక్వయిరీ ఎలాగ చేస్తారు? దానికి ముఖ్యమంత్రిగారు రిప్లయి చెప్పాలి:

మిస్టరు స్పీకరు:—రిప్లయి చెప్పారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:—చెప్పలేదు. చెబితే ఎలాగ అనుకున్నాము.

Mr. Speaker:—I am adjourning the House for half-an-hour 11-30 a.m.

(The House adjourned at 11.31 a.m.)

The House Reassembled at 11-50 a. m.

(Mr. Speaker in the Chair)

## POINT OF INFORMATION

### re: Bombscare in the House.

శ్రీ మహమ్మద్ రజబ్ అలి:— అధ్యక్షా, ఎప్పుడు అలాంటి రూమర్స్ వచ్చినప్పుడు అది రిలైబుల్ సోర్సు నుంచి రాకుండా ప్రమాదం వచ్చి పడింది అంటే ఎడ్జార్న్ చేయడం రక్షణ కోసం ఉపయోగ పడుతుంది కాని మరి ఈ సభలో ఏమి జరిగినా పెద్ద ప్రాముఖ్యత వస్తుంది, మరి ఏదో అనామధేయంగా వచ్చిన వాటికి వాస్తవ పరిస్థితులు యదార్థాలు గమనించకుండా వాటికి మనం అంత ప్రాముఖ్యత ఇవ్వడం సరి అయినది కాదు. ఏదైనా అది ఒక రిలైబుల్ సోర్సునుంచి వచ్చిందా? లేకపోతే అటువంటి వాటి మీద మనం ఉలిక్కి పడితే ఎట్లా? మనకు రక్షణ లేకుండా పోయింది అంటే ఈ ప్రభుత్వానికి మంచిది కాదు.. ఇంత ఉన్నతమైనటువంటి శాసన సభా వేదిక పైన అటువంటిది జరిగింది—వెనకటికి ఎప్పుడో పార్లమెంటులో వేశారు అంటే ఏదో అయింది. కాని ఇటువంటి చిన్న చిన్న విషయాలకు భయకంపితులము అయి ఎడ్జార్న్ చేయడం మంచిదా, బాగుంటుందా?

మిస్టర్ స్పీకర్:- భయం కాదు. నాకు న్యూస్ వచ్చింది. మరి చేయాలి కదా.

శ్రీ మహమ్మద్ రజబ్ అలి:- ఇట్లా మళ్ళీ ఎవరైనా ఇస్తే ఏమి చేస్తాము?

మిస్టర్ స్పీకర్:— ఇది మొదటిసారి కాబట్టి ఇట్లా అయింది.

శ్రీ మహమ్మద్ రజబ్ అలి:— చీఫ్ మినిష్టరు గారిని సోర్సెస్ ఏమిటో చెప్పమని కోరుతున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:— వారికి ఈ సమాచారం ఎలా అందింది. ఎవరో టెలిఫోన్ చేశారు అని చెప్పారు. మరి అట్లా ఫాల్సు టెలిఫోను చేసిన వారిని ట్రాక్ డౌన్ చేసేందుకు ప్రభుత్వం చేసిన చర్య ఏమిటి?

Sri V. Lakshmi Narayana Rao(Kodad):—Sir, as they have rightly quoted, how do we know whether this alarm is false one or a right one and in the interest of the lives of the Members of this August House, it is absolutely necessary to take precaution. In every parliamentary democracy this happens and we are helpless and in moments you are

not able to find out and to know whether it is a false alarm or a right alarm. How do we know? Since there is a call and in the interest of the lives of all the members this action has been taken. I take another extreme view that the Government should have taken the Metal Director also into the House to find out whether there is a Bomb scare realy or not. Suppose somebody has planted a bomb, how do we know? If that has been true, the same Members should have told that the Government has not taken a right action in right time.

Mr. Speaker:—Yes....Let us go to the next item. During the discussion and feeling the pulse of the House the Hon'ble Chief Minister has readily agreed to appoint a House Committee to probe into the matter (Mangampeta Barytes). Then, after the discussion some Opposition Members have suggested for appointment of Judicial Committee. The Hon'ble Chief Minister has agreed for appointment of a House Committee or Judicial Committee, whichever is decided by the Hon'ble Speaker. I have gone through the proceedings and after considering the whole issue I have come to the concluded opinion to appoint a House Committee to probe into the matter. After consulting the leaders of various parties I will announce to the House the names of the members of the House Committee.

శ్రీ ఎన్.టి.రామారావు:- అధ్యక్షా, ఒక బాధ్యత కలిగినటువంటి వ్యక్తి పకీరు గారు గౌరవనీయులైనటువంటి మంత్రిగారు వారు చెప్పారు. అయినా సరే పది నిమిషాలు నేను ఏమీ చలించలేదు. కాని ఈ సభ ఎంత విలువైనదో నాకు తెలుసు. ఒక వేళ తగు చర్య తీసుకోకపోతే ఏదైనా జరిగితే మీ మంత్రిమండలిలో వ్యక్తి వచ్చి మీకు చెప్పినా నమ్మకం లేదా ఎందుకు చర్య తీసుకోలేదు అంటారు. దానికి బదులు ఏమి చెప్పాలి. ఏదైనప్పటికి సభ రక్షణ బాధ్యత నేను వహించవలసినటువంటి వ్యక్తిగా నేను మీకు సూచన ఇచ్చాను. మీరు నిర్ణయం తీసుకున్నారు.

## CALLING ATTENTION TO MATTERS

### re: Reduction of funds to the Steel Plant at Visakhapatnam

శ్రీ ఎన్.టి. రామారావు:—విశాఖపట్నం కర్మాగారాన్ని రెండు దశల్లో ఏర్పాటు చేస్తున్నారు. మొదటి దశలో 1.2 మిలియను టన్నుల ఉక్కును ద్రవ రూపంలో ఉత్పత్తి చేయడానికి సదుపాయాలు కల్పిస్తారు. రెండో దశలో 3.4 మిలియను టన్నుల ఉత్పత్తిని అందుకోడానికి సదుపాయాలు వుంటాయి. కేంద్ర ప్రభుత్వము, ఈ ప్రాజెక్టు తాలూకు అంచనా వ్యయాన్ని 1982 జూలైలో ఆమోదించింది. దీని ప్రకారం, అంచనా వ్యయం రూ.2256 కోట్ల నుండి రూ. 3897.28 కోట్లకు సవరించడం జరిగింది. విదేశీ మారక ద్రవ్యం రూ. 500.20 కోట్ల

నుండి రూ.879.57 కోట్లకు సవరించారు. 1982, మార్చి 1న బ్లాస్టు ఫర్నేసు నిర్మాణం ప్రారంభం అయినప్పుడే ఈ ఉక్కు కర్మాగారానికి సంబంధించి రెగ్యులరు పనులు ప్రారంభం అయ్యాయి. ప్రాజెక్టు మొదటి దశ నాలుగేళ్లలో అనగా 1986, జనవరి నాటికి, రెండవ దశ 1988, జనవరి నాటికి పూర్తి కావచ్చు.

బ్లాస్టు ఫర్నేసు, కోక్ ఓవన్ ఉప ఉత్పత్తుల ప్లాంటు, ముడి పదార్థాలను నిర్వహించే ప్లాంటు, ఉక్కును కరిగించే షాపులు, ఆక్సిజన్ షాపులు వంటి పెద్ద పెద్ద నిర్మాణపు పనులు (సివిలు) చురుగ్గా సాగుతున్నాయి. మొత్తం సివిలు పనులలో 71శాతం పనులు ప్రారంభించాలని ఆదేశించడమయినది. పరికరాలను బిగించే పనులు, రిఫ్రాక్టరీ ఎరక్షను పనులు ప్రారంభమయ్యాయి. ఆధునిక ఉక్కు కర్మాగార పట్టణ వాటిక నిర్మాణం జోరుగా సాగుతున్నది.

విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి కేంద్ర ప్రభుత్వం ఈ వర్తమాన సంవత్సరానికి రూ.187 కోట్లు కేటాయించింది. జూలై అంతానికి మొత్తం వ్యయం రూ. 69.87 కోట్లు. ఈ కర్మాగారానికి ప్రారంభం నాటి నుంచి రూ. 590.60 కోట్లు ఖర్చు అయింది. నిర్మాణాల పనులకూ పరికరాలు, ముడి పదార్థాల సరఫరాకుగాను రూ.2000 కోట్లు మేరకు ఆర్డర్లు జారీ చేయటం జరిగింది.

కేంద్ర ప్రభుత్వం ఈ వర్తమాన సంవత్సరానికి రూ. 187 కోట్లు కేటాయించిన సంగతి తెలుసుకొని ముఖ్యమంత్రిగారు ప్రధాన మంత్రికి స్వయంగా లేఖ వ్రాశారు. ఈ కర్మాగారానికి పరిమితంగా నిధులు కేటాయించడం వల్ల ప్రజలు ఎంతగానో ఆందోళన చెందిన విషయం ప్రధాన మంత్రి దృష్టికి తీసుకు రావడం జరిగింది. అనుకొన్న సమయంలోగా ఈ కర్మాగారం పూర్తి కావడం, పనిచేయడం జరగదేమోనన్న ప్రజల భయసందేహాలను తీర్చడానికి వీలుగా తగినంత నిధులు విడుదలచేయవలసినదిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరటం జరిగింది. ఈ కర్మాగారానికి ఎంత నిధులు కావాలో కేంద్ర ప్రభుత్వానికి బాగా తెలుసునని, అందుకు సమాధానంగా ప్రధాన మంత్రి 1983 ఏప్రిలులో ముఖ్యమంత్రికి ఒక లేఖ వ్రాశారు. ఈ కర్మాగారానికి తగినన్ని నిధులు అందేలా చూడడానికి కేంద్రం తన శక్తి వంచన లేకుండా ప్రయత్నిస్తుందని పై లేఖలో హామీ ఇవ్వటం జరిగింది.

ఈ ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వం నియంత్రణ క్రింద ఉంది. దీని ప్రగతిని ఉక్కుగనుల మంత్రిత్వశాఖ జాగ్రత్తగా కనిపెడుతూ వుంది గనుక ఈ ప్రాజెక్టు సకాలంలో పూర్తి అయి పని చేయడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం తగినన్ని నిధులు అందేలా చూడగలదని ఆశిస్తున్నాం. పై లక్ష్య సాధనకు రాష్ట్ర ప్రభుత్వం సాధ్యమైన చర్యలన్నిటినీ తీసుకుంటున్నది.

12-00 noon

శ్రీ ఎం. కృష్ణారావు (సికింద్రాబాదు):— అధ్యక్షా, ఈ ఉక్కు కర్మాగారం విశాఖపట్టణంలో స్థాపించటం కోసం మన ఆంధ్రులు చేసిన గొడవ, ఆ తం[illegible]

కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించే పద్ధతి ఏ విధంగా ఉందో ప్రధాన మంత్రిగారు చెప్పినట్లు యీ సంవత్సరానికి రూ. 187 కోట్లు మాత్రమే కేటాయించినట్లు చెబుతున్నారు. కేవలం ఉత్తరాలు మీద ఆధారపడకుండా ఉండడం, అక్కడ ప్రజలు సహాకరించడానికి అక్కడ వారికి ఉద్యోగ అవకాశం కల్పించడం అటువంటివన్నీ చేసి, కేంద్రం నుంచి యెక్కువ నిధులు రావడానికి కేంద్రం యిప్పటివరకు అనేక చోట్ల చేస్తున్నది, మెదక్ కర్మాగారం గురించి చేసింది మనము చూస్తూనే ఉన్నాము. కాని యిదివరకు కేంద్రం మనకు చేసిన వాగ్దానాలు చూస్తూనే ఉన్నాము. కనుక ఉత్తరాలు మీద ఆధారపడకుండా కేంద్రం నుంచి దీనికి నిధులు త్వరగా రావడానికి మన పరిశ్రమల శాఖామంత్రిగారిని పంపించి ఆ ఉక్కు కర్మాగారం త్వరగా పూర్తి అయ్యేటట్లు చూడాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు:— ఇది సాధ్యమయినంత తొందరలో పూర్తి చేయాలని, యీ విధంగా జాప్యం జరగకుండా చూడడానికి ప్రభుత్వం నిశ్చయించింది. ఎప్పటికప్పుడు ఆలోచిస్తూ యే విధమైన చర్యలు తీసుకోవాలో అవి తీసుకుంటామని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

re: **Holding the Meeting of General Body and Standing Committee of Anantapur Zillla Parishad during the Sittings of the Assembly.**

పంచాయితీరాజ్ శాఖా మంత్రి (శ్రీ. కె. రామచంద్రారావు):— అనంతపురం జిల్లా పరిషత్తుకు సంబంధించిన జాతీయ గ్రామీణ ఉపాధి కల్పనా కార్యక్రమం పనులను గురించి పరిశీలన జరిపే నిమిత్తం గత నెలలో జిల్లా పరిషత్తు ప్రత్యేక, సర్వ సభ్య సమావేశం జరిగినట్లు జిల్లా అభివృద్ధి అధికారి తెలిపినారు. అనంతపురం జిల్లాకు ఈ జాతీయ కార్యక్రమం క్రింద రూ 158.04 లక్షలు కేటాయింపు జరిగింది. జిల్లాలోని సమితులకు చెందిన ఈ కార్యక్రమాలను జిల్లా పరిషత్తు ఆమోదించిననే తప్ప ఆ పనులను ప్రారంభించడం జరగదు. అందువల్ల జిల్లాలోని సమితులకు చెందిన కార్యక్రమ పనులను పరిశీలించడానికై 20-8-1983 న సాయంత్రం 4 గంటలకు ఈ ప్రత్యేక సర్వ సభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. 20-8-1983 న స్థాయి సంఘం సమావేశాన్ని ఏర్పాటు చేయవలసి వచ్చినందున అదే రోజుననే ప్రత్యేక సర్వ సభ్య సమావేశాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

ఇది వరలో 25-6-1983 న అనంతపురం జిల్లా పరిషత్తులో స్థాయి సంఘం సమావేశాలు జరిగినట్లు కూడ ఆయన తెలియజేశారు. రెండు నెలల గడువు లోపల స్థాయి సంఘం సమావేశాలు ఏర్పాటు చేయాలనే నియమం

ఉన్నందున 24-8-1983 తేదీ లోపల ఈ సంఘ సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. అందువల్ల 1983, ఆగస్టు 20 వ తేదీ, శనివారం నాడు సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. 22-10-1959 తేదీ ప్రణాళిక, అభివృద్ధి శాఖ ఎం.ఎస్. నెం. 986 జి.ఓ. లో జారీ చేసిన నియమావళి లోని 8 వ నియమం ప్రకారంగా ఆదివారం లేదా జిల్లాపరిషత్తు సెలవు దినంగా పరిగణించే ఇతర సెలవు దినాన్ని సమావేశం కోసం నిర్ణయించడానికి వీలుపడలేదు. జిల్లా పరిషత్తు సమావేశంలలో శాసన సభ్యులు పాల్గొనకుండ చేసే ఉద్దేశం గాని, బడ్జెటు సమావేశాలు జరిగే రోజులలో జిల్లా పరిషత్తు సమావేశాలు జరుగరాదన్న నియమావళిని ఉల్లంఘించే ఉద్దేశం గాని లేదని కూడ ఆయన తెలియజేశారు. చట్టరీత్యా తప్పని సరి అయిన నిబంధనలను పాటించే ఉద్దేశంతో మాత్రమే 20-8-1983 న సమావేశం నిర్ణయించడం జరిగింది.

పైన పేర్కొన్న 986 జి.ఓ. లో జారీ అయిన నియమావళిలోని 8 వ నియమం ప్రకారం గాను, 17-5-1982 తేదీ పంచాయితీ రాజ్ శాఖ ఎం.ఎస్. నెం 258 జి.ఓ లో సవరించిన రీతిగా కూడ, సమితి/జిల్లా పరిషత్తు సెలవు దినంగా పరిగణించిన ఏ రోజున కూడ జిల్లా పరిషత్తులు/పంచాయితీ సమితి లేదా దాని స్థాయి సంఘం సమావేశం జరుగరాదు. అయితే, రాష్ట్ర శాసన మండలి ఉభయ సభలు గాని, పార్లమెంటు గాని సమావేశాలలో వున్నపుడు సమితి/పరిషత్తు సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేసి జరుపాలని అధ్యక్షుడు/చైర్మను భావించినపుడు మాత్రం పై నిబంధన నుండి మినహాయింపు వుంటుంది శాసన మండలి లేదా పార్లమెంటు సమావేశాలు ప్రారంభమయ్యే ముందు లేదా సమావేశాలు జరిగే కాలంలో పంచాయితీ సమితి/జిల్లా పరిషత్తు లేదా వాటి స్థాయి సంఘాలు సమావేశాలు ఏర్పాటు చేయకుండ చూడాలని అందరు కలెక్టర్లు/జిల్లా అభివృద్ధి అధికారులకు బ్లాకు అభివృద్ధి అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఈ ఉత్తరువులు 4-10-82 తేదీ నెం.92336/సమితి 11/82-1 మెమోలో జారీ అయ్యాయి.

శ్రీ కె. రామచంద్రారెడ్డి:—అధ్యక్షా, యీ నిబంధన యేదైతే ఉందో ఆ నిబంధన ఉల్లంఘించి జిల్లాపరిషత్తు వారు సమావేశాలు జరిపినారు. ఇంతకు ముందు యీ నిబంధన ఉందని వారికి కూడా తెలుసు. నిజంగా సమావేశం అవసరం అయితే 10 రోజులు ముందుగా పెట్టుకోవచ్చును కదా. మా బాధ యేమిటంటే ఆ నాడు కొన్ని లక్షల రూపాయలు కేటాయింపులు జరిగినాయి. ఈ కేటాయింపులు జరగడంలో అక్కడ శాసన సభ్యులు లేరు కనుక శాసన సభ్యులకు యే మాత్రం తెలియకుండా జిల్లా పరిషత్తు వారు యిష్టం వచ్చిన రీతిగా తమకు అనుకూలంగా ఉండే గ్రామాలకు కేటాయింపులు జరుపుకొని అందులో శాసన సభ్యులకు ప్రమేయం లేకుండా ఉండాలనే దుర్బుద్ధితో అదేపనిగా

యీ సమావేశం నిరవధికంగా జరిపినారు. నిజంగా వారికి అటువంటి నియమము ఉంటే రెండు నెలలలోపల జరుపుకోవాలనుకుంటే 7,8,9 తేదీలలో పెట్టుకోవచ్చును కదా. ఈ నిబంధన యేదైతే ఉందో దట్ యీజ్ ఫాలోడ్ యిన్ ది బ్రీచ్. ఇక దీనిని అసెంబ్లీలో సుప్ చేయడం వారు ఆ ప్రకారంగా జరుపుకుంటూపోవడం జరుగుతూ వచ్చింది. ఇక మీదట అయినా అటువంటి పొరపాటు జరుగకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్య తీసుకుంటుందా? రెండవది యేదయితే యీ నిబంధనలను ఉల్లంఘించి జరిపినారో అటువంటి ఎలాట్ మెంట్ కేన్సిల్ చేసి, ఆ రిజల్యూషను కేన్సిల్ చేసి యింకొక మీటింగులో శాసన సభ్యులు ఉన్నప్పుడు యెక్కడ యే గ్రామాలకు ఎలాట్ మెంటు యివ్వాలనేది అవసరమైన చర్యలు తీసుకోవడానికి వీలుగా ఆనాడు జిల్లాపరిషత్తులో జరిగిన తీర్మానాన్ని కేన్సిల్ చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందా?

శ్రీ కె. రామచంద్రరావు:— ఆ 2 నెలల కాలపరిమితిలో స్థాయి సంఘం సమావేశం జరపాలనే నిబంధనను ఉల్లంఘించకూడదనే ఉద్దేశ్యంతోనే వారు జరిపినట్లు యీ స్టేట్ మెంటులో ఉంది. అటువంటి సమావేశాలు అసెంబ్లీ సమావేశం కాలంలో జరపకూడదని మరల ఆదేశాలు యివ్వడం జరుగుతుంది. మరియు సభ్యులు చేసిన రెండవ సూచనను పరిశీలించి యే మేరకు వీలయితే ఆ మేరకు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది.

## BUSINESS OF THE HOUSE

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— పొగాకు దానిమీద మంత్రిగారు సోమవారం స్టేట్ మెంటు యిస్తామన్నారు. మంత్రిగారు ఢిల్లీ వెళ్ళినారు. బయట పరిస్థితి తీవ్రంగా ఉంది తమరు గుర్తు పెట్టుకోవాలి, లేకపోతే మేము అయినా అడగాలి. రూల్సుకు వ్యతిరేకంగా అడగాలంటే మనసు ఒప్పుకోవడం లేదు. కనుక మంత్రిగారు స్టేట్ మెంటు యిప్పుడు యిస్తారా? రేపు యిస్తారా చెప్పమనండి.

12 10 p.m. శ్రీ కె. జానారెడ్డి :— 1–2 రోజులలో ఇస్తాము.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఆ రోజే ఎంతో వాద ప్రతివాదాలు, ఆందోళన చేయడం, ఎంత వేడిగా జరిగిందో అందరికి తెలుసు. మీరే వయామీడియాగా చెప్పారు. దాన్ని మేము అంగీకరించాము. అభ్యంతరము లేదు. ఈ వాళ బుధవారము. రేపు వారిని యివ్వమనండి. రేపు నాన్ అఫిషియల్ డే కూడా.

శ్రీ కె. జానారెడ్డి :— రేపు ఈ విషయం మీద అధికారులతో, రెప్రజెంటటివ్స్‌తో కూర్చొని ఆలోచన చేస్తున్నాము. కాబట్టి 6వ తేదీలోపల యిస్తాను.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :— ఇంకా ఆలోచన చేస్తాము, చర్చిస్తాము అంటే ఎట్లా? 6 రోజుల టైమ్ ఇచ్చాము. ఎన్ని రోజులయింది. మీ విధానము మీద ప్రకటన జరగాలి.

శ్రీ కె. జానారెడ్డి :— వారిని ఆదుకొనే ఆలోచన మాత్రము మాకు సంపూర్తిగా వుంది. కాని, ఏవిధంగా, ఏవిధమైన పద్ధతులలో కొనుగోలు చేయాలి, ఏవిధంగా వారిని ఆదుకోవాలి అనేది నిర్ణయం చేయుటానికి అందరి. . . .

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :— వారం రోజులయినా వారి ఆలోచనలో అంగుళం అంత అభివృద్ధి అయినా కనబడలేదు. ఎట్లా? Not even a inch is advanced in the thinking.

Sri M. Venkaiah Naidu :— When the Assembly is in Session, he went to Delhi. When he has come back he must inform the House about the happenings there. He wanted to inform the House after consulting the C M. బయట రైతులు 10-15 రోజుల నుండి ఇక్కడకు వస్తూ వున్నారు. అక్కడ వర్షాలు వచ్చి వుండినది చెడిపోయే పరిస్థితి వచ్చింది. 'ఇంకా చర్చ చేద్దాము, ఆలోచిద్దాము' అని అంటే ఎట్లా? వారు యువకులు, ముసలి వారు కారు Let it be taken up day after tomorrow.

శ్రీ కె. జానారెడ్డి :— గౌరవ సభ్యులకు తెలుసు. 28-30 తేదీ వరకు నేను ఈ పని మీదనే ఢిల్లీలో వుండి, నిన్ననే వచ్చాను. నిన్నటి రోజున సెలవ యిది. ముఖ్యమంత్రి గారితో ఇతరులతో చర్చించడం జరిగింది. రేపు అధికారులను, పొగాకు ప్రతినిధులను పిలిపించడం జరుగుతుంది. రేపు విధాన నిర్ణయం తీసుకొని, 4వ తేదీన సెలవు కాబట్టి 5వ తేదీన. . . . కనీసము 4వ తేదీన అయినా ప్రకటించడానికి వీలుంటుంది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఎల్లుండి సెలవు లేదు. వర్కింగ్ డే.

శ్రీ కె. జానారెడ్డి :— రేపు నిర్ణయం పూర్తి అయితే ఎల్లుండి యివ్వడానికి అభ్యంతరముండదు

మిస్టర్ స్పీకర్ :— సాటర్ డే లేకపోతే మండే అని అంటున్నారు కదా.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :— లెఫ్టు బ్యాంకు రెగ్యులేటరు విషయంలో మంత్రి గారు ఒక హామీ యిచ్చారు. కాని సి.ఎం. గారు తన కన్వీనియెన్సు చూచుకొని వెంటనే అందరితో మీటింగు పెడుతున్నారు. ఫౌండేషన్ స్టోన్ వేశారు. తీసివేశారు. దీనిపై ప్రజలలో ఒక ఆందోళన పెరిగిపోతున్నది వారు మీటింగు పోస్ట్‌పోన్ చేస్తున్నారా? ఏ తేదీ నిర్ణయించబోతున్నారు? లేక అసలు సి.ఎం. గారికి కన్వీనియంట్ గా వుందా లేదా చెబితే బాగుంటుంది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—ఫయిలు సి. ఎం. గారికి పంపాము. వారు డైయిరీ చూచుకొని వారి కన్వీనియంట్ డేట్ నిర్ణయం చేస్తే, అందరం సమావేశమవుదాము. వారికి బిజీ వెన్ లేని రోజున డేట్ ఫిక్స్ చేస్తారు.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :— నాలుగున సండే పెట్టమనండి. పగలు కాకపోతే అర్ధరాత్రి పెట్టమనండి.

శ్రీ వల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— వారు టైంచూచి తప్పకుండా మీటింగు పెడుతారు.

శ్రీ మొహమ్మద్ రజబ్ అలి :— టంగుటూరు పొగాకు రైతుల కాల్పులకు సంబంధించిన విషయంపైన న్యాయం విచారణ జరిగింది, రిపోర్టు సి.ఎం గారికి పంపామని అన్నారు ఆ రిపోర్టును హౌస్‌లో పెట్టమని అడుగుతున్నాను. నిన్ననే రిపోర్టు సబ్‌మిట్ అయినట్లు పేపరులో చూశాను. విచారణ అయిపోయింది. ఈ సెషన్‌లోనే పెట్టిస్తారా?

శ్రీ ఎన్.టి. రామారావు :— అభ్యంతరము లేదు.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :— సి.ఎం గారు ఇక్కడే వున్నారు. ఎప్పుడు కన్వీనియంట్‌గా వుంటుందో చెప్పమనండి. Let some date be fixed.

శ్రీ వల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— సి.ఎం. గారికి ఫయిలు పంపాము. డయిరీ చూచుకొని వారు తేది నిర్ణయించాలి. వారికి అనుకూలమైన తేదీ చూచుకోవాలికదా.

## PAPERS LAID ON THE TABLE

re : Amendments to the A. P. Excise (Compounding of offences) Rules, 1973.

Sri T. Jeevan Reddy :— Sir, I beg to lay on the Table a copy of the amendments to the Andhra Pradesh Excise (Compounding of offences) Rules, 1973, issued in G. O. Ms. No. 151, Revenue, dated 31-1-1983 and published in the Rules supplement to Part II of the Andhra Pradesh Gazette dated 17-3-1983 as required under sub-section (4) of section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

Mr. Speaker :—Paper Laid.

re : Amendments to the Andhra Pradesh Excise (Arrack Retail Vend Special Conditions of Licenses) Rules, 1969.

Sri T. Jeevan Reddy :— Sir, I beg to lay on the Table a copy of the amendments made to the Andhra Pradesh Excise (Arrack of Retail Vend Special Conditions of Licences) Rules, 1969 and the Andhra Pradesh Excise (Tapping of Trees and Toddy Shops Special Conditions of Licences) Rules, 1969 issued in G. O. Ms. No. 464, Revenue, dated 3-3-1983 and published at pages 455 and 456 in Rules Supplement to Part II extraordinary of the Andhra Pradesh Gazette, dated 24-3-1983 as required under sub-section (4) of section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

Mr. Speaker :—Paper laid.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1983-84 DEMANDS OF GRANTS

Industries Village and Small Scale Industries Mines and Minerals Labour and Employment.

శ్రీ ఎన్. టి. రామారావు:—అధ్యక్షా, 1983-84 సంవత్సరానికి సంబంధించిన పరిశ్రమల శాఖకు డిమాండును 41, ప్రభుత్వానికి రు. 4,15,31,000 లకు మించకుండా కేటాయింపు మంజూరు చేయాలని కోరుచున్నాను.

(2) అధ్యక్షా, 1983-84 సంవత్సరానికి సంబంధించిన గ్రామ మరియు లఘు పరిశ్రమల డిమాండు 42 కు గాను, ప్రభుత్వానికి రు.11,62,22,000 లకు మించకుండా కేటాయింపు మంజూరు చేయాలని కోరుతున్నాను.

(3) అధ్యక్షా, 1983-84 సంవత్సరానికి సంబంధించిన గనులు, ఖనిజముల డిమాండు 48కి గాను, ప్రభుత్వానికి 7,50,26,000 లకు మించకుండా కేటాయింపు మంజూరు చేయాలని కోరుతున్నాను,

Mr. Speaker: —The Demands moved.

Sri M. Ramachandra Rao: —Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 12,06,44,000 under Demand No. XXV-Labour and Employment."

Mr. Speaker: —Demand moved.

DEMAND No. XLI INDUSTRIES Rs. 40,15,3100

Sri Mohd. Rajab Ali:—Sir I beg to move:

To reduce the allotment of Rs. 40,15,31,000 for Industries by Rs. 100/—

విశాఖ ఉక్కు కర్మాగార నిర్మాణమును సత్వరం అమలు జరుపుటకై కేంద్రం చూపుతున్న అలక్ష్యానికి, మరియు నిధులకోశలను, సాధించటానికై ప్రభుత్వం జూపుతున్న నిర్లక్ష్యవిధానానికి నిరసనగా.

Sri P. Ramachandra Reddy:—Sir, I beg to move :

To reduce the allotment of Rs. 40,15,31,000 for Industries by Rs. 100/—

For failure of Government in establishing the Industries in each District to create employment potentialities to the people.

Sri K. Bapi Raju:— Sir, I beg to move:

To reduce the allotment of Rs. 40,15,31,000 for Industries by Rs. 100/—

సముద్ర తీరంలో 20 టు 25 కిలోమీటర్ల పరిధి వరకు వెనుకబడిన ప్రాంతంగా కేంద్ర ప్రభుత్వంచేత గుర్తింపజేసి, ఆ తీరప్రాంత మత్స్య పారిశ్రామికులకు ఇతర బలహీన వర్గాలకు [illegible] చేపట్టనందుకుగాను.

Sri K. Nagarjuna Reddy :— Sir, I beg to move:

To reduce the allotment of Rs. 40,15,31,000 for Industries by Rs. 100 —

రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్యను పరిష్కరించుటకు భారీ ఎత్తున మధ్య కుటీర పరిశ్రమలను స్థాపించుటకు యత్నించనందుకుగాను.

DEMAND No. XLIII MINES & MINERALS Rs. 7,30,26,000

Sri K. Nagarjuna Reddy :— Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7,30,26,000/— for Mines and Minerals by Rs. 100/—

రంగారెడ్డి జిల్లా మామిడిపల్లి గ్రామంలో గొర్రెలు పెంపక కేంద్రమునకు కేటాయించిన భూమినుండి కావలి శాసనసభ్యునికి అధికారుల అభిప్రాయాలకు విరుద్ధంగా 10 ఎకరాలలో క్వారీ కొట్టు కొనుటకు లీజ్ యిచ్చినందుకుగాను.

DEMAND NO. XXV LABOUR & EMPLOYMENT Rs. 12,06,44,000/—

Sri Md. Rajab Ali:— Sir, I beg to move:

To reduce the allotment of Rs. 12,06,44,000/— for Labour and Employment by Rs.100/ —

సమగ్ర వ్యవసాయకార్మిక చట్టాన్ని రూపొందించి, వ్యవసాయకార్మికుల సంక్షేమానికై శ్రద్ధతీసుకోని ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 12,06,44,000/— for labour and Employment by Rs. 100/—

గ్రామ ప్రాంతాలలో వ్యవసాయ కార్మికులకు పని చూపటంలేదు. ఉచితముగా భోజనం పెట్టడంలాంటి సహాయక కార్యక్రమాలను చేపట్టనందుకు నిరసనగా.

Sri P. Ramachandra Reddy:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 12,06,44,000/— for Labour and Employment by Rs. 100/—

For failure of the Government in providing Employment to educated youths in the State.

Sri Gangaram :— Sir, I beg to move:

To reduce the allotment of Rs. 12,06,44,000 — for labour and Employment by Rs. 100/—

ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజీలలో సీనియారిటీ, అనుభవం ప్రాతిపదికంగా లిస్టులు తయారుచేయించుటలో శ్రద్ధవహించనందుకు నిరసనగా.

Sri S. Santosh Reddy:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 12,06,44,000 for Lobour and Employment by Rs. 100/-

నిరుద్యోగ సమస్యను పరిష్కరించుటకు, ఎంప్లాయిమెంటులలో నమోదు అయిన నిరుద్యోగుల సంఖ్యను తగ్గించేందుకు, వివిధ ప్రైవేటు పరిశ్రమలలో పని చేస్తున్న సాంకేతిక సిబ్బందికి ప్రభుత్వం నిర్ణయించిన వేతనాలు ఇచ్చునట్లు చేయుటలో శ్రద్ధ వహించనందుకు నిరసనగా.

Sri D. Sripada Rao:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 12,06,44,000 for Lobour and Employment by Rs. 100/-

కరీంనగర్ జిల్లా మంథని నియోజక వర్గంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించుటకు గ్రామీణ ఉపాధి పథకాలను చేపట్టనందుకుగాను.

Sri N. Indrasena Reddy:—Sir I beg to move:

To reduce the allotment of Rs. 12,06,44,000 for Lobour and Employment by Rs. 100/-

రంగారెడ్డి జిల్లాలోని ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజ్ లో దొంగ ఎంప్లాయిమెంట్ కార్డ్స్ ఇచ్చినందుకు కాల్ లెటర్స్ ఇర్ రెగ్యులర్ గా పంపిస్తున్నందుకు.

Mr. Speaker:—The cut motions moved.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి) :—అధ్యక్షా, పరిశ్రమలు, గ్రామ పరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమలు గనులు, ఖనిజములు మరియు ఉపాధి, కార్మిక డిమాండ్లపైన నేను చర్చలో పాల్గొంటూ కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పదలచుకొన్నాను. మొట్టమొదటిసారిగా నాకు తెలుగులో చెప్పడానికి అవకాశము వచ్చింది. నాకు తెలుగు భాష ట్రబుల్ గా వుంటుంది గనుక, ఐదు నిముషాల టైం ఎక్కువగా యివ్వాలని కోరుతున్నాను. మన రాష్ట్రములో ఒక పార్టీది కాదు. ప్రభుత్వము యొక్క బాధ్యతే కాబట్టి, మనము గతములో కొద్దిగా అశ్రద్ధ చేశాము గనుక మన రాష్ట్రానికి ఇండస్ట్రియల్ గా కొరత వుంది. ఆ బ్యాక్ లాగ్ ను పూర్తి చేసుకొనుటకు గాను, భారత దేశములోని అన్ని రాష్ట్రాలతో సమానంగా కావాలనే వుద్దేశముతో నేను ఉపన్యాసములో కొన్ని సూచనలు చేయబోతున్నాను. గత ప్రభుత్వం

12-20 p.m. అంతకుపూర్వం జరిగిన కాలంలో చేసిన విషయాలు చెప్పినపుడు నన్ను తప్పుడు అర్థం చేసుకోవద్దని కోరుతున్నాను. ఇప్పటి ప్రభుత్వం మీద అన్ని పార్టీలవారి సహకారం తీసుకునే బాధ్యత ఉంది. కేంద్ర ప్రభుత్వం సహాయం పొంది ఎక్కువ డబ్బు యీ ఇండస్ట్రీస్‌కు తీసుకురావలసిన బాధ్యత కూడా యీ ప్రభుత్వం మీద ఉంది. ప్రత్యేకంగా ఇండస్ట్రియలైజేషన్‌లో అందరి సహకారం కావాలంటే మంచి వాతావరణం సృష్టించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. మద్రాసు రాష్ట్రంలో ఉన్నపుడు యీ ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కువ ఇండస్ట్రీస్ రాలేదు. అందువల్ల మద్రాసు రాష్ట్రంతో విడిపోయినపుడు మనకు ఎక్కువ ఇండస్ట్రీలు లేవు. అప్పటి నిజామ్ ప్రభుత్వం వారు ఏర్పరచిన సిరిపూర్ పేపర్ మిల్స్, ఆల్విన్ తప్ప ఏమీ లేవు. 6 వ ప్రణాళికలో మన రాష్ట్ర ప్రభుత్వానికి వనరులు తక్కువగా ఉండి యీ ఇండస్ట్రియలైజేషన్‌కు ఎక్కువ డబ్బు కేటాయించలేకపోయింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత నాగార్జునసాగర్, పోచంపాడు ప్రాజెక్టులు నాన్ ప్లాన్ స్కీములలో తీసుకున్నారు కాబట్టి మనకు ఉన్న వనరులలో చెప్పుకోదగ్గ పరిశ్రమలు స్థాపించలేకపోయాము. 1962 సంవత్సరంలో సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు మాత్రం బి.హెచ్.ఇ.ఎల్., ఐ.డి.పి.ఎల్. మొదలైన పరిశ్రమలు వచ్చాయి. మొదటి రెండు ప్రణాళికల మొత్తం భారతదేశంలో జరిగిన ఇండస్ట్రియలైజేషన్‌తో పోలిస్తే మన రాష్ట్రంలో యీ పరిశ్రమలకు 4 శాతము కంటే ఎక్కువ లేదు. గుజరాత్ మహారాష్ట్ర చిన్న రాష్ట్రములు అయినా 11 శాతం ఇన్‌వెస్ట్‌మెంట్సు చేసాయి. ఇపుడు ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు విషయంలో ఎక్కువ శ్రద్ధ చూపినా మొత్తం ప్రణాళికలు లెక్కలోకి తీసుకుంటే ఇదివరకటి బాక్‌లాగ్ అట్లాగే ఉంటుంది. ముఖ్యంగా పెద్ద పరిశ్రమలు కంటే మన రాష్ట్రంలో గత 5 సంవత్సరాలలో మీడియం సైజు ఇండస్ట్రీలు ఎక్కువ అయినాయి. సిమెంటు పేపర్ కెమికల్స్ ఎలక్ట్రానిక్ మీడియం సైజు ఇండస్ట్రీస్ స్థాపించుకోగలిగాము. పరిశ్రమలు రావడానికి మనకు చాలా వసతులు ఉన్నాయి. మనకు రాబోయే పెద్ద ఇండస్ట్రీలు కూడా ఉన్నాయి. అవి రావాలంటే సెంట్రల్ గవర్నమెంటుతో కాన్‌ప్రం చేపట్టుకోకుండా పరిశ్రమలు రావు. ఫర్టిలైజరు ఇండస్ట్రీలు విషయంలో ఒక హిస్టరీ ఉంది. వాటిని కాకినాడలో కొత్తగూడెంలో స్థాపించడానికి శంకుస్థాపనలు జరిగాయి. కాని అవి నిర్మాణంలోకి రాలేదు. మనకు ఫర్టిలైజర్ ఫాక్టరీలు చాలా ముఖ్యం. ఎందుకంటే ఫర్టిలైజర్సును మన రాష్ట్రమే ఎక్కువ కన్స్యూమ్ చేస్తుంది. చిన్న రాష్ట్రమైనా గుజరాత్‌తో పోల్చిచూస్తే మనము చాలా వెనుకబడి ఉన్నాము. ఇపుడు నాగార్జున, గోదావరి ఫర్టిలైజర్ కంపెనీలతో ఎగ్రిమెంటు యీ ప్రభుత్వము అయింది. అటువంటి ఎగ్రిమెంటులు యీ హౌస్‌లో చాలా వచ్చాయి. కనీసము యీ సారి అయినా వచ్చిన వారు పోకుండా చూడాలి. పెట్రోలు, రసాయనాలకు సంబంధించిన పరిశ్రమలు యిపుడిపుడే మనకు నర్సాపూర్ ప్రాంతంలో నెలకొల్పడానికి అవకాశాలు వస్తున్నాయి. ఇప్పటినుంచి వాటికి ప్రణాళికలు తయారుచేసుకోవాలి. తరువాత

అల్యూమినియం ఫాక్టరీ స్థాపన విషయంలో యిక్కడ చాలామంది సభ్యులు మాట్లాడినారు. మన రాష్ట్రంలో ఉన్న ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్స్ సంతృప్తికరంగా పనిచేస్తున్నవి. ఏ.పి. ఐ.డి.సి. 1960 సంవత్సరంలో స్థాపించినా దీని స్థాయి 1974 సంవత్సరం తరువాత పెరిగింది. దాని షేర్ కాపిటల్ ఎక్కువ అయింది. దానికి యింకా ఎక్కువ ఫండ్స్ ఎలాటుమెంటు జరగాలి. అదేవిధంగా ఏ.పి.ఎస్.ఎఫ్.సి ఉంది. అది భారతదేశంలో మంచికీర్తి తెచ్చుకున్నది. ఆడిటర్ జనరల్ రిపోర్టు ప్రకారం యీ కార్పొరేషన్స్ అభివృద్ధికి మంచి గైడ్ లైన్స్ తొందరగా తీసుకోవలసిన అవసరం ఉంది. అదేవిధంగా ఎస్. ఎస్.ఐ. లిడ్‌కాప్ ఏ.పి ఐ.ఏ.సి. కార్పొరేషన్స్ ప్రథమంలో బాగా పనిచేసినా తరువాత ఆ కార్పొరేషన్స్‌లో స్టాగ్నేషన్ వచ్చింది. లిడ్‌కాప్ విషయం తీసుకుంటే సదుద్దేశంతో యీ లెదర్ ముడిసరుకు మద్రాస్ రాష్ట్రానికి పోతున్నపుడు ఇక్కడ ఎస్.సి.లకు పనికల్పించడానికి ఆ కార్పొరేషన్ స్థాపించడం జరిగింది. ఈ కార్పొరేషన్‌లో జరిగిన పొరపాటు ఏమిటంటే యీ లిడ్‌కాప్ కార్పొరేషన్‌ను బాగా పైకి తీసుకురావాలనే మంచి ఉద్దేశ్యంగల నాన్ అఫిషియల్స్, అఫిషియల్స్‌ను వేయకపోవడంవల్ల దానికి ఎంక్వైయిరీల గతి పట్టింది. ఇప్పుడు ఆ కార్పొరేషన్ అభివృద్ధికి గాను శ్రద్ధ గలిగిన ఒక హారిజనుని వేయడం మంచిది. ఇప్పటి పొరపాట్లను అతను సరిదిద్దగలిగి ఉండాలి. మన రాష్ట్రంలో మిగతా కార్పొరేషన్స్ బాగా పనిచేయగలిగినప్పుడు యీ కళంకము లిడ్‌కాప్ కార్పొరేషన్‌కు ఎందుకు వచ్చిందో పరిశీలన చేయాలి. మన రాష్ట్రంలో ఉండే చర్మం మద్రాసుకుపోయి అక్కడ మద్రాసు రాష్ట్రంలోనివారు లాభం పొందుతున్నారు నాయుడమ్మగారు యీ లెదర్ ఇండస్ట్రీస్ విషయంలో మంచి ఎక్స్‌పర్ట్స్ ఆయన చాలా చోట్ల తిరిగి ఉన్నాడు. మేము ఇదివరకూ ఆయననే చైర్‌మెన్‌గా లిడ్‌కాప్‌కు ఉండాలని కోరడం జరిగింది. ఇది ఎస్.సి. లకు సంబంధించింది కనుక యీ లిడ్‌కాప్ కార్పొరేషన్ నాయుడమ్మగారి సలహాలు తీసుకొని అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. వారి సలహాలను పొంది బాగుచేయండి ఎస్.సి.లకు సంబంధించినంత వరకైనా ఫండ్స్ ఇచ్చి, సరిగ్గా నడపాలి. ఇంకా వేరే కార్పొరేషన్స్, సంస్థలున్నాయి. చాలా రకాల కార్యక్రమాలు చేపట్టారు. ఇతర వాటితో పోల్చిచూస్తే, డిమాండ్స్‌లో ఇండస్ట్రీలకు చెప్పుకోవగినంత అలాట్‌మెంట్ లేదు. పెద్ద ఇండస్ట్రీస్‌కు రు. 40 కోట్లు అన్నారు. ఆ విధంగా పోల్చి చూస్తే, సుమారు 80 శాతం డిమాండ్స్ కంటే ఇది తక్కువ. ఒక వైపు పరిశ్రమలు కావాలంటున్నారు. నిరుద్యోగ సమస్యను తీర్చడానికి పరిశ్రమలు తప్ప వేరే మార్గం లేదని నిర్ణయించడం జరిగింది. 12-30 p.m. కనుక మీడియం, మేజర్ ఇండస్ట్రీస్‌కు ఈ మొత్తం సరిపోదు. భారీ పరిశ్రమలకు రు. 10 కోట్లు ఇస్తే, రు. 100 కోట్లు కి జనరేట్ అవుతుంది. కనుక అలోకేషన్ చేసేటప్పుడు, లిబరల్‌గా చేయాలి. ఇప్పుడు చేసింది చాలా తక్కువ. పెద్ద పరిశ్రమలు చాలా ఉన్నాయి. ఎరువుల కర్మాగారమూ, విశాఖ ఉక్కు కర్మాగారము మొదలైనవి. విశాఖ ఉక్కు కర్మాగారానికి కేంద్రం కేటాయించిన

మొత్తం చాలా తక్కువని అనుకుంటున్నాము. అట్లాగే రక్షణ పరికరాల కర్మాగారానికి రు. 600 కోట్లు—రు. 300 అని అన్నారు. ఆ మొత్తం రు. 600 కోట్లనే నేను భావిస్తున్నాను. ఇప్పుడు ఎక్కడ అనుకున్నాము అక్కడే కంప్లీట్ యూనిట్‌ను పెట్టడానికి, ప్రత్యేకంగా అపోజిషన్ లీడర్స్ సహాయంతో ఏర్పాటు చేయడం అవసరం. అందరం కలసి, మన పలుకుబడిని ఉపయోగించి, ఈ ఫ్యాక్టరీని పెట్టించాలి. కేంద్రంతో తగాదా అవసరం లేదు. మన కోరికను చెప్పి, కేంద్రం పై వత్తిడిని తెచ్చి, దీనిని ఫుల్ యూనిట్‌గా చేయాలి. అట్లాగే అల్యూమినియం, ఇతర యూనిట్స్ ఉన్నాయి. మనకు పెద్ద సముద్రం ఉంది. కర్మాగారాలు చాలా అవసరం. క్రొత్త పరిశ్రమలు వచ్చాయి. ఎ.పి.ఐ.డి.సి. సహాయంతో శ్రీకాకుళంలో ఇండస్ట్రియల్ సాల్ట్ కాంప్లెక్స్ వచ్చింది. సంవత్సరం క్రితమే అది బాగా పనిచేస్తున్నట్లుగా విన్నాను ఇప్పుడు కూడా బాగుండే ఉండవచ్చును. డిటెక్టర్స్ అని లైసెన్స్ ఇచ్చారు. అవి ఉత్పత్తి చేయగలిగితే ప్రత్యేకంగా ఫిషర్‌మెన్‌కు లాభదాయకంగా ఉంటుంది. చేపలనూ, ఇతర రిసోర్సెస్‌ను అధికం చేయగలుగుతారు. అందుకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అవసరం. ఇప్పుడు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఉంది. దానికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. వారికి ఇచ్చిన డబ్బు లాండ్ ఎక్విజిషన్ కేసులకే పోతుంది. వెంటనే డబ్బు తిరిగి రాదు. కనుక ఆ కార్పొరేషన్‌ను స్ట్రెంగ్తెన్ చేయవలసిన అవసరం ఉంది. దాని వల్ల క్రొత్తగా వచ్చే ఎంటర్‌ప్రినర్స్‌కు బాగుంటుంది. ప్రభుత్వం భూమి ఇచ్చిన మేరకు మార్కెట్‌లో ఉన్న ధర ఇవ్వమనడం సమంజసం కాదు. ప్రభుత్వ భూమిని ఈక్విటీగా పెట్టండి లేదా ఫ్రీగా ఇవ్వండి. కాని మార్కెట్ రేటునే కార్పొరేషన్ కూడా ఇవ్వమనడం న్యాయం కాదు. దాని వల్ల ఎంటర్‌ప్రినర్స్‌కు భారం ఎక్కువ అవుతుంది. కనుక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కు ఇప్పుడు ఇచ్చేది కాక, ఇంకా ఎక్కువ డబ్బు ఇచ్చి, రాబోయే 5 సంవత్సరాలలో ఎక్కడెక్కడ పరిశ్రమలు పెట్టబోతున్నారో వాటికి లాండ్, ఎలక్ట్రిసిటీ వాటర్ పవర్ సప్లయి చేయిస్తే బాగుంటుంది. ఒక జిల్లాలో ఒక కేంద్రాన్ని సెలెక్ట్ చేయండి. అది ఒక ప్రభుత్వ భూమిలో ఉండేట్లుగా చూడండి. అక్కడున్న మినరల్స్ మొదలైన వసతులను ఇయిర్ మార్క్ చేయండి. చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చేట్లుగా చూడండి. వెనుక బడిన ప్రాంతాలలో అన్ని చోట్ల సమానంగా ఇండస్ట్రీస్ రావడం లేదు. విశాఖపట్టణం, హైదరాబాదు వంటి పెద్ద నగరాలలో ఉన్నాయి. భవిష్యత్తులో ప్రతి జిల్లా కేంద్రంలోనూ ఇండస్ట్రీస్ వచ్చేట్లుగా చేయండి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కు, ఇండస్ట్రియలిస్టులకు మంచి సంబంధాలు ఉండాలి. లిటిగేషన్స్ ఉండరాదు. తగాదాలను పరస్పరం తీర్చుకుంటే మంచిదనే సూచనలను ప్రభుత్వం కార్పొరేషనుకు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. సెంటర్ సబ్సిడి విధానం మార్చారు. మంచిదే. కానీ కొన్నిటికి మాత్రమే ఇది బాగా పనిస్తుంది. 30 శాతం మాత్రమే సబ్సిడీ వస్తోంది దురదృష్టవశాత్తు, కొన్ని ఇండస్ట్రీస్ దెబ్బ తిన్నాయి పటాన్ చెరువులో రు 30 కోట్ల కంటె ఎక్కువ మించి పోయిందని, నా నియోజక వర్గంలో, నా బ్లాకులో డిలీట్ చేశారు. అదే రకంగా, ఏటూరు,

కర్నూలు, పెద్దపల్లి, కమలాపురం మొదలైన చోట్ల కూడా ఆ రకంగా డిలీట్ చేయడం జరిగింది. కనుక ఈ 30 కోట్లు అనేది సరిపోదు. కర్నూలులో రాయలసీమ పేపర్ మిల్స్ రు.40 కోట్లు. కనుక వేరే ఇండస్ట్రీస్‌కు అవకాశం లేదు. అట్లాగే పటాన్ చెరువులో బి.హెచ్.ఇ.ఎల్. ఉంది. తిరుపతిలో ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీస్ మొదలు పెట్టాము. రు.30 కోట్లు అయిపోయినందువల్ల వేరే వాటికి సబ్సిడీ ఇచ్చే అవకాశం ఈ నిబంధన వల్ల ఉండదు. కాబట్టి ఈ సబ్సిడీ రు.30 కోట్లు కాకుండా కనీసం రు 200 కోట్లయినా ఉండడానికి ప్రయత్నం చేయాలి. సెంట్రల్ గవర్నమెంట్ అనౌన్స్ చేసిన 8 బ్లాకులలో, రాష్ట్రం సబ్సిడీని ఇవ్వలేదు. దానిని ఆటోమాటిక్‌గా చేయాలి. కనుక కేంద్రం ప్రకటించిన చోట్ల మన రాష్ట్రం ప్రకటన చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ రిపోర్టులో ఎక్స్‌పెండిచర్ ఫ్రీజ్ అన్నారు. దీనివల్ల డెవలప్‌మెంటల్ ఆక్టివిటీస్‌కు తిరిగి టేకప్ చేయడానికి చాలా కాలం పడుతుంది; ఇబ్బందులు వస్తాయి. చాలా ఆశాజనకమైన ఐటెమ్స్ ఉన్నాయి. డిమాండ్స్ నోట్స్, కమిషనర్ నోట్స్ చదివితే, మేము వేరే చెప్పనక్కర లేదు. నేను కోరేదేమంటే చెప్పే వాటిని ఆచరణలో పెట్టండి. పాత ప్రభుత్వం ఏమి చేయలేదని చెప్పలేము. కొంత వరకూ చేసింది. ఇంకా ఎక్కువ చేయాలి. ముందు కొంత శ్రద్ధ అయినా, గత 10 సంవత్సరాల నుండి శ్రద్ధ చేయలేదు. ఈ ప్రభుత్వం కూడా చేస్తామనే వ్రాసారు. సంతోషించవలసిందే. చేస్తారని నమ్మే వారిలో నేను ఒకడిని. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి, ఆర్థిక స్తోమతను పెంచుకోవడానికి, రాష్ట్ర రెవెన్యూ పెరగడానికి ఈ ఇండస్ట్రీస్ తప్ప వేరే మార్గం లేదని అన్నారు. నేను కూడా అదే భావిస్తున్నాను. పాత గవర్నమెంటు 12-40 p.m.
చేయలేదన్నారు. మీరు ఏ స్పీడ్‌లో నడుస్తున్నారో ఆ స్పీడ్‌లో ఇండస్ట్రీస్ పెరగాలి. నేను చెప్పేది నవ్వులాట కాదు. ఎన్. టి. రామారావుగారి తెలుగుదేశ ప్రభుత్వం తొమ్మిదవ నెలలో చేరుకున్నది. జనవరి అయిదవ తేదీ ఎన్నికలు అయితే ఎనిమిదవ తేదీ ప్రమాణస్వీకారం చేశారు. తొమ్మిది నెలలు అయినా చెప్పుకోతగినంత రిజల్ట్స్ లేవు. తొమ్మిదవ నెల క్రిటికల్ నెల. ఏదో ఒక గుడ్ డెలివరీ చేయాలి. అంతేగాని మీరు చేయలేదు, మేము చేయలేదని చెప్పడం మానుకోవాలి. ఈ పార్టీ ఇండస్ట్రియల్ ఫీల్డ్‌లో మంచి గుడ్స్ డెలివర్ చేశారనే మంచి పేరు తెచ్చుకోవాలని ఆశిస్తున్నాను. చిన్న పరిశ్రమలు మన రాష్ట్రంలో ప్రారంభం నుండి సిక్ యూనిట్స్‌గా వున్నాయి. స్టెయిన్‌లెస్ స్టీల్ రా మెటీరియల్, ఆల్కహాల్ బేస్‌కు సంబంధించి కొంతమంది పెడదారి పట్టినపుడు వెంగళరావుగారు ఇండస్ట్రీస్ మినిష్టరుగా వున్నప్పుడు చర్యలు తీసుకున్నప్పుడు వారు మాల్ ప్రాక్టీసెస్ మానుకున్నారు మన రాష్ట్రంలో వున్న సిక్ యూనిట్స్‌ను రివైవ్ చేస్తూ వాటికి డబ్బు ఇస్తే వాటిని పెట్టుకున్నవారు సుఖపడతారు. ఎంప్లాయ్‌మెంటు పొటెన్షియాలిటీ పెరుగుతుంది, మనకు సేల్స్‌టాక్స్ ద్వారా, ఇతర టాక్సుల ద్వారా ఇన్‌కమ్ పెరుగుతుంది. చాలా మిషన్స్ ఐడిల్‌గా పడి వున్నాయి. వాటిని రివైవ్ చేయండి. ఇందులో చాలా ముఖ్యమైంది మార్కెటింగ్.

మన ఎసెంబ్లీలోనే ఎన్నో వస్తువులు వున్నాయి. నోట్ బుక్స్ నుండి ఫర్నిచర్ వరకూ ఎన్నో వున్నాయి. ప్రభుత్వం కొనే ప్రతి వస్తువును స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ నుండి కొనమనండి. అప్పుడు ఏదీ సిక్ యూనిట్ వుండదు. అధికారులకు స్వేచ్ఛ ఇస్తే ఈ ఆశయాలు గలవారు ఆచరణలో పెడతారు. వీరి దగ్గర నుండే కొనాలని జి.వో. వున్నా కొందరు అమలు చేయడం లేదు. వాటిని ఖచ్చితంగా అమలు పరిస్తే సిక్ యూనిట్స్ బాగు పడతాయి. ఇక, గ్రామీణ పరిశ్రమలలో ఖాది పరిశ్రమ చాలా ముఖ్యమైనది. ఈ రోజు ఖాది తొడిగేవారు చాలా తక్కువమంది వున్నారు. ఖాది యొక్క ఫిలాసఫిని తెలుసుకున్న వారు చాలా తక్కువ మంది వున్నారు. ఎన్.టి. రామారావుగారు తమ పార్టి వారినందరినీ ఖాది ధరించమంటే గ్రామాలలో మూత పడిన ఖాది పరిశ్రమ అభివృద్ధి చెందుతుంది. అగ్రికల్చర్ సీజనల్‌గా వుంటుంది కనుక ఖాది పార్ట్‌టైమ్‌గా పెట్టుకోవచ్చు. మెదక్ జిల్లాలో అందోల్ నియోజకవర్గంలో ఒక కార్యకర్త నడుపుతున్నాడు చిన్నఅమ్మాయికి 6 రూపాయలు, పురుషునికి 8 రూపాయలు దొరుకుతుంది. ఆయన అంబర్ చర్కా నడుపుతాడు. అటువంటివారిని ఎంకరేజ్ చేయాలి. మన ఎసెంబ్లి కర్టన్స్ అన్నిఖాదివి వేయండి. సెక్రటేరియట్‌లో కర్టెన్స్‌కు వాడండి. ఇప్పుడు చాలా డిజైన్స్ వచ్చాయి. ఇతర దేశాలకు ఎగుమతి చేయండి. పంజాబు, తమిళనాడు రాష్ట్రాలు మన కంటే ముందుకు వెళ్లాయి. ఈరోజు బీహార్, పంజాబు, మద్రాసు రాష్ట్రాల ఖాది, హ్యాండ్‌లూమ్ ఎక్కువ వాడకంలోకి వచ్చాయి. తేనె, నూనె గుజరాత్, కేరళవి బాగా అమ్ముడుపోతున్నాయి. మన రాష్ట్రంలో కేవలం నర్సపూర్ బొమ్మలు తప్ప మరేవి ప్రాముఖ్యత వహించడం లేదు. అటువంటి వాటిని ప్రోత్సహించటానికి వాటిపై ఆసక్తి గల అధికారులను వేయండి మనకు చాలా షుగర్ ఫ్యాక్టరీస్ వున్నాయి. పేపర్ ఇండస్ట్రీకి బగాస్ చాలా అవసరం. దానిని ఖండసారి ఫ్యాక్టరీలలో కాలపెడుతున్నారు. బగాస్‌ను కాల్చకూడదు అన్నా ఎవరు అపడం లేదు. దానికి శాసనం చేయండి. పొల్యూషన్ ఎవాయిడ్ చేయటానికి స్కీము అమలు చేయాలి. గుజరాత్‌లో బాగా చేశారని ఫోటోలతో సహా పత్రికలలో వచ్చింది. ఎక్కడ ఇండస్ట్రీస్ వున్నాయో అక్కడ ఎయిర్ పొల్యూషన్, వాటర్ పొల్యూషన్ తప్పించటానికి స్కీము అమలు చేయాలి. కంపెనీలలో కాని, కార్పొరేషన్స్‌లో గాని వాటిపై శ్రద్ధ గలిగిన ఆఫీసర్లను వేయాలి ప్రభుత్వ రంగంలో వున్న ఎ. పి. స్టీల్స్‌కు నేను చైర్‌మన్‌గా వున్న రోజులలో ముగ్గురు మేనేజింగ్ డైరెక్టర్లు మారారు. సీనియర్ ఆఫీసరును వేస్తే ఆయన ఇరవైనాలుగు గంటలూ బాధ పడుతూవుంటాడు. నేను సీనియర్, చీఫ్ సెక్రటరీతో సమానం అయిన నన్ను ఈ కంపెనీలో వేశారు అని బాధ పడుతూ వుంటారు. అందువల్లనే అది ఈనాడు 40 లక్షలకు మించి నష్టంతో నడుస్తూ చివరకు అమ్ముకునే పరిస్థితికి కూడా వచ్చింది. ఇండస్ట్రీ పై శ్రద్ధ వున్న వారిని వేయండి. ఐ. ఎ. ఎస్, ఐ. పి. ఎస్. చేసిన యింజనీర్లు యీమధ్యన వస్తున్నారు. వారికి నిజంగా శ్రద్ధ వుంటే వేయండి.

అభ్యంతరం లేదు. కాని మీకు అవసరం లేదని అక్కడ డంప్ చేస్తే దాని ఎన్విరాన్‌మెంట్ నష్టం వస్తున్నది. కొన్ని గైడ్‌లైన్సు పెట్టండి. మైన్స్ అండ్ మినరల్స్‌కు సంబంధించి వారికి ఎక్కువ తెలియదు, మా మెదక్ జిల్లాలో ఎర్ర మన్ను, కొంత వలుగురాయి తప్ప మినరల్స్ ఏమీ లేవు. ఉన్న ప్రాంతాలలోని వారితో పత్రికల ద్వారా తెలుసుకున్న దానిని బట్టి చెప్పేదేమంటే, ప్రైవేటు పార్టీస్‌కు లీజెస్ లాంగ్ పీరియడ్‌కు యివ్వకండి. 5 సంవత్సరాల కంటే ఎక్కువ యివ్వకండి. చాలా యిన్వెస్ట్‌మెంటు వుంటే ఎక్కువలో ఎక్కువ పది ఏండ్లు యివ్వండి అంత కంటే ఎక్కువ యివ్వకండి. ఎందుకంటే మీరు ఎప్పుడైతే మినరల్ బేస్ యిండస్ట్రీస్ పెడుతారో అవి ప్రొడక్షన్‌కు రావాలంటే మైన్ ఓనర్ అడ్డము వస్తాడు. ఎ.పి. కార్బైడ్స్ యిండస్ట్రీ కర్నూలులో పెట్టారు; జాయింటు వెంచరులో. ఇండస్ట్రీ పెసనరీ ఫిక్స్ అయ్యేవరకు ఆ మైను ఓనర్ కోర్టులో రిట్ వేసి నాకు లీజ్ పీరియడ్ అయిపోలేదు, ఇంకా పదిహేడు సంవత్సరాలు వుందని చెప్పాడు, మీకు కాంపెన్సేషను యిస్తామన్నా వినలేదు, నాలుగేండ్లు యిండస్ట్రీ ముందుకు పోవలసి వచ్చింది, దాని వల్ల నష్టం అయింది. కనుక 5 సంవత్సరాల కంటే ఎక్కువ లీజుకు యివ్వకండి. మైనరు మినరల్స్ విషయం కూడా అంతే. రాయి కావాలన్నా యిసుక కావాలన్నా ఫ్రీగా తీసుకపోతున్నారు—లీజు ఓనరు—దానికి కూడ గ్రామ పరిసరాలలో కొంత ఏరియాను ఎగ్జంప్ట్ చేసి కొన్ని గైడులైన్సు పెట్టి యివ్వండి. వాడు యిష్టం వచ్చినంత డబ్బును వసూలు చేస్తున్నాడు లారీకి 300 నుండి 600 రూపాయలవరకు వసూలు చేస్తున్నాడు. అందుకని ఆ పద్ధతి గాకుండా మైనర్ మినరల్స్ మీద కూడ కంట్రోలు వుండాలి. పాల్వంచలో మైలారం వద్ద కాపర్ మైన్స్ వున్నవి. ప్రభుత్వ సెక్టారులో మైనింగ్ కార్పొరేషను ద్వారా వుందని విన్నాను వారంతా స్ట్రయిక్ మీద వెళ్లారని, మైనింగ్ వర్కర్సుకు యిచ్చే జీతం యివ్వడం లేదని, 200 మంది వర్కర్సు స్ట్రయిక్ మీద వెళ్లారని మిత్రులు రజాబ్ ఆలీ గారు చెప్పారు. మైన్సులో స్ట్రయిక్ ఎంత తొందరగా ముగిస్తే అంత మంచిది ఎందుకంటే వాటి మీద యిండస్ట్రీస్ ఆధారపడి వుంటాయి. ఇండస్ట్రీస్ విషయములో ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే, శ్రద్ధ గల మంచి ఆఫీసర్సును కొద్దో గొప్పో హిందీ భాష మాట్లాడే వారిని సెలక్ట్ చేసి ఢిల్లీకి పదే పదే పంపి భారత దేశములో సర్వేలో ఏ ఏ యిండస్ట్రీస్‌కు అవకాశం వుందని వారు నిర్ణయానికి వచ్చారో తెలుసుకొని, ఆల్ఫబెటికల్ ఆర్డరులో ఆంధ్రప్రదేశ్ మొదట వస్తుంది గాబట్టి అందరి కంటే ముందు ఆ యిండస్ట్రీస్ కొరకు మన అప్లికేషను అక్కడ వుండేట్లు చూడాలని కోరుతున్నాను. దానిని పర్స్యూ చేయడం అవసరం. వారి సుహృద్భావముతో మనం సంపాదించాలి. ఇతర రాష్ట్రాలనుండి యిండస్ట్రియలిస్టు రావడానికి వ్యతిరేకం కాదు కాని యీ రోజు ఆంధ్రప్రదేశ్‌లో మీడియం యిండస్ట్రీస్ పెట్టుకున్నవారు మన రాష్ట్రానికి సంబంధించిన వారు ఎంత మంది వున్నారు. వారికి సరైన యిన్‌ఫ్రాస్ట్రక్చరు, ఫైనాన్స్‌ప్ సహాయం చేయండి. వారు యితరులకంటే తక్కువ ఏమీ కాదు. బయటివారు రండి అంటె పెద్ద ఇండస్ట్రీస్‌కే గాని మీడియం స్కేల్ యిండస్ట్రీస్‌కు

వద్దు. నిరుద్యోగ సమస్య తీరాలంటే పరిశ్రమలు తప్ప మరొక మార్గం లేదు. ప్రభుత్వం తమ పాలసీని డిక్లేర్ చేసింది. అందరం కలిసి సంపాదిద్దాము. మన రాష్ట్రాన్ని సంబంధించిన ఎంటర్ ప్రిన్యూర్స్ చాలా మంది వున్నారు. వారికి హృదయపూర్వకంగా తోడ్పడి సహాయం చేస్తే వారు నెరవేర్చడానికి సిద్ధంగా వున్నారు. మనకు బయటివారు అక్కరలేదు. పెద్ద పెద్ద యిండస్ట్రీస్ కొరకు బయటివారిని రానివ్వండి. ఈ విధమైనటువంటి యిండస్ట్రియల్ వాతావరణం మన రాష్ట్రంలో వుంది. దానిని యింకా పెంచాలి. గతములో చాలా అశ్రద్ధ అయింది. కాని పది సంవత్సరాలలో చాలా శ్రద్ధ చేశాము, దానిని ముందుకు తీసుకపోవాలి. దానికి లింక్ కార్మికుల సమస్య. లేబర్ అండ్ ఎంప్లాయిమెంటు డిమాండులో చూస్తే మన రాష్ట్రములో చక్కటి వాతావరణం వుంది. కాబట్టి యితర స్టేట్సునుండి యిండస్ట్రియలిస్టులు వస్తున్నారు. మన ట్రేడ్ యూనియన్ లీడర్సు అంత వయలెంట్ కాదు. అప్పుడప్పుడు వుద్రేకంగా వున్నా అది మన జాతిలో వున్న గుణం అనుకోండి. సామాన్యంగా మంచిగా వున్నారు. వర్కర్సు సౌకర్యాలకు సంబంధించినంతవరకు ప్రభుత్వం యిండ్ల వసతి కల్పించాలి, మిషనరీ వల్ల ప్రాణనష్టం జరగకుండా ప్రివెంటివ్ మెజర్సు తీసుకోవాలి. చాలా మందికి యిండ్ల వసతి లేదు. ఈ రోజు అసెంబ్లీ నుండి నా నియోజకవర్గానికి పోవాలంటే 25 కిలోమీటర్ల దాకా బస్సులు, కార్ల క్యూ వుంటుంది. దానికి కారణం ఏమంటే పటన్ చెర్వు యిండస్ట్రియల్ ఏరియా చుట్టూ యిండ్ల వసతి కల్పించనందున వర్కర్సు అందరు హైదరాబాదు నుండి పోయి వస్తూ వుంటారు. ఇండస్ట్రియల్ ఏరియాతో బాటు యిన్‌ఫ్రాస్ట్రక్చర్ విభాగంగా ఒక యిండ్ల సంస్థను చేయాలని యిది వరకున్న ప్రభుత్వం అనుకున్నది. ఇప్పుడు మీరు అనుకుంటున్నట్లు దీనిలో వ్రాశారు. దానిని అతి తొందరగా చేయడం చాలా అవసరం. రెండవది, ఆర్గనైజ్డు ట్రేడ్ యూనియన్‌ను ఎంకరేజ్ చేయాలి. ప్రతి ఇండస్ట్రీలో ఒక ట్రేడ్ యూనియన్ దేశములో పొలిటికల్ పార్టీస్ అధ్వర్యములో వున్న ట్రేడ్ యూనియన్ వుండడం మంచిది. చిన్న చిన్న ట్రేడ్ యూనియన్స్ వుండడం వల్ల అప్పుడప్పుడు తగాదాలు వస్తున్నాయి. ఒక పరిశ్రమలో ఒక యూనియన్ ఆశయం వుంది అది చాలా బాగుంటుంది. మేనేజింగు బోర్డులో ట్రేడ్ యూనియన్ తరపున ఒక ప్రతినిధి వుండాలని ప్రభుత్వం యిదివరకు నిర్ణయం చేసింది. కొన్ని చోట్ల ఆచరణలో పెట్టారు, కొన్ని చోట్ల పెట్టలేదు. అలా వుండడం మంచిది. మేనేజిమెంటు ఇబ్బందులను ట్రేడ్ యూనియన్ లీడర్సు తెలుసుకుంటే వర్కర్సును కంట్రోలు చేయుటములో డిస్ప్యూట్స్‌ను సాల్వ్ చేయడములో తోడ్పడుతుంది. మహాదేవ్ సింగ్ కమిటీ అని ఇండస్ట్రియల్ లేబరు రిలేషన్సుకు సంబంధించి ఒక కమిటీని వేశారు. కొత్తగా వచ్చిన పోస్ట్ యిండిపెండెంట్ సభ్యులకు బహుశః మహాదేవ్ సింగ్‌గారు అంటే తెలియదు. ఆయన దేశ భక్తుడు, స్వాతంత్ర్య పీరుడు, త్యాగబుద్ధి గల వాడు. దురదృష్టవశాత్తు ఎన్నుకోబడి ఒక పోస్టును అధిష్టించే భాగ్యం ఆయన నొసట లేదు. ఆయనకు ఆ అదృష్టం లభించలేదు. చాలా వత్తిడి చేసి అప్పుడున్న ప్రభుత్వం ఆయనను

ఆ కమిటీకి చైర్మన్‌గా వేసింది. ఆయన క్రిటిక్ లేబరు పార్టీ నుంచి జయప్రకాశ్ నారాయణగారి సహచరుడు. విధిమతుడు, చాలా అనుభవం వుంది. ఆ కమిటీని మళ్లీ చేసి గైడులైన్సు పెట్టి ఒక పద్ధతిని డెవలప్ చేయండి. పీటీ మాటికి స్ట్రయిక్స్ లేకుండా మార్గాలు వున్నవి. మళ్లీ యినావాడు ఆయన అనుభవాన్ని వాడుకోవాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఈ కమిటిని రివైవ్ చేయాలి.

ఇక ఎంప్లాయిమెంటు విషయం. మళ్లీ మనం ఎన్నికలకు వెళ్లక ముందు యీనాడు గ్రామాల్లో వున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుంటే యింకొక పార్టీకి ఓట్లు యిస్తారేమోననే భయం వుంది. అది తప్పు అంటే నా సలహా ఏమంటే, ఐ.టి.ఐలను ఎక్కువగా తెరవండి, జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు కాదు. సర్వే చేయించండి, తెలుస్తుంది. యిండస్ట్రియలిస్టులను అడగండి, తెలుస్తుంది, వారికి అవసరమైన మనిషి లేడు, నాకు ఫిట్టర్ కావాలి, టర్నర్ కావాలి అంటాడు. ఎక్కడ వున్నారు? మెట్రిక్ పాసు అయినవారు యింటర్మీడియేటు పాసు అయినవారు, గ్రాడ్యుయేట్లు, పోస్టు గ్రాడ్యుయేట్లు వున్నారు, అంటే ఫ్యాక్టరీలకు అవసరం లేని వారి సంఖ్య ఎక్కువగా వుంది రోజు రోజుకు ఆ స్కూల్స్‌ను పెంచుతున్నారు. నేను ఒకసారి యింగ్లాండుకు సంబంధించిన స్కూల్స్‌ను చూశాను. వారి హయ్యర్ ఎడ్యుకేషన్ చాలా రిజిడ్‌గా వుంటుంది. 5వ తరగతిలో పెద్ద పరీక్ష తీసుకుంటారు, 60 కంటే ఎక్కువ మార్కులు వచ్చిన వారికి 6వ తరగతికి పంపుతారు. 5వ తరగతి వరకు వచ్చి ఆగిన వారికి డ్రైవరు ట్రేనింగు, కేటరింగు ట్రైనింగులాంటివి యివ్వడానికి ఐ.టి.ఐలలో వుంచుతారు. ఆ తరువాత 7వ తరగతిలో మళ్లీ పరీక్ష తీసుకుంటారు. అంతవరకు వచ్చి ఆగినవారికి షాపుల్లో సెల్లర్సులో, కౌంటర్సులో రిసెప్షనిస్టుగా నుండడానికి చేస్తారు. 10వ తరగతి వెళ్లిపోయిన వారికి మాత్రమే యింజనీరింగు డాక్టరు కానడానికి వీలుంటుంది. ఇట్లా రిజిడిటీ వుండడం వల్ల ఓలో యావరేజ్ వున్న వారు చాలా మంది తగ్గిపోతారు. పంజాబులో ప్రతాప్ సింగ్ కైరాన్‌గారు అంబాల అనే పట్టణాన్ని ఎలక్ట్ చేసుకున్నాడు. అక్కడ అన్ని సైంటిఫిక్ ఐటమ్సును మ్యానుఫ్యాక్చరు చేస్తారు. దానికి సంబంధించిన ఐ టి ఐ ని దాని ప్రక్కనే తెరిచారు. దానిలో సంఖ్యా నిబంధన లేదు. 6 నెలల నుండి సంవత్సరం వరకు ట్రేనింగు వుంటుంది. అక్కడ ట్రేనింగు అయి ప్రక్కనే వున్న యిండస్ట్రీలో వుద్యోగాలు సంపాదిస్తూ వుంటారు. అందుకని మీరు ప్రతి డిస్ట్రిక్ట్‌లో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసి అక్కడ వుండే ఎటువంటి మినరల్స్‌ను, రిసోర్సెస్‌నుబట్టి ఏ విధమైనటువంటి యిండస్ట్రీని పెట్ట దలచుకున్నారో, దానినిబట్టి అక్కడ ఒక షెడ్ వేసి ఐ.టి ఐ ని తెరవండి. పిల్లలకు ట్రేనింగు యివ్వండి. డీసెంట్రలైజేషను కావాలి. పట్టణాలచుట్టూ వుంటేనే అందరికీ వుద్యోగాలు ఇవ్వలేము. కాబట్టి అనెంప్లాయిమెంటు గురించి శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. మిగిలిన సమస్యలగురించి యితర మిత్రులు చెప్పారు. ఈ కార్పొరేషన్సులో ఆఫీసర్సును వేసేటప్పుడు శ్రద్ధ గల వారిని

వేయండి అని మరోసారి ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. I am one for non-officials' involvement. ఈ దేశములో నాన్ ఆఫిషియల్స్ లేకుండా అఫిషియల్స్ రాజ్యం ఏలుతారని, లేకపోతే అధికారుల సహకారం లేకుండా నాన్ అఫిషియల్స్ రాజ్యం ఏలుతారని నేను అనుకోవడం లేదు. మంచి నాన్ అఫిషియల్స్ మీ పార్టీలో వున్నారు చాలా మంది ఇంజనీర్లు వున్నారు. అన్ని పార్టీలలో వున్నారు. నాన్ అఫిషియల్స్‌ను తప్పకుండా ఈ కార్పొరేషన్స్‌లో వేయండి. తాము తొందరపడి ఈ కార్పొరేషన్స్‌లో నాన్ అఫిషియల్స్‌ను తీసివేసి వుంటారు. ఇప్పుడు గమనించారు, సంతోషం. ఇప్పుడు నాన్ అఫిషియల్స్‌ను వేశారు. శ్రద్ధ వున్నవారిని ఏరి వాటిలో వేయండి.
1-00 p. m. ఐ.డి.బి.ఐ. దగ్గరకు పోయినా, సెంట్రల్ గవర్నమెంటు సెక్రటరి దగ్గరకు పోయినా ఎక్కడికి పోయినా ప్రొటోకాల్ రిస్ట్రిక్షన్స్ ఉంటాయి. ఆ యా కేడర్ ఆఫీసర్స్ దగ్గరకు అయా కేడర్ ఆఫీసర్స్ మాత్రమే పోవాలి. నాన్ అఫిషియల్ ఉంటే ప్రధానమంత్రి దగ్గరకు వెళ్ళి, ఆఫీసరు దగ్గరకు వెళ్ళి కలిసి ఆ పనిని ఎక్స్‌పెడైట్ చేయగలుగుతాడు. ఈ పాత్ర వహించడానికి నాన్ అఫిషియల్స్‌ను వేయండి. పరిశ్రమలు అనేవి ఈ రాష్ట్రంలో మిగిలిపోయిన సబ్జక్టు. దానిపైన ఎంత శ్రద్ధ వహిస్తే అంత మంచిది. దీనికి ఈ సంవత్సరం బడ్జెటు చాలా తక్కువ కేటాయించారు. వచ్చే సంవత్సరం అయినా దీనికి 10 రెట్లు బడ్జెటు పెంచాలని, మనవి చేస్తున్నాను. ఈనాడు సోషల్ వెల్ఫేర డిమాండ్స్‌లో బడ్జెటు పెట్టారు. హరిజన గిరిజన, బ్యాక్‌వర్డు క్లాసెస్ పిల్లలకు ఒక ఇండస్ట్రీ ఏరియాను స్థాపించి, అక్కడ ఒక ఐ.టి.ఐ. తెరిచి సోషల్ వెల్ఫేర బడ్జెటు నుంచి దీనికి ఖర్చు పెట్టి జాబ్ గ్యారంటీ కలుగ జేస్తే వారి ఆర్థిక స్థోమత బాగు పడుతుంది. ఒక ఇండస్ట్రీలో — బి.హెచ్.ఇ.ఎల్. లాంటి కంపెనీలో ఉద్యోగం ఉంటే ఆ పేద హరిజనుని పరిస్థితే మారిపోతుంది. ఇది చాలా పైజ్ ఇన్వెస్టుమెంటు. సోషల్ వెల్ఫేరు బడ్జెటు నుంచి కొంత ఇచ్చి అదే డిపార్టుమెంటులో ఒక వింగ్ తెరచి జాబ్ గ్యారంటీ ఇవ్వండి. ఇండస్ట్రీలలో వారికి ఉద్యోగం కలుగ జేయండి. వారికి నిరుద్యోగం పోతుంది, దేశ దారిద్ర్యం పోతుందని మనవిచేస్తూ తమరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి కె. ప్రసూన (సనత్‌నగర్):—అధ్యక్షా, 1983-84 సంవత్సరానికి పెద్ద తరహా పరిశ్రమలు, చిన్న తరహా పరిశ్రమలు, గ్రామీన పరిశ్రమలు అభివృద్ధి కోసం మన పరిశ్రమల శాఖామాత్యులు ప్రవేశ పెట్టిన డిమాండును మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను. ఏ దేశం ఆర్థికాభివృద్ధి అయినా ఆ దేశంలోని పారిశ్రామికాభివృద్ధి మీద ఆధారపడి ఉంటుంది. ఈనాడు ప్రపంచ దేశాలలోని జపానను పరిశీలించినా, అగ్రరాజ్యంగా మారిన రష్యాను పరిశీలించినా ఆ దేశాలు అభివృద్ధి చెందడానికి కారణం అక్కడున్నటువంటి పారిశ్రామికాభివృద్ధే. మన ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా అభివృద్ధి చెందకుండా ఉండడానికి కారణం వ్యవసాయం ప్రధానమైంది కావడంవల్ల. ఈ వ్యవసాయం ప్రధానమైనటువంటి

ఆర్థిక వ్యవస్థను 10 నుంచి 20 శాతం వరకు పారిశ్రామికాభివృద్ధికి మళ్లించుకుంటే ఆ దేశం అభివృద్ధి చెందుతుందని అనేకమంది ఆర్థిక శాస్త్రవేత్తలు తమ డాక్టరిన్సులో చెప్పడం జరిగింది. కనుక ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే, సమగ్రమైన వికేంద్రీకృతమైన ప్రాంతీయాభివృద్ధి సాధించాలంటే తప్పకుండా పారిశ్రామికాభివృద్ధి చేసుకోవాలి. ఆంధ్రప్రదేశ్‌ను పరిశీలిస్తే ఇప్పటివరకు ఇది వ్యవసాయం ప్రాధాన్యత కలిగి ఉంది. దాదాపు 60 శాతం ప్రజలు వ్యవసాయరంగంమీద ఆధారపడి ఉన్నారు. చాలీ చాలని జీవనోపాధులలో ఉంటున్నారు. వ్యవసాయ రంగం వారికి ఏ మాత్రమైనా వృత్తిని ఉద్యోగాలను, ఆదాయాలను సమకూర్చలేనప్పుడు వారందరిని పారిశ్రామిక రంగం వైపు తరలించాలి. ఇంకొక వైపు పారిశ్రామిక రంగములో స్వయం సమృద్ధిని సాధించాలి. వ్యవసాయ, పరిశ్రమలు—రెండూ పరస్పరం ఆధారభూతమైన పరిశ్రమలు. పారిశ్రామికాభివృద్ధి వ్యవసాయ రంగం మీద ఆధారపడుతుంది. వ్యవసాయ రంగంలో స్వయంసమృద్ధి సాధించాలన్నా, వ్యవసాయ రంగంలో ఉత్పత్తులు సాధించాలన్నా అది కూడా పారిశ్రామికాభివృద్ధిమీద ఆధారపడుతుంది. కనుక ఈ పారిశ్రామికాభివృద్ధిమీద కొంచెము శ్రద్ధను కనబరిస్తే మంచిదని అనుకొంటున్నాను. ఈ బడ్జెటులో ప్రతిపాదించిన వివిధ కేటాయింపులు చూస్తే పెద్ద పరిశ్రమల అభివృద్ధి కోసం మనం కొన్ని చర్యలు తీసుకొన్నాము. భారీ పరిశ్రమలలో పెట్టుబడి పెట్టడానికి ప్రభుత్వ నిర్వహణలో అంత సమర్థవంతంగా నిర్వహించలేకపోతున్నామేమో. అందుకే ప్రయివేటు వ్యక్తులను పిలిచి పారిశ్రామిక విధానం తీర్మానం క్రింద వారికి చేయూత, సహకారాన్ని అందజేసి ఈ పెద్ద తరహా పరిశ్రమలను వారికి వదలి వేయడం జరుగుతుందని ముఖ్యమంత్రిగారు తమ ప్రసంగంలో వివరించడం జరిగింది. ఈ ఆర్థిక స్తోమత కేంద్రీకరణ మీద వివిధ కమిటీలు ఇచ్చిన రిపోర్టులను ఆధారం చేసుకుంటే ప్రయివేటు రంగం ఎక్కడ ప్రబలుతుందో అక్కడే ఆర్థిక స్తోమత ఎక్కువగా ఉండి ఏకస్వామ్యాలు పెరిగిపోడానికి అస్కారం ఉంటుంది. ధనిక, పేదల మధ్య అంతరాలు ఎక్కువ కావడానికి ఆస్కారం ఉంటుంది. కనుక వాటిని నివారించాలంటే, ఈ ఆర్థిక అసమానతను తగ్గించాలంటే ప్రయివేటు రంగం ప్రాధాన్యం ప్రభుత్వ రంగ ప్రాధాన్యాన్ని ఈ మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో పెంచవలసిన అవసరం ఉంది. కనుక ఈ పెద్ద పెద్ద పరిశ్రమలను ప్రయివేటు వ్యక్తుల చేతులలో అంత ఎక్కువ మొత్తంలో వదలి పెట్టడం మంచిది కాదేమోనని నాకనిపిస్తున్నది, కాని ఇంకొక రకంగా ఆలోచిస్తే ఈ ప్రభుత్వ రంగంలో ఎ. పి. స్టీల్సు కంపెనిలాంటి కొన్ని కంపెనీలు చూస్తే—ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉండడంవల్ల అక్కడ ఎవరికి సమిష్టి బాధ్యతలు లేక పోవడం వల్ల అవి నష్టాల పాలు అవుతున్నాయి. ఈనాడు వాటిని మూసి వేసుకునే పరిస్థితికి రావడం జరిగింది. ఏది ఏమైనప్పటికి ప్రయివేటు వ్యక్తులకు కొంత ప్రాధాన్యం కల్పిస్తూ లైసెన్సింగు విధానంలో కొంత కట్టుదిట్టాలు చేయాలని మనవి చేస్తున్నాను. ఏ వ్యక్తికి అయితే ఇదివరకే మించి లైసెన్సులు ఉంటాయో ఆ వ్యక్తికి మరల

లైసెన్సు ఇవ్వకుండా ఉండాలని మనవిచేస్తున్నాను. ఎవరైతే ఏకస్వామ్యం క్రింద పేరు నమోదు చేసుకోవడం జరిగిందో, ఎవరైతే బిగ్ కన్సరెండుగా ఉండి ఎకనమిక్ మోనోపలిస్టులుగా ఉంటారో వారి చేతులలోకి పారిశ్రామికాభివృద్ధి పోకుండా ఉండాలని మనవిచేస్తున్నాను. ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో ఉషాకంపెనీ, శ్రీరామ రెఫ్రిజరేటర్సు, డిబిఆర్ మిల్సు లాంటి టెక్స్‌టయిల్సు మిల్సు చూస్తే వారందరూ ఈనాడు భారతదేశంలో ఉన్న పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలలో ఒకరు. ఈనాడు 8 బిగ్ కన్సరెన్సు మన దేశంలో పరిపాలన చేస్తూ ఉన్నారు. వారికి తిరిగి లైసెన్సులు ఇవ్వడం మంచిది కాదు. అక్కడ కూడా లైసెన్సింగు విధానంలో మార్పులు రావాలి. అవే తప్పులు మన రాష్ట్ర ప్రభుత్వం కూడా చేయకూడదు. వారి యొక్క ఆర్థిక స్థోమతును పెంపొందించుకోవడానికి వారే ముందుకు వస్తూ ఉంటే అటువంటివారికి లైసెన్సు ఇవ్వకూడదని మనవిచేస్తున్నాను. ఈనాడు ప్రభుత్వం చిన్న తరహా పరిశ్రమాభివృద్ధి మీద దృష్టిని కేంద్రీకరించాలని మనవిచేస్తున్నాను. మన రాష్ట్రంలో ఎక్కువమంది నిరుద్యోగులు ఉన్నారు కనుక, ఎక్కువ మంది వ్యవసాయంమీద ఆధారపడి ఉన్నారు కనుక చిన్న చిన్న పారిశ్రామిక వేత్తలకు మనం తగినటువంటి సహాకారాన్ని ఆర్థికరంగంలో కల్పించాలి. విద్యావంతులైన నిరుద్యోగులు ఉన్నారు. కొంత సాంకేతిక పరిజ్ఞానం నేర్చుకున్నవారు ఉన్నారు. వారికి చిన్న పరిశ్రమలలో చేయూత, సహాకారం అందించడం జరగాలి. ఎప్పుడైతే చిన్న పరిశ్రమలను అభివృద్ధి చేయడం జరిగిందో అప్పుడు రీజనల్ డెవలప్‌మెంటు ఇమ్బాలెన్సు కావడానికి అవకాశం ఉంటుంది. తెలుగు దేశం ప్రభుత్వం ప్రాంతీయ అభివృద్ధి నినాదానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. చిన్న తరహా పారిశ్రామికాభివృద్ధి ద్వారా పారిశ్రామిక వికేంద్రీకరణ జరిగింది. దానిద్వారా రీజనల్ డెవలప్‌మెంటు ఇమ్బాలెన్సు కావడానికి అవకాశం ఉంటుంది. కనుక చిన్న తరహా పరిశ్రమలు చేయాలని కోరతున్నాను. ఈ చిన్న తరహా పరిశ్రమలలో-ముఖ్యంగా ఒక పారిశ్రామిక వేత్తగా నాకున్నటువంటి అనుభవంలో మాకు ప్రతిక్షణం ఎదురయ్యేది మార్కెటింగు ఫెసిలిటీసు. మన రాష్ట్రంలో తయారయ్యే వస్తువులకు మన రాష్ట్రంలో డిమాండు లేనందువల్ల కాస్ట్ ఆఫ్ ప్రొడక్షను పెరిగిపోయి ఇతర ప్రాంతాలలో కంపిట్ చేయలేనటువంటి పరిస్థితులు ఉన్నాయి. కనుక మన రాష్ట్రంలో ఏ వస్తువులు తయారు అవుతాయో ఆ వస్తువులను ఇక్కడ డిమాండు ఉండే విధంగా, ఆ వస్తువులకు మనమే వినియోగించుకునే విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అవసరమైతే కొన్ని వస్తువుల మార్కెటింగు కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం జరగాలి. ఆల్విన్ ఫ్యాక్టరి తయారుచేసే టి.వి.ల యొక్క మార్కెటింగును చేబట్టారు. అది మంచి చర్య. ప్రొడక్షను, మార్కెటింగు-రెండూ ఎప్పుడూ ఒకే వ్యక్తి దగ్గర ఉండడం కష్టం కనుక రాష్ట్ర ప్రభుత్వం ముందుకువచ్చి మార్కెటింగు టేకప్ చేస్తే బాగుంటుంది. కొంతమంది ప్రొడక్షనులో నిష్ణాతులై ఉంటారు, కొంతమంది మార్కెటింగులో నిష్ణాతులై ఉంటారు కనుక రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి ఈ మార్కెటింగును

డెవలప్ చేస్తే ఈ చిన్న పారిశ్రామిక క్షేత్రాలకు సహాయం చేసినవారం అవుతాము. ఈ చిన్న చిన్న పారిశ్రామికదారులు ఫేస్ చేస్తున్న విషయం ఇంకొకటి ఉంది. అది ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ఫెసిలిటీసు, ఈనాడు ఇండస్ట్రియల్ ఎస్టేట్సు ఏర్పాటు చేస్తామని అంటున్నారు.

(మిస్టర్ డెప్యూటి స్పీకర్ ఇన్ ది చెయిర్)

కొంత ప్రగతి సాధించాము. కొన్నికొన్ని ఇండస్ట్రియల్ ఎస్టేట్సు నామకంగా ఉంటున్నాయి. అక్కడ ఇండస్ట్రీస్ స్థాపించేవారు చాలా తక్కువమంది ఉన్నారు. తిరుపతిలో చూసినా, విశాఖపట్టణంలో చూసినా ఆ విధంగా ఉన్నాయి. విశాఖపట్టణంలో ఉక్కు ఫ్యాక్టరి వచ్చిన తరువాత అక్కడున్నటువంటి ఇండస్ట్రియల్ ఎస్టేటులోని షెడ్సు ఫిలప్ అవుతున్నాయి. ఎవరైతే షెడ్సు ఎలాట్ చేయించుకొంటున్నారో, ఎవరైతే వాటిని కొనుగోలు చేయడం జరుగుతుందో వారంతా అక్కడ పరిశ్రమలు పెట్టే విధంగా కట్టుదిట్టమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలి. ఎవరైతే షెడ్ ఎలాట్ చేయించుకుంటారో ఎవరైతే వాటిని కొనుగోలు చేయడం జరిగిందో వారంత అక్కడ పరిశ్రమలను పెట్టే విధంగా కట్టుదిట్టమైనటువంటి చర్యలు అన్నీ ప్రభుత్వం తీసుకోవడం జరగాలి. ఆ రోజున సక్రమమైనటువంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ ఫెసిలిటీస్ కూడా ఇంప్రూవ్ చేసుకున్న అందరికీ కూడా ఒక చోటికి వచ్చినాను మార్కెటింగు సౌకర్యాలు మిగితావాటిని అన్నిటిని కూడా డెవలప్ చేసుకోవడానికి ఆస్కారం ఉంటుంది. ఇక ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ 1-10 p.m. ఫెసిలిటీనేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం మరింత శ్రద్ధ చూపెట్ట వలసింది. ఈ రోజున మన దేశం ఇతర దేశాలకు ఎగుమతి చేసేటటువంటి వస్తువుల గురించి. విదేశీ మారక ద్రవ్యము ఇప్పుడు మనకు చాల అవసరం. ఈ రోజు కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతోను రాష్ట్రప్రభుత్వం కూడా పెద్ద పెద్ద పరిశ్రమలను ఆంధ్ర రాష్ట్రంలో స్థాపించాలని నిర్ణయించుకుంది. వీటికి విదేశాల నుంచి కావలసినటువంటి అనేకమైనటువంటి యంత్రాలను మనం దిగుమతి చేసుకోవలసి ఉంటుంది. అవి దిగుమతి చేసుకోవాలి అంటే తప్పనిసరిగా విదేశీ మారక ద్రవ్యం మనకు కావాలి. ఈ రోజున ప్రపంచ దేశాలలో ఆంధ్రప్రదేశ్‌లో తయారయినటువంటి వస్తువులకు అత్యధికమైనటువంటి డిమాండు ఉన్నది. ఇక్కడి శేతిపని ముట్లు కానివ్వండి, ఇక్కడ తయారుచేస్తే వస్త్రాలు కానివ్వండి, ఇక్కడ తయారు చేసేటటువంటి వివిధ రకాలైనటువంటి కుటీరపరిశ్రమలకు సంబంధించినటువంటి వస్తువులు చిన్న తరహా పరిశ్రమకు సంబంధించినటువంటి వస్తువులు వాటి మన్నికలో పేరు గాంచిన వస్తువులకు ఇతర దేశాలలో డిమాండు ఎక్కువగా ఉంది కనుక ఆ రెసిప్రోకల్ డిమాండును మనం అత్యధికంగా చేసి వాళ్లకి ఆ వస్తువులను అమ్మగలిగినటువంటి శక్తి సామర్థ్యాలు మన రాష్ట్రంలో ఉన్నటువంటి చిన్న పరిశ్రమలకు లేవు కనుక ప్రభుత్వం కూడా దీనిని చేపట్టి దాని ద్వారా అత్యధికంగా విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించవచ్చు. మన ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి వీలు అవుతుంది ఆ రకంగా అభివృద్ధి చెంద

వచ్చు. మరొక ప్రక్కన మనకు కావలసినటువంటి విదేశీ మారక ద్రవ్యాన్ని ఎవరిమీద ఆధారపడకుండా మనకి మనం స్వయం పోషక దేశంలోనికి వెళ్లడానికి వీలువుంటుంది కనుక అటువంటి ఇతర దేశాల కోసం మనం ఎగుమతి చేసే పథకాన్ని మరింత శీఘ్రగతము చేయాలని చెప్పి దాన్ని కేవలం కొంతమంది వ్యక్తుల చేతుల్లో వదలి పెట్టకుండా ఈ ఎగుమతులు అన్నీ దీనిని కొంతమంది వ్యక్తులకే కేటాయించకుండా ప్రభుత్వం మరింత శ్రద్ధ తీసుకోవాలని చెప్పి నేను ముఖ్యమంత్రి గారిని కోరుతూ ఉన్నాను. ఈ ఎగుమతులే కాకుండా ఈ రోజున ముఖ్యంగా స్త్రీ విషయంగా ఒక మహిళా శాసన సభ్యురాలిగా నేను చెప్పాలంటే ఈ రోజు 53 శాతం మంది స్త్రీలు మొత్తం ఉన్నారు. ఈ 53 శాతము మంది స్త్రీలలో కూడా ఎక్కువ మంది ఉద్యోగాలు లేక కుటుంబంలో వాళ్లకు కావలసినటువంటి పనులు చేసుకోలేనటువంటి స్థితిలో జీవన ప్రమాణ స్థాయి తక్కువలో బ్రతుకుతూ ఉన్నారు. వాళ్లని అభివృద్ధి చేయాలని చెప్పి తెలుగుదేశం పార్టీ తన ప్రధాన లక్ష్యంగా ఎంచుకుంది కనుక పారిశ్రామికాభివృద్ధిలో చిన్న తరహా పరిశ్రమ అభివృద్ధిని స్త్రీలకు కేటాయించాలి. గుజరాతులో కానివ్వండి బీహారులో కానివ్వండి లేకపోతే పంజాబులో గాని పరిశీలించుకుంటే ఈ చిన్న చిన్న పరిశ్రమలకు సంబంధించినటువంటి విషయాలు అన్నీ కూడా స్త్రీల చేతుల్లోనే ఉన్నాయి. పంజాబులో స్త్రీలు ఈ చిన్న తరహా పారిశ్రామికాభివృద్ధిలో అత్యంతమై ముందుకు వచ్చారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో కూడా చిన్న పరిశ్రమలు స్థాపించడంలో లైసెన్సులు స్త్రీలకు ఎక్కువగా మంజూరు చేయాలని చెప్పి వాళ్లలో చేతి పని ముట్లకు సంబంధించి ఈ ఎలక్ట్రానిక్ విషయాలకు సంబంధించి పరిజ్ఞానము వాళ్లలో అత్యధికంగా ఉంటుంది, చేయగల సమర్థత ఓపిక కూడా వాళ్లలో ఉంటాయి కనుక అలాంటి అనుబంధం సంస్థలు అన్నిటినీ కూడా వాళ్లకి కేటాయించడం జరగాలి. ముఖ్యంగా ఈ చిన్న తరహా పరిశ్రమలలో స్త్రీలకు కనుక ప్రముఖ స్థానాన్ని ఇవ్వడం జరిగితే వారు ఇతర ఉద్యోగాలకు ఇతరుల దగ్గరికి వెళ్లకుండా వాళ్లకి వాళ్లు ఉద్యోగాలను ఏర్పాటు చేసుకుని పరిశ్రమలను స్థాపించుకోవడానికి వీలు అవుతుంది, దానితో రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని కూడా చేసినవారము అవుతాము కనుక ఈ పరిశ్రమల కేటాయింపులో లైసెన్సులు మంజూరు విషయంలో స్త్రీలకు ప్రాధాన్యము ఇవ్వాలని కోరుకుంటున్నాను. అలాగే ఈ రోజున నేను మొత్తము ఆంధ్రప్రదేశ్‌లో ఒక పారిశ్రామికం అయినటువంటి నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహించేటటువంటి వ్యక్తిగా కూడా పరిశీలిస్తే ఈ కార్మిక సంబంధాలు చాల సక్రమంగా లేవు ఏమో అని అనుకుంటున్నాము. కార్మిక చట్టంలో మార్పు తీసుకురావలసినటువంటి అవసరం ఈ నాడు ఎంతగానో ఉంది. ఏనాడో బూజుపట్టినటువంటి కార్మిక చట్టాన్ని ఈ రోజు కూడా వాడుకుంటూ దీనివల్ల ప్రయోజనం లేకుండా కార్మిక సమస్యలను అంతా తీవ్రతరము చేస్తుంది కనుక నూతన పారిశ్రామిక విధాన తీర్మానానికి అనుకూలంగా ఉండేటటువంటి కార్మిక చట్టాన్ని తీసుకురావాలి. కార్మికులకి మేనేజిమెంటుకి మధ్య సత్సంబంధాలు పెంచేటటువంటి

కార్మిక చట్టానికి ప్రాతినిధ్యం ఇవ్వాలి అని కోరుకుంటూ మేనేజిమెంటులో తప్పనిసరిగా కార్మికులకి కూడా ప్రాతినిధ్యం ఇచ్చే మేనేజిమెంటు విధానాన్ని వెంటనే అమలు చేయాలని ఇ తమకుముందు రామచంద్రారెడ్డిగారు చెప్పినట్లుగా ఈ పరిశ్రమలలో పని చేసే వ్యక్తులందరికి కూడా గృహవసతుపాయాలు కల్పించడం జరిగిన రోజున ఆ పరిశ్రమ చుట్టువారు నివసించడం జరుగుతుంది కొంతవరకు కూడా మనం కొన్ని సమస్యలు పరిష్కరించుకోవడానికి వీలు అవుతుందని విశ్వశిస్తు అలాంటి హౌసింగు స్కీముస్ని మన ఇండస్ట్రియల్ లేబర్ కోసం వెంటనే అమలు చేయాలని చెప్పి నేను పరిశ్రమల శాఖామంత్రిగారిని కోరుతున్నాను. చిట్టచివరకు ఈ రోజున ముఖ్యంగా పారిశ్రామికాభివృద్ధిలేనిదే దేశ ఆర్థికాభివృద్ధి లేదు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి లేదు కనుక ఇంకా ఎక్కువ మొత్తము కేటాయింపుని ఈ పరిశ్రమలమీద చేయాలని చెప్పి ఇక రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థని మూసి వేయడం జరుగుతుందని వివరించడం జరిగింది కాని వ్యక్తిగతముగా పరిశీలించు కుంటే ఈ రోజున అన్ని దేశాలలో కూడా ఫిలిం ఇండస్ట్రీని అత్యధికంగా డెవలప్ చేస్తూ ఉన్నారు అటువంటి సమయంలో ఈ రోజు కేవలం కమ్మర్షియల్ పిక్చర్సే కాకుండా ఒక రియల్ వాల్యూస్ ఇచ్చే పిక్చర్సు కూడా మనకు కావాలి కనుక ఒక సందేశాన్ని ఇచ్చేటటువంటి చిత్రాలు కూడా మనకు ఉండాలి కనుక అలాంటి వాటిలో లాభాలు ఉండవు. వాళ్లకి కొంత పెట్టుబడిని ప్రభుత్వము పెట్టవలసి ఉంటుంది కనుక ఈ విషయాలు కూడా మరొక సారి ఆలోచించాలని చెప్పి చలన చిత్ర అభివృద్ధి సంస్థలకు కొంత లాభం మనంకొంత తీసుకోవలుగుతాము అని అంటేలాభాలుఅంటే నాట్ ఇన్ ది మేటర్సు ఆఫ్ పైనాన్సియల్ మేటర్సు,కొంత వరకు సొసైటీలో కూడా కొంత మంచిని చేయడానికి వీలు అవుతుందని మనం ఈ రోజు ఈ పరిశ్రమ అభివృద్ధి చేసుకుని కొంత సాంకేతిక విజ్ఞాన రంగంలో కూడా కొంతముందుకు వెళ్లడానికి వీలు అవుతుందని చెప్పి ఆశిస్తూ ఈ రోజున ఈ చిన్న తరహాపరిశ్రమలలో ఇన్నొవేషన్ టెక్నిక్ డెవలప్ చేయమనిచెప్పి కొత్త కొత్త పనిముట్లను తయారు చేసేటటువంటి వ్యక్తులకు కొత్త కొత్త పద్ధతులతో అభివృద్ధి చేసే వ్యక్తులతో ప్రాతినిధ్యం కల్పించి ప్రోత్సాహక వంతమైనటువంటి పారిశ్రామిక వేత్తలకు ప్రాతినిధ్యం కల్పించాలని, నూతన పారిశ్రామిక విధాన తీర్మానంలో కొత్తగా రక్షణ విషయంలో కానివ్వండి లేక పోతే ఈ ఫ్యాక్టరీస్ యొక్క మార్కెటింగ్ విషయంలో కానివ్వండి వాళ్లకు ఇచ్చేటటువంటి రాయితీల విషయంలో కానివ్వండి సబ్సిడీల విషయంలో కానివ్వండి లోన్లకు విషయంలో కానివ్వండి అందరికి సమాన న్యాయం జరిగేటట్లుగా ఉండాలని కోరుకుంటూ ఈ అవకాశం నాకు మీరు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకొంటున్నాను.

شری خواجه ابو سعید :- جناب اسپیکر صاحب ٥ دن کی مسلسل جد و جہد کے بعد مجھے آج یه دن نصیب ھوا - میں اپنے خیالات کے اظہار کیلئے کھڑا ھوں - سوشیل ویلفیر کے تعلق سے عرض کرونگا - پیر کے دن ( hon. Minister ) صاحبه نہیں تھیں اس کی وجہه سے پیر کے دن کی بجائے منگل کا دن دیا گیا تھا ہمارے سوشیل ویلفیر منسٹر صاحبه آج موجود نہیں ھے لیکن آپکے توسط سے میں کہونگا -

مسٹر ڈپٹی اسپیکر :- آپ انڈسٹریز کے اوپر کہئیے - آج سوشیل ویلفیر کا ڈیمانڈ نہیں ھے -

شری خواجه ابو سعید :- میں چاھتا ھوں که ہمارے سوشیل ویلفیر کے تعلق سے منسٹر صاحبه بھی رھتے تو بہتر ھوتا تھا - آپکے توسط سے ان کو پہنچ سکے - سوشیل ویلفیر و بہبودی پسماندہ طبقات کے سلسله میں آپ سے جو مطالبه زر پیش کی ھے بڑی اچھی بات ھے - قدیم زمانے سے سینکڑوں برس کے بعد اچھی بات ھے کیونکه ان لوگوں کی گری ھوئی حالت کے اندر ھیں انکو اٹھانا چاھتے ھیں انکو ترقی دینا چاھتے ھیں یه بڑی اچھی بات ھے یه لوگ سینکڑوں سال سے پسماندہ کہلاتے ھیں انکو آگے بڑھانا چاھتے ھیں -

مسٹر ڈپٹی اسپیکر :- آپ انڈسٹریز اور لیبر پر بات کیجئیے نہیں تو دوسروں کو بات کرنے کا موقع دیجئیے -

شری خواجه ابو سعید :- پیر کے دن یہاں سوال آتا ھے پیر کے دن منسٹر صاحبه نہیں رھینگے تو منگل کے دن چہارشنبه اور آج جمعرات ھے اس لئے میں عرض کرنا چاھتا ھوں اگر آپ اجازت دیں تو میں کہونگا -

مسٹر ڈپٹی اسپیکر :- آپکو بات کرنا ھے تو انڈسٹریز اور لیبر کے اوپر کہئیے اگر آپ کے پاس کوئی ( Subject ) نہیں ھے تو آپ بیٹھ جائیے کیونکه سوشیل ویلفیر ڈیمانڈ نہیں ھیں اس پر اجازت دینے کا سوال ھی نہیں ھے -

شری خواجه ابو سعید :- ٹھیک ھے میں انڈسٹریز پر بات کرونگا - انڈسٹریز اور مائنس کے تعلق سے کہونگا آپ نے چھوٹی انڈ سٹریز کو خصوصیات کے ساتھ کسی قسم کی ترقیاتی صنعتوں کی طرف توجه نہیں کی تو ٹھیک ھے اب بھاری صنوعات میں بڑی بڑی صنعتوں کی جانب توجه کر رھے ھیں -

چھوٹی چھوٹی صنعتیں انڈسٹریز کار خانے ھیں انکی جانب توجه نہیں کی - آپ جانتے ھیں انڈسٹریز اور مائنس بعض مقامات پر دونوں مل رھے ھیں سنگارینی کالریز کا کوئله انڈسٹریز کیلئے انتہائی ناگزیر ھوتا ھے ھم جہاں تک دیکھتے ھیں اور اخبار میں پڑھتے ھیں که ھر سال سنگارینی کالریز کے اندر اتنا کوئله پیدا ھوا

ہے کہ سابق میں اسکی نظیر نہیں ملتی لیکن سال حال جہاں تک ہم نے سنا ہے کہ کوئلہ کی برآمد میں ۰۷ فیصد کی کمی ہوئی ہے میں جانتا ہوں انڈسٹریز بغیر کوئلہ کے بہت کم چلتے ہیں ہر انڈسٹریز کیلئے خواہ وہ کسی قسم کی بھی ہو ۔ کوئلہ کی ضرورت پڑتی ہے ہمارے پاس جو سنگارینی مائنس ہیں وہ ایسے ہیں جو نہ صرف اپنی ریاست کیلئے بلکہ اس سے ہر شخص واقف ہے کہ اس پر سنٹرل گورنمنٹ کی نظر بھی ہے اس نے کئی دفعہ مانگا بھی لیکن دینے سے انکار کردیا ۔ اب جو کچھ بھی ہے اسکو چلا رہے ہیں میں آپ سے عرض کرنا چاہتا ہوں کہ سنگارینی کالریز کے تعلق سے آپ نے بڑے دھڑلے کے ساتھ اخباروں کے اندر ہر سال یہ اعلان کرتے ہیں اس سال پیداوار میں گزشتہ سال سے کہیں زیادہ پیوستہ سال سے بھی زیادہ لیکن کیا بات ہے اس سال پیداوار میں اتنی کمی کیوں ہوئی ۔ میں سننا چاہتا ہوں آپکے توسط سے کہ کیا بات ہے میں اس کی جانب توجہ دلاتا چاہتا ہوں ہمارے چیف منسٹر صاحب ضرور اپنے جواب میں یہ بتائینگے کہ اس کی وجوہات کیا ہیں ۔ پیداوار میں کمی کی کیا وجہ ہے آپ نے جن لوگوں کو ( Managing Director ) بنائے ان کے دور کے اندر آخر وہ کونسے ( Managing Director ) ایسے تھے جن کے زمانے میں سنگارینی کالریز کی پیداوار بہت ٹاپ گئی لیکن اسکے بعد کونسے ایسے لوگ آئے انکے زمانے میں نقصان ہوا ۔ پیداوار میں کمی ہوئی ۔ آپ جانتے ہیں سنگارینی کالریز کا وہ کوئلہ ہے جسکی آمدنی کا حساب لگائیں تو ہمارے سامنے آمدنی میں اضافہ ہوتا ہے ۔ یہ عجیب و غریب ہمارے سامنے آتا ہے میں چاہتا ہوں ان لوگوں کے تعلق سے آپ نے کیا جواب طلب کیا ہے ۔

جو ( Managing Director ) تھے جن کے ( Director ) کی وجہہ سے کوئلہ کم نکلا ۔ اس کی وجہہ کیا ہے ۔ آپ اسکے بارے میں کیا اکشن لیا ۔ میں جانتا ہوں سابقہ میں ایک صاحب تھے جنکے تعلق سے میں جانتا ہوں وہ کوئلہ نکالنے کی مہارت رکھتے تھے اسکے بعد یہاں پر کوئلہ نکالنے کی بڑی کوشش کی ۔ اس طرح اگر آپ نکالے تو ( Santhanam ) کا زمانہ آیا ۔ اور شاستری صاحب کا زمانہ اور اسکے بعد دیگر لوگ رہے کن لوگوں کے زمانے میں پیداوار زیادہ نکلی اور کن کے زمانے میں پیداوار نہیں نکلی ۔ یہ عجیب و غریب بات ہے کہ اس کے مصارف کے بارے میں مصارف کے سلسلہ کے اندر آپ ہمیشہ اس بات کی کوشش کر رہے ہیں مصارف آتے ہیں تو صحیح انداز صحیح ڈھنگ میں ہونا چاہئے یہ عجیب و غریب ہمارے سامنے آتا ہے اس کے اندر کچھ کمی نہ ہوئی لیکن پیداوار میں کمی ہونے کی کیا وجہ ہے میں چاہتا ہوں کہ انڈسٹری اور مائنس ہیں ۔ جتنے انڈسٹریز یعنی صنعت ہیں خود اس ( Mines ) کے بغیر

نہیں چل سکتے اسکی جانب توجہ کرنا چاہئے سنگرینی کالریز کے ان عہدیدار جن کے زمانے میں پیداوار گھٹ گئی - آپ ایسے آدمی کو ( Manag ng Director ) بنائے جن کی وجه سے زیادہ سے زیادہ کوئلہ مہیا یا رینی فراہم کرسکے - یہ کوئلہ ہمارے اسٹیٹ ہی میں نہیں بلکہ ہندوستان کے سارے حصوں کے اندر اچھا ہوتا ہے - کیا شمال ، کیا جنوب ، کیا مشرق ، کیا مغرب سوائے ناگپور کے اندر تھوڑا سا کوئلہ نکلتا ہے - بہار جریہ کے اندر تھوڑا سا کوئلہ نکلتا ہے - سنگرینی کالریز کا جو کوئلہ ہے وہ اعلی ترین قسم کا کوئلہ سمجھا جاتا ہے - ہندوستان کے اندر یہ کوئلہ واقعی منفعت بخش ہوسکتا ہے - فائدہ ہوسکتا ہے - یہ عجیب و غریب قسم کی بات ہے - میں سنا کہ اس سال ( Production ) میں ۴۰ فیصد کی کمی ہوگئی اس لحاظ سے میں چیف منسٹر صاحب کو توجہ دلانا چاہتا ہوں - اسکے اوپر نگرانی کریں اور معلومات حاصل کریں - سنگرینی کالریز کو صحیح انداز میں لیکر چلیں ہماری چھوٹی مصنوعات ہیں - ان مصنوعات کی ترقی کی جانب بھی توجہ کریں - ہمارے پاس جو بیروزگاری کا مسئلہ ہے وہ دور ہو - چھوٹی بھی نئی مصنوعات کا سوال آتا ہے - صنعتوں کے تعلق سے میں کہونگا یہاں بیروزگاری کو دور کرنے کے لئے چھوٹی چھوٹی صنعتوں کو لانے کے لئے جن عہدیداروں کو ہم بڑے کوششوں کے بعد لائے تھے تو ان عہدیداروں کو ہٹا دیا گیا - اسکے نتیجہ میں آپ دیکھیں چھوٹی صنعتوں پر کوئی توجہ نہیں ہورہی ہے جو اسکیمات ہزاروں کروڑوں روپئے سے جو اسکیمات لیکر آئے ان سے بیروزگاری دور ہوسکتی ہے - جس سے صنعتوں کی ترقی ہوسکتی ہے - بہرحال میں آپکو مزید اور تکلیف دینا نہیں چاہتا - میں نے آپکی کئی گھنٹیوں کی آواز سن چکا ہوں - آپ نے بھی بڑی مناسب انداز میں سنے -

1·20 p. m. (శ్రీ) ఎం. కిషన్ రావు:—అధ్యక్షా, గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు, పారిశ్రామిక శాఖామంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండ్స్‌ను సమర్థిస్తున్నాను అయినా కొన్ని సూచనలు తమ ద్వారా వారికి చేయదలచుకున్నాను. ముఖ్యంగా మన రాష్ట్రంలో ఉండే నిరుద్యోగ సమస్య యీ పారిశ్రామిక విధానంతోనే సత్సంబంధం ఉందనే విషయాన్ని గుర్తించవలసిన అవసరం ఉంది. 18 లక్షల మంది నిరుద్యోగులే కాకుండా గ్రామాల లోపల లెక్కలేనంత మంది నిరుద్యోగులు ఉన్నారన్న మాట సత్యం. ఈ నిరుద్యోగ సమస్య యెటువంటి పథకాలతో యే సంవత్సరం వరకు పూర్తి అవుతుందనేది మన ప్రభుత్వం చెప్ప లేదు. ఈ విషయంలో అయినా ఒక నిర్దిష్టమైన పథకం నిర్మాణం చేయవలసిన అవసరం ఉంది. అందువల్ల యీ నాడు గ్రామీణ వ్యవస్థను చూసినప్పుడు గ్రామీణ వ్యవస్థకు, వ్యవసాయానికి అనుకూలమైన పారిశ్రామిక విధానాన్ని యేర్పాటు చేయవలసిన అవసరం ఉంది. గత 35 సంవత్సరముల నుండి కూడా యెటువంటి పారిశ్రామిక విధానం కూడా జరగలేదు. కాని మన ప్రభుత్వం దీనికి ఒక చక్కని గ్రామీణ వ్యవస్థకు అనుకూలమైన పారిశ్రామిక విధానాన్ని ఒక

ఎక్స్‌పర్ట్స్ కమిటీతో వేయటనే ఒక యేర్పాటు చేసి దానికి కావలసిన పారిశ్రామిక విధానాన్ని యేర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. దానికి కావలసిన విధంగా కొన్ని వేల సంవత్సరములు చరిత్ర కలిగిన యీ భారతదేశంలో ప్రత్యేకంగా మన రాష్ట్రంలో నగిషీ పనులు, తర్వాత చిత్ర కళలు అనేక విధాలయిన పనులకు పేరు మోసిన యీ రాష్ట్రంలో వారి యొక్క దీనాతిదీన పరిస్థితి చూస్తే కనీసం తినడానికి కూడా తిండి లేని పరిస్థితి ఉంది. వారిని గురించి యేమి చేస్తున్నామనే విషయాన్ని గుర్తించుకోవాలి. అందుకొరకే వారి యొక్క చిత్ర కళను వారిలో ఉండే అటువంటి కళలను ఆధారంగా చేసుకొని వాటికి కావలసిన ప్రోత్సాహకరమైన పరిశ్రమలను అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. రెండవ ప్రపంచ యుద్ధంలో సర్వ నాశనం అయిన జపాన్ కుటీర పరిశ్రములకు ఎప్పుడయితే ప్రాధాన్యం యిస్తుందో అప్పుడే బాగుపడుతుందని, అమెరికా, భారీ పరిశ్రమలు చేసినప్పుడు కుటీర పరిశ్రమలు చేయవలసింది జపాన్‌కు అవసరం అని ఆలోచించి దానికి కావలసిన మామూలు ప్లాస్టిక్‌తోనే బ్రహ్మాండమైన యిండస్ట్రీస్ తయారు చేసి, అదేవిధంగా యీ గడియారాలు వంటివి అనేక కుటీర పరిశ్రమలు చేసి ఆ జపానును అభివృద్ధి చేయడం జరిగింది. కాని చిత్ర కళలకు తర్వాత స్వయంగా మనిషికి ఒక చక్కనైన విద్య కలిగిన యీ రాష్ట్రంలో దానికి కావలసిన పరిశ్రమలు అభివృద్ధి చేయకపోవడం చాలా విచారించదగిన విషయం. వారికి అనేక విధాల ప్రోత్సాహం యివ్వవలసిన అవసరం ఉంది. ఈనాడు భారీ పరిశ్రమలు యెన్ని కోట్ల రూపాయలతో పెడతామనేది కాదు. మనకు ఉండేటటువంటి ఆర్థిక వనర్లు సక్రమంగా అవగాహన చేసుకొని, యెక్కువ మందికి యే విధమైన యిండస్ట్రీస్ పెట్టాలనేది ఎక్స్‌పర్ట్స్ ఆలోచించవలసిన అవసరం ఉంది. ప్రతి ఒకరు లేచి నాకు అన్నీ తెలుసులే అనే విధానం కాదు. ఈనాడు మనము విద్యావంతులను, శాస్త్రవేత్తలను వారితో కమిటీ వేసుకొని వారు యే పాలసీని అయితే ఎడాప్ట్ చేస్తారో ఆ పాలసీని అమలు చేస్తేనే మనము నిజమైన పారిశ్రామిక విధానాన్ని అమలు చేయగల్గుతామనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. అయితే ముడి సరుకులు కనుక చూసుకుంటే మన రాష్ట్రంలో ఉండేటటువంటి ముడి సరుకులు కోకొల్లలు. కాని వాటన్నిటినీ సరిగా వినియోగించుకుంటున్నామా? మనకు ఉన్నటువంటి నీటి వనర్లు కాని, అటవీ సంపద కాని మినరల్స్ కాని యీ విధంగా అనేక విధములయిన ముడి సరుకులు వీటన్నిటినీ నిశ్చితంగా సర్వే చేసి యెటువంటి యిండస్ట్రీస్ పెట్టాలనే ఒక పథకాన్ని యేర్పాటు చేయవలసిన అవసరం ఉంది. కాని యీనాడు ప్రభుత్వం ఒక్కటే ఉద్యోగ వసతి కల్పించ లేదు. ఎప్పుడయినా ప్రభుత్వం మీ అందరికీ ఉద్యోగం కల్పిస్తుందని అంటే అది ఒట్టి మాటలు మాత్రమే అని మనవి చేస్తున్నాను. కాబట్టి పారిశ్రామిక విధానాన్ని యెప్పుడయితే చక్కని దృష్టితో అమలుపరుస్తామో అప్పుడు మాత్రమే అందరికీ ఉద్యోగం లభింప చేస్తాము. 6 నెలలు మాత్రమే తాను వ్యవసాయం చేస్తాడు. మిగతా 6 నెలలు వ్యవసాయదారుడు కాని రైతు కూలి కాని యేమి చేయాలి? వారికి అటువంటి యిండస్ట్రీస్ యేర్పాటు చేసిన నాడు

వాకు క్లర్కు, అటెండరు కావాలని ఎం. ఎల్. ఎలు చుట్టూ యెవరూ తిరగరు అందువల్ల యీ పారిశ్రామిక విధానాన్ని అమలు చేయాలని కోరుతున్నాను ఈ పాలసీని ఎడాప్టు చేయాలి. రెండవ విధానం యేమిటంటే కార్మికులకు సంబంధించినంతవరకు పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయంటే అది సరియైన విధానం కాదు గ్రామాలు అభివృద్ధి చెందిన నాడు మాత్రమే దేశం
1-30 p. m సుభిక్షంగా ఉంటుంది. ఈనాడు పట్టణాలలో జన రద్దీ వల్ల ట్రాఫిక్ యాక్సిడెంట్లు అనేకం జరిగినటువంటివి చూస్తున్నాము. ఒకవేళ ఇదే పరిస్థితి కొనసాగితే 10 సంవత్సరాల తరువాత మనిషి రోడ్ల మీద నడిచే విధానమే వుండదు. ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసే విషయంలో అతి కష్టమేర్పడుతుంది. దానికి కావలసిన విధంగా శాటిలైట్ లేబర్ కాలనీలను ఏర్పాటు చేసే అవసరముంది. 80 మైళ్ల విస్తీర్ణముతో సిటీకి దూరంగా కాలనీలు ఏర్పాటు చేయాలనే నిర్మాణ పథకాలు, ట్రాన్స్‌పోర్ట్ ఫెసిలిటీ పథకాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఈ రెండు విధానాలను సక్రమమైన తీరులో జరిగితే, అపుడు పారిశ్రామికాభివృద్ధి నిరుద్యోగ సమస్య తీరుతుంది. ప్రజలు సుఖ శాంతులతో వారి జీవితాలను ఏర్పాటు చేసుకోవచ్చు. నేనీ విషయాన్ని ప్రత్యేకంగా ఎన్నో సార్లు ప్రస్తావించాను.

కొన్ని వేలమంది రాళ్లను కొట్టి, చెట్లను కొట్టి బతికేవారున్నారు, వారి వేతనాలను నిర్ణయించలేదు. వారి సంక్షేమానికి కావలసిన విధానాలను ఏర్పాటు చేయాలి. క్వారీస్‌లో పనిచేసే కొన్ని వేల మంది కాంట్రాక్ట్ లేబరు వారియొక్క సరియైన వేతన నిర్ణయం జరగలేదు. ఇది విచారించవలసిన విషయం. కనీసము వారు ఒక మనిషిగా వారి జీవితాలను గడుపుకొనే స్థితి ఇంకా లేదు. వారి పరిస్థితి ఎపుడు మెరుగు పడుతుందో ఈ ప్రభుత్వము స్పష్టంగా చెప్పవలసిన అవసరముంది.

అదేవిధంగా ప్రభుత్వ రంగమా, ప్రయివేటు రంగమా, అనే విషయం వచ్చినపుడు కాపిటలిస్ట్, కమ్యూనిస్ట్ ఈ రెండు సిద్ధాంతాలు అవసరము లేదు. మనిషి మనిషిగా ఎపుడు బ్రతుక గలుగుతాడు, అందుకు కావలసిన విధాన మనేది ఆలోచన చేయాలి. కాపిటలిస్ట్, కమ్యూనిస్ట్, అనే పదాలు మరచి పోవాలి. చక్కనైన విధానాలను ఆలోచన చేయాలి.

లైసెన్సింగ్ విధానము చాలా ఆశ్చర్యకరంగా వుంది. దానికి 88 లైసెన్సులు కావాలంటే, ఈ ప్రభుత్వములో లైసెన్సులకు కావలసిన పయిరవీ చేసేదానికి పెట్టే డబ్బు ఏదయితే వుందో, అంతకంటె తక్కువ డబ్బుతో ఒక ఇండస్ట్రీని పెట్టుకోవచ్చు. ఒక ఇండివిడ్యువలే ఒక పరిశ్రమను పెట్టుకొంటా నంటే ప్రభుత్వము దానికి కావలసిన లిబరలైజుడుగా విధానాన్ని అమలు పెట్టాలి. ఎపుడయితే ప్రభుత్వ రంగము గాని, ప్రయివేటు రంగము గాని, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందో, ఆనాడు మాత్రమే మనము ఆర్థికంగా బాగుపడతాము. ఇండస్ట్రియలిస్టుకి ప్రోత్సాహము కలుగచేయాలి. మోడరన్

థింకింగ్ రావాలి. గత 36 సంవత్సరాల పారిశ్రామిక విధానాన్ని మరచిపోతాము. కొత్త విధానాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరముందని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Mr. Speaker:—The House stands adjourned till 4 00 p.m. today. 1-32 p. m.

(The House, then adjourned till 4.00p.m. on 1st. September 1983

The House Reassembled at 4-00 p. m.)

(Mr. Speaker in the Chair)

శ్రీ గోకా రామస్వామి (ఘనాపూర్):— స్పీకర్ సర్, యీరోజు ప్రవేశపెట్టిన పరిశ్రమలు గ్రామీణ, ఉపాధి కల్పన మొదలైన శాఖల పద్దులపైన కొన్ని సూచనలు చేయదలుచుకున్నాను. ముఖ్యంగా మన రాష్ట్రంలో ఉపాధికల్పన కార్యక్రమాలు యీ ఉద్యోగ అవకాశాలకు చాలా తక్కువగా ఉన్నాయి. ఆ కార్యక్రమాలను పూర్తి చేయాలంటే మనం యీ వ్యవసాయ రంగంలో, అగ్రో బేస్డ్ ఇండస్ట్రీస్, మేజర్, మైనర్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ఎక్కువ చేసి గ్రామాలలో, పట్టణాలలో డోర్ టు డోర్ ఇండస్ట్రీస్ పెడితే గాని యీ రాష్ట్రానికి ముందుకు పోయే అవకాశం లేదు. నేను చేస్తున్న సూచనలు ఎన్.టి. రామారావు గారిని కాని, వారి తెలుగుదేశం ప్రభుత్వాన్ని గాని క్రిటిసైజ్ చేసే రూపంలో కాకుండా అన్ని రంగాలలోయీ రాష్ట్రాభివృద్ధి కొరకు చేస్తున్న సూచనలుగా తీసుకోవాలని కోరుతున్నాను. ఈ ఇండస్ట్రీస్ శాఖ, ఒక పెద్ద శాఖ. దీనిలో విప్లవాత్మకమైన మార్పులు రావాలి అంటే దానికి ఒక గట్టి మనిషి యీ ఇండస్ట్రీస్ పోర్టిఫోలియో తీసుకోవాలని ఉంది. ముఖ్యమంత్రిగా ఉన్నవారికి అనేక సమస్యలు ఉంటాయి. ఆయనకు ఒక జనరల్ ఎడ్మినిస్ట్రేషన్ ఒకటి చాలు. మద్రాసు రాష్ట్రంలో ఎం.జి.ఆర్ ప్రభుత్వం రాకముందు కాంగ్రెసు ప్రభుత్వంలో వెంకట్రామన్ గారి కాలంలో దక్షిణ ప్రాంతంలో ఇండస్ట్రీస్ ఎక్కువ కావాలనే శ్రద్ధతో, పట్టుదలతో మద్రాసు రాష్ట్రాన్ని పారిశ్రామికంగా ముందుకు తీసుకుపోయారు. ఈ రాష్ట్రంలో కూడా వెంగళరావుగారు ఇండస్ట్రీస్ మినిష్టరుగా ఉన్నపుడు యీ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నం చేసారు. ఇపుడు ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్.టి.ఆర్. గారు మొండి వైఖరి గల మనిషి అని అనుకున్నది చేస్తాడని అనుకున్నప్పుడు యీ శాఖకు ముందు చూపు ఉన్న వారిని ఒక ఇండస్ట్రియలిస్టును వేయడం అవసరం. ఇంతకంటే ముఖ్యమైన విషయం ఏమిటంటే ఇప్పుడు ప్రభుత్వం 14 మందితో నడుపుతారా 24 మంది మంత్రులతో నడుపుతారా, లేక రానున్న కాలంలో ఎయిర్ బస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారా అనే అంశంలోకి నేను పోవడంలేదు. నేను గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నపుడు సివిల్ సప్లయిస్, ఫిషరీస్ చిన్న శాఖలుగా ఉన్నవాటికి కూడా మంత్రులు ఉండేవారు. ఎవరైనా మంత్రులు శ్రద్ధతో పనిచేయాలంటే ఒకటి రెండు శాఖలకంటే వారిదగ్గర ఎక్కువ శాఖలు ఉండకూడదు. తరువాత ముఖ్యమైన విషయం ఏమిటంటే కాంగ్రెసు ప్రభుత్వంలో ప్రతీరోజు ఇండియన్

ఎయిర్‌లైన్స్ వారు ఢిల్లీకి మమ్మల్నే తీసుకుపోయేవారు. కాని యిపుడు ప్రభుత్వం అసలు ఢిల్లీకి ఎవరూ ప్రభుత్వ ప్రతినిధులుగా పోవడంలేదు. దానివల్ల ఒక పెద్ద గాప్ తెలుగుదేశం ప్రభుత్వం, సెంట్రల్ గవర్నమెంటుల మధ్య ఏర్పడుతున్నది. తెలుగుదేశ ప్రభుత్వం గట్టిగా నడవాలంటే ఢిల్లీలో మినిష్టర్ ఇన్‌చార్జ్ ఆఫ్ ఆంధ్ర ఎఫైర్స్ అనే పోర్టుఫోలియోతో ఒక మంత్రిని పెట్టండి మనము ఎన్నో నిధులు ఖర్చు పెడుతున్నాము గవర్నమెంటు పని చేయడానికి మంత్రులు ఎడ్వైజర్స్‌ను పెట్టుకుంటున్నారు కాని అది అవసరం లేదు. ఆ ఎడ్వైజర్ ఢిల్లీలో పెట్టండి. ఇండస్ట్రీస్‌పైన, ఇరిగేషన్ ప్రాజెక్టులపైన నెలకు 10,000 రూపాయలు జీతం ఇచ్చినా సరే వేయండి. ఆ విధంగా ఒక వ్యక్తిపైనా సంవత్సరానికి లక్షా ఇరవై వేలు మాత్రమే ఖర్చు పెడతారు. అట్లా 5 గురు ఎక్స్‌పెర్ట్స్ ఉంటే 6 లక్షలు రూపాయలు అవుతుంది. ఇంకో 6 లక్షలు కలుపుకొని సంవత్సరానికి 12 లక్షలు ఖర్చయినా కాని రాష్ట్ర అభివృద్ధి సత్వరంగా జరుగుతుంది. వారు ఢిల్లీలో ఉన్న మనిషి మనిషిని కలుసుకొని ఆంధ్రప్రదేశ్‌లోని పరిశ్రమలు, ప్రాజెక్టులు తీసుకురాగలరు. టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్‌ను సెక్రటరీలుగా వేసుకోకుండా ఎవరో ఫిలాసఫర్స్‌ను, హిస్టోరియన్స్‌ను పెర్సనల్ సెక్రటరీలుగా వేసుకోవడం మంచిదికాదు. ఇంకొకటి ఏమిటంటే కేవలం ప్రభుత్వోద్యోగులనే ముఖ్యమైన ప్రదేశాలలో పెడితే పనిచేయరు అంటున్నారు. కాని ప్రభుత్వోద్యోగస్థులలో కూడా చాలామంది పని చేయగలవారున్నారు. కాబట్టి అటువంటి వారిని శ్రమకోర్చి పనిచేసేవారిని ఢిల్లీకి పంపి పనులు చేయించుకోవాలి. ఇంకొక గాప్ ఏమిటంటే యీ మధ్య సభలో మెదక్‌లోని ఆర్డినెన్సు ఫ్యాక్టరీ స్థాపన విషయంలో రభస చేసుకున్నాము. ఆ ఫ్యాక్టరీ పెట్టుబడి 300 కోట్లా, 270 కోట్లా తక్కువా, ఎక్కువా అనే సమస్యలోకి నేను పోవడంలేదు. ప్రభుత్వంలో పని చేస్తున్న తెలుగుదేశం పార్టీ తరఫున వచ్చిన ఎన్. టి. రామారావుగారు మొత్తం ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా గుర్తించుకోవాలి కాని తెలుగుదేశం పార్టీ తరఫున ముఖ్యమంత్రిగా భావించ కూడదు. ప్రజల దగ్గరకు ఓట్ల కోసం వెళ్లినపుడు మాత్రమే తెలుగుదేశం పార్టీ ప్రసక్తి వస్తుంది. మన ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు ఢిల్లీలో ఉన్నారు. కేంద్రప్రభుత్వంలో వారు పని చేస్తున్నపుడు వారిని యిక్కడకు భోజనాలకో, ఏదైన డ్యాన్సు ప్రోగ్రాములు పెట్టయినా పిలవండి. వారందరికి కూడా ఒక బాధ్యతను పెట్టండి. మంత్రులకు కూడా ఒక్కొక్క మంత్రి మూడు జిల్లాల వంతున తీసుకుంటే మొత్తం 21 జిల్లాలు కవరు అవుతాయి. ముఖ్యమంత్రి ఒక జిల్లా, మెదక్ నుంచి ఎన్నికైన ప్రధానమంత్రికి ఒక జిల్లా అభివృద్ధి అప్పజెపితే మొత్తం 23 జిల్లాలు కవరు అవుతాయి. ఇంకొక ముఖ్య విషయం ఏమిటంటే ఏదైనా నిర్ణయం తీసుకోవడానికి మా పరిపాలనలో ఢిల్లీకి వెళ్లవలసి వచ్చేది. కాని తెలుగుదేశం పార్టీకి ఆ విధమైన అవసరం లేదు. ఆ హైకమాండు మీ దగ్గరేఉంది. మీ యింటిలోనే ఉంది.

తెలుగుదేశం ప్రభుత్వం హైకమాండ్ వారి చేతిలోనే ఉంది ఇక్కడే ఉంది
హైదరాబాదులోనే ఉంది. ఇంకొక ప్రదేశానికి వెళ్ళవలసిన అవసరం లేదు. కనుక 4-10 p. m.
తీసుకునే నిర్ణయాలు వెంటనే తీసుకోవచ్చును. ఈ రాష్ట్రంలోనే తీసుకోవచ్చును.
ఉన్న అవకాశాన్ని బట్టి వెంటనే వెంటనే నిర్ణయాలు తీసుకోవచ్చును
ఈ రాష్ట్రంలో ఉండే పెద్దలు, ఇతరులు స్వతంత్రులుగా ఉన్న వారు, మంచి
సలహాలను ఇచ్చినచో, వాటిని స్వీకరించడానికి అభ్యంతరం ఉండరాదు. ప్రభుత్వానికి
వ్యతిరేకంగా, తెలుగుదేశం పార్టీ కూలి పోయేట్లుగా సలహాలిస్తారని
అభిప్రాయపడే వారి వద్దకు వెళ్ళకండి. ఈ రాష్ట్ర ప్రజల క్షేమం కోసమే మంచి
సలహాలను ఇవ్వదలచుకున్న వారు చాటుగా ఇవ్వనక్కర లేదు. ఒక ముఖ్య
మంత్రి దగ్గరకు, కేంద్ర మంత్రి వస్తే, దానికి రాజకీయాలు. ఇటువంటి వాటితో
మనకు పని లేదు ఈ ఆంధ్ర జాతి చాలా వెనుకబడి ఉంది. ఒక పంజాబ్ వంటి
రాష్ట్రమయితే, ఢిల్లీ అంతో దగ్గరగా ఉంది. ఏది చూస్తే, ఏ ప్రాజెక్టయినా
వాటికి మంజూరవుతాయి. మన రాష్ట్రం 1000 మైళ్ళ దూరంలో ఉంది కనుక
మినిష్టర్, ఇన్‌ఛార్జి ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అఫైర్స్ అని పెడితే, కేంద్రం మీద
వత్తిడి తెచ్చి, మెదక్ ఆర్డినెన్స్ ఫాక్టరీ వంటివి సాధించుకోవచ్చును. అసలు
కేంద్ర మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు గారితో చెప్పి, వెంకట్రామన్ గారితో
చెప్పమనండి అనే ప్రయత్నం ఏమైనా చేశారా? లేదు. వెంకట్రామన్ తమిళుడు
కాబట్టే మద్రాసుకు ఇచ్చారు అంటున్నారు ఆయన తమిళుడు కాదు. మన
ముఖ్యమంత్రి గారు కూడా తమిళుడే ఎన్నో సంవత్సరాలు అక్కడ ఉండడం వల్ల
వారికి తమిళుల మీద సోదరభావం ఉంది. ఆ భావాన్ని మనసులోనే పెట్టుకోవాలి
కానీ పేపర్లకు ఎక్కించరాదు. బి.హెచ్.ఇ.ఎల్. ఐ.డి.పి.ఎల్. ఇ.సి.ఐ.ఎల్
ఎన్.ఎఫ్.సి. మొదలైన ఎన్నో ప్రభుత్వరంగ సంస్థలున్నాయి. అన్నిటినీ పూర్తిగా
ఒకసారి సర్వే చేయించాలి. ప్రతి జిల్లాను కూడా సర్వే చేయించాలి. తెలంగాణా,
రాయలసీమ, ఆంధ్ర అనే ప్రాంతీయ భావాలు పెట్టుకోవద్దు. తెలుగు వాడు
అన్న తరువాత ఇంకా ప్రాంతీయ భేదాలు పెట్టుకోకూడదు. రాష్ట్రాన్ని ముందుకు
తీసుకు రావాలనే మంచి ఉద్దేశాన్ని మనసులో పెట్టుకుని ప్రతి జిల్లాలోనూ ఒక
మంచి ఇండస్ట్రి వచ్చేట్లుగా చూడాలి, మనకెంతో భూ సంపదా, జల సంపదా ఉంది.
కానీ దానిని వాడుకోనే వారే లేరు. కనుక మనకున్న సహజ సంపదలన్నింటిని
జాగ్రత్తగా చూసుకుని, ఉపయోగించుకుంటే బాగుంటుంది. మనకున్న సహజ
సంపదలేమిటి, వాటిని ఏ రకంగా ఉపయోగించుకోవచ్చును, ఏ రకంగా పరి
శ్రమలను నెలకొల్పుకోవచ్చును అన్న విషయాలను సమగ్రంగా ఆలోచించవలసిన
అవసరం ఉంది. అప్పుడే యువతకు అనుకున్న మేరకు అవకాశాలను ఇవ్వగలు
గుతాము. సమిష్టి నిర్ణయాలను తీసుకుని, యావత్తు తెలుగు సంఘం ముందుకు
పోయేట్లుగా చేయాలని నేను కోరుతున్నాను. పెద్ద యెత్తున ఇండస్ట్రీలను
నెలకొల్పాలి. ఢిల్లీలో ఉన్న షిప్పింగ్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ మంత్రి గారు ఆంధ్ర
ప్రదేశ్ కు చెందిన వారు. వారి ద్వారా మేలు పొందే ప్రయత్నం చేయవచ్చును.
మన రాష్ట్రంలో దాదాపు 1000 కి.మి. సముద్ర తీరం ఉంది దాదాపు అన్ని

చిన్నా పెద్దా సముద్ర తీరాల దగ్గరా ఓపెనింగ్స్ ఉన్నాయి. విశాఖపట్టణం ఓడ రేవు, కాకినాడ రేవు, నిజాంపట్టణం, మచిలీపట్టణం, కృష్ణపట్టణం ఓడ రేవులున్నాయి. విజయనగరం, ఒంగోలు, ప్రకాశం జిల్లాలలో మాత్రమే లేవు. శ్రీకాకుళంలో భావనపాడు ఉంది. కాకినాడ పోర్టుకు గాను షిప్పింగ్ అండ్ ట్రాన్స్‌పోర్టు నుండి రు.40 కోట్లు తీసుకుని, మన రాష్ట్ర ప్రభుత్వం రు.2 లేదా 8 కోట్లు ఖర్చు పెడితే, అదొక అంతర్జాతీయ ఓడ రేవు కాగలదు. That will become international important port in the country. That will handle one third cargo of the entire country. కేవలం రోడ్లు, రైళ్ల మీద మాత్రమే కాకుండా నీటి మీద కూడా రవాణా సౌకర్యాలు మెరుగుపరుచుకుంటే బాగుంటుంది. ప్రతి జిల్లాలోనూ పరిశ్రమలు పెట్టే అవకాశాన్ని కల్పించాలి ఏ పరిశ్రమ ఏ ప్రాంతంలో పెడితే బాగుంటుందో అనేది ఆలోచించి చేయాలి. ట్రక్ బిల్డింగ్‌ను అల్విన్ ద్వారా తీసుకున్నాము. అదొక రు. 50 కోట్ల ప్రాజెక్టు. ఆర్.టి.సి.లో బాడి బిల్డింగ్ యూనిట్ ఉంది దీనిని సెపరేట్ చేసి. నిధులు కేటాయిస్తే, అదొక పెద్ద ఇండస్ట్రీ అవుతుంది. హిందూస్తాన్ షిప్ యార్డ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సంస్థ, దానికి నిధుల లోపం వల్ల ఇబ్బందిగా ఉంది. కేంద్ర ప్రభుత్వానిదా, రాష్ట్ర ప్రభుత్వానిదా అని చూడకుండా కనీసం రు. 40,50 కోట్లయినా కేటాయిస్తే సుమారు 10 వేల మందికి ఉద్యోగావకాశాలు ఏర్పడతాయి. కనుక మొత్తం సర్వే చేయించండి. తద్వారా ఉద్యోగావకాశాలు పెంచండి. సంవత్సరానికి ఆఫీసర్ల మొదలు అటెండర్ల వరకూ 8, 640 మందికి మాత్రామే ఉద్యోగాలు ఇవ్వగలిగితే. ఎంత కాలంలో ఇప్పుడున్న బాక్‌లాగ్ పోతుంది? కాబట్టి ఇతర త్రా కూడా ఆలోచించాలి. ప్రతి జిల్లాకు రూరల్ యూనివర్శిటీని ప్రారంభించండి దీనిలో విద్య లేని వారిని కూడా చేర్చుకోవచ్చును. ఏదైనా ఒక తోట పెంచుకోవడానికో, దేనికో అవకాశం ఇవ్వవచ్చును రెండు గ్రామాలను అడాప్ట్ చేసుకుంటూ, యూనివర్శిటి స్థాయిలో గ్రామీణులకు కూడా విద్యను బోధించవచ్చును. దీనిలో చెట్లపెంపకము, చేపల పెంపకము వంటి వాటిలో శిక్షణ ఇప్పించండి ఈ రకంగా చేసినట్లయితే, ఎంతో మంది గ్రామీణులకు కూడా బ్రతుకు తెరువును కల్పించినట్లవుతుంది. బయట దేశాలలో జ్యోతోబా అనే ప్లాంట్ ఉంది. అదొక పెద్ద ఇండస్ట్రీ దాని ద్వారా ప్రతి స్టేటుకు రు. 100 కోట్లు ఇస్తారు. దానిలో నాలుగున్నర సంవత్సరాలుగా వచ్చే కాయ. ఎంతో విలువైన షార్క్ లివర్ ఆయిల్‌కు సమానం ఈ పధకాన్ని రాజస్థాన్ వారు తీసుకున్నారు. ఆ రకంగా మన ప్రభుత్వం కూడా చేయవచ్చును. ఆ ప్లాంట్ తీసుకుని వస్తే, ఎంతో మందికి ఉద్యోగావకాశాలు వస్తాయి. అదే విధంగా మన దగ్గర "ఇఫ్‌కో" ఉంది. దీనికి శ్రీనివాసులు రెడ్డిగారే అధ్యక్షుడు. దాదాపు రు. 2,500 కోట్లు ఆపరేట్ చేసే సంస్థ. ఈ తెలుగు దేశం ప్రభుత్వం వచ్చి ఇన్ని నెలలు అయింది. శ్రీనివాసులు రెడ్డి గారితో కూర్చుని, మన రాష్ట్రంలో ఏమైన పరిశ్రమలు స్థాపించే అవకాశం ఉందేమోనని చర్చించారా? కాకినాడలో ఎరువుల ప్లాంట్, మరెన్నో పెట్టుకోవడానికి దీని ద్వారా అవకాశాలున్నాయి. కనుక ఇది కూడా

ప్తిలో ఉంచాలని కోరుతున్నాను. లిడ్ కాప్ ద్వారా ఎన్నో కోట్ల గాపాయల లెదర్ ఎగుమతి అవుతుంది. దీనికి గాను బడ్జెటులో రు. 1 కోటి 2 లక్షలు ఇచ్చారు. నిధులను పెంచి, ఈ లెదర్ ఇండస్ట్రీలో మంచి అభిరుచి న్న వారితో సంప్రదింపులు జరిపి, దీనిని డెవలప్ చేస్తే బాగుంటుంది. ఈ ాదీ గ్రామోద్యోగ పరిశ్రమలవల్ల కూడా ఎంతో మేలు జరుగుతుంది. ంటింటికీ వీటిని వ్యాపింపచేసేట్లుగా చూడాలి. ఇది మహాత్మాగాంధీ గారి యము ప్రత్యేకముగా మహిళలకు యూనివర్సిటీ పెట్టకపోయినా, వీటి ద్వారా వారికి ఎంతో మేలు చేయడానికి అవకాశం ఉంది. ప్రతి జిల్లాలోనూ 0 ఐ.టి.ఐ.లు పెట్టవచ్చును. దానిలో ఖాదీ, ఇతర కుటీర పరిశ్రమలను ెట్టవచ్చును. ఢిల్లీలో ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీలో రు. 11 కోట్లు ఎగుమతులు న్నాయి దానిలో 50 మంది ఆడపిల్లలు పని చేస్తున్నారు అటువంటి వకాశాలు మనం రాష్ట్రంలో కూడా ఇవ్వవచ్చును. దీని వల్ల ప్రభుత్వానికి వలం 5 శాతం కంటే ఖర్చు ఉండదు. ఇది మూనిసిపేలేషన్ స్కీము. బ్యాంకులు, ెద్ద పెద్ద ఇండస్ట్రీలు పెట్టిన వారు కూడా స్వంత డబ్బు పెట్టరు. ఫిక్స్‌డ్ పాజిట్స్ తీసుకుంటారు. వాటి ద్వారా లోన్స్ మంజూరు చేస్తారు. ఈ కంగానే అందరూ చేస్తుంటారు. ప్రభుత్వం కూడా ఇట్టి పథకాలు చేపడితే ాష్ట్రం ముందుకు పోగల అవకాశాలున్నాయి. వరంగల్‌లో బట్టల మిల్లు ఒకటి ంది. దానిని మోడర్నైజ్ చేయవలసిన అవసరం ఉంది. దానిలో అయిదు వేల ంది ఉద్యోగస్తులున్నారు. అదే రకంగా కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, ఇతర ుటీర పరిశ్రమలనుకూడా అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. .పి.ఐ.డి.సి.కి ఉన్న పరపతిని పెంచాలి. ఐ.ఎ.ఎస్.ఆఫీసరా, ఎవరు ఉండాలి నే మీమాంస అక్కరలేదు. యోగ్యుడైన వ్యక్తి ఎవరైనా ఫరవాలేదు. ాగా కృషి చేసే వ్యక్తితో, స్ట్రెంగ్తెన్ చేయాలి. దానికి రు. 50 కోట్ల రకూ కాపిటల్ ఉంది. సుమారుగా రెండు, మూడు వందల కోట్ల వరకూ ంచితే బాగుంటుంది. మాన్ పవర్ ప్లానింగ్ సరిగ్గా లేదు. దీనిని కూడా క్రమంగా ఉండేట్లు చేయాలి. మైనింగ్ ద్వారా కూడా ఎన్నో వందల కోట్ల గాపాయల వరకూ ఎగుమతులు ఉండే వీలుంది కనుక ఎక్స్‌పోర్ట్ ఓరియంటేషన్ రించి ఆలోచించాలి. It is better that we wind up this Employment nd Training Department. These Employment officers should be nade co-ordinators or can be put as something else. One G.O. was issued y the Government, it is G.O. Rt. No. 4769, dated 1-12-1982. This about the Census. These boys were retrenched and after their etrenchment, this G.O. was issued stating that these boys will be iven preference whether they are recruited through Employment xchanges or other sources. They have to serve on a consolidated pay f Rs. 280. I hope the Government of India would realise that this s. 280 is not sufficient. పిల్లలంతా ఆందోళన చేస్తున్నారు. అనేక ంది కోర్టులకు వెళ్లారు. బహుగుణ, చంద్రశేఖర్, సేథీ, ప్రెసిడెంట్ ఆఫ్

ఇండియా, ముఖ్యమంత్రి, ఎంప్లాయిమెంట్ మంత్రుల వద్దకు వెళ్లారు ఎంప్లాయిమెంట్ మినిస్టర్ ఆదేశాలు ఇచ్చారు. ఈ ప్రభుత్వం మంచి ఫందాలో నడుస్తున్నప్పుడుమళ్లీ మనం క్లారిఫికేషన్స్ కోసం మెడ్రాస్ గవర్నమెంటుకు ఎందుకు వ్రాయాలి ? దయచేసి, ఈ విషయాలనన్నిటినీ సమగ్రంగా పరిశీలించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. లక్ష్మీనారాయణ (కోదాడ) :— గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ డిమాండను నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. గౌరవ సభ్యులు రామచంద్రారెడ్డి గారు చాలా చక్కగా వారికున్న అనుభవంతో పరిశ్రమల గురించి వివరించారు. ఎన్నో ఉపయోగకరమైన సూచనలు ఇచ్చారు. వారిని అభినందించలేకుండా ఉన్నాను. మన బడ్జెటులో ప్లాన్ ఎక్స్పెండిచెర్ క్రింద పరిశ్రమల కోసం రు 32 కోట్లు కేటాయించారు. విలేజ్ అండ్ స్మాల్ ఇండస్ట్రీల కోసం రు.9 కోట్లు, మినరల్స్ కోసం రు.6.60 కోట్లు కేటాయించారు. ఇండస్ట్రీలకు, కేటాయించిన ఈ మొత్తం 'సముద్రంలో నీటి బొట్టు' లాంటిది. ఈ రోజున మన రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలలో సుమారు 4 వేల పరిశ్రమలు సిక్ అయినవి. లెక్కల ప్రకారం, 388 చిన్న, పెద్ద పరిశ్రమలు ఉన్నాయి. వాటి కాపిటల్ అవుట్‌లే రు. 1928 కోట్లు ఎంప్లాయిమెంట్ పొటెన్షియల్ 3.5 లక్షల రూపాయలు. స్వాతంత్ర్యం వచ్చిన ఈ 35 సంవత్సరాల నుండీ మన రాష్ట్రంలో ఉన్న లార్జ్ అండ్ మిడియం ఇండస్ట్రీలలో టోటల్ అవుట్‌లే రెండు వేల కోట్లు. ఇప్పుడు 518 లైసెన్సులు, లెటర్ ఆఫ్ ఇండెంట్స్, సెంట్రల్ గవర్నమెంటు నుండి పొంది ఉన్నాము. వాటికి కావలసిన కాపిటల్ అవుట్‌లే రు.6,873 కోట్లు. అయితే ఈ 35 సంవత్సరాల నుంచీ రెండు వేల కోట్ల రూపాయలకు మించకుండా ఉంది. ఇప్పుడు 518 లైసెన్సులు పెండింగులో ఉన్నాయి.

4–30 p.m. ఇవి అన్ని సెంటరు నుండి క్లియరు అయి వున్నవి. కాని పూర్తిగా ప్రాసెస్ కాకుండా వున్నవి వాటియొక్క పొటెన్షియాలిటి లెక్క వేస్తే దాదాపు రు 690 కోట్లు వుంది. అంతేగాకుండా 82–83 లో మన ప్రభుత్వం ఎ.పి.ఐ.డి సి. ద్వారా దాదాపు 222 లెటరు ఆఫ్ యింటెంట్సు క్లియరు చేసింది. వాటికి 579 కోట్లు కావలసి వుంది. అంటే దాదాపు ఈరోజు మన రాష్ట్రములో 800 లైసెన్సులు క్లియరు అయి వున్నవి. వాటికి కావలసిన డబ్బు 7500 కోట్లు. ఈ విధంగా ఆలోచించినప్పుడు మొత్తం యీ సమస్యను ఏ విధంగా పరిష్కరిస్తాము? 750 కోట్లు అంటే యీక్విటి ఎమౌంటు కాదన్నా మొత్తం 15000 కోట్లు కావలసి వస్తుంది. ఈ ప్రాసెస్ చేయడములో గాని యీ యిండస్ట్రీస్‌ను తీసుకురావడములో గాని మనం తీసుకుంటున్న చర్యలు ఏమిటి? వాటికి లోగా అనుభవం బట్టి ముఖ్యంగా ఒక ఇబ్బంది ఏమి వస్తున్నదంటే, ఒక యిండస్ట్రీని పెట్టాలని ఒక ఎంటర్‌ప్రిన్యూర్ ప్రయత్నం చేసినప్పుడు అతను ఎదుర్కొనే ముఖ్య సమస్య లైసెన్సులగొడవ రెండవది, ఫైనాన్స్, మూడవది, పవరు. లైసెన్సుల గొడవ ఏమంటే, ఒక ప్రాంతములో యిండస్ట్రీని పెట్టినప్పుడు మెడికల్ డిపార్టుమెంటు నుండి లైసెన్సు తీసుకోవాలి, మునిసిపాలిటి నుండి లేకపోతే గ్రామ

పంచాయతీ నుండి తీసుకోవాలి. అదే విధంగా కలక్టరు కార్యాలయమునుండి గాని సత్సంబంధమైనటువంటి ఎన్నో డిపార్టుమెంట్సు నుండి లైసెన్సులు పొందవలసిన అవసరం వుంది. వీటిని పొందే దానికి ఒక ఎంటర్ ప్రిన్యూర్ తిరిగే కాలం మరి ఫైనాన్సెస్‌ను పొందడానికి పడే అవస్థ ఎంతో ఆలోచించండి. లార్జ్ స్కేల్‌కు గాని మీడియంస్కేల్ యిండస్ట్రీకి గాని డబ్బు కావాలన్నప్పుడు ఒక్క ఫైనాన్సియల్ యినిస్టిట్యూషన్ యివ్వలేదు. దానికి ఎ.పి.ఐ.డి.సి. యివ్వాలి, ఎ.పి.యస్.ఎఫ్.సి. యివ్వాలి, ఐ.డి.బి.ఐ., ఐ.సి.ఐ. ఐ.ఎస్.సి, యింకా అవసరం వస్తే యింటర్నేషనల్ లోను కూడా తీసుకోవలసి వుంటుంది, యిట్లా దాదాపు 10, 12 ఫైనాన్సియల్ యినిస్టిట్యూషన్సును ఒక పెద్ద ప్రాజక్టులో యిన్‌వాల్వ్ చేయవలసిన అవసరం వుంది. కాబట్టి వాటిని పొందడానికి గాని లైసెన్సు పొందడానికి గాని పవరు పొందడానికి కాని ప్రాసెస్ చాలా లెంథీగా వుంది. కొంత మంది ఈ బాధ పడలేక రీసోర్సెస్ వుండి కూడ యీరోజు యిండస్ట్రీస్ జోలికి వెళ్లకుండ వున్నారు. అందుకని వాటిని గుజరాతు మోడల్‌లో సమన్వయపరిస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. గుజరాతులో ఒక విండో క్రింద నే యీ లైసన్సులు అన్నీ క్లియరు చేస్తున్నారు. ఒక ఎంటర్ ప్రిన్యూర్ ఒక యిండస్ట్రీని పెట్టదలచుకుంటే అతనికి కావలసిన కేపిటల్ రిక్వయిర్‌మెంటు ఏమిటి పవర్ రిక్వయిర్‌మెంటు ఏమిటి, స్టాఫ్ పేటర్న్ ఏమిటి, వీటి అన్నింటిని కూడ ఒక దాని క్రిందకు తీసికువచ్చి మొత్తం లైసెన్సులను క్లియర్ చేస్తున్నారు. అదే విధంగా ఫైనాన్సియల్ యినిస్టిట్యూషన్సు బాధ్యత తీసుకొని మిగతా దేశములో వున్న ఫైనాన్సియల్ యినిస్టిట్యూషన్స్‌తో సంప్రదింపులు జరిపి ఆ ప్రాజక్టును ఫైనలైజు చేస్తుంది. బొంబాయిలో యిండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషను అదే పంథాలో పని చేస్తున్నది. మన ఆంధ్ర దేశములో కూడా బొంబాయి పేటర్న్‌ను గాని గుజరాతు పేటర్న్‌ను గాని పరిశీలించవలసిన అవసరం వుంది. రాష్ట్రములో ఎక్కువ యిండస్ట్రీస్ రావాలంటే కొన్ని రాయితీలు యివ్వాలి. ఎంటర్ ప్రిన్యూర్‌ను పిలవడం అతనికి కావలసిన లైసెన్సును ఫైనాన్సెస్‌ను, పవరును సమకూర్చడం ఒక భాగం. అతనికి కావలసిన ఇన్సెంటివ్స్‌ను యివ్వడం రెండవ భాగం. కొన్ని రాష్ట్రాలలో రకరకాలుగా యిస్తున్నారు. కొన్ని రాష్ట్రాలలో సేల్స్‌టాక్స్ యిన్సెంటివ్స్ ఇస్తున్నారు, సబ్సిడి కూడా ఇస్తున్నారు. ఉదయం గౌరవనీయ రామచంద్రా రెడ్డి గారు చెబుతూ సెంట్రల్ సబ్సిడి ట్రాక్‌ను కొన్ని చోట్ల ఎబాలిష్ చేయడం జరిగిందని చెప్పారు, ఎందుకంటే 30 కోట్లు ఆ పైన యిన్వెస్ట్‌మెంటు వుంటే సెంట్రల్ సబ్సిడి యివ్వము అన్నారు. కాని న్యాయంగా ఏదైనా ఒక ప్రాంతములో 30 కోట్ల యిండస్ట్రీ పెట్టినంత మాత్రానా ఆ ప్రాంతం పూర్తిగా అభివృద్ధి చెందిందని భావించడం చాల తప్పు. భద్రాచలం అడవులను చూడండి, అక్కడ 400 కోట్ల యిండస్ట్రీస్ పెట్టినా కూడా అక్కడ బేక్‌వర్డునెస్ పోతుంది అనుకోను. కొన్ని ప్రాంతాలలో 30, 40 కోట్లతో యిండస్ట్రీ పెట్టినంత మాత్రానా అక్కడ ఎంప్లాయిమెంటు సమస్య గాని వేరే సమస్యలు గాని తీరుతాయని నేను భావించడం లేదు. ఇన్సెంటివ్స్ గురించి మనం

క్లియర్‌గా మన యిండస్ట్రియల్ పాలసీలో స్పెలవుట్ చేయలేదు. ఈ పుస్తకం నావద్ద వుంది. బడ్జెటు ఫర్ నోట్స్ అండ్ డిమాండ్సు ఫర్ గ్రాండ్సు అన్ని ఐ వెంట్ త్రూ యిట్. నాకు ఎక్కడ కూడ కనబడ లేదు. 5 రకాల ప్రోత్సాహం వుంటుందని చెప్పారు, ప్రోత్సాహం ఇస్తున్నామన్నారు. ఏ విధమైనటువంటి ప్రోత్సాహం యిస్తున్నది, ఎటువంటి యిన్సెంటివ్స్ ప్రొవైడ్ చేస్తున్నాము రాబోయే యిండస్ట్రీస్‌కు అనేది క్లియరుగా స్పెలవుట్ చేయలేదు. మన రాష్ట్రములో యిండస్ట్రీస్ పెంపుదల కావాలంటే యిండస్ట్రియల్ పాలసీలో క్లియర్‌గా స్పెలవుట్ చేయవలసిన అవసరం వుందని కోరుతున్నాను. రాబోయే ఎంటర్ ప్రిన్యూర్స్‌కు యిండస్ట్రీస్‌కు యిచ్చే రాయితీలు ఏమిటి? సేల్స్ టాక్సు రూపములో గాని లేకపోతే పవరు కంజమ్షన్‌లోగాని రాయితీలు యివ్వవచ్చు. ఇన్ని యూనిట్సు కంజ్యూమ్ చేస్తే మొదటి 5 సంవత్సరాలలో యింత కన్సెషను యిస్తామని ప్రకటించవచ్చు. అదే విధంగా ల్యాండు ప్రొవైడ్ చేసేప్పుడు, ప్లాటు ఎలాట్ చేసేప్పుడు లేటెస్ట్ స్కీం యింటర్‌డ్యూస్ చేసి వాయిదాలవారిగా పేమెంటు చేయవచ్చునని ఆ ఎంటర్ ప్రిన్యూర్‌ను ఎంకరేజ్ చేయడానికి అది పెట్టవచ్చు. మనం క్లియర్‌గా అది స్పెలవుట్ చేసి వుత్సాహవంతంగా ముందుకు రావడానికి పాలసీని చేయవలసి వుంది. ముఖ్యమైనటువంటి విషయం. మన రాష్ట్రములో యిన్ని యిండస్ట్రీస్ వున్నవని చెప్పుకుంటున్నాము, కాని న్యాయంగా రాష్ట్రములో ఎన్నో సిక్ యిండస్ట్రీస్ వున్నవి. ఎన్నో తెరవడం జరిగింది గత 20 సంవత్సరాలలో. ఎన్ని మూసి వేయడం జరిగింది? మనకు యిండస్ట్రియల్ గ్రోత్ 1960 నుండి మొదలైంది. 1956లో ఫైనాన్సియల్ కార్పొరేషను స్థాపించుకున్నాము, 1960లో ఎ పి ఐ డి సి ని స్థాపించుకున్నాము. దానిని స్థాపించిన తరువాత మూమెంటం పికప్ అయింది. అయితే 1960 నుండి యీరోజు వరకు మనం స్థాపించిన పరిశ్రమలు ఎన్ని? వాటిలో ఎన్ని సిక్ యిండస్ట్రీస్ అయినవి? వాటిని పైకి తీసుకురావడానికి తీసుకున్న చర్యలు ఏమిటి? ఈ రోజు ఏ పాలసి అయితే టువర్డ్సు సిక్స్ యిండస్ట్రీస్ మనం ఎమ్యూలేట్ చేసామో, అది సరైన విధానమా? దానివల్ల సరైనఫలితాలు వస్తున్నాయా అనే విషయాన్ని మంత్రిగారు సీరియస్‌గా పరిశీలించారా లేదా అనేది నాకు అనుమానంగా వుంది. ఎందుకంటే మొత్తం బ్రోచర్‌లో ఎక్కడ కూడ సిక్ యిండస్ట్రీస్ అప్‌లిఫ్‌మెంట్ గురించి చెప్పలేదు. న్యాయంగా సిక్ యిండస్ట్రీస్‌కు రెండు ముఖ్యమైనటువంటి పాయింట్సు వున్నవి. అవేమంటే, ఒక యూనిట్ సిక్ అయిన తరువాత దానిని రివైవ్ చేయాలంటే మనకు పెద్ద హార్డిల్ ఎలక్ట్రిసిటి బోర్డు. వారికి కొన్ని నార్మ్సు వున్నవి. ఒక యిండస్ట్రి సిక్ అయిన తరువాత కొన్ని ఫైనాన్సియల్ యినిస్టిట్యూషన్సు, ఎ పి ఐ డి సి గాని ఎస్ ఎఫ్ సి గాని మరొకటి గాని యీ యిండస్ట్రి సిక్ అయింది, దీనిని ఏ విధంగా అయినా మళ్లీ ఫంక్షనింగ్‌లోకి తీసుకువచ్చి ఎంప్లాయిమెంటు పొటెన్సియాలిటి క్రియేట్ చేసి ప్రొడక్టివిటీని పెంచాలనే సదుద్దేశముతో ముందుకు వచ్చినప్పుడు మనకు పెద్ద స్టంబ్లింగ్ బ్లాకు

4-40 p. m. ఎలక్ట్రిసిటి బోర్డు అవుతుంది. ఇండస్ట్రి సిక్ అయిన 7, 8 సంవత్సరాల తరువాత

ఆ 8 సంవత్సరాలకు కరెంటు కట్ అయినా మినిమం ఎగ్రిమెంటు ప్రకారం మాకు ఇన్ని లక్షల రూపాయలు కట్టాలని ఒక లెక్క దాఖలాచేసి బిల్లు ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఇండస్ట్రీ సిక్ అయింది, తరువాత ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్సు ముందుకు వచ్చినప్పుడు వారు ఇది కట్టాలని అంటున్నారు. ఆ ఇండస్ట్రీని బాగు చేయాలి. మన ఎంప్లాయిమెంట్ పొటెన్షియాలిటీ పెంచవలసిన అవసరం ఉందని చెప్పినప్పుడు. ఎలక్ట్రిసిటీ బోర్డువారు ఒకమాట చెబుతున్నారు. It is your funeral, we are not concerned with it, you shall down the money or forget about it. ఈ పరిస్థితి ఏదైతే ఉందో దానిని మనం అధిగమించాలి అంటే ప్రత్యేకంగా ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుతో ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు కూర్చొని కొన్ని నారములు తయారు చేయవలసిన అవసరం ఉంది. ఇది చాలా ముఖ్యమైన విషయం. ఆల్ ఇండియా లెవెల్‌లో ఒక కార్పొరేషను ఉంది. అది ఇండస్ట్రియల్ రికన్‌స్ట్రక్షను కార్పొరేషను అని ఉంది. అది మొత్తం భారతదేశంలోని అన్ని రాష్ట్రాలను చూడవలసి ఉంది. మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు ఈ సిక్ ఇండస్ట్రీస్‌కు వారి దగ్గర ఏమైనా సహాయం తీసుకున్నామా అంటే అది లెక్కలోకి రాదు. ఈ సిక్ ఇండస్ట్రీస్ గురించి ప్రత్యేకంగా ఒక ప్లాను ఫారమ్యులేట్ చేయవలసిన అవసరం ఉంది. ఆల్ ఇండియా లెవెల్‌లో మాదిరిగా మన దగ్గర ఒక రికన్‌స్ట్రక్షను కార్పొరేషను పెట్టవలసిన అవసరం ఉంది. అది పెడితే ఈ సిక్ ఇండస్ట్రీస్‌కు మోక్షం ఉంటుందని మనవిచేస్తున్నాను. ఈ సిక్ అయిన ఇండస్ట్రీస్‌లో కొన్ని వేల రూపాయలు స్థంభించబడి ఉన్నాయి. వాటిని సరైన మార్గంలోకి తీసుకొని రావాలని అంటే ఈ చర్య తప్పనిసరి అవుతుందని మనవిచేస్తున్నాను. ఈ సిక్ ఇండస్ట్రీస్ గురించి చాలామంది చాలా విషయాలు చెప్పారు. కేంద్ర మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీగారు చెప్పారు. అదే విధంగా మన రాష్ట్రంలో కూడా చెప్పడం జరిగింది. దాని రిజల్టు చూస్తే పెద్ద సున్నలాగ ఉంది. మనం ఎన్ని సిక్ ఇండస్ట్రీస్‌ను రివైవ్ చేశామని చూస్తే 2%, 3% కూడా వర్కవుట్ కాదని మనవిచేస్తున్నాను. క్రొత్త ఇండస్ట్రీస్‌ను పెట్టుకుందామని అనుకొంటున్నాము. నడిచే ఇండస్ట్రీస్ నడుస్తున్నాయి. కాని సిక్ అయిన వాటి విషయం ఏమిటని ఆలోచించడం లేదు. దానికి బడ్జెటులో సరైన కేటాయింపులు జరగడం లేదు. దీనిని తప్పకుండా పరిశీలించాలని మనవిచేస్తున్నాను. మన దగ్గర ఒక కార్పొరేషను ఉంది. అది ఆంధ్ర ప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషను. వీరు ఏమి చేస్తున్నారో చెబుతాను. వారు లాండు ఎక్వయిర్ చేసి ఇండస్ట్రియల్ యూనిట్సుకు ఎలాట్ చేస్తారు. షెడ్సు కట్టి ఎలాట్ చేస్తారు లేకపోతే ఖాళీ ప్లాట్ ఎలాట్ చేస్తారు. అక్కడ పరిస్థితి ఎలాగుందంటే ఎకరం 3, 4 వేల రూపాయలకు కొని ఈ రోజున ఒక్కొక్క ఇండస్ట్రీకి 50 వేలకు, లక్ష రూపాయలకు ఎలాట్ చేస్తున్నారు. వారు ఏమి డెవలప్ చేస్తున్నారు? తారు రోడ్డు వేస్తున్నారు. ట్రాన్స్‌ఫారమ్ పెట్టి కరంటు ఇస్తున్నారు. కొన్ని చోట్ల అది కూడా జరగలేదు. 3, 4 వేలకు ఎకరం కొని లక్ష రూపాయలకు ఇండస్ట్రియలిస్టుకు ఎలాట్ చేస్తే ఇది మన

ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు యాక్టివిటిని దృష్టిలో పెట్టుకొని చేస్తున్నామా లేక పోతే బిజినెస్‌ను దృష్టిలో ఉంచుకొని చేస్తున్నామా? గత 2, 3 సంవత్సరాలుగా ఇండస్ట్రియలిస్టుల ఇది ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావడం జరిగింది. ఈ యాస్పెక్టును ప్రభుత్వం పరిశీలించాలని మనవిచేస్తున్నాను. మనకు హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు కావలసిన అవసరం ఉంది. బొంబాయిలాగ ఒక ఫ్రీ ట్రేడ్ జోను కూడా అవసరం. ఇందాకా శ్రీ గోకా రామస్వామిగారు చెప్పారు. అక్కడ 50 మంది ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీస్ వారు దాదాపు 11 కోట్ల విలువ చేసేవి ఎక్స్‌పోర్టు చేస్తున్నారని చెప్పారు. ఇక్కడ హైదరాబాద్‌లో క్లయిమేటు ఏదైతే ఉందో అది ఎలక్ట్రానిక్ గూడ్సు తయారుచేయడానికి అనుకూలమైనది. ఈ విషయం సెంట్రల్ గవర్నమెంటుతో మాట్లాడి ఫ్రీ ట్రేడ్ జోను, ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు చేయించుకోగలిగితే ఈ రాష్ట్రానికి చాలా చక్కటి భవిష్యత్తు ఉంటుందని మనవిచేస్తున్నాను. దీనికి కావలసిన మెటీరియల్ తయారు చేసుకొని సెంట్రల్ గవర్నమెంటునుంచి తొందరగా దీనిని సాధించుకోవాలని మనవిచేస్తున్నాను. మనకు ఇక్కడ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ట్రేడింగు కార్పొరేషను అని ఒకటి ఉంది. ఇదివరకు అది పెద్దగా ఎచీవ్ చేసింది ఏమీ లేదు. మనలను ఎఫ్. సి. ఐ. కోరినప్పుడు సెంట్రల్ గవర్నమెంటు కోరినప్పుడు రష్యా, ఫ్రాన్సు మొదలైన కొన్ని దేశాలకు బియ్యం ఇవ్వడం జరిగింది. ఈ స్టేట్ ట్రేడింగు కార్పొరేషను సెంట్రల్‌లో ఉన్న స్టేట్ ట్రేడింగు కార్పొరేషను మోడల్ డిజైను చేయవలసిన అవసరం ఉంది. ఏ విధంగా మన రాష్ట్రంనుంచి అగ్రో బేస్డు ఇండస్ట్రీస్‌నుంచి ఎక్స్‌పోర్టు చేయగలుగుతాము, మన రాష్ట్రంలో ఉన్న స్టేట్ ట్రేడింగు కార్పొరేషనును ఏ విధంగా ఇన్‌వాల్వు చేయగలుగుతాము అని ఆలోచించాలని మనవిచేస్తున్నాను. దీనిని గట్టి పరచి, దీనికి కావలసిన ఫండ్సును సమకూర్చాలని కోరుతూ తమరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. రామకృష్ణారావు:—అధ్యక్షా, మనం పరిశ్రమల పరిస్థితి ఆలోచించినప్పుడు అసలు పరిశ్రమల విషయంలో మన ప్రభుత్వం యొక్క పాలసీ ఏమిటి? పబ్లిక్ సెక్టారు, ప్రయివేటు సెక్టారు విషయంలో ప్రభుత్వం యొక్క పాలసీ ఏమిటి? అనే విషయం మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం పబ్లిక్ సెక్టారుకు ప్రాధాన్యత ఇవ్వడానికి పూనుకోవాలి. ప్రయివేటు సెక్టారును ప్రోత్సహించే విధంగా ఉండకూడదు. దానికి విరుద్ధంగా మంగళగిరి లోని స్పిన్నింగ్ ఫ్యాక్టరీని ప్రయివేటు వారికి ఇస్తున్నారు. ఎ.పి. స్టీల్సు లిమిటెడ్‌ను రాశి సిమెంటు ఫ్యాక్టరీ వారికి అమ్మచూపడం మొదలయినవి చూస్తూ వుంటే ప్రయివేటు ఇండస్ట్రీస్‌ను ప్రోత్సహించాలనే ఉద్దేశం ఉన్నట్లు కనిపిస్తున్నది. అది మానుకొని పబ్లిక్ సెక్టార్‌ను ప్రోత్సహించడానికి పూనుకోవాలని మనవిచేస్తున్నాను. ఇండస్ట్రీస్ అభివృద్ధి కావాలని అంటే కార్మికులయొక్క పరిస్థితిని మనం చూడవలసిన అవసరం ఉంది. నేను ఓట్ ఆన్ అకౌంటు సమయంలో చెప్పాను. ఈ ప్రభుత్వం ఒక్క పైసా ఖర్చు చేయకుండా కార్మికుల పక్షాన ఉందా, యజమానుల పక్షాల ఉందా అని తేల్చవచ్చును. బెంగాల్, త్రిపుర

ప్రభుత్వాలు తమ రాష్ట్రాలలో యస్మా, నాసా చట్టాలను అమలు చేయము అని ప్రకటించాయి. మేము కార్మికుల పక్షాన ఉన్నాము అని కూడా ప్రకటించాయి. అదే విధంగా ఈ ప్రభుత్వం కూడా—మేము యజమానుల పక్షాన లేము, కార్మికుల పక్షాన ఉన్నాము అని చెప్పడానికి యస్మా, నాసా చట్టాలు మా రాష్ట్రంలో అమలు చేయము అని చెప్పడానికి 8 మాసాలు కాదు, 8 రోజులు కాదు, 8 గంటలు కూడా అవసరం లేదు. ఈ చట్టాలు మా రాష్ట్రంలో అమలు చేయము, మేము కార్మికుల పక్షాన నిలబడతామని చెప్పడానికి ఎక్కువ సమయం అవసరం లేదు. దానికి పైసలు ఖర్చు చేయవలసిన అవసరం లేదు. బెంగాల్, త్రిపుర రాష్ట్రాలలోని అనుభవాలు తీసుకొని మనం ఇక్కడ ఆ చట్టాలను రద్దు చేయాలని అనుకుంటున్నాము. మనం ఇక్కడ ఎన్.జి.వో. ల స్ట్రయికు విషయంలో ఎస్మా చట్టం ప్రకటించి స్వాగత ఉత్సవం జరిపించాము. ఎన్.జి.వో. ల స్ట్రయికు విషయంలో మనం వాల్ పోస్టర్లకు, పత్రికలకు కొంత డబ్బు ఖర్చు పెట్టాము. ఎన్.జి.వో. ల స్ట్రయికును ఎదుర్కొనడానికి ఎస్మా చట్టం ఉపయోగపడదని ఆచరణలో రుజువు అయినది. ఇప్పుడయినా కార్మికుల పక్షాన ఉంటాము, యజమానుల పక్షాన ఉండము అని ప్రకటించడానికి, ఈ యస్మా, నాసా చట్టాలను రాష్ట్రంలో అమలు చేయము అని ప్రకటించడానికి ఈ ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను. అక్కడ లేబర్ ఎడ్వయిజరీ 4-50 p. m. బోర్డు ఉంది. ఇవాల్యుయేషన్ ఇంప్లిమెంటేషన్ కమిటీ ఉంది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వీటికి ఒకసారి అయినా సమావేశ పరచలేదు. వీటిని సమావేశపరచి మన కార్మికుల యొక్క పరిస్థితిని మెరుగు పరచడానికి సరి అయినటువంటి కార్యక్రమాలు తీసుకోవలసినటువంటి అవసరం ఉంది. పరిశ్రమల విషయంలో ప్రత్యేకంగా భద్రాచలం పేపరు బోర్డు ఉంది. పాలేరులో పేపరు బోర్డు ఉంది. వీటి మీద సెస్సులు ఏవీ వసూలు చేయడం లేదు. వాటి యొక్క కాలుష్యం తోటి అక్కడ ఉన్నటువంటి ప్రజలకు అక్కడ ఉన్నటువంటి నీరు చాలా ఇబ్బందులు అవుతున్నాయి. భద్రాచలం పేపరు బోర్డు నీళ్లు పోయి కాలుష్యమయిపోయి గోదావరి నదిని పాడు చేస్తున్నది అని చెప్పి అనేక మంది గౌరవ సభ్యులు చెప్పారు. వాటి విషయంలో ఏ విధమైనటువంటి చర్య ఈ ఇండస్ట్రీస్‌ని అదుపులో పెట్టడానికి ఏమీ చేయడం లేదు. అట్లాగే కొల్లేగు పేపరు మిల్లు ఉంది. కొమ్మలూరు నూజివీడు తాలూకాది. దీంట్లో 28-2-1983 నుంచి లాకౌటు ప్రకటించినప్పటికి ఆరు నెలలు అయినప్పటికి ఏవిధమయిన చర్య జరగలేదు. ఇట్లా అనేక నెలల తరబడి లాకౌట్లు ప్రకటిస్తూ ఉండే పరిశ్రమల మీద ఏ విధమైన చర్య తీసుకోలేదు. కనీసం ఫిబ్రవరి నెల యొక్క శాలరీస్ కూడా అక్కడ ఉన్నటువంటి కార్మికులకు ఇవ్వలేదు. అటువంటి యజమానుల మీద మన ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకుంటున్నది ఎటువంటి మెతక వైఖరిని అవలంభిస్తున్నది అనేది మనకు స్పష్టంగా అర్థం అవుతుంది. విశాఖ పట్టణం స్టీలు ప్లాంటులో గాయత్రి కన్‌స్ట్రక్షన్ కార్పొరేషను ఉంది. దీంట్లో 350 మందిని డెయిలీ వేజస్ మీదనే వేసి వాళ్లని ఏ కారణం మీదనయినా ఎప్పుడు

వడితే అప్పుడు తొలగించడానికి అక్కడ ఉన్నటువంటి యజమానులు వారందరిని 350 మందిని ఏ విధమైన రక్షణ లేకుండా చేశారు. అటువంటి వారికి సరి అయిన రక్షణ ఇవ్వాలి. అంతేకాదు ఈ వేళ రాసి సిమెంటు ఫ్యాక్టరీకి ఎవార్డు కూడా యిచ్చారు కాని అక్కడ ఉన్నటువంటి కార్మికులకు ఏ విధమైన రక్షణ లేదు. ఒక మనిషి చనిపోయినాడు. భద్రత ఏర్పాట్లు లేనందువల్ల చనిపోయాడు. దాని మీద చీఫ్ ఇన్స్పెక్టరు ఆఫ్ ఫ్యాక్టరీస్‌కి కంప్లయింటు కూడా ఇచ్చారు. అయినప్పటికి దాని మీద ఏ విధమైనటువంటి చర్య జరగడం లేదు. అంతే కాదు మన ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి నామ మాత్రంగా ఉండే గాని దానితో నిమిత్తం లేకుండా రాసి సిమెంటు ఫ్యాక్టరీలో ఉద్యోగులను వారికి సంబంధించినటువంటి రాజులకు ఉద్యోగాలు ఇస్తున్నారు. అట్లా ఇవ్వకుండా చూడవలసిన అవసరం ఉంది. కొత్త గూడెం కోలరీస్‌లో ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజితో నిమిత్తం లేకుండా ఉద్యోగాలు ఇస్తున్నారు. ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి లంచాలకు పేరు మ్రోగి పోయి ఉన్నది. దానిని నిర్మూలించడానికి ప్రభుత్వం గట్టి చర్యలు ఏమీ తీసుకోవడం లేదు. అటువంటి వాటిని చూడాలి. పెద్ద బొగ్గు కేంద్రం అయిన మణుగూరులో మొన్న 25వ తేదీ నుంచి సమ్మె జరుగు తున్నది. ఓపెన్ కాస్టు మైనింగు వర్క్‌కి ఎక్కడినుంచో యు.పి. నుంచి ఉద్యోగు లను తీసుకువస్తున్నారు. అక్కడ స్థానికంగా పనిచేస్తున్నటువంటి ఎంతో అనుభవం ఉన్నవారిని తీసుకోవడంలేదని వారు అంటున్నారు. అక్కడ ఉన్నటువంటి కార్మికులంతా ఒక సమావేశము జరుపుకుంటాము అంటే డి. ఎస్. పి. పర్మిషన్ ఇస్తే సర్కిల్ ఇన్స్పెక్టరు పోయి సమావేశము అయినటువంటి కార్మికులను లాఠీ చార్జి చేశారు. కార్మికులయొక్క సమస్యలను పరిష్కరించకుండా మనం పరిశ్రమలను అభివృద్ధి చేసుకోవాలి అంటే సాధ్యం కాదని ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. అట్లాగే కొత్తగూడెం కోల్ మైన్సు మన దక్షిణ భారత దేశంలోనే గొప్పది. మన మైనింగు అండ్ కోలరీస్ మీద 7 కోట్ల 30 లక్షల రూపాయలు కేటాయించాము అని చెప్పారు. కాని సింగరేణి కోలరీసుకి ఇందులో ఎంత కేటాయించబడిందో ప్రత్యేకంగా చెప్పలేదు. 1983—84 లో 150 లక్షలు, 1984—85 లో 170 లక్షలు మన అవుట్ పుట్ వస్తుందని చెప్పారు. కాని దీనికంటే ముందు 1981-82 ది గాని 1982—83 ది గాని చెప్పలేదు. అక్కడ ఉన్నటువంటి అధికారులయొక్క లంచగొండి తనంవల్ల మిస్ మేనేజిమెంటు వల్ల అనేక రకాల కారణాలవల్ల ఇక్కడ అవుట్ పుట్ అంతా పడిపోయిందని ఎసంబ్లీ లోను బయట పెద్ద గోల జరిగింది. ఏదో ఎంక్వయిరీస్ చేశాము అన్నారు. కాని వాళ్ళ మీద ఎవరిమీద చర్య తీసుకున్నట్లు లేదు. అట్లాగే షాప్స్ ఎస్టాబ్లిష్ మెంటు ఎంప్లాయీస్‌కి గాని మోటార్ ట్రాన్స్‌పోర్టు ఎంప్లాయీస్ పరిస్థితి మెరుగుపరచడానికి ఏమీ చర్య తీసుకోలేదు. ఏక్టులు ఉంటాయి. కాని ఏక్టులు అమలు జరగడంలేదు. కాబట్టి వారందరి పరిస్థితి చాల అధ్వాన్నంగా ఉంది. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలకొరకు నాగరాజుగారి రిపోర్టు ఏమి అయిందో ఏమీ చూడలేదు. కార్మికులకు ఉన్న ఇబ్బందులను తీసివేయడానికి

ముఖ్యమంత్రిగారు ప్రాముకోవాలని మనవి చేస్తూ మరొకసారి ఈ నాసా, ఎస్మాలను మన రాష్ట్రంలో అసలు పరచము అని ముఖ్యమంత్రిగారు ప్రకటించి మన ప్రభుత్వం కార్మికుల పక్షాన ఉంటుంది, యజమానుల పక్షాన్ని ఉండదు అని ప్రకటించాలని మనవి చేస్తున్నాము.

శ్రీ ఎన్. రంగస్వామి నాయుడు (కుప్పం):— అధ్యక్షా, ఈ రోజు మన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి పరిశ్రమలు ఖనిజాలు అనేటువంటి సబ్జక్టుపైన నన్ను మాట్లాడడానికి అనుమతించినందుకు కృతజ్ఞతలు తెలుపుకున్నాను. ముఖ్యంగా మన రాష్ట్రం వ్యవసాయిక రాష్ట్రం అయినా నిరుద్యోగ సమస్య తీరాలి అంటే పరిశ్రమలు మాత్రమే ఆధారము అనేటువంటి విషయాన్ని మన ప్రతిపక్షంలో కూర్చున్నటువంటి కాంగ్రెస్ నాయకులు ఈ రోజు గుర్తించగలిగినందుకు అభినందనలు తెల్పవలసిన అవసరం ఏర్పడింది. ముఖ్యంగా మన వ్యవసాయ కూలీలు రాష్ట్రంలో భారీ పరిశ్రమల క్రింద ఎలాంటి శ్రద్ధ చూపకపోయినా 1966 వ సంవత్సరంలో ఐదవ ఉక్కు కర్మాగార స్థాపన అనేటువంటి విషయం పైన చాల రకమైనటువంటి తర్జనభర్జనలు జరిగాయి. అక్కడ నీలం సంజీవరెడ్డి స్టీల్ అండ్ మైన్సు మినిష్టరుగా సెంట్రల్‌లో ఉండేవారు. అప్పుడే మేమంతా విద్యార్థి దశలో ఉన్నాము. అప్పుడు ఐదవ స్టీల్ ప్లాంటు వైజాగులో ఏర్పాటు చేయడానికి గాను అప్పుడు కర్నాటక రాష్ట్రంలో ఉన్నప్పుడు అయినటువంటి పరిస్థితులు సరిదిద్దడానికి అక్కడ బార్ కర్టమూర్తు లిమిటెడ్‌ని ఏర్పాటు చేయవలసి వచ్చింది. అప్పుడు వారు 1558 1/2 ఎకరాలు సర్వే చేసి అక్కడ వారికి అది ఇస్తూ ఇక్కడ మనకు ఉక్కు ఫ్యాక్టరీని ఇచ్చింది. అక్కడ స్టీలు ప్లాంటు స్థాపన అయి ఈ రోజుకు 15 సంవత్సరాలు దాదాపు అయినప్పటికి ఇక్కడ మనం ఎలాంటి ప్రగతిని మనం చూడలేకుండా పోతున్నాము. ఆ ఫ్యాక్టరీ వల్ల కొన్ని వేల కుటుంబాలు బ్రతుకుతూ ఎంతో దేదీప్యమానంగా అక్కడ భూలోక స్వర్గంగా మారిపోయింది. ఈ విధంగా మన రాష్ట్రంలో పరిశ్రమలు కుంటుపడి నిరుద్యోగ సమస్యలు పెరిగి పోవుటకు ముఖ్యమైన కారణం మన గత పాలకుల యొక్క అశ్రద్ధ అనేటటువంటి విషయం మనం మరువరాదు. ఇప్పుడు ఇండస్ట్రీస్ పైన సోదరులు మాట్లాడినారు. ముఖ్యంగా మా చిత్తూరు జిల్లాలో గాని అనంతపురం జిల్లాలో గాని మాకు ఎక్కువగా మల్బరీ పరిశ్రమ అభివృద్ధి చెందుతోంది. అది ఒక కుటీర పరిశ్రమగా మారిపోయింది. ప్రతి ఒక చిన్న కుటుంబీకుడు మల్బరీ తోట లేనిదే బ్రతకలేని పరిస్థితిలో ఉండేటప్పుడు అక్కడ మాకు గ్రెయినేజి సెంటర్సు ఎక్కువగా లేని కారణంతో ఎక్కువ దెబ్బ తిన్నాము. మన ప్రభుత్వం ఈ మధ్య గ్రెయినేజి సెంటర్సు ఎక్కువగా స్థాపన చేయుటకు 2.25 లక్షల రూపాయలు గ్రాంటు ఇచ్చింది ఇప్పుడు ఎలాట్ అయినటువంటి ఎమవుంటు ఉపయోగించుకునేటటువంటి పరిస్థితిలో అప్పుడు మనం కొంతవరకు మెరుగుపడేదానికి కారణం అవుతుంది. ముఖ్యంగా కుప్పం తాలూకాతో ఒక బంగారు మైనింగు త్రవ్వకం యిప్పుడు 5-00 p.m.
ప్రారంభం అయింది. కోలార్ గోల్డ్ మైన్స్ మైసూరు రాష్ట్రం నుంచి ప్రారంభం, అయి ఆంధ్రప్రదేశ్ ద్వారా తమిళనాడు సరిహద్దులలో

యీ మధ్యమన జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారు కనుగొన్నారు. ఇదిరెండు సంవత్సరాలుగా ఎక్స్‌కవేషన్ ప్రారంభం అయి మంచి బంగారం ఉత్పత్తి రాగలదనే ఆశాజనకం అయిన రిపోర్ట్సు అందివాయి. ఇప్పుడు రెండు పాయింట్స్‌లో వచ్చేటువంటి ప్రాజెక్టు రిపోర్టులో మంచి మైనింగు యేర్పడుతుందని, దానికి 100 సంవత్సరములు లైఫ్ ఉంటుందనే విషయాన్ని కొందరు ఇంజనీర్లు కూడా చెప్పినారు. అటువంటి బంగారం దొరికేటటువంటి మన రాష్ట్ర సరిహద్దులలో యేర్పడినటువంటి మైనింగును మన రాష్ట్రమే కనుక చేపడితే మన రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు యెంతోమందికి ఉద్యోగం కల్పించడానికి అవకాశం ఉంది. ఇప్పుడు మన భారత గోల్డ్ మైన్స్ వారు కె.జి.ఎఫ్. మైనింగ్ ద్వారా అప్లికేషన్స్ పెట్టుకున్నారు. ఈ మైనింగ్ అంతా వారే స్వాధీనం చేసుకోవాలనే విషయం మాకు తెలియవచ్చింది. మన ప్రభుత్వమే ముందుగా అప్లికేషన్ పెట్టుకొని మన రాష్ట్రంలో ఉండేటటువంటి యీ బంగారం ప్రవ్వకాలు కనుక ప్రారంభం చేసినట్లయితే మన రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి వీలంటుంది. మరియు మన రాష్ట్రంలో ఉన్నటువంటి బంగారం మైన్స్ మనము ఉపయోగించుకొని రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాను.

శ్రీ జి. మల్లేష్ :—అధ్యక్షా, మన రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి జరగకుండా రాష్ట్రాభివృద్ధి జరగడం అనేది చాలా అసంభవం. పారిశ్రామికాభివృద్ధికి సంబంధించినటువంటి విషయాలు మన శాసన సభ వరకు వచ్చినప్పుడు, యీ బిల్లు రాక ముందే మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఆ యజమానులు, కార్మికులు తండ్రి కొడుకులు సంబంధాలుగల వ్యక్తులని ప్రకటన చేయడం జరిగింది. యజమానులు, కార్మికులు యెటువంటి పరిస్థితిలో కూడా తండ్రి కొడుకులు కారు కాలేరు. ఎందుచేతనంటే యజమానులు కేవలం లాభాలను గడించడానికి కార్మికులతో పని తీసుకుంటూ కార్మికులకు కనీస సౌకర్యాలు యివ్వకుండా ఉండే పద్ధతిలో ఉంటారు. దానివల్ల పారిశ్రామిక రంగంలో సమ్మెలు విపరీతంగా పెరుగుతూ ఉంటాయి. అయితే మన రాష్ట్రంలో యీ మధ్య ఒక విచిత్రమైన పరిస్థితి డెవలప్ అవుతూ వస్తోంది. కార్మికులు సమ్మెలను శతదినోత్సవాలు జరుపుకుంటూ వస్తున్నారు. జరుపుకొంటున్నారు. మనము సినిమా రంగంలో శతదినోత్సవాలు చూసినాము కాని కార్మికుల సమ్మెలు కూడా శతదినోత్సవాలు మన రాష్ట్రంలో జరిగినట్లు చిట్టవలస సమ్మె కాని, జూట్ మిల్లు కార్మికులసమ్మె కాని, గజేంద్రి కార్మికుల సమ్మె కాని యీ రకంగా రాష్ట్రంలో అనేకమైన సమ్మెలు జరిగిన విషయం మనము మరచిపోకూడదు ఇకపోతే మన తెలుగుదేశం ప్రభుత్వం ఒక్కొక్క సమితికి ఒక పరిశ్రమను యేర్పాటు చేస్తున్నాననే ప్రకటన చేయడం జరిగింది. అది యెటువంటి పరిశ్రమ? అది పెద్ద పరిశ్రమకు సంబంధించిందా? లేకపోతే కుటీర పరిశ్రమకు సంబంధించిందా అనే వివరణ మన బిల్లులో యెక్కడయినా కనపడుతుందేమోనని చూస్తే కనపడ లేదు. కుటీర పరిశ్రమలకు సంబంధించినటువంటి నివేదికలు అక్కడక్కడ ఉన్న మాట వాస్తవమే. కాని ఆ బిల్లులో ఉండేటటువంటి దానిమీద యేదో ఒక పెద్ద పారిశ్రామిక రంగాన్ని

అభివృద్ధి చేయడానికి సరిపోయేటటువంటిది లేదు. పోతే యీ పారిశ్రామిక రంగం అన్ని జిల్లాలలో ముఖ్యంగా వెనుకబడిన జిల్లాలకు ఒక సమాన దృష్టితో మన ప్రభుత్వం కేంద్రీకరించవలసిన అవసరం ఉంది. మన రాష్ట్రంలో ఉండేటటువంటి ఆదిలాబాదు జిల్లా చాలా వెనకబడిన జిల్లా అనే విషయం మన మంత్రులకు, రాష్ట్ర ప్రభుత్వానికి కూడా తెలుసు. అటువంటి ప్రాంతాలలో భౌతికంగా ఖనిజ సంపద యెక్కువగా ఉంది. అడవి ఉంది. అటు బొగ్గు గనులు ఉన్నాయి. పేపరు మిల్లులు వగైరా యిండస్ట్రీస్ ఉన్నాయి. వీటి మూలంగా తయారయ్యేటటువంటి పనులు చేయడానికి ప్రణాళికలు తయారు చేయవలసిన అవసరం ఉంది. అయితే అగ్గిపెట్టెలు కంపెనీ లేవలసిన అవసరం ఉంది. పట్టు పురుగులు యెక్కడయితే విపరీతంగా లభించేవి ఉంటాయో దానికి సంబంధించిన చెట్లు పెంపకం చేసే అవకాశాలు ఉన్నాయి. ఈ పట్టు పరిశ్రమ యెక్కువ చేయాలి. అగ్రో ఇండస్ట్రీస్ లేవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా వ్యవసాయ సమిష్టి క్షేత్రాలు అనేటటువంటివి యేవైనా కొన్ని వేల యకరములు తీసుకొని వాటి మీద సమిష్టిగా వ్యవసాయ కూలీలు అందరినీ ఒక సంఘంగా తీసుకొని వచ్చి ఒక పారిశ్రామిక రంగంగా తయారు చేసి పారిశ్రామిక పద్ధతిలో తీసికొని పోయినప్పుడే యేదో ఒక రకంగా పెద్ద పారిశ్రామిక రంగంగా తయారయ్యే అవకాశం ఉంది. అటువంటిది చేయవలసిన బాధ్యత యీ ప్రభుత్వం మీద ఉంది. అదే విధంగా ఉక్కు కర్మాగారం గురించి మనకు తెలుసు. రూ. 926 కోట్ల రూపాయలు అవసరం ఉంటే కేంద్ర ప్రభుత్వం రూ. 187 కోట్లు మాత్రమే యివ్వడం చాలా విచారకరమైన విషయం. అయితే కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తీసుకొని రావడానికి యీ రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు కేంద్రం మీద వత్తిడి తీసుకొని రావడానికి మన ప్రభుత్వం వైపు నుంచి గట్టి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. పార్లమెంటు ద్వారా మా కమ్యూనిస్టు పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులు గట్టిగానే ప్రయత్నం చేయడం జరుగుతోంది. అదేవిధంగా ఈ రాష్ట్రంలో ఉండేటటువంటి యితర రాజకీయ పార్టీలన్నీ తరఫున ఒక ప్రతినిధివర్గం ఢిల్లీకి వెళ్లి మాట్లాడి అదనపు నిధులు తీసుకొని రావాలి. ఈ విశాఖ ఉక్కు కోసం మన రాష్ట్ర ప్రభుత్వం రూ. 50 లక్షలు మాత్రమే ఆ పెట్టుబడిలో తన వాటాగా పెట్టడం జరిగింది, మన రాష్ట్రానికి ఒక పెద్ద పారిశ్రామికమైన యిండస్ట్రీగా అభివృద్ధి చెందే దీనిమీద రూ. 50 లక్షలు మాత్రమే పెట్టుబడి అంటే అది సరిపోదు. కనీసం ఒక లక్ష రూపాయలు పెట్టుబడి అయినా యీ రాష్ట్ర ప్రభుత్వం దీనిమీద పెట్టవలసిన అవసరం ఉంది. లేకపోతే పెద్ద రైల్వే రవాణాకు కూడలి స్థలంగా ఉన్నటువంటి కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. చాలా రోజులు నుంచి గత ప్రభుత్వం కాలం నుంచి పెద్ద ఆందోళన జరుగుతూ ఉంది. అది ప్రభుత్వందృష్టిలో పెట్టుకొని కోచ్ ఫ్యాక్టరీ రైల్వేవారితో మాట్లాడి యేర్పాటు

చేయవలసిన అవసరం ఉంది. బొగ్గు గనుల ప్రాంతాలలో పెద్ద ఎత్తున కుంభకోణాలు జరిగిన సంఘటనలు మన ప్రభుత్వం ముందు ఉన్నాయి. టిట్స్ గురించి ఒక కోటి రూపాయలు కుంభకోణం ఒకటి, మరియు జీప్, మినీ బస్సులు దీనిలో రూ. 50 లక్షలు కుంభకోణం యీ పెద్ద పరిశ్రమలలో జరిగినాయి. ఇంత పెద్ద యెత్తున దుర్వినియోగం చేయబడి ఆ నాడు అధికారంలో ఉండేటటువంటి దానికి సంబంధించిన అధికారుల మీద చర్యలు లేవు నివేదికలు వస్తాయంటారు. నివేదికలు శాసన సభా ముఖంగా యేనాడు కనిపించింది లేదు. ఎవరయితే పెద్ద యెత్తున యీ పారిశ్రామిక రంగంలో ప్రజా ధనం దుర్వినియోగం చేసినారో వారిమీద గట్టి చర్యలు ఉంటే భవిష్యత్తులో అటువంటివి చేయకుండా భయంగా ఉండేదానికి యీ ప్రభుత్వం కఠోరమైన చర్యలు తీసుకోవాలి. కార్పొరేషనులను రద్దు చేయడం, అమెరికాలో ఉండేటటువంటి అంధ్రులకు యీ రాష్ట్రంలో ప్రయివేటు పెట్టుబడిదార్లకు ప్రభుత్వరంగ పరిశ్రమలను దారాదత్తం చేయడానికి ప్రభుత్వం పూనుకోవడం పట్ల మా నిస్సహాయతను, వ్యతిరేకతను తెలపవలసిన బాధ్యత మా మీద ఉంది. ఎందుచేతనంటే ఈ ప్రభుత్వరంగ పరిశ్రమలు అభివృద్ధి అయితే ఒక స్వంత సంస్థలాంటిది యేర్పడుతుంది. దీనిలో ఉండేటటువంటి కార్మికవర్గాలకు యెన్నో సౌకర్యాలు, జీతభత్యాలు ఉండే అవకాశం ఉంది. ఈ ప్రభుత్వం యేదైతే తన విధానాలలో ప్రధానంగా కేంద్రీకరించి వ్రాయబడిందో ప్రయివేటు పెట్టుబడిదారులకు ప్రోత్సహించేటటువంటి పథకాలను కొంతవరకు రద్దు చేసుకొని ప్రభుత్వ రంగంలో మాత్రమే యీ పారిశ్రామికాభివృద్ధి చేయడానికి ప్రయత్నాలు చేయవలసిన అవసరం ఉంది. ఇక పోతే కనీస వేతన రంగంలో ఉండేటటువంటి కోట్ల కార్మికులు మన రాష్ట్రంలో ఉన్నారు. రూ. 500 లు కనీస వేతనం కావాలనే దానిమీద యీ రాష్ట్రం అంతటా ఆందోళన జరుగుతోంది కాబట్టి దానిమీద సరియైనటువంటి వివరాణాత్మకమైన సూచనలు లేవు. చలనచిత్ర పరిశ్రమలో పని చేసేటటువంటి 70,000 మంది ఉద్యోగులకు సంబంధించి కాని, హోటల్లలో పని చేసే ఉద్యోగులకు సంబంధించి కాని, మిగతా పారిశ్రామిక రంగాలలో పనిచేసేటటువంటి కార్మికుల జీతాలకు

5-10 p.m. సంబంధించిన సమస్యల మీద ఈ ప్రభుత్వము కనీస వేతనాలను, బోనస్ వగయిరా సౌకర్యాలను వాళ్లకు కల్పించవలసిన అవసరముంది. సింగరేణి కాలరీస్‌లో తప్పుడు పేర్లతో ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజీల నుండి నమోదు చేయించుకొని, ఒక వ్యక్తి మరొక వ్యక్తి కార్డుపై తన బొమ్మ వేసుకొని, ఉద్యోగాలు సంపాదించుకోవడం, సింగరేణిలోని అధికారులు, ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజీలలో పనిచేసే అధికారులు కుమ్మక్కయి, ఈ అవినీతి పనులు విపరీతంగా చేస్తున్నారు. వేల రూపాయలు ఇందుకోసము చెల్లించే పరిస్థితి వచ్చింది. వీటిని అరికట్టడానికి నైతిక బాధ్యత ఈ ప్రభుత్వముపై వుందని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వముపై అసంఖ్యాకులైన నిరుద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకొన్నారు. 18 లక్షల నిరుద్యోగులకు సంబంధించిన సమస్య ఇది. దీనిని పరిష్కరించయినా చేయాలి లేదా నిరుద్యోగ భృతి అయినా యివ్వాలని మనవి చేస్తున్నాను. వాళ్లు ఉద్యోగము

శ్రీ ఎ. రామచంద్రా రెడ్డి:—అధ్యక్షా, మన ఇండస్ట్రీలు అన్నీ కూడా నగరాల చుట్టూ స్థాపిస్తూ ఉంటున్నాము. నగరంలో మాత్రమే ఎంప్లాయిమెంటు యిస్తున్నాము. గ్రామాలలో తాలూకాలలో ఇండస్ట్రీస్ పెట్టుకోవడానికి ప్రభుత్వం ఏ సహాయం చేస్తున్నది ప్రచారం ఎక్కడా కనపడడంలేదు. ఇప్పుడు డిస్ట్రిక్టులలో మూడు పంచాయితీ సమితులకు కలిపి ఒక ఎక్స్టెన్షన్ ఆఫీసరును వేసినపుడు ఆ ఆఫీసరును కలుసుకోవాలంటే ఎక్కడా దొరకరు. డిస్ట్రిక్టు ఇండస్ట్రీస్ ఆఫీసరుకు జిల్లాలో ఏమి అధికారాలు లేవు. ఇండస్ట్రీస్‌కు సంబంధించిన ఇన్‌ఫర్మేషన్ అతని దగ్గర ఏమీ ఉండదు. ఆ డిస్ట్రిక్టు ఇండస్ట్రీస్ ఆఫీసరు ఆఫీసు కూడా ఎక్కడో దూరంగా ఉంది ఆయినను పట్టుకోవడమే కష్టంగా ఉంది, ఆ విధంగా రూరల్ ఏరియాస్‌ను యీ పరిశ్రమల స్థాపన విషయంలో అశ్రద్ధ చేస్తున్నారు. హైదరాబాదు, విశాఖపట్నం ప్రాంతాలు మాత్రం పారిశ్రామికంగా అభివృద్ధి పరుస్తున్నారు. తరువాత ఎవరైనా ఇండస్ట్రీస్‌ను పెట్టుకోవాలంటే లైసెన్సు మొదలైన విషయాలకు ఏ ఆఫీసుకు వెళ్లాలనే ఇన్‌ఫర్మేషన్ దొరకడంలేదు. లైసెన్సు, విద్యుచ్ఛక్తి మొదలైన వాటికోసము ఆఫీసులు చుట్టూ తిరుగుతూ అసలు తాను పెట్టదలచుకున్న పరిశ్రమ పెట్టాలా వద్దా అనే పరిస్థితిలో పడుతున్నాడు. హైదరాబాదులో ఉన్నవారికే యీ గతి ఉంటే యింక జిల్లాలలో సంగతి చెప్పనక్కరలేదు. ఇతర దేశాలలో పనిచేస్తున్న మన ఉద్యోగస్థులు అక్కడ సంపాదించుకున్న డబ్బుతో అనుభవంతో పరిశ్రమ పెట్టుకోవాలనుకున్నా ఆ డబ్బు ఎక్కడ ఇన్‌వెస్టు చేయాలో వారికి అర్థం కావడం లేదు. ఇపుడు మనం స్థాపించదలచుకున్న సిమెంటు, షుగర్, కెమికల్ మొదలైన ఇండస్ట్రీలకు ప్రభుత్వం యీ సహాయం చేస్తుంది. ఇంత యిస్తుంది అనే క్లాసిఫికేషన్స్‌తో ఇన్‌ఫర్మేషన్ యిస్తే తప్ప పరిశ్రమలకు లైసెన్సు తీసుకునేవారు, ఫైనాన్సెస్ రిలీజ్ చేసుకోవాలంటే చదువుకున్న వారికైనా అర్థంకాని పరిస్థితి ఉంటుంది. చదువున్నవాడు కూడా రెండు సంవత్సరాలు ఆఫీసుల చుట్టూ తిరుగుతూ చివరకు ఇండస్ట్రీని పెట్టలేక బికారి అవుతున్నాడు. అటువంటి పరిస్థితులు మన రాష్ట్రంలో ఉన్నాయి. అందుకొరకు మన రాష్ట్రంలో ఏ ఇండస్ట్రీలు పెడుతున్నాము, దానికి ఏ కార్పొరేషన్స్ ద్వారా సహాయం అందుతున్నది అనేది పబ్లిసిటీ జరగాలి. దీనికోసం ఒక్కొక్క సమితికి ఒక్కొక్క డెవలప్‌మెంటు ఆఫీసరును వేయాలని కోరుతున్నాను. తరువాత మన స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ వారు 4 సంవత్సరాలనుంచి డిస్‌బర్స్‌మెంటులలో కలెక్షన్స్‌లో భారతదేశంలో మొదటివారుగా వచ్చారు. అందుకు వారిని అభినందించాలి. వారు మన రాష్ట్రానికి గౌరవం తెచ్చారు. అదే విధంగా ఏ.పి.ఐ.డి.సి. కూడా దేశంలో 4వ స్థానంగా అభివృద్ధిలో గౌరవం పొందుతున్నది. ఈ సంవత్సరం బడ్జెటులో దానికి 6 కోట్ల రూపాయలు మాత్రం యిచ్చాము. జాయింట్ వెంచర్‌లో ఏదైనా ఇండస్ట్రీ పెట్టాలంటే షేర్ ఎమౌంటు క్రిందనే 50 లక్షల రూపాయల దాకా పెట్టవలసి వచ్చినపుడు యీ 6 కోట్ల రూపాయలతో ఆ కార్పొరేషన్ ఏమి అభివృద్ధి సాధించగలదు? ఏ. పి. ఐ. డి. సి. కి వచ్చిన

అప్లికేషన్స్ చాలా ఉన్నాయి. ఎంటర్‌ప్రెన్యూర్స్ ముందుకు వచ్చినప్పుడు వారికి ప్రోత్సాహం యివ్వలేక యీ కార్పొరేషన్ చాలా బాధ పడుతున్నది. కాబట్టి కనీసం 20 కోట్ల రూపాయలైనా యీ ఇండస్ట్రియల్ కార్పొరేషన్‌కు యిస్తే కనీసం 40 ఇండస్ట్రీస్ అయినా స్థాపించి రాష్ట్రాన్ని పారిశ్రామికంగా డెవలప్ చేయడానికి ఆ ఇండస్ట్రియల్ కార్పొరేషన్‌కు అవకాశం ఉంటుంది.

5-30 p.m. ఆరు కోట్లు అంటే, 10 ఇండస్ట్రీలను కూడా డెవలప్ చేయలేని స్థితిలో ఉన్నాము. స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్‌కు రీ ఫైనాన్సింగ్ వుంది. వారికి యిచ్చే రు. 2½ కోట్లు సరిపోతుంది. మనం ట్రయిబల్ ఏరియాలలో భూములు కొని, అక్కడ పరిశ్రమలు పెట్టే స్థితిలో లేము. కనుక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వారే అక్కడ లాండ్ ఎంక్వయిర్ చేసి, ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా చేస్తే, ఆ ట్రయిబల్ ఏరియాలు డెవలప్ అవుతాయి. అక్కడ ఎంటర్‌ప్రీనర్స్‌ను కూడా డెవలప్ చేయడం జరుగుతుంది. ఇకపోతే స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నామమాత్రంగానే వుంది. వారు ఏమీ పని చేయడం లేదు. వారివద్ద డబ్బు లేదు. ఉన్న యూనిట్స్ కూడా సిక్ అయినాయి. ఇప్పుడు యిస్తున్న రూ. 1 1/2 కోట్లు ఆ యూనిట్స్‌ను రివైవ్ చేయడానికి కూడా సరిపోవు. వాటిని కనుక రివైవ్ చేయగలిగితే, ఎన్నో క్రొత్త పరిశ్రమలను స్థాపించిన దానికన్నా ఎక్కువ లాభం వుంటుంది. ఆఫీసుల చుట్టూ తిరిగేసరికే డబ్బు వృథా అయి, పరిశ్రమ పెట్టబోయే సరికి ఏమీ మిగలడం లేదు. వర్కింగ్ కాపిటల్ లేని స్థితిలో, ఆ యూనిట్లు సిక్ అవుతున్నాయి. ఒక ఎంటర్‌ప్రీనర్ యొక్క శక్తి, డబ్బు వృథా కాకుండా చూడవలసిన బాధ్యత మన ప్రభుత్వం పైన వుంది. మన ముఖ్యమంత్రి గారు సినిమా పరిశ్రమ నుండి వచ్చారు. కానీ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను రద్దు చేసి, ఇండస్ట్రీస్ డిపార్టుమెంటుకు అప్పచెప్పారు. మన రాష్ట్రంలో సినిమా పరిశ్రమ అభివృద్ధి చెందాలంటే, తప్పకుండా కార్పొరేషన్ వుండాలి. దానికి ఎక్కువ ఖర్చు అవుతుంది అనుకుంటే, దానినొక ఇండస్ట్రీగా గుర్తించి, స్టేట్ ఫైనాన్సియల్ కార్పొరేషన్‌కో లేదా ఎ.పి.ఐ.డి.సి.కో అప్పచెబితే బాగుంటుంది. మన రాష్ట్రంలో ప్రతి రెవెన్యూ సర్కిల్‌కు ఒక ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటు చేసి, 10 లేదా 15 సెంట్లు కానీ, సంవత్సరానికి రెండు తాలూకాలు కానీ తీసుకొని డెవలప్ చేస్తే, రూరల్ ఇండస్ట్రీలు డెవలప్ చేయగలమని మనవి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. వెంకటేశ్వర రావు (మెట్‌పల్లి) :—అధ్యక్షా, నేడు ఈ పరిశ్రమల డిమాండుపై చర్చలో చాలామంది సభ్యులు పాల్గొన్నారు. పలు రకాల అభిప్రాయాలు వెలిబుచ్చారు. చర్చను ప్రారంభిస్తూ, మిత్రులు రామచంద్రా రెడ్డిగారు ప్రభుత్వానికి ఒక సూచన చేశారు. అది చాలా మంచి సూచన. ఎప్పుడైతే పరిశ్రమల రంగంలో వెనుకబడి ఉన్నామో, ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకురావాలంటే, మనకున్న పరిమితులు పరిమితంగా ఉన్నప్పుడు తప్పకుండా

చేపట్టకపోతే, నిరుద్యోగులంతా మనుష్యులను జైళ్లలో పెట్టి పోషించండనే నినాదము వస్తుంది. ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. వి. నారాయణరావు (సిర్పూర్) :—అధ్యక్షా, 1983-84 సంవత్సరానికి సంబంధించిన ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన పరిశ్రమలు, గ్రామీణ, చిన్న పరిశ్రమలు, ఖనిజాలు, గనులు, లేబరు మినిస్టరు గారు ప్రవేశ పెట్టిన కార్మిక ఉపాధి డిమాండ్లను సమర్థిస్తూ కొన్ని విషయాలు తమద్వారా ముఖ్యమంత్రి గారికి తెలియచేస్తున్నాను. కార్మిక శాఖలో కొన్ని మార్పులు చేయవలసిన అవశ్యకత వుందని మనవి చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక సంస్థ ద్వారా, ప్రయివేటు రంగములో గాని, వేరే చిన్న పరిశ్రమలు, పెద్ద పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థద్వారా గాని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థద్వారా గాని, పొందిన అప్పులను సద్వినియోగపరచేటట్టు చూడవలసిన బాధ్యత ప్రభుత్వముపై వుంది. పెద్ద పెద్ద పరిశ్రమలు వారి యొక్క స్వంత లాభాలకే ఉపయోగ పెట్టుకొంటున్నారు. ఉదా: సిర్పూర్ పేపరు మిల్లు, రామగుండం, భద్రాచలం పేపరు మిల్లులు కొన్ని రాయితీలు కరెంటు, సున్నపురాయి, బొంగులు చాలావరకు సబ్సిడీ పొందుతున్నాయి. మనకు రావలసిన పన్నులు వాళ్ళు కట్టడం లేదు. సిరుపూర్ పేపరు మిల్లు గత 7 సంవత్సరాల ఉత్పత్తి చూస్తే 83 పర్సెంటు తయారైన పేపరును బయటి రాష్ట్రాలలో అమ్ముకోవడం, 17 పర్సెంటు పేపరును మన రాష్ట్రములో అమ్ముతున్నారు. ఎన్నో రాయితీలు పొందుతూ, మనకు ఈ విధంగా నష్టము కలిగిస్తున్నారు. ఉద్యోగాలలోకి బయటి వారిని తీసుకొనివస్తున్నారు. ప్రయివేటు రంగములో బోర్డు డైరెక్టర్లు వుంటారు. మన తరఫున ఒకే డైరెక్టరున్నారు. అట్లా కాకుండా ఒక డైరెక్టరును మనము ఎక్కువగా పెట్టుకొని సమస్యలను తీర్చడానికి, పరిశ్రమలను అభివృద్ధి పరచడానికి బోర్డులో వర్కర్స్ పార్టిసిపేషన్‌కు అవకాశం కలుగజేయడం, అవసరము. సింగరేణి కాలరీస్‌లో ప్రభుత్వ డైరెక్టర్లు వున్నప్పటికీ అన్యాయమే జరుగు చున్నది. ఖనిజాలు. సున్నపు రాయి ఆదిలాబాదు జిల్లాలో చాలా ఎక్కువగా వుంది. వీటిని ఫ్యాక్టరీలకు సప్లయి చేస్తున్నాము. ఎవరయితే పెన్సులు కట్టకుండా వున్నారో వారి లైసెన్సులను కాన్సెల్ చేయటానికి ప్రభుత్వము శ్రద్ధ చూపవలెనని కోరుతున్నాను. కార్మికుల, పారిశ్రామికుల వివాదాల చట్టము 1946 లో చేసిన చట్టములో మార్పులు చేయవలసిన అవసరముంది. ఒకే యూనియన్‌లో ఒకే ఇండస్ట్రీ వుండాలని పాత ప్రభుత్వము చేసింది. ట్రేడ్ యూనియన్ వాళ్లు సరియైన మార్పులు తీసుకొని వచ్చి, 10 సంవత్సరాలుగా పెట్టుబడిదారులు ఎన్నికలు జరపకుండా గుత్తా పెట్టుబడిదార్లవలె పని చేస్తు న్నారు. 1946లో చేసిన ఈ చట్టములో చాలా అవకతవకలున్నాయి. ఒక కార్మికుడు తను పోరాడడం చాలా కష్టంగా వుంది. ఒకసారి లేబర్ డిపార్టు మెంటు వారికి రెఫర్ చేస్తే కొన్ని సంవత్సరాలు పోట్లాడవలసి వచ్చింది.

1970–71 ప్రాంతములో గత ప్రభుత్వము పారిశ్రామిక వివాదాల బిల్లులో కొన్ని మార్పులు తీసుకొని రావలెనని చేశారు. దాన్ని రాకుండా ఆపుదల చేశారు ఏదయినా కేసులు త్వరలో పరిష్కారము కాక, పండ్లతరబడి పెండింగులో పడుతున్నాయి. మానేజిమెంటు ఒకరిని డిస్‌మిస్ చేస్తే, అది ఇప్పటికి హైకోర్టులో పెండింగులో వుంది. ఇది సామాన్య మానవుడి సంగతి చెప్పనక్కరలేదు అందువల్ల దీన్ని తప్పకుండా మార్చవలెనని కోరుతున్నాను.

వేతన సంఘము, పేపరు ఇండస్ట్రీలో లేదు. సిరుపూర్ పేపరు మిల్లు రాజమండ్రీ భద్రాచలం స్టార్ బోర్డు ఇవి చాలా పెద్ద పరిశ్రమలు. ఇంకనూ
5–20 p.m. ఆరు పరిశ్రమలు రాబోతున్నాయి. మన రాష్ట్రంలో ఉన్న యీ పేపర్ ఇండస్ట్రీస్‌కు వేజ్ బోర్డు రావాలి, తరువాత సర్ సిల్కు ఫ్యాక్టరీలో కూడా యీ వేజ్ బోర్డు లేదు. కాగజ్‌నగర్ టెక్స్‌టయిల్ ఇండస్ట్రీలో వేజ్ బోర్డు లేదు. తరువాత యీ ఫ్యాక్టరీలలో శ్రమ శక్తికి మెమెంటోలు యివ్వడం అనేది పాత పద్ధతి. ఆ పద్ధతిని తప్పించాలని మనవి చేస్తున్నాను. ఇక రవాణా చట్టం చూస్తే ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటువారు చట్టం చేసారు గాని లారీ యజమానులు ఆ చట్టం ప్రకారం సరైన జీతాలు లారీలలో పనిచేసేవారికి యివ్వడం లేదు. అదే విధంగా కాంట్రాక్టు కూలీలు క్రమబద్ధీకరణ చట్టం ఉంది. ఆ చట్టం ప్రకారం 10, 15 రోజులు మినిమమ్ వేజెస్ వారు పనిలోనుంచి తీసివేసినపుడు యివ్వాలని ఉంది. దానిని కూడా యీ తెలుగుదేశం ప్రభుత్వం ఇంప్లిమెంటు చేయాలి. కాంట్రాక్టు లేబర్ ఎబాలిషన్ యాక్టు కూడా అమలు జరుగలేదు. ఈ కాంట్రాక్టు లేబర్ పద్ధతిని ఎబాలిష్ చేయడానికి వారు లేకుండా ఫ్యాక్టరీలు నడిచే పద్ధతి లేదు. తరువాత కార్మిక సంక్షేమ కేంద్రాలు ఆంధ్రప్రదేశ్‌లో 13 ఉన్నాయి. వాటివల్ల కార్మికులకు ఏమీ ఉపయోగం ఉండడంలేదు ముఖ్యంగా చిన్న ఉదాహరణ చెబుతున్నాను. సిరిపూర్ కాగజ్‌నగర్ వెల్‌ఫేర్ సెంటర్‌లో సినిమా ప్రొజెక్టరు ఉన్నా, నడపడానికి బాగా ఆడిటోరియం లేక పోవడంవల్ల ఆ ఆపరేటరుకు ఊరికే జీతాలు యివ్వవలసివస్తున్నది. ఇటువంటి ఖర్చులు వృధా చేయకుండా చూసి పైసాకు పైసా శ్రద్ధగా ఖర్చు పెట్టాలి. తరువాత సబ్సిడీ గృహనిర్మాణ పథకం క్రింద కొన్ని లక్షల మంది కార్మికులకు 4,316 యిళ్లు కట్టడానికి పథకాలు వేసారు కాని అవి చాలవు. దానిలో కూడా 247 మందికి స్వంత ఇళ్ళు చేసుకునే హక్కు కలిగింది. ఈ వెనుకబడిన వారికి 2 లక్షల ఇళ్లు ఏ విధంగా కట్టాలనుకుంటున్నారో అదే విధంగా కార్మికులకు కూడా తమ స్వంత గృహాలు ఏర్పాటు చేసుకునేందుకు చట్టాలు చేయాలని కోరుతున్నాను. తరువాత ప్రతి ఫ్యాక్టరీలో ఒకే యూనియన్ ఉండాలనే విధానం పాటించాలి. ఫ్యాక్టరీలలో మేనేజిమెంటులో వర్కర్సు పార్టిసిపేషన్ అమలు చేయాలి. 1947 లో చేసిన కార్మిక వివాద చట్టాన్ని మార్చి కార్మికులకు ఉపయోగపడేలా చూడాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

కేంద్ర సహాయాన్ని అర్థించవలసిన అవసరం వుంది. కనుక కేంద్రంతో సత్సంబంధాలు పెట్టుకుని మన అవసరాలను తీర్చుకోవడానికి కేంద్రం నుంచి వచ్చే ముఖ్యమైన సహాయాన్ని పొందడం ఎంతైనా అవసరం. అందుకు గాను సెంటర్‌తో వివాదాలు వుండరాదు అని రామచంద్రారెడ్డి గారు చేసిన సూచన చాలా మంచిది. ఈ దశలో ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేస్తే తప్పకుండా కేంద్రం తమ బాధ్యతను నిర్వర్తిస్తుంది. ప్రతిపక్షంలో ఉన్న మేము కూడా దానిని మా శాయశక్తులా బలపరుస్తాము. ముఖ్యమంత్రి గారిని కూడా బలపరచ దానికి సిద్ధంగా ఉన్నామని నేను మనవి చేస్తున్నాను. మన రాష్ట్రం ముఖ్యంగా వ్యవసాయక రాష్ట్రం. ఈ రంగంలో మనం చాలా ప్రగతిని సాధించాము. ఇంకా సాధించవలసింది కూడా వుంది. వ్యవసాయంలో సంపూర్ణంగా ప్రగతిని సాధించాము, దేశంలో ప్రథమ స్థానంలో ఉన్నాము అన్న స్థితికి మనం యింకా రాలేదు. 'ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ' అని చెప్పుకొని మనం సంతోషపడనక్కరలేదు, ఆ స్థానాన్ని పొందడానికి యింకా శ్రమ పడాలి. దాదాపు 42 శాతం ప్రజలు దరిద్ర రేఖకు దిగువగా ఉన్నారు. వీరందరినీ తగు స్థాయికి తీసుకువచ్చి తద్వారా మన రాష్ట్రాన్ని త్వరితగతిని ముందుకు తీసుకురావాలంటే, కేవలం వ్యవసాయం మాత్రమే కాక, పరిశ్రమలను అభివృద్ధి చేయవలసిన అవసరం కూడా ఎంతైనా వుంది అదృష్టవశాత్తు, ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని గుర్తించింది, చాలా సంతోషం. ఇప్పుడు మన పర్ కాపిటా ఇన్‌కం రూ. 1169. దేశంలోని యితర రాష్ట్రాలతో పోల్చినప్పుడు, మన రాష్ట్రం 9వ స్థానంలో వుంది. ఇతర సంపన్న దేశాలతో పోల్చుకోకుండానే, మన దేశంలో గల యితర రాష్ట్రాలలో గల ప్రగతి మేరకైనా సాధించాలంటే, ఇంకా ఎన్నో మెట్లు ఎక్కాలి. సత్వర ప్రగతికి ఇండస్ట్రీలు అవసరమనేది నిస్సందేహం. అది కూడా ఫాస్ట్ ఇండస్ట్రియలైజేషన్. ఆగ్రో బేస్‌డ్ రూరల్ ఇండస్ట్రియలైజేషన్. ఇవన్నీ కూడా మన రాష్ట్ర పర్ కాపిటా ఇన్‌కం పెరగడానికి. రాష్ట్రం అభివృద్ధి చెందడానికి ఉపయోగపడుతాయని నేను మనవి చేస్తున్నాను. ఈ పరిశ్రమల స్థాపనకు యిప్పుడున్న అవరోధాలు ఏమిటో, వాటిని ఏ రకంగా తొలగించాలో అనేది ముఖ్యమైన విషయం ఈ ప్రభుత్వం కూడా అదే దృష్టితో ఉన్నందుకు సంతోషించవలసినదే. గత ప్రభుత్వం కూడా యిందు నిమిత్తమై, రీజనల్ కాన్ఫరెన్సులు ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కాన్ఫరెన్సు ద్వారా వచ్చిన రికమండేషన్సును కూడా పరిశీలించి, వాటిని ఏ విధంగా అమలు చేయాలి అనేది కూడా ఆలోచించడం జరిగిందని నేను మనవి చేస్తున్నాను. అవన్నీ కూడా మన ముఖ్యమంత్రి గారికి అందచేస్తాను. వాటిని పరిశీలించి, తీసుకున్న నిర్ణయాలను ఏ రకంగా అమలుచేస్తే బాగుంటుందనేది ఆలోచించాలని ముఖ్యమంత్రి గారిని తమద్వారా కోరుతున్నాను. ఒక రిజిస్ట్రేషన్ గురించి పడే యిబ్బందులను కూడా చాలామంది సభ్యులు ప్రస్తావించారు. డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ సెంటర్‌కు ఏదైనా పరిశ్రమ పెట్టుకోవడానికి, ఒక వ్యక్తి వెడితే, ఆ పరిశ్రమకు ప్రిలిమినరీ రిజిస్ట్రేషన్ వచ్చేసరికే ఎన్నో యిబ్బందులు ఎదురవుతున్నాయి.

5-40 p. m. ఈ యిబ్బందులను దాటాలంటే యీ ప్రొసీజరుసు లిబరలైజ్ చేయవలసిన అవసరం ఎంతైనా వుందని ఆనాడు గుర్తించడం జరిగింది. ఇప్పుడు కూడ యీ ప్రభుత్వం గుర్తించి ఆ దిశలో కొన్ని స్టెప్స్ తీసుకోవడం జరిగిందని యీ నోటులో చెప్పడం జరిగింది. ఒక స్టేటు లెవలు కమిటీని పెట్టి దానిలో ఉన్నతాధికారులను పెట్టి వాటిని పరిశీలించేవిధంగా ఒక బ్యూరోను నెలకొల్పి ఎక్కువ సహాయ కార్యక్రమాలు యీ ఎంటర్ ప్రిన్యూర్స్‌కు అదించే విధంగా యీ కమిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. చాలా సంతోషం. కాని ఒక విషయము. ఈ కమిటీన్ను ఏర్పాటు చేసినాగాని ప్రతి చిన్న పెద్ద అప్లికేషన్సుకు ఏవైతే నిబంధనలు వున్నవో ఏ ఏ డిపార్టుమెంట్సుకు తప్పనిసరిగా వెళ్ళి వాటి ఎప్రూవల్ పొందాలనే అంశం వుందో, దానిని అలాగే వుంచారా లేకపోతే కొన్ని సందర్భాలలో తొలగించాలా అనేది పరిశీలించాలి ఉదాహరణకు ఒక చిన్న పల్లెలో, లేకపోతే పెద్ద గ్రామములో ఒక పరిశ్రమను పెట్టాలంటే అక్కడి గ్రామ సర్పంచు ఆ తరువాత మహా అయితే మెడికల్ ఆఫీసరు, డిస్ట్రిక్ట్ యిండస్ట్రియల్ సెంటరు జనరల్ మేనేజరుతో ప్రిలిమినరీ రిజిస్ట్రేషను పొందేవిధంగా అందులో పొందుపరచవలసిన అవసరం ఉంది. ఆ సందర్భంలో కూడ టౌను ప్లానింగుకు వెళ్లాలి, యినస్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అండ్ బాయిలర్స్‌కు వెళ్లాలి అనే నిబంధనలు వున్నవి. అవి అన్నీ పూర్తి చేయాలంటే చాలా కాలం పట్టడమే గాకుండా ఎంటర్ ప్రిన్యూర్ యివి అన్ని ఎదుర్కోడానికి నిస్సహాయ స్థితిలో వుండి మానుకునే సందర్భాలు చాలా చూశాము. అందుకని లిబరలైజ్డు రిజిస్ట్రేషను ప్రోసీజరు చేస్తున్నప్పుడు, యీ అంశాల గురించి చర్చించి ఏ పరిశ్రమ ఏ స్థలములో, గ్రామాల్లో, తాలూకా లెవెలులో డిస్ట్రిక్ట్ లెవెలులో స్టేటు లెవెలులో ఏ ఏ డిపార్టుమెంటు అనుమతి అవసరం అనేది రూపకల్పన చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. అదేవిధంగా యీ పరిశ్రమల స్థాపనకు సబ్సిడీలు యిస్తున్నాము. స్టేటుపరంగా సబ్సిడీలు పొందే తాలూకాలు వున్నవి. సెంటరు పరంగా పొందే తాలూకాలు వున్నవి. ఏమి దురదృష్టమో గాని ఈ స్టేటులోనే సబ్సిడి పొందే యూనిటును తాలూకాను యూనిటుగా తీసుకున్నాము. పొరుగు రాష్ట్రాలలో డిస్ట్రిక్టును యూనిట్‌గా తీసుకోవడం జరిగింది. దానికి కేంద్రము కూడా అంగీకరించింది. ఇక్కడ ఒక డిస్ట్రిక్టలో కొన్ని తాలూకాలకు కేంద్ర సబ్సిడి 15 పర్సెంటు దొరుకుతుంటే కొన్ని తాలూకాలకు దొరకకపోవడంవల్ల కొంత అశాంతికి తావు కలుగుతున్నది. దానిని పునఃపరిశీలించి డిస్ట్రిక్టును యూనిటుగా తీసుకొని యీ సబ్సిడి కొరకు సిఫారసు కేంద్రానికి చేసి కేంద్రాన్ని ఒప్పించడానికి పర్స్యూ చేసే విధానం ఏర్పాటు చేసుకోవాలని మనవిచేస్తున్నాను. పరిశ్రమలు పెట్టబోయేవారికి మొదట యీ ప్రిలిమినరీ రిజిస్ట్రేషను అవస్థలు అన్ని పోయిన తరువాత యీ ఎంటర్ ప్రిన్యూర్‌కు స్థలం కొరకు ఫైనాన్సెస్ కొరకు పవరు కనక్షను కొరకు యింకా యితర యిన్‌ఫ్రాస్ట్రక్చర్, రా మెటీరియల్ లాంటి వాటికి ఆయన ఎక్కువ టైము తీ-కోకుండా సత్వరంగా ఆ ప్రాజక్టు రిపోర్టు పొందేవిధంగా ఆయా తేదీలలో ఆయనకు అందే విధంగా చూడాలి. ఇప్పుడు ఆ విధంగా జరగడం లేదు. డిస్ట్రిక్ట

ఇండస్ట్రియల్ సెంటరు జనరల్ మేనేజరు నిస్సహాయ స్థితిలో వున్నాడు. ఆయన దరఖాస్తు తీసుకున్న తరువాత ఏదో ఒక డిపార్టుమెంటుకు ఫార్వర్డు చేస్తాడు. అక్కడ అది మాసాలతరబడి వుంటుంది. ఆ డిపార్టుమెంటుకు సంప్రదించి, ఏమి జరుగుతుందో నీవు కనుక్కో అంటాడు. కాని దానిని పర్స్యూ చేసి త్వరగా పంపించుమని శాసించే అధికారం ఆ జనరల్ మేనేజరుకు లేదు. అటువంటప్పుడు ఆ జనరల్ మేనేజరుపైన అత్యధిక బాధ్యతలు పెట్టి మారుమూల యిండస్ట్రియలైజేషన్ చేయాలని జిల్లాలో యిండస్ట్రీసును వ్యాపింపచేయాలని చెప్పినంత మాత్రాన సరిపోదు. కనుక దానికొరకు ఆ జనరల్ మేనేజరుకు కావలసిన అధికారాలను దత్తం చేయాలని మనవిచేస్తున్నాను. ఈ అధికారాలకు లోబడి దానికి సంబంధించిన యితర డిపార్టుమెంట్సు అధికారులు నిర్ణీతమైనటువంటి సమయములో అవును కాదు అనే జవాబును ఖచ్చితంగా యిచ్చే విధానము ఏర్పాటుచేసి, డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ సెంటరుకు ఒక ఎంటర్ ప్రిన్యూరు దరఖాస్తు పెట్టినప్పుడు 15 రోజుల తరువాత రండి, మీ దరఖాస్తు ప్రిలిమినరీ రిజిస్ట్రేషనుకు ఎలిజిబులో కాదో తెల్చి చెప్పగలము అని జనరల్ మేనేజరు వుండే పరిస్థితిని తీసుకురావాలని మనవి చేస్తున్నాను. పరిశ్రమలను సత్వరంగా వ్యాపింపజేయాలనుకునే వారికి ఎక్కడ వ్యాపింపజేసేది, ఎట్లా వ్యాపింపజేసేది, ఎవరిని కోరేది దానికొరకు ముందుగా బాగా ఆలోచించి తాలూకావైజు పారిశ్రామికీకరణ కొరకు మాష్టరు ప్లానును ముందుగా తయారుచేయాలండి. తాలూకాల్లో వున్న ముడిపదార్థాలు ఏమిటి, అక్కడ వున్న ఆగ్రో కండిషన్సు ఏమిటి, ఎవేలబులిటీ ఆఫ్ వాటరు మిగతా సంపద ఏమిటి అనేది దృష్టిలో పెట్టుకొని అక్కడ ఏ రకమైనటువంటి పరిశ్రమ నెలకొల్పితే బాగుంటుందనేది ముఖ్యంగా ఆలోచన చేసి దానికి మాస్టరు ప్లాను తయారుచేసి అప్పుడు అవి అన్నీ జిల్లా లెవెలులో వున్న జనరల్ మేనేజరుకు అప్పజెప్పి ఆయన ద్వారా, తాలూకావైజ్ టార్గెట్సు పెట్టి వాటిని ఎచీవ్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని శాసిస్తేతప్ప ఏదో పరిశ్రమలు అభివృద్ధి కావాలి, త్వరగా వ్యాపింపజేయాలని అన్నంతమాత్రాన ఏదో ఒకరిద్దరు ఎంటర్ ప్రిన్యూర్స్ ముందుకువచ్చి పరిశ్రమలు పెడతామంటారేమో గాని అంతకంటే లాభం వుండదు. పరిశ్రమలు పెట్టాలని ప్రోత్సాహం కలిగించే విధంగా ఎక్స్టెన్సివ్ సర్వే ప్రస్తుతం జరగడం లేదు. అది జరుగవలసిన అవసరం ఎంతైనావుంది. ఒకసారి ఒక ఎంటర్ ప్రిన్యూరు యిండస్ట్రీని పెడుతానని తలపెట్టినప్పుడు ఫైనాన్సు విషయం లేకపోతే రామెటీరియల్ విషయములో గాని యిండస్ట్రియల్ ఎస్టేటులో ప్లాటు గురించి అవస్థలు లేకుండా మినీయిండస్ట్రియల్ ఎస్టేట్సుగురించి మొన్నటివరకు అమలులో పెడుతూ వస్తున్నాము—చూడాలి. మినీఇండస్ట్రియల్ ఎస్టేట్సునుతాలూకా లెవెలులో లేకపోతే పెద్ద గ్రామాల్లో పెట్టాలనుకున్నాము ప్రతి పెద్దగ్రామంలో మినీయిండస్ట్రియల్ ఎస్టేట్ను పెట్టే అవకాశాన్ని కల్పించాలి. అక్కడ రూరల్ ఆర్టిజన్సుకు లాభం పొందే అవకాశాలనుకలుగజేయాలి. తాలూకా లెవెలులో యిండస్ట్రియల్ఎస్టేటు పెట్టి 20 ఎకరాలు, పది ఎకరాలు అయినా సరే సర్వే చేసి మాష్టరు ప్లానును తయారుచేస్తే దానికి అనుకూలంగా ఎంత మోతాదులో యిండస్ట్రియల్ ఎస్టేటు

వుంటుంది, ఎన్ని ఎకరాలతో కూడినదివుంటే సరిపోతుందనేది మనముందు వుంటే దాని కనుగుణంగా తాలూకాలు విడిపోకుండా ప్రతి తాలూకాలో యిండస్ట్రియల్ ఎస్టేటు పెట్టినట్లయితే అక్కడ షాపు సిద్ధంగా వుంటాయి. అట్లా ఎక్స్‌టెన్సివ్ వర్కు చేసి ఎంటర్‌ప్రిన్యూర్స్‌ను సిద్ధంచేసి అన్నివిధాల సౌకర్యాలు అందజేసి యీ పరిశ్రమలను నెలకొల్పడానికి అన్నివిధాల కృషి చేయవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. రెండవది, ఏదో పరిశ్రమ ఎంతో కష్టంమీద నెలకొల్పబడి దానిలో ప్రొడక్షను స్టార్టు అవుతుంది అనుకోండి, ఆ తరువాత అతను మార్కెటింగు కొరకు అవస్థ పడుతూ వుంటాడు. అది చాలా ముఖ్యమైనటువంటి విషయము. ప్రతి పరిశ్రమలో మార్కెటింగు సరిగా జరగడం లేదు. This is a relative factor. ఇదేదో ఒక పరిశ్రమకు పరిమితం అయి వుంది కాదు. చిన్నతరహా పెద్దతరహా పరిశ్రమలలో వున్నవారు చాలా వరకు యీ బాధలకు గురి అవుతున్నారు. అందుచేత మార్కెటింగు గురించి ముందుగానే వేస్ అండ్ మీన్స్ కలుగజేసి చూపించాలి. దీనిని ప్రొడ్యూస్ చేసే ఫలానా వారు తీసుకోడానికి సిద్ధంగా వున్నారనే విధంగా వుండాలి, దానికనుగుణంగా యాన్సిలరీ యిండస్ట్రీస్‌కు అవకాశం కలుగజేయాలి. అట్లా చిన్నతరహా, మధ్యతరహా యిండస్ట్రీస్‌లో జరిగే ప్రొడక్షనుకు గాని, వాటికి అవసరమైన మెటీరియల్స్‌కు గానీ మార్కెటులో అన్ని సదుపాయాలు కలుగజేసినప్పుడు నిస్సందేహంగా, నిర్భయంగా పరిశ్రమలను నెలకొల్పి ముందుకు పోయే అవకాశం వుంటుందని మనవి చేస్తున్నాను. ఇక యాన్సిలరీ యిండస్ట్రీస్‌ను గురించి చెప్పాలి. చిన్నతరహా పరిశ్రమలు, యాన్సిలరీ యిండస్ట్రీస్ యీ రోజుల్లో చాలా పెద్ద పాత్ర వహిస్తున్నవి. కాని యీనాడు పెద్ద పరిశ్రమలను స్థాపిస్తున్నవారు యాన్సిలరీ యిండస్ట్రీస్‌ను ఎక్కువగా ఎంకరేజ్ చేయడం లేదు. ఎక్కడైతే యాన్సిలరీ యిండస్ట్రీస్‌ను స్థాపించడానికి వీలుందో వాటి గురించి సర్వే జరిపించి సెంట్రల్ గవర్నమెంటు అండర్ టేకింగ్స్‌లో, స్టేటు గవర్నమెంటు అండర్ టేకింగ్సులో, దేనిలోనైనాసరే, వారి మీద వత్తిడి తెచ్చి బలవంతంగా అయినాసరే వారిచేత యాన్సిలరీ యిండస్ట్రీస్ ప్రోగ్రామ్ పెట్టించి నిరుద్యోగులైన స్కిల్డ్ వర్కర్సుకు లాభం చేకూర్చే విధంగా పథకాన్ని రూపొందించాలని మనవి చేస్తున్నాను. ఇక షుగర్ యిండస్ట్రీకి వస్తే, షుగరు ప్రొడక్షన్‌లో మన స్టేటు నాలుగవ స్థానములో వుంది. కాని గ్రోయర్సుకు మనం యిచ్చే రేటు గురించి సరైన నిర్ణయం తీసుకోలేకపోతున్నాము. ఇప్పటివరకు సెంట్రల్ గవర్నమెంటు నిర్ణయించిన రేటుకు అదనంగా స్టేటు గవర్నమెంటు ద్వారా కొంత ఫిక్సేషను జరిగి దాని ద్వారా రైతుకు కొంతవరకు అయినా గిట్టుబాటు ధరగా పరిగణించబడి కొంతవరకు వుపయోగపడింది. ఈ డిమాండులో చూస్తే షుగరు ధర గురించి స్టేటు గవర్నమెంటు నిర్ణయించడానికి సిద్ధంగా లేనట్లు తెలుస్తున్నది. దానికి బదులుగా డిమాండులో చెప్పారు, ఒక ఎక్స్‌పెర్టు కమిటీని పెట్టామని. వారు కాస్టు ఆఫ్ ప్రొడక్షన్‌ను ఏ విధంగా తగ్గింపజేయాలనేది పరిశీలిస్తారు, వారి

రికమండేషనును మ్యానుఫాక్చరర్సుకు అందజేసి కాస్టు ఆఫ్ ప్రొడక్షనును తగ్గించుకోడానికి ప్రోత్సాహం కల్పించే విధంగా చర్య తీసుకుంటామని చెప్పారు. ఇది ఎప్పటికి సాధ్యం అవుతుంది అని అడుగుతున్నాను. ఒకవేళ అటువంటి రికమండేషనును యీ కమిటీ యిచ్చినా గ్రోయర్సుకు ఎంతవరకు లాభం చేకూరుతుంది? తప్పనిసరిగా ఆ రికమండేషనును అనుసరించి లాభం పొందినా ఆ మ్యానుఫాక్చరర్సు ఎంతవరకు ఎక్కువ రేటును గ్రోయర్సుకు యివ్వగలరనేది ఆలోచించుకోవలసిన అవసరం వుందని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఇది చాలా ముఖ్యమైన విషయం. తప్పని పరిస్థితులలో షుగర్ కేన్ కనీసం 220 రూపాయలకు టన్ను చొప్పున రైతుకు చెల్లించే పరిస్థితి కల్పించకపోతే ఆయనకు గిట్టుబాటు ధర వుండనే వుండదు. ఆ 220 రూపాయలు కూడ నో లాస్ నో ప్రాఫిట్ బేసిస్ మీద వుపయోగపడుతుంది తప్ప దాని ద్వారా లాభం పొందే అవకాశం ఏ మాత్రం లేదని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఈ రేటు మాట వచ్చేసరికి కమిటీని మధ్యలో చేర్చకుండా లోగడ ప్రభుత్వములో నిర్ణయాలు తీసుకున్న విధంగా యీసారి కూడ తగిన విధంగా తీసుకోవాలి. తీసుకుంటే మ్యాండేటరీగా పాటించే పద్ధతులు లేవు అన్నారు. స్టేటు గవర్నమెంటు తలచుకుంటే రెండసారి ప్రైవేటు యిండస్ట్రీస్‌కు కూడ ఆ రేటును పాటించే విధంగా చర్య తీసుకోడానికి అన్ని హంగులు ప్రభుత్వానికి వున్నవి. అందుకు సంకోచించకుండా యీ స్టెప్‌ను తీసుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

ఇక విలేజ్ అండ్ కాటేజ్ యిండస్ట్రీస్ ప్రోగ్రాం క్రింద ఖాదీ బోర్డు ఎక్కువగా వుపయోగపడుతుంది. అది మల్టీ పర్పస్ బోర్డుగా నిర్వహించే పరిస్థితి వుంది. ఏ చిన్నతరహా పరిశ్రమకు అయినాసరే సహాయం అందించే పరిస్థితి యీ బోర్డుకు వుంది. కొద్ది యింటరెస్టుతో అందించే పథకం వుంది. దానికి స్టేటు గవర్నమెంటు మొత్తం భరించవలసిన అవసరం లేదు. సెంట్రల్ గవర్నమెంటు ద్వారా ఎక్కువ డబ్బు రిలీజు అయ్యే అవకాశాలు వున్నవి. కాని యీ బోర్డును యాక్టివైజ్ చేయాలి. దానిగురించి యింతవరకు కూడ గ్రామసీమలలో ఎలాంటి ప్రచారం లేదు. ఖాదీ బోర్డు ఏ ఏ పనులు చేస్తుంది, దాని వల్ల ఏ విధంగా వుపయోగం వున్నదనేది పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమం యింతవరకు సాగలేదు. అందుకు యిప్పుడైనా బోర్డును యాక్టివైజ్ చేసి దాని ద్వారా పొందే ఫలితాలను గ్రామసీమలలో వున్న వారికి ప్రత్యేకంగా రూరల్ అర్టిజన్స్‌కు అందించే కార్యక్రమము తీసుకోవాలని ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను. మరో ముఖ్యమైనటువంటి విషయము. అన్ని విధాల జాగ్రత్త వహించి సక్రమంగా పరిశ్రమలను స్థాపించి ప్రొడక్షనులోకి తీసుకువెళ్ళినప్పటికి, కొన్ని సందర్భాలలో నష్టాలు వచ్చే అవకాశాలు వున్నాయి. కొన్ని సిక్ యూనిట్సుగా మారిపోయినవి. సిక్ యూనిట్సు కొరకు రీఫండనింగ్ కార్యక్రమం చేపడితే తప్ప లాభం లేదు. లేకపోతే అవి శాశ్వతంగా సిక్ యూనిట్సుగా వుండిపోయి వైండింగ్ స్టేజికి పోతాయి. రీఫండనింగు కార్యక్రమం వెంటనే తీసుకొని అవి సిక్‌గా వుండడానికి గల కారణాల గురించి

అన్వేషించిన మీదట అట్లా సిక్ నెస్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరాల గురించి ప్రొప్రయిటర్స్‌కు తెలియజేసి మంచి మార్గములో నడిపించడానికి మరొకసారి సహాయం అందజేయవలసిన అవసరం వుంది. ఆ దిశలో ప్రభుత్వం ఆలోచించి ఎక్కువ మోతాదులో కేటాయింపులు చేయాలి. సవరణలద్వారా అయినా సరే సిక్ యూనిట్సుకు ఎక్కువ సహాయం అందజేసే కార్యక్రమం తీసుకోవాలని మనవి చేస్తున్నాను. హ్యాండీక్రాఫ్ట్స్ విషయం చాలా ముఖ్యమైనటువంటిది. పురాతన కాలం నుండి వస్తున్న హస్తకళ. అది గ్రాడ్యువల్‌గా దిగజారి పోతున్నది. లేకపోతే దానిపట్ల ఆసక్తి తగ్గిపోతున్నది ప్రొడక్షనులో క్వాలిటీ లేకుండా పోతున్నది. దానికి తగిన పోషణ లేదు. నెలలతరబడి ఎంతో కష్టపడి తన నైపుణ్యముతో తయారు చేసిన ఆ మెటీరియల్ ను అమ్ముకొనిపోతే, దానిని కొనాలంటే లక్షాధికారి కావాలి, లేకపోతే విదేశాలకు ఎగుమతి సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలి. సామాన్యుడికి వాటిని కొనాలని ఆసక్తి వున్నా కొనుగోలు శక్తి లేక కొనలేని పరిస్థితిలో వున్నాడు. అందుకనికొంత సబ్సిడైజ్డు రేట్సును ప్రవేశపెట్టి యీ హ్యాండీక్రాఫ్ట్స్ ఎక్కువ మార్కెటింగు అయ్యే అవకాశాలు కల్పించాలని మనవి చేస్తున్నాను. దాని కొరకు ఎక్కువ శిక్షణా కేంద్రాలను నెలకొల్పి యీ నైపుణ్యం నశించకుండా చూడాలి. ఇంతవరకు అది వారసత్వం ద్వారా నిలబడి వుంది గాని ఏదో ప్రభుత్వమో ఎవరో ఆదరించి పోషించి పెద్దచేసి నిలబెట్టిన సందర్భాలు లేవు. అందుకని యిప్పుడు ప్రభుత్వం చేతబూని శిక్షణా కేంద్రాలను నెలకొల్పి ఆసక్తి వున్నవారిని, కొత్తవారిని వాటిల్లో చేర్పించి యీ హస్తకళా నైపుణ్యం శాశ్వతంగా నిలిచి వుండే విధంగా చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

6-00 p. m.

అధ్యక్షా, హ్యాండ్‌లూమ్సు అండ్ టెక్స్టయిల్ పరిస్థితి అందరికీ తెలిసినదే. మన రాష్ట్రంలో అగ్రికల్చర్ తరువాత ఇది రెండవ స్థానం ఆక్రమించి ఉంది. 1964 లో మొదటిసారిగా ఎ. పి. స్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీస్ యాక్టు ప్రవేశ పెట్టబడింది. ఆ తరువాతనే ఈ హ్యాండ్‌లూమ్సులో కొంత ప్రగతి సాధించడం జరిగింది ; సొసైటీలు ఎక్కువ కావడం జరిగింది. ఈ వీవర్సు బెనిఫిట్ పొందే అవకాశాలు సృష్టించాము. 1956 లో మన రాష్ట్రంలో 458 కాటన్ వీవర్సు సొసైటీలు, 12 ఊలెన్ సొసైటీలు, 2 సిల్కు సొసైటీలు మాత్రమే ఉండేవి. with a total membership of over 86,000. 1980 నాటికి 1838 కాటన్ వీవర్స్ సొసైటీలు, 127 ఊలెన్ సొసైటీలు, 54 సిల్కు సొసైటీలు అయినాయి. దానికి ప్రధానంగా ఆప్కో చేసిన సేవ చాలా ఉందని మనవి చేస్తున్నాను. ఆనాడు రీజినల్ వీవర్సు సొసైటీల అన్నింటినీ కలిపి — ఎమల్గమేట్ చేసి ఆప్కోను ఫారం చేసారు. ఆ ఆప్కో సంస్థద్వారా హ్యాండ్‌లూమ్ వీవర్సుకు, సిల్కు వీవర్సుకు ఎక్కువ సహాయ కార్యక్రమాలు అందజేసాము. దానితో యింకా సొసైటీలు పెరగడం, దానితోబాటు క్లాత్ మాన్యుఫాక్చరింగు పెరగడం జరిగింది. దీని మార్కెటింగుకు వచ్చేప్పటికి ఒక పెద్ద లోటే కనిపిస్తున్నది. దానిని తీర్చ

దానికి అపెక్సుకు అన్ని విధాలా శక్తిని జోడించి ఫైనాన్సియల్‌గా స్ట్రెంగ్తెన్ చేసి ఇయ్యాలి. తన్న ఉత్పన్నంతటిని మార్కెటింగు చేసే బాధ్యతను నిర్వహించడానికి వీలు కల్పించాలి. దానికి ఎక్కువ ధన సహాయం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను. ఇప్పుడు లేబరు గురించి కూడా కొన్ని విషయాలు మీ ద్వారా లేబరు మినిష్టరుగారికి, ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తాను. నేడు లేబరు డిపార్టుమెంటులో లేబరు గ్రీవెన్సెస్‌కు పట్టినా ఫోరం ఉందా అని అడుగుతున్నాను. లేబరు డిపార్టుమెంటులో డెప్యూటీ కమీషనర్సు ఆఫ్ లేబరు, అసిస్టెంటు కమీషనర్సు ఆఫ్ లేబరు, లేబరు ఆఫీసర్సు పోస్టులు చాలా ఖాళీగా ఉన్నాయి. ఎవరైతే అఫిషియేట్ చేస్తున్నారో వారికి ఎపిలేట్ జూరిస్‌డిక్షను అధికారం లేదు. వర్కర్సు తమ గ్రీవెన్సెస్‌ను చెప్పాలంటే ఎవరి దగ్గరకు వెళ్ళాలి. ఈ విధంగా లేబరు డిపార్టుమెంటు నిర్వహణ కొనసాగిస్తే అది ఏ విధంగా లేబరుకు ఉపయోగిస్తుందని మనవిచేస్తున్నాను. అందుచేత ఏవైతే ఖాళీలు ఉన్నాయో వాటిలో కనీసం సగం, సగం అయినా భర్తీ వెంటనే చేయాలని మనవిచేస్తున్నాను. ఆ విధంగా చేసి వారికి అపిలేట్ జూరిస్‌డిక్షను అప్పగించాలని మనవిచేస్తున్నాను. లేకపోతే ఆందోళనకు దారితీసే ప్రమాదం ఉందని మనవిచేస్తున్నాను డిస్ట్రిక్టు లేబరు ఆఫీసర్సుకు ఎన్నో బాధ్యతలు ఉన్నాయి. మినిమం వేజెస్‌ను అమలు చేస్తున్నారా, లేదా అని పర్యవేక్షించాలి, వ్యవసాయ కూలీలకు కూలి సరిగా ఇస్తున్నారో లేదో అని పర్యవేక్షించాలి. ఆ అధికారి డిస్ట్రిక్టు లెవెల్‌లో ఉంటాడు. కదలడు, నాకు వాహనం లేదని అంటారు. అవసరం లేనివారికి వాహనాలు ఉన్నాయి కాని డిస్ట్రిక్టు లెవెల్‌లో డిస్ట్రిక్టు లేబరు ఆఫీసరుకు ఒక వాహనం ఇవ్వడం లేదు. అందుచేత దానిని గురించి ఆలోచన చేయాలి. డిస్ట్రిక్టు లేబరు ఆఫీసరుకు తప్పకుండా ఒక వెహికల్ సమకూర్చడం అవసరమని నేను మనవిచేస్తున్నాను. ఇంతకుముందు చాలామంది సభ్యులు ఒక విషయం చెప్పారు. సింగిల్ ఇండస్ట్రీ వుంటే సింగిల్ యూనియన్ ఉండాలని చెప్పారు. నేను యూనియన్ ఎన్నికల గురించి చెబుతాను. బైలాస్ ప్రకారం సంవత్సరానికి ఒకసారి ఎన్నిక జరుపుకోవాలి. ఒకసారి ఎన్నికై కూర్చున్నవారు ఆ సంవత్సరం గడచినా ఎన్నికలు జరుపరు. రెండవ సంవత్సరం గడచినా ఎన్నికలు జరుపకుండా ఉన్న యూనియన్సు చాలా ఉన్నాయి. దానికి కారణం ఏమిటంటే ఏ ఆఫీసు బేరర్సు అయితే ఉంటారో వారే తేదీని నిర్ణయించి ఫలానా రోజున ఎన్నిక జరుగుతుందని నోటీసు ఇవ్వాలి ఇప్పుడున్న నిబంధనల ప్రకారం. మొత్తం యూనియన్‌లో ఉన్న లేబరులో 10 % అయినా అర్జీ పెట్టుకోవాలి. అది కూడా లేబరు యూనియన్ ప్రెసిడెంటే చేయవచ్చు, చేయక పోవచ్చు. ఈ పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ప్రతి సంవత్సరం, ప్రతి రెండు సంవత్సరాలకు ఎన్నికలు జరిగేవిధంగా చేయడానికి లేబరు డిపార్టుమెంటు అధికారులకు అధికారాలు ఇవ్వాలి. ఇది ఆఫీసు బేరర్సుకు అప్పగిస్తే ఒకసారి అధికారం హస్తగతం చేసుకుంటే వెంటనే ఎలక్షను జరపడానికి వారు సిద్ధం కారని మనవిచేస్తున్నాను. తరువాత ఎంప్లాయిమెంటు గురించి

చెబుతాను. ఇప్పుడే కొంతమంది సభ్యులు చెప్పారు. ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజీలలో చాలా బోగస్ రిజిస్ట్రేషన్సు జరుగుతున్నాయని చెప్పారు. దానిని నివారించడానికి మంత్రిగారు ఇన్‌స్పెక్షనకు వెళ్ళడం, ఆకస్మిక తనిఖీ చేయడం, సస్పెండు చేయడం లాంటివిచేసే కాని. ఆఫీసరును బదిలీ చేయడం, సస్పెండు చేయడంతో సరిపోదు. బోగస్ రిజిస్ట్రేషను ఎందుకు జరుగుతున్నదో చెబుతాను. అక్కడ ఫారం నింపివేసి ఆ జిల్లా వాడిని, ఆ తాలూకా వాడిని, నేను అనెంప్లాయిగా ఉన్నాను అని దరఖాస్తు పెడితే రిజిస్ట్రేషను చేస్తున్నారు. అక్కడ కొన్ని నిబంధనలు పెట్టాలి. ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజినుంచి కాల్ లెటరు పొంది ఇంటర్‌వ్యూకు వెళ్ళినప్పుడు ఒక పని చేయాలి. అది గవర్నమెంటుది కాని ప్రయివేటు అండర్ టేకింగు కాని సెంట్రల్ గవర్నమెంటు అండర్ టేకింగు కాని అక్కడ సెలక్షను బోర్డులో ప్రశ్నించే అధికారం ఉండాలి. సర్పంచి నుంచి లోకల్ లెజిస్లేటరునుంచి ఈ గ్రామానికి చెందినవాడిని అని ఒక సర్టిఫికేట్ తీసుకొని వస్తేనే తప్ప అక్కడి నివాసి అని అనుకోవడానికి లేదనే నిబంధన ప్రవేశ పెడితే బోగస్ రిజిస్ట్రేషను కొంత వరకు ఆపగలుగుతాము. ఆ సెలక్షను బోర్డులో లేబరు డిపార్టుమెంటుకు సంబంధించిన జిల్లా అధికారితోబాటు స్థానికంగా ఉన్నటువంటి ఒక నాన్‌అఫీషియల్‌ను, ఆయనతోబాటు జిల్లాలోని ఇంకొక నాన్‌అఫీషియల్‌సు, సమితి ప్రెసిడెంటును కాని లెజిస్లేటరును కాని సభ్యులుగా నామినేట్ చేసే విధానం అమలుచేస్తే బాగుంటుంది. ఆ విధంగా చేస్తే ఇంటర్‌వ్యూకు ఏ ప్రాంతంనుంచి వస్తున్నారో, ఎటువంటి సర్టిఫికేట్సుతో వస్తున్నారో అని సూక్ష్మంగా తెలుసుకొని నివారించుకోగలమని సూచిస్తున్నాను.
6-10 p. m. ఎంప్లాయిమెంటు ఇన్ పబ్లిక్ అండర్ టేకింగ్సు లేకపోతే ప్రయివేటు అండర్ టేకింగ్సులో గాని అది స్టేటు అయినా సరే సెంట్రల్ అయినా సరే. ఇప్పుడు ఎంప్లాయిమెంటు వచ్చేసరికి ఏ జిల్లాలు అనండి ఏ ప్రదేశంలో ఏదైనా ఒక పరిశ్రమ వస్తే ఆ జిల్లా ఆ లోకల్‌కి ఉద్యోగం దొరకడం లేదు. ఇది జనరల్ కంప్లయింటు. మీరు ఎక్కడికి పోయినా మీరు వింటారు. విశాఖపట్టణానికి వెడితే అక్కడ వింటారు కరీంనగరుకి వస్తే అక్కడ వింటారు ఇంకో చోటికి పోతే అక్కడ వింటారు. లోకల్ పూర్తిగా డినై చేయబడుతున్నారు. ఈ సందర్భంలో బోగస్ రిజిస్ట్రేషన్ ఒకటి అవరోధంగా ఉంది. రెండవది ఏమిటంటే దీనికొరకు స్కిల్డు వారు దొరకడం లేదు అందుకని ఇతర జిల్లాల నుంచి ఇతర రాష్ట్రాల నుంచి కూడా మనం తీసుకుంటున్నాము దానికి తగిన టెక్నికల్ క్వాలిఫికేషన్సు లేదు అనే మిష మీద చాలా మందిని వారు రిక్రూటు చేస్తూ ఏదో ఇంకో ప్రక్కన ఉన్న ఒరిస్సా, మధ్యప్రదేశ్ నుంచి కూడా రిక్రూట్ చేయవలసిన సందర్భాలు ఉన్నాయి; అది ప్రయివేటు అండర్ టేకింగు అయినా ఏది అయినా సరే, అన్ స్కిల్డు వర్కర్సు అనే సరికి ఆ డిస్ట్రిక్టులో వారికే తప్ప ఇతరులు ఎవ్వరికి కూడా మరి ఎంప్లాయిమెంటు ఇవ్వకుండా స్కిల్డు వర్కర్సు వచ్చేసరికి ఈ టెక్నికల్ స్కిల్డు వర్కర్సు వచ్చేసరికి మరి ఇప్పుడు ఎవైలబుల్‌గా ఉన్న సరుకు మాత్రమే వారు తీసుకు చేయగలుగుతారు గాని లేని వారిని పుట్టించలేరు కదా, అందుక

సూచనలను వారు ఇచ్చినటువంటి సలహాలను నేను దృష్టిలో పెట్టుకుని వాటిని పవిత్ర భావముతో చూస్తూ నేను నా పరిశీలనను సభవారికి మీ ద్వారా అంద చేస్తున్నాను.

శ్రీ రామచంద్రారెడ్డి గారు చెప్పారు సభ కార్యక్రమాన్ని ఈ సమాలోచనలను ప్రారంభిస్తూ. ప్రభుత్వం పరిశ్రామాభివృద్ధిని జాతీయ కార్యక్రమంగా భావించి కృషి చేస్తున్నది. ఇది ఒక పార్టీ విధానం కాదు, ఇదిజాతీయ భావము. అందుకే చెప్పాను ఈ కృషి మన అందరికి సంబంధించినదని ఏ ప్రభుత్వము ఉన్నా ఏ నాయకుడు ఉన్నా ఏ మంత్రులు ఉన్నా ఏ మంత్రి మండలి ఉన్నా ఈ నిర్విరామ కృషి ఈ విధంగా సాగుతూ ఉండవలసిందే నని నేను సగౌరవంగా మనవి చేస్తున్నాను.

దీనివల్ల నిరుద్యోగ సమస్య పరిష్కారం, దారిద్ర్య నిర్మూలనం, దీనివల్ల 6-20 p. m.
మనము సాధించేటటువంటి సత్ ఫలితాలు దీనికి అందరం అన్ని రాజకీయ పక్షాలు భాగస్వాములము కావాలి. కేంద్రప్రభుత్వం సహాయం కూడా మనకు రావాలి. డిఫెన్స్ ఫ్యాక్టరీల విషయంలో మనందరం కలిసికట్టుగా ఒక తాటి మీద నడిచి పరిశ్రమాభివృద్ధిని సాధించాలి. ఇది నిర్విరామంగా సాగే అవిరళ కృషి. దీనిని చివరి వరకూ అందరం కొనసాగించవలసిందే. పరిశ్రమల పెట్టుబడిని పెంచాలన్న విధానంతో నేను ఏకీభవిస్తున్నాను. అందుకే రూ. 35 కోట్ల నుంచి 59 కోట్ల వరకు పెంచడానికి ప్రభుత్వం నిర్ణయించిందని సవినయంగా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ఇంతటితో సరిపెట్టుకోకుండా కేంద్ర ఆర్థిక సంస్థలనుంచి ఆర్థిక సహాయం పొందాలని ప్రయత్నిస్తున్నాను. దీనికి ప్రతిఫలంగా రిఫైనాన్స్ లిమిట్ ఫర్ ది స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ రూ. 10 కోట్లకు పెరిగింది. ఎ.పి.ఐ.డి.సి. రూ. 14 కోట్లకు పెరిగిందని నేను సభవారికి సవినయంగా మనవిచేస్తున్నాను. డిస్‌ఇన్వెస్ట్‌మెంట్ ద్వారా పరిశ్రమ అభివృద్ధి చెందగానే పెట్టుబడి తీసుకొని క్రొత్త పరిశ్రమల అభివృద్ధికి తిరిగి దీనిని పెట్టడం జరుగుతుంది. దీనివల్ల పన్నుల ద్వారా లాభం, సత్వర పారిశ్రామీకరణ విధానం, నిరుద్యోగ సమస్య...

Sri A. Madan Mohan:— Point of order. On earlier two occasions also. Hon'ble Chief Minister was reading the statements and even today he is reading a statement. Perhaps he is reading the statement since he is new to the procedure. Atleast, in future, let him please not read the statements. He has to make a reply but he should not read the reply.

శ్రీ ఎన్. టి. రామారావు :—గౌరవనీయులైన సభ్యులు చేసిన సూచనలు వివరంగా తీసుకొని మాట్లాడాలనే ధ్యేయంతో నేనే వ్రాసుకున్నాను. ప్రత్యేకంగా ఎవరో చేసిన స్టేమెంటును...

శ్రీ ఎ. మదనమోహన్ :—నేను దీనికి ఆక్షేపణ తెలియజేయడం లేదు. సభా సాంప్రదాయాల ప్రకారంగా మనము అది చదవడానికి వీలులేదని

పోయినసారి రెండుసార్లు చదివితే మేము యేమి అనలేదు. ఇప్పుడు కూడా నేను యేమి అనదలచుకోలేదు. I do not want to make this as an issue కాని యిక ముందు యిటువంటి వాటిలో let him not read the reply. Atleast let him not read the statements in future.

శ్రీ ఎన్. టి. రామారావు:—పరిశ్రమల విషయంలో వివరంగా చెప్పాలని ఒక విధానంతో నేను కృషి చేసి గౌరవనీయులైన సభ్యులకు పేరు పేరున ప్రతి పాయింట్ గౌరవ భావంతో చెబుదామని నోట్ చేస్తున్నాను. దీనిని మన్నించాలని కోరుతున్నాను.

Mr. Speaker :— He can read the statement. There is nothing wrong.

శ్రీ ఎన్. టి రామారావు: — ఈ నాడు ప్రభుత్వ విధానం పరిశ్రమలను ఎప్పుడు ప్రమోట్ చేయడమే కాని దానిని వ్యాపార సంస్థగా నడపాలని కాదని మనవిచేస్తున్నాను. ఏదైనా పరిశ్రమకు పెట్టుబడితో, సదుపాయాలతో, ఇన్‌సెంటివ్స్‌తో ప్రోత్సాహం యిచ్చి అక్కడ స్వతంత్రంగా నిర్వహించబడుతున్నదనేటటువంటి నమ్మకం కలిగిన దానిలో ఉన్న పెట్టుబడిని తీసి మరొక పరిశ్రమను ప్రోత్సహించడం ఆ విధంగా పారిశ్రామికీకరణ విధానాన్ని ప్రభుత్వం పాటిస్తున్నదని మనవిచేస్తున్నాను. శ్రీ కిషన్ రావుగారు ఎక్స్‌పర్టు కమిటిని ఒకటి వేస్తే పారిశ్రామికీకరణం బాగా జరుగుతుందని సూచించినారు. ఈ విషయంలో వారితో యేకీభవిస్తున్నాను. దీని కొరకు పెట్రో కెమికల్ డెవలప్‌మెంటు కమిటిని ఒకటి వేసినాము. మైన్స్ అండ్ మినరల్స్ విషయంలో కూడా ఒక కమిటిని వేసినాము. రెండు సంవత్సరాల క్రితం యీ మైన్స్ అండ్ మినరల్స్ కమిటిని వేయాలని నిర్ణయం జరిగింది. కాని యింతవరకు అది అమలుపరచబడ లేదు. వెంటనే దీనిని అమలుపరచాలని కూడా ప్రభుత్వం నిశ్చయించుకున్నదని మనవిచేస్తున్నాను. ఎలక్ట్రానిక్ విభాగానికి కూడా ఒక ఎక్స్‌పర్ట్ కమిటిని వేయడం జరుగుతుంది. వీటన్నిటిని మించి పారిశ్రామికాభివృద్ధి ప్రధానం అర్థికాభివృద్ధితో ముడిపడిఉన్నది. కనుక అన్ని రంగాల ప్రముఖులతో కూడిన ఒక స్టేట్ ప్లానింగ్ బోర్డును డెవలప్‌మెంటు బోర్డు అనే పేరుతో దానిని స్థాపించాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకున్నదని మనవి చేస్తున్నాను. ఈ డెవలప్‌మెంట్ బోర్డు ప్రత్యేకంగా యేయే జిల్లాల్లో ఖనిజాలు ఉన్నాయి, యే విధంగా పరిశ్రమలు అభివృద్ధి చేసుకోవాలనే విషయంలో కృషి చేసి యెప్పటికప్పుడు ప్రభుత్వానికి యీ అభివృద్ధి కార్యక్రమానికి తగిన సూచనలు యిచ్చి, వీటిని యే విధంగా ప్రియారిటీ ప్రకారం అమలుపరచాలి యే విధంగా రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలి అన్నటువంటి కృషికి ప్రభుత్వానికి యీ కమిటీ దోహద పడుతుందని సభ వారికి మనవిచేస్తున్నాను. ప్రిసూనగారు మిగిలిన గౌరవనీయులైన సభ్యులు పరిశ్రమ వికేంద్రీకరణ గురించి ప్రశ్నించారు.

గవర్నమెంటు ఒక ముఖ్యమైన చర్య తీసుకోవాలని సూచన చేస్తూ ఉన్నాను. ఇప్పుడు అర్డినెన్సు ఫ్యాక్టరీ మెదక్‌లో రానున్నది. ఇదివరకు జరిగినవి ఏవో జరుగుతూనే ఉన్నవి. ఇప్పుడు ఆర్డనెన్సు ఫ్యాక్టరీ మెదక్ వస్తే అంటే అక్కడ ఏయే విభాగాలు ఏ విధంగా మాన్యుఫ్యాక్చరు చేయబడుతున్నది దానికి ఆ రకమైన ఉద్యోగావకాశాలు ఉండేవి, ఆ రకమైన టెక్నికల్ క్వాలిఫికేషన్సు ఉన్న ఉద్యోగాలు అవసరం అనేది ముందుగానే మనం అంచనా వేసుకుని మరి ఆ మెదక్ జిల్లాలో పరిసర జిల్లాలో అటువంటి యోగ్యత గల అభ్యర్థులు దొరుకుతాగా లేకపోతే మరి శిక్షణ వెంటనే ప్రారంభించి మరి అది వచ్చేసరికి ఆ సెక్షనులో తగిన ఇంటర్వ్యూలు జరిపి సరిగా ఆ జిల్లాలో అయినా ప్రక్కన ఉన్న జిల్లా నుంచి మన అభ్యర్థులు టెక్నికల్లీ క్వాలిఫైడు అభ్యర్థులుగా వారు మారిపోయి అక్కడ అవకాశాలు చేజిక్కించుకునే విధంగా చర్యలు తీసుకోవాలి అదే విధంగా ఆలోచనలు ఉండాలి అని సభాముఖంగా నేను మనవి చేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినదానికి కృతజ్ఞత తెలుపుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు :—అధ్యక్షా, పారిశ్రామిక విభాగానికి సంబంధించిన 1983–84 వ సంవత్సరపు బడ్జెట్ పద్దులను గౌరవనీయ సభలో ప్రవేశపెట్టిన సందర్భంలో గౌరవనీయులైనటువంటి సభ్యులు ఎంతో అమూల్యమైనటువంటి విచక్షణాత్మకమైనటువంటి ఆలోచనపరమైనటువంటి మన రాష్ట్రాభివృద్ధికి తోడ్పడేటటువంటి ఎన్నో విలువైన సూచనలు వారు చేసినందుకు వారందరికి కూడా హృదయపూర్వకమైనటువంటి కృతజ్ఞతలు మీ ద్వారా సమర్పిస్తున్నాను. ముఖ్యంగా మన రాష్ట్రం అనాది నుంచి కూడా వ్యవసాయానికి సంబంధించినటువంటి రాష్ట్రము. ఎప్పుడూ మట్టినే నమ్ముకుని ఆ మట్టిలోనే కృషి చేస్తూ ఎప్పటికప్పుడు సామాజిక శ్రేయస్సుకి సామాన్యమానవ జీవిత విధానానికి పాటుపడేటటువంటి రైతు అన్నలు కష్టించి కృషించి చేసినటువంటి కర్మ భూమి మన రాష్ట్రము. ఈనాడు కాలానుగుణంగా మానవ దృక్పథంతోబాటు రాష్ట్ర దృక్పథము వాతావరణము కూడా మారిందని మీకు సవినయంగా మనవి చేస్తున్నాను. దీనికి కారణంతో నాగరికతే కాదు ఇతర దేశాలతో వచ్చినటువంటి అనుభవము సంబంధము కూడా దీనికి ఎంతో తోడ్పడింది. మన వారెందరో అభ్యుదయకరమైనటువంటి ఇతర పాశ్చాత్య దేశాలకో మరొక చోటికో విజ్ఞానాత్మకమైనటువంటి కృషికోసమో లేకపోతే వారి యొక్క జీవనోపాధి కోసమో వెళ్లి అక్కడ ఉన్నటువంటి ఆధునిక సంబంధమైనటువంటి పారిశ్రామిక విధానాన్ని గమనించడం తద్వారా ఈనాడు జనసంఖ్యతోబాటు మానవ సమాజంలో పెరుగుతున్నటువంటి నిరుద్యోగ సమస్య ఇత్యాదులను పరిష్కరించుకోవడం కోసం ఒక్క వ్యవసాయం చాలదు, మన దృష్టి కూడా మారాలి. మనకు ఈనాడు ఉన్నటువంటి మనరాష్ట్రానికి లభ్యము అవుతున్నటువంటి భూగర్భ నిధి నిక్షేపాలను మనము పరిపూర్ణంగా ఉపయోగించుకుని పారిశ్రామికమైనటువంటి అభివృద్ధిని సాధించాలి జీవనోపాధి కలిగించాలి అనేటటువంటి ధ్యేయంతో, ఈ నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి, అందరి దృక్పథంతో నానాటికి

అందరి దృష్టి మారుతున్నది అన్న సంగతి గౌరవనీయులైనటువంటి తమకు తెలియనిది కాదు. ఈ రాష్ట్రాభివృద్ధితోనే మనం ఇతర దేశాలతో ముడిపెట్టుకున్నవంటి సంబంధ బాంధవ్యాలు కానివ్వండి ఆర్థిక వసతులు కానివ్వండి ఆర్థిక దృక్పథం కానివ్వండి అన్నీ ముడిపెట్టుకుని ఉన్నవి. ఈ సత్ సాంగత్య ఫలితంగా పారిశ్రామిక వృద్ధి ఒక్క మన దేశంలోనే కాకుండ అన్ని దేశాల యొక్క సహకారంతో సహాయంతో జరుపుతున్న సంగతి గౌరవనీయులైన సభ్యులందరికి తెలుసు. ఇది ఒక ఆగనటువంటి ఒక సమన్వయ కృషి. ఒక నాటితో ప్రారంభం అయింది కాదు. ఈ నాటితో ఆగేది కాదు. ఏ ప్రభుత్వం ఉన్న ఎవరు ఉన్నప్పటికి ఒక నిర్విరామమైనటువంటి పారిశ్రామికాభివృద్ధి మన రాష్ట్రంలో జరిగి తీరవలసిందే. ఇది ప్రత్యేకంగా ఒకరి ప్రోద్బలంతోనో ఒక ప్రభుత్వము యొక్క ప్రోత్సాహముతోనో మాత్రమే కాదు. కొంతవరకు ప్రభుత్వం వ్యవస్థ దీని అభివృద్ధికి తోడ్పడవలసిన బాధ్యత ఈనాడు ప్రజాసామ్య యుగంలో ఉంది. అయినప్పటికి ఎంతో మంది నిపుణులు ఎంతో మంది విజ్ఞానాత్మక దృష్టి కలిగినటువంటి పారిశ్రామిక వేత్తలు మానవత్వంలో సహజంగా ఉండేటటువంటి ఆ కాంపిటీషన్ విధానంలో మనం ముందుకు వెళ్లాలి మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లాలి మన విజ్ఞానాన్ని సరి అయిన పథంలో మనం ఉపయోగించుకోవాలి అనేటటువంటి ఒక మంచి దృష్టితో ఎప్పటికప్పుడు ముందడుగు వేయడం జరుగుతోనే ఉంది. ఆ కృషి ఫలితంగానే ఈనాడు మనం రూపొందించుకున్నటువంటిది ఈ ఆధునిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమని మీ అందరికి సవినయంగా మనవి చేస్తున్నాను. దీనికి మనలో మనకి భేధాలు లేవు. ఈ రాష్ట్రం ఏ ఒక్కరి సొత్తు కాదు. ఏ ఒక్కరిది కాదు. మన అందరిది. ఈనాడు పార్టీ విభేధాలు లేవు. ఈర్ష్యాద్వేషాలు లేవు. అన్నిటికి అతీతమైనటువంటి దృష్టితో సమన్వయం అయినటువంటి సహకారవంతమైనటువంటి అభ్యుదయ కరమైనటువంటి పథంలో మన రాష్ట్రం మనం అభివృద్ధి చేసుకోవాలి పారిశ్రామికంగా ఇంక ఏ రాష్ట్రానికి కూడా తీసిపోనటువంటి విధానంలో మనం కృషి చేయాలి అనేటటువంటి సద్భావంతో పవిత్రంగా అందరము ఈనాడు ఈ పారిశ్రామిక విధానం మీద చర్చలు చేశాము. దీని ఫలితం ఎంతైనా ఉన్నది. ఇది ఈనాటితో ఆగేది కాదు. ఒక వేళ ఇప్పటికి ఏదైనా కృషిలో లోపము ఉన్నా ఏది చేసుకోపోయిన ఎంత చేసుకోవలసిన అవసరం ఉన్నప్పటికి ఈనాడు మీరు ఇచ్చిన విలువైన సూచనలు భవిష్యత్ పురోభివృద్ధికి భవిష్యత్ పారిశ్రామికాభివృద్ధికి పరిపూర్ణంగా తోడ్పడతాయి అనేటటువంటి పరిపూర్ణమైనటువంటి విశ్వాసం నాలో ఉన్నది. ఈనాడు మీరు అందరు ఇచ్చిన సూచనలకు మరొక సారి కృతజ్ఞతలు మీకు తెలియజేస్తూ ప్రభుత్వం ఈనాడు తీసుకున్నటువంటి విధానాలను తీసుకోదలచినటువంటి సిద్ధాంతాలను మీ అందరికి తెలియజెప్పడం ఎరుక చేయడం నా ధర్మం. కాబట్టి ఈనాడు గౌరవనీయులైన సభ్యులకు వారు చేసినటువంటి

ప్రభుత్వం పారిశ్రామిక విధానం పరిశ్రమలను గ్రామాల వద్దకు తీసుకొని వెళ్లడం. కొన్ని పరిశ్రమలు వాటి వనర్లు చూసినా, వాటి వస్తువులు చూసినా కొన్ని పట్టణాల దగ్గరనే పెట్టవలసిన అవకాశం ఉంది. ఇవి ముఖ్యంగా యీ భారీ పరిశ్రమలు, మధ్యతరహా చిన్నతరహా పరిశ్రమలు కొన్నిటిని మనము జిల్లాల్లో స్థాపించవలసిన అవసరం ఉంది. అదేవిధంగా చిన్న తరహా పరిశ్రమలు మరికొన్నిటిని గ్రామ స్థాయిలో యేర్పాటు చేసుకోవలసిన అవసరం యెంతయినా ఉంది. దీనివల్ల గ్రామాలలో అక్కడున్నటువంటి ప్రజా సందోహానికి నిరుద్యోగ సమస్యను పరిష్కరించే విధానంలో వారికేదైనా భృతిని కల్పించడానికి అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ఒకేచోట పరిశ్రమలన్నీ కేంద్రీకరించడం వల్ల యెన్నో సమస్యలు ఉత్పన్నం అవుతాయి. అటువంటి వాటిని నివారించి ఒక సద్భావంతో మొత్తం రాష్ట్రాన్ని దృష్టిలో పెట్టుకొని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలంటే యీ వికేంద్రీకరణ విధానాన్ని ప్రభుత్వం పాటించదలసిందని మనవిచేస్తున్నాను. ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కొక్క పటిష్టమైన పారిశ్రామికాభివృద్ధి కేంద్రాన్ని యేర్పాటు చేయడం జరుగుతుంది. దానిలో పెద్ద తరహా, మధ్యతరహా, చిన్న తరహా పరిశ్రమలు కలిసి ఉంటాయి. పెద్ద పరిశ్రమకు చిన్నది అనుబంధంగా ఉంటుంది. ఏదైనా దీనికి కావలసిన వస్తువులు యీ చిన్న పరిశ్రమల ద్వారా సరఫరా చేయడం వీటిని అక్కడ అసెంబిల్ చేసుకొని ఆ విధంగా పెద్ద పరిశ్రమలు యీ విధానంలో ఒక భారీ పరిశ్రమగా రూపొందించడానికి వాతావరణాన్ని కల్పించబడుతుందని మనవిచేస్తున్నాను. ఒక్కొక్క జిల్లాకు 3 పారిశ్రామిక కేంద్రాలు రూపొందించబడతాయి. దీనిలో చిన్న తరహా పరిశ్రమలు ముఖ్యంగా ఉంటాయి. ఒక్కొక్క గ్రామానికి కనీసం ఒక్కొక్క వ్యక్తికి చిన్న పరిశ్రమను అందించాలని ప్రభుత్వం ఆకాంక్ష. దీనిలో రూ. 25,000 లు పెట్టుబడితో ఒక విద్యాధికుడయిన నిరుద్యోగికి అయినా సరే భృతి కల్పించాలని ప్రభుత్వ నిర్ణయం. ఇదే గ్రామోద్యోగ కార్యక్రమం. రాష్ట్రంలో పరిశ్రమలకు ప్రభుత్వ సంస్థలకు అవసరమయినటువంటి వస్తువులు మన రాష్ట్రంలోనే తయారు చేస్తారు. ఈ రోజు మన పాల సప్లయికి పోలిథిన్ బేగ్స్ కావాలి. అదేవిధంగా ప్రభుత్వానికి కవర్లు యిత్యాదులన్నీ కావాలి. వీటికి సంబంధించిన చిన్న తరహా పరిశ్రమల ద్వారా ప్రజా సందోహానికి భృతిని కల్పించి వీటిని మన రాష్ట్రంలోనే ఉత్పత్తి చేసుకొనే విధానాన్ని ప్రభుత్వం పరిపూర్ణంగా సమర్థిస్తున్నదని మనవిచేస్తున్నాను. మనకు అవసరమయిన వస్తువులు బట్టలు, మందులు, పరికరాలు మన రాష్ట్ర పరిశ్రమల నుంచి కొనాలనేది ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఇక కొబ్బరి పీచు పరిశ్రమ అభివృద్ధి కార్యక్రమం ఉంది. ఈనాడు రాజమండ్రిలో రీజనల్ కాయర్ ట్రయినింగ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఒకటి యేర్పాటు చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. కోనసీమ ప్రాంతంలో కొబ్బరి యెక్కువగా ఉత్పత్తి అవుతున్నది. ఈనాడు కొబ్బరి చెట్టు కల్ప తరువు అంటారు. ఎందుచేతనంటే దీనిలో ఉన్న యే ఒక్క భాగం కూడా వృథాగా పోయేదికాదు. కనుక వీటిని పారిశ్రామికంగా ఉపయోగించుకొని కుటీర పరిశ్రమల విధానంతో

అక్కడ వారందరికీ పని కల్పించాలనే ఉద్దేశ్యంతో పరిశ్రమలలో ప్రజలందరినీ ఉత్తీర్ణులను చేయాలనే ఉద్దేశ్యంతో యీ ట్రయినింగు సెంటర్ ప్రారంభించబడు తున్నదని మనవిచేస్తున్నాను. ఇకపోతే చేనేత పరిశ్రమ అభివృద్ధికోసం గ్రామీణ ప్రాథమిక సహకార సంస్థలను పటిష్టం చేయాలి. సమర్ధవంతంగా నడపబడనటు వంటి సంస్థలన్నిటినీ ఒక కూడలి క్రిందకు తీసుకొని వచ్చి సమర్ధవంతంగా నడిచే విధానంతో చేనేత పరిశ్రమను ప్రోత్సహించాలనేది ప్రభుత్వ నిర్ణయం అని గౌరవ సభ్యులకు తమ ద్వారా మనవిచేస్తున్నాను. నూలు మిల్లులను పటిష్టవంతంగా చేసి అక్కడ ఉన్నటువంటి దురదృష్టకరమైన, అసంతృప్తికరమైన విధానాన్ని రూపుమాపి ప్రత్తి కొనుగోలు నుంచి నూలు సరఫరా వరకు ఒక పటిష్టవంతమైన, ఆరోగ్యకరమైన విధానాన్ని అనుసరించి యే నంబరు నూలు 20 నంబరా, 40 నంబరా ఆ ప్రాంత లో ఉండే చేనేత పరిశ్రమల వారికి కావాలో ఆ విధంగా ఆ నూలు వారికి సక్రమమైన ధరకు అందించడం, ఆవిధంగా చేనేత పరిశ్రమను ప్రోత్స హించడం ప్రభుత్వ ధ్యేయం అని ఆదర్శం అని గౌరవనీయులైన సభ్యులకు మనవి చేస్తున్నాను. పట్టుపరిశ్రమ జలాధారములేని పరిశ్రమిది. మెరక ప్రాంతాలకు ఇది పెద్ద కానుకలాంటిది. దీనికి ఎక్కువ నీరు అవసరముండదు. మల్బరీ చెట్లను పెంచి, తద్వారా పట్టు పురుగులను పెంచి ఈ పరిశ్రమను అభివృద్ధిచేసి, తద్వారా వెనక బడిన తరగతుల వారికి, హరిజనగిరిజన అభ్యుదయానికి ఎంతయినా సహాయ పడుతుంది ఈ పరిశ్రమ. పట్టు విత్తనాలను ఏ వ్యాధిసోకని ఒకే జాతికి చెందిన సంకరజాతి విత్తనాలను ఎక్కువ ఉత్పత్తి చేయడం, వాటిని రైతులకు అందిచడం మన రాష్ట్రములోనే కకూన్ పట్టును మార్కెటింగ్ చేసి, సరియైన ధరను రైతులకు అందించే విధానములో ప్రత్యేకంగా మార్కెట్లను స్థాపించడంపట్ల ప్రభుత్వము శ్రద్ధతో 8 కొత్త కకూన్ మార్కెట్లను స్థాపించిందని మనవి చేస్తున్నాను. ఈ పట్టు పరిశ్రమవల్ల సుమారు 8 లక్షల మందికి విరామ కాలములో వారికొక కార్యక్రమం లభిస్తున్నది. ఎంతోమంది మహిళలు కూడా ఈ కార్యక్రమములో పాల్గొనడానికి అవకాశముంది. నేను స్వయముగా వెళ్లి చూచివచ్చాను. ఎక్కువ అభివృద్ధి చేసుకోవలసిన పరిశ్రమయని నా అభిప్రాయం మహిళలకు ఉపాది ఏర్పడుతుంది. ప్రసూన గారు ప్రభుత్వము ఈ కార్యక్రమాలలో అత్యంత శ్రద్ధ వహిస్తున్నది అన్నారు. ఆడపడుచులు వారున్న తావులో వుంటూ, యింకో చోటకు వెళ్లకుండా, గృహకార్యకలాపాలు నిర్వహిస్తూ, అగర్బత్తీలు చేయడంలో గాని, నగిషీ కుట్టుపనులు చేయడంలో గాని వాళ్లకు ఉపాధి సౌకర్యాన్ని సెట్విన్ సంస్థ ద్వారా కల్పించడానికి ఈ ప్రభుత్వము ఒక పథకాన్ని రూపొందిస్తున్నది. మిగతా జిల్లాలలో కూడా ఇటువంటి ఉపాధి కార్యక్రమాలను స్థాపించాలని ప్రభుత్వము పరిపూర్ణంగా ప్రయత్నము చేస్తున్నదని వారికి మీద్వారా మనవి చేస్తున్నాను.

విద్యార్థినులకు పాలిటెక్నిక్‌లు ఏర్పాటుచేసి, గడియారాల నిర్మాణము, దానిలో జెమ్స్ సెటింగ్, ఆ వజ్రాలను రాపిడిచేసి, వాటిని సరియైన విధానములో రూపొందించడం, తద్వారా సోదరీమణులకందరకు ఉపాధి కల్పించే అవకాశముంటుంది. ఆల్విన్ సంస్థలో ఇటువంటి వారికి ఎక్కువ భాగము పని లభించడం ఈనాడు మనము చూస్తున్నాము.

ఎలక్ట్రానిక్ పరిశ్రామిక అభివృద్ధి కార్యక్రమములలో మరింత ఎక్కువగా సోదరీమణులకు ఉపాధి అవకాశాలున్నాయి. వారి అభివృద్ధికోసము పరిపూర్ణంగా ఒక ప్రగాఢ విశ్వాసముతో ఎలక్ట్రానిక్ శాస్త్ర పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వము నిర్ణయించుకొన్నది.

ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ మరియు ఇండస్ట్రియల్ హౌసింగ్ విషయంలో పరిశ్రమల దగ్గరే దానికి సంబంధించిన అనుబంధ సంస్థలు, ఐ.టి.ఐ. కోర్సులు అక్కడే నిర్వహించబడాలి. గౌరవ సభ్యులు సూచించారు. ఇది ఎపుడో ప్రభుత్వము నిర్ణయము తీసుకొని, సంతృప్తికరంగా దీన్ని అమలు పరచే విధానాన్ని ఆలోచిస్తున్నది. ఏ పరిశ్రమ అయితే ఆ ప్రాంతములో వస్తాయో ఆ పరిశ్రమకు పరిజ్ఞానాన్నికి సంబంధించిన ఆ కోర్సులే ఆ ఐ.టి.ఐ ఇన్‌స్టిట్యూట్‌లో నిర్వహించబడాలి. ఆ పరిశ్రమ అభివృద్ధి చెంది పరిపూర్ణమైన ఒక రూపాన్ని సంతరించుకొన్నపుడు ఆ పనులలో చేరటానికి, ఆ పరిశ్రమలో నిపుణత కలిగిన వారిని అందించడంలోకూడా ఈ ప్రభుత్వముతనయొక్క విద్యుక్త ధర్మంగా భావిస్తున్నది.

పారిశ్రామిక లైసెన్సింగ్ విధానము గురించి, దానిలోనే అవకతవకల గురించి గౌరవ సభ్యులు మాట్లాడారు. దీనిలో వున్న అసౌకర్యాన్ని ప్రభుత్వము గమనించింది. అందువల్లనే ఆంధ్రప్రదేశ్ అసెసింగ్ సెంటర్ ఫార్ ఎంటర్ ప్రెన్యూర్ అని ప్రభుత్వమే ఒక సంస్థను రూపొందించినది. దీనికి ఒకే ఒక మార్గము ద్వారా అన్ని సౌకర్యాలు ఒకే మార్గముద్వారా పారిశ్రామికవేత్తలకు కల్పించడం దీని ఉద్దేశ్యము. ఎవరు వచ్చినా సరే, వారి అవసరాలను అన్నిటిని గమనించి వాళ్లను యింకొకచోటకు వెళ్లనీయకుండా, లైసెన్సింగ్ దగ్గర నుండి అన్ని సమస్యలను పరిష్కరించటానికి ఈ వ్యవస్థ కృషి చేస్తున్నది. ఇది మన సెక్రటేరియట్‌లోనే స్థాపించబడింది. ఇదే పథకాలను జిల్లాలలో కూడా అమలు పరచాలని అక్కడ కూడా ఇదే వ్యవస్థను రూపొందించి, అక్కడ ఉత్సాహముతో వచ్చే పారిశ్రామికవేత్తలను యిబ్బంది పెట్టకుండా, వారికి కావలసిన అన్ని సౌకర్యాలు సమకూర్చాలనేది ప్రభుత్వ ధ్యేయమని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

గోకా రామస్వామిగారు ఢిల్లీ నగరములో ఒక ప్రముఖుణ్ణి ఉంచితే బాగుగా పని జరుగుతుందని అన్నారు. ఈ విషయాన్ని ఒకప్పుడు నేను కూడా అనుకొన్నాను. ఒక వ్యక్తిని ఉంచితే పారిశ్రామికంగా గాని, ప్లాన్స్ వచ్చిన సమయంలోగాని, ఏ విషయంమీదనైనాగాని. అక్కడి ఆఫీసర్లతో సంప్రదింపులు జరపవలసిన అవసరముంది. ఇటువంటి విషయాలలో ఉత్తరప్రత్యు

త్తరాలు జరిపినపుడు, మన వుత్తరం, అక్కడ సద్భావాన్ని పొందగలిగిందా అనే విషయంలో మన వరంగా కూడా ఒక గౌరవ ప్రదమైన హెూందాలో వున్న వ్యక్తిని వుంచాలని అన్నారు. వారితో నేను ఏకీభవిస్తున్నాను. ఈ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించే ఏర్పాటు చేస్తానని మనవి చేస్తున్నాను. మంత్రివర్యులు పటిష్టంగా పని చేస్తున్నారా, ఏవిధంగా డిపార్టుమెంటులన్నీ పనిచేస్తున్నవి అన్న విషయంపై చూస్తే, దీని ఒక సంవత్సరము అయిన తరువాత గమనిద్దాం. ఏదయినా లోపము జరిగితే ప్రలోభానికి మనము పోకూడదు. ఏదయినా సరే రెండు మూడు జరిగితే తప్పేమీ లేదు. పటిష్టంగా, ఉత్సాహంగా పనిచేసే సోదరులు లభించారు కాబట్టి వీరు ఈ విషయంలో ఎక్కువగా కృషి చేసి, నిమగ్నతతో రాష్ట్ర అభివృద్ధికి కృషిచేసి, తోడ్పడాలని కోరుతున్నాను. ఈ సూచనకు కూడా మీతో నేను ఏకీభవిస్తున్నాను. అవసరమయితే పరిపూర్ణంగా దీని విషయం ఆలోచిస్తానని మనవి చేస్తున్నాను.

మంత్రులు, జిల్లాల విషయంలో మీరు సూచన చేశారు. ఇది ఎపుడో నిర్ణయం తీసుకొన్నాను. 15 మంత్రులము మేమున్నాము. 23 జిల్లాలున్నాయి. రెండు జిల్లాలకు ఒక్కొక్క మంత్రి చొప్పున పర్యవేక్షణ జరిపి, అక్కడ ఏ విధంగా కృషి జరుగుతున్నది, ఏవిధంగా ప్రభుత్వము తలపెట్టిన కార్యకలపాలు పేద ప్రజానీకానికి సంబంధించిన కిలో రెండు రూపాయల బియ్యము గాని, మరే కార్యక్రమమైనాగాని పేదప్రజానీకానికి అందుతున్నరీతినిగురించివారుప్రభుత్వానికి తెలియజేస్తారు. గృహ నిర్మాణ పథకాలు, మంచినీటి పథకాలు కూడా పేద ప్రజలకు ఉపయోగపడుతున్నావా, వాటివల్ల వాళ్లు ప్రయోజనం పొందు తున్నారా, వారి యిబ్బందులు ఏమి ఈ వివరాలతోబాటు, ప్రభుత్వ అధికారులు వారి బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నారా వగైరా విషయాలను సేకరించ డానికి పర్యవేక్షణా అధికారిగా ఒక మంత్రివర్యుని నియమించడానికి కూడా ప్రభుత్వము నిర్ణయం తీసుకొన్నదని మనవి చేస్తున్నాను.

రాష్ట్రవ్యాప్తంగా ఇండస్ట్రియల్ సర్వే ఇదివరకే ఎపుడో జరిగింది. ఇదివరకే సర్వే సిద్ధం చేశారు. ఎక్కడ ఏ నిధి నిక్షేపాలున్నాయి, వాటిని రాష్ట్ర అభివృద్ధికి ఏవిధంగా ఉపయోగించాలి ? ఏవిధమైనటువంటి అనుబంధ పరిశ్రమలను అక్కడ నియమించుకోవాలి, మనము ఇకముందు కూడా జాగ్రత్తగా ఎక్కడెక్కడ ఏఏ పరిశ్రమలు పెట్టాలో వాటి విషయంలో జాగ్రత్తతో వ్యవహరించ వలసిన నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని, ఆ విషయంలో నేను పరిపూర్ణంగా గమనిస్తానని మనవిచేస్తున్నాను.

ఇక్కో విషయం మనవి చేశారు. శ్రీనివాసులురెడ్డి గారు నేను ఇంచు మించు రాగానే వారితో నాకు పరిచయం ఏర్పడింది. మనవారు ఎవయినా పెద్ద వారున్నారా? ఎక్కడున్నారు అనేది నాదృష్టికి వచ్చింది. ఎందుకంటే నేను పబ్లిక్ రంగమునుండి వచ్చినవాణ్ణి కాను. ఏదో సినిమా రంగమునుండి వచ్చిన వాణ్ణి. ఈనాడు అవకాశము వచ్చింది కాబట్టి ఎవరయినాసరే విజ్ఞానవేత్తలు

ఎక్కడున్నారు? మన రాష్ట్రములో అటువంటి వారిని నేను కలుసుకోడానికి, వారితో సంప్రదించి మన రాష్ట్ర అభివృద్ధికి వారి సహకారాన్ని నేను లభింపజేసుకోవలెననే ఉద్దేశముతో నేను చాలా మంది పెద్దలను కలుసుకోవడం జరిగింది. ఆ సందర్భములో శ్రీనివాసులు రెడ్డి గారిని కలుసుకోవడం తటస్థించింది. 6.40 p.m.
మన రాష్ట్రాభివృద్ధికి గాను యీ ప్రభుత్వం సంస్థలకు సహాయపడడంలో వారి కృషికి అనుగుణంగానే యీ గోదావరి ఫర్టిలైజర్ కర్మాగారం సంస్థాపనలో భాగస్వాములుగా వారు వ్యవహరించారు. ఇకపోతే యీ లిడ్‌కాప్ వ్యవహారాల విషయం గౌరవనీయులైన సభ్యులు మాట్లాడారు. దానిని ఎంతో శ్రద్ధతో పరిశీలించవలసి ఉంది. లిడ్‌కాప్ కార్పొరేషన్‌వారు ఇదివరకు ఎక్కడెక్కడో షోరూమ్స్ ఏర్పాటు చేసి డబ్బు ఖర్చు చేశారు. ఇక ముందు అటువంటి తప్పులు జరగకుండా బడుగుజాతి వారి సంక్షేమంకోసం ఏర్పరచిన ఈ లిడ్‌కాప్ సంస్థను యీనాడు ఎంతో పటిష్టము చేయవలసి ఉంది. మన సోదరీమణులు కూడా సహకారం ఉంటే చేతి సంచులు తయారు చేసుకోవడానికి వాటిని విదేశాలకు కూడా పంపించడానికి అనువుగా యీ సంస్థ ఉంటుంది. అటువంటి లిడ్‌కాప్ కార్పొరేషన్‌ను ఏ విధంగా పటిష్ఠము చేయాలనేది యీ ప్రభుత్వం కృషి చేస్తున్న చేస్తున్నదని మనవిచేస్తున్నాను. ఇకపోతే లక్ష్మీనారాయణగారు యీ ఇండస్ట్రియలిస్టులకు యిచ్చే ఇన్‌సెంటివ్స్ విషయంలో చెప్పారు, ఇదివరకు ఇన్‌సెంటివ్స్ అన్నది లాండు, వాటర్, విద్యుచ్ఛక్తి. ఈ విద్యుచ్ఛక్తి ఇతర రాష్ట్రాలలో కొరత ఉందేమో కాని మన రాష్ట్రంలో మాత్రం సంతృప్తికరంగా విద్యుచ్ఛక్తి లభ్యం అవుతున్నది. మన రాష్ట్ర అవసరములకే కాకుండా మనకు పోగా కొంత అయినా యితర రాష్ట్రాలకు కూడా సహాయం చేసే విధంగా మనము ఉన్నామని చెప్పడానికి సంతోషిస్తున్నాను. ఇంకా విజయవాడ థర్మల్ స్కీము నెం. 2, శ్రీశైలం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు యివన్నీ పూర్తి చేయబడుతున్నాయి. అవన్నీ పూర్తిచేయబడినప్పుడు మనకు విద్యుచ్ఛక్తి లోపం అనేది ఉండదు. ఈ విద్యుచ్ఛక్తి కొరత లేకపోవడం అనేది పారిశ్రామిక వేత్తలను ఆకర్షించింది. నేను ఢిల్లీ వెళ్లినపుడు అక్కడ ఉన్న పారిశ్రామిక వేత్తలను పిలిచాను. మన రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ముందుకు రమ్మని అడిగినపుడు అక్కడ పారిశ్రామిక వేత్తలు విద్యుచ్ఛక్తి కొరతలేదు కాబట్టి మేము రావడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. ఇది సంతోషించవలసిన విషయం. తరువాత మన రాష్ట్రంలో నో ఇండస్ట్రియల్ డిస్ట్రిక్ట్ అనే దానిని క్రింద ఏది లేదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కాని ఈనాడు అదిలాబాదు, కరీంనగర్ మనము ఎంతో అభివృద్ధి చేసుకోవాలి. అవి ఇండస్ట్రియల్‌గా అభివృద్ధికరమైన జిల్లాలు అనడం నా మనసుకు అంగీకరించడంలేదు. అటువంటి వాటిని ఇండస్ట్రియల్ డిస్ట్రిక్ట్‌గా ప్రకటించి కేంద్రప్రభుత్వం వారు యిచ్చే రాయితీలు తీసివేసిన యిక్కడ రాష్ట్ర ప్రభుత్వ పరంగా యిపుడు ఉన్న 14 జిల్లాలలో 82 బ్లాకులు అంటే హైదరాబాదు, విశాఖపట్నం, విజయవాడ పట్టణాలు తప్ప మిగిలిన అన్నింటికీ 10 శాతం సబ్సిడీ 10 లక్షల రూపాయలు మించకుండా పారిశ్రామిక

వేత్తలకు ముట్టచెప్పబడాలని ఉందని మనవిచేస్తున్నాను. కొత్త పరిశ్రమలు వచ్చినపుడు అంటే రైస్‌మిల్స్, సామాన్య పరిశ్రమలు కాకుండా యితర కొత్త పరిశ్రమలకు రాష్ట్రంలో తగు ప్రోత్సాహం యివ్వడం జరిగింది. తరువాత ఇంటర్‌నేషనల్ ఫ్రీ ట్రేడ్ జోన్ విషయంలో గౌరవనీయులైన సభ్యులు ప్రస్తావించారు. ఈ విషయంలో అందరికంటే ముందే కేంద్రప్రభుత్వానికి ఉత్తరం వ్రాయడం జరిగింది. ఇంటర్‌నేషనల్ ఫ్రీట్రేడ్ సౌకర్యం యితర రాష్ట్రాలవారికి ఆ సౌలభ్యం లభించిందని తెలిసినేను ఉత్తరం వ్రాసాను. మన రాష్ట్రంలో విశాఖపట్టణం జిల్లాను యీ ఫ్రీ ట్రేడ్ జోన్‌గా చేయలని కోరాము. ఇంతవరకూ అది జరగలేదు. ఇతర రాష్ట్రాలు మూడు, నాలుగు రాష్ట్రాలకు యీ సదుపాయం యిచ్చినపుడు మాకు ఎందుకు యివ్వలేదు. అని వ్రాయడం జరిగింది. ఈ ఫ్రీ ట్రేడ్ జోన్ సాధించేవరకూ ఏమరుపాటుగా ఉండనని దీనికొరకు కృషి చేస్తానని గౌరవనీయులైన సభ్యులకు మనవిచేస్తున్నాను. పోతే రామకృష్ణారావుగారు కార్మిక సంక్షేమం విషయంలో విలువైన సూచనలు యిచ్చారు. కార్మికుల సంక్షేమం యీ ప్రభుత్వం విస్మరించదు. ప్రభుత్వ విధానం పెట్టుబడుదారులకు అండగా ఉంటుందని అనుకోవడం కలలో మాట. ఈనాడు ప్రభుత్వం పరంగా చేపట్టిన కార్యక్రమాలు అన్నీ పరిశీలన చేస్తే యీ పేదవర్గానికి చేస్తున్నది కనబడుతుంది. ఈ రెండు రూపాయలు కిలో బియ్యం సరఫరా, బీదలకు శాశ్వత గృహనిర్మాణ పథకాలు మొదలైనవి పేదవారికొరకు ఉద్దేశించినవే. తరువాత వెంకటరత్నం నాయుడు గారు బంగారపు గనులు విషయంలో మాట్లాడారు. గోవర్ధన గోల్డ్ మైన్స్ వారు ప్రయివేటు రంగంలో కృషి చేసి ఉన్నది పోగొట్టుకుని వెళ్ళారు. తరువాత భారత గోల్డ్ మైన్స్ కృషి చేసారు. ఇది వ్యయప్రయాసలతో కూడిన పని. ఒక టన్ను మన్నునుంచి 1 గ్రామునుంచి 4 గ్రాముల బంగారం వచ్చేది ఉంటుంది. అంత కష్టపడి శుద్ధిచేసి తీసిన బంగారం కూడ పెద్ద ధరకు అమ్ముకుందామంటే కేంద్రప్రభుత్వము వారే దాని ధర నిర్ణయం చేస్తారు. ఇది మనకు వ్యయ ప్రయాసలతో కూడిన పని. కేంద్ర విభాగమే అక్కడ పనిచేస్తున్నది కాబట్టి వారిని చేయనివ్వండి. ఆ బంగారం మైన్స్ పని చేపట్టడం ఈ ప్రభుత్వానికి మోయలేని బరువని గౌరవనీయులైన సభ్యులకు మనవిచేస్తున్నాను. శ్రీ ముత్లేష్‌గారు కూడా కార్మిక సంక్షేమం విషయంలో మాట్లాడారు. దానికి సమాధానం యిదివరకే చెప్పాను. తరువాత కోచ్ మాన్యుఫ్యాక్చరింగు యూనిట్ రేణిగుంటలో ఉంది. ఖాజీపేటలో యీ కోచ్ మాన్యుఫ్యాక్చరింగు మొదలు పెడతామన్నారు దీని నిర్మాణం విషయంలో కేంద్ర మంత్రులు ఎన్నో సార్లు వాగ్దానాలు చేసారు. ఇది తెలుగు జాతికోసము ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసము యీ కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని అర్థించడం జరిగింది. తరువాత కె. వి. నారాయణరావుగారు పేపరు మిలుల విషయంలో మాట్లాడారు. ఆ పేపరు మిల్లు వారు ఎవుకో ఎగ్రిమెంట్లు ప్రభుత్వంతో కుదుర్చుకున్నారు. దానివల్ల చౌకగా యీ అడవి ఉత్పత్తులు వృక్షాలు, వాసాలు చాలా తక్కువ ధరకు యివ్వడం జరిగింది. వరదల సమయంలో, అగ్నికి గృహాలు

తగుపడినపుడు వీరి వారికి వాసాలు చౌకగా అందించడం పోయి పేపరు మిల్లులవారికి యీ అటవీ సంపదను యిచ్చే విధానాలకు అంటిపెట్టుకొని ఉండవలసి వచ్చింది. అసలు యీ పేపరు మిల్లులకు వాసాలు అక్కర లేదు. ఎండుగడ్డి, చెరకు పిప్పి మొదలైన ముడిసరుకతో యీ కాగితమును తయారు చేసుకోవచ్చును. అటువంటి ముడిసరుకు ఉపయోగించుకునే పేపరు మిల్లులు ఉండడమే మంచిది. ఏమైనా మేము కలును చేసుకుందామంటే యీ పేపరు మిల్లులవారు కోర్టులకు వెళతారు. అందువల్ల ఒక పద్ధతి ప్రకారం యీ పేపరు మిల్లులవారితో వ్యవహరించి సామరస్యంగా దీనిని చక్కదిద్దవలసి ఉందని మనవిచేస్తున్నాను. శ్రీ ఎం. రామచంద్రా రెడ్డిగారు సిక్ యూనిటు పునరుద్ధరణకోసము ఆతృత చూపెట్టారు. నిజంగా యీ సిక్ యూనిట్స ద్వారా పెట్టుబడి బ్లాక్ అవడం మంచిందికాదు. యీ సిక్ యూనిట్స పునరుద్ధరణ కోసము 92.34 లక్షల రూపాయలు యీ బడ్జటులో కేటాయించడం జరిగిందని గౌరవనీయులైన సభ్యులకు మనవిచేస్తున్నాను. ఈ డబ్బును కుంటుపడిన పరిశ్రమలకు ఆర్థికంగా సహాయం చేయడానికి ఉపయోగిస్తామని తెలియజేస్తున్నాను, తరువాత చలనచిత్ర అభివృద్ధి విషయంలో గౌరవనీయులైన సభ్యులు సూచనలు చేసారు. ఈనాడు ఈ పరిశ్రమ అభివృద్ధికి ఎన్నో సూచనలు ఉన్నాయి. ఫిలిమ్ ఫైనాన్సింగ్ కార్పొరేషన్ ద్వారా కాకుండా ఏమి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోలేదు. కేవలం యిక్కడ స్టుడియోల నిర్మాణానికి ఆర్థికవనరులు ఏర్పాటుచేయడం, తరువాత మన రాష్ట్రంలో తయారు అయిన చిత్రాలకు కొంత డబ్బు పారితోషికంగా యివ్వడం అనేవి సిప్పత్రియోజకరంగా, సత్ఫలితాలను సాధించలేనివిగా ఉన్నాయి. ఏదైనా సహాయం చేసినపుడు మన రాష్ట్రంలోని పారిశ్రామిక అభివృద్ధికి ఉపయోగపడాలి. ఈనాడు ఇంతవరకూ నడుస్తున్న చలనచిత్ర స్టుడియోల విషయంలో ఆర్థికంగా బాగాలేవు. వయబుల్‌గా లేవు. కొన్ని స్టుడియోలలో అసలు పనిలేదు. దానివల్ల పరిశ్రమకు మేలు జరగదు. సినిమా పనిపిగా దానిని నేను విశ్వసిస్తున్నాను. ఏమైనా సరే ఈపరిశ్రమను నమ్ముకున్న శ్రామికుల జీవనోపాధికి మనం రక్షణ కల్పించాలి. మన కుటుంబం మనం పోషించుకోగలమనే నమ్మకం ఆ సినిమా పనివారికి కలుగచేయాలి. వచ్చే నటీనటులు కానివ్వండి, శ్రామికులు కానివ్వండి, నిర్మాతలు కానివ్వండి, సాంకేతిక నిపుణులు కానివ్వండి—యీనాడు మద్రాసులో పరిశ్రమ అభివృద్ధిలో 6.50 p.m. వుంది అంటే—మద్రాసు నాది అని వెళ్లినవారు లేరు మన తెలుగు వారు. కాకపోతే ఆనాడు వారి అవసరాలు కొరకు వారి ఉపాధి కోరకు వృత్తి ధర్మం కోరకు వెళ్లారు గాని మద్రాసు నాది అని వెళ్లలేదు. ఎప్పుడైతే మనము ఆ వసతులు, వనరులు కల్పించి పరిశ్రమకు పరిపూర్ణమైనటువంటి మద్దత్తును ఇవ్వగలుగుతామో అది నిలదొక్కుకోడానికి అవసరమైన వనరులను మనము ఇవ్వగలుగుతామో అప్పుడు గాని ఈ పరిశ్రమ భాగ్యనగరమునకు తరలి రాదని నా పరిపూర్ణమైనటువంటి విశ్వాసం. ఈ విషయములో పరిపూర్ణమైనటువంటి శ్రద్ధతో ప్రభుత్వం కృషి చేస్తుందని గౌరవనీయ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

ఇక శ్రీ వెంకటేశ్వర రావు గారు ఆదిలాబాదు జిల్లాలో పట్టు పరిశ్రమ అభివృద్ధి చెందే విషయాన్ని ప్రస్తావించారు. ఆదిలాబాదు జిల్లాలో యీ పరిశ్రమను అభివృద్ధి చేయాడానికి సరైన వాతావరణం వుంది, అవకాశాలు వున్నవి. టస్సార్ సిల్క్ ఉత్పత్తికి మంచి భవిష్యత్తు వుంటుంది. అవకాశాలను పటిష్టంగా పరిశీలించాలన్న ధ్యేయముతో ఆ జిల్లాకు ప్రత్యేకంగా 12 లక్షలు పట్టు పరిశ్రమ అభివృద్ధికి మంజూరు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఉట్నూరు, ఖానాపూర్ మొదలైన గిరిజన ప్రాంతాలను నేను స్వయంగా సందర్శించడం కూడ జరిగింది. అభివృద్ధి కార్యక్రమాలను చూడడం జరిగింది. ఆరోగ్య వంతమైన మల్బరి తోటలను వేయడం కూడ జరిగింది. ఉట్నూరులో నేను స్వయంగా ఒక సిల్క్ రీలింగ్ విభాగానికి కూడ శంఖుస్థాపన చేయడం జరిగింది. ఇప్పుడు గౌరవసభ్యులు చెప్పినట్లుగా సిల్క్ పరిశ్రమ అభివృద్ధి కావడానికి ఎన్నో అవకాశాలు వున్నవి. ముఖ్యంగా గిరిజన సోదరుల అభివృద్ధి సహాయపడుతుంది గాబట్టి ఆ విషయములో పరిపూర్ణమైన శ్రద్ధతో ప్రభుత్వం వ్యవహరిస్తుందని సభ్యులకు మనవి చేస్తున్నాను. ఎంతో సద్భావముతో, ఉత్సాహముతో, ఉల్లాసములో యీ రాష్ట్రము మాది ఏ విధంగా అయినాసరే పరిశ్రమలను మనము అభివృద్ధి చేసుకోవాలనే ఉద్రేకముతో సోదరులందరు కూడ గౌరవ సభ్యులందరు కూడ నాకు సూచనలు యిచ్చినందుకు మరోకసారి ప్రభుత్వ పరంగా నాపరంగా వారందరికి కృతజ్ఞతా పూర్వక నమస్కారాలు మీద్వారా అందచేస్తూ ఎంతో సద్భావముతో పరిశీలనాత్మకంగా నడిచిన యీ సభకు నా అభివందనలు సమర్పిస్తూ మీవద్ద సెలవు తీసుకుంటున్నాను.

Sri A. Madan Mohan:—During his reply he has said about the amalgamation of various Corporations into something like Development Corporation which is causing a little anxiety in my mind. The ANRICH which is serving NRIs and the investment, if it is going to be a separate entity, an independent entity, then I have nothing to add further. If the answer of the Chief Minister is 'yes', then I have nothing to add but if it is going to ignore, I have to justify as to why it should have an independent existence, because the previous Government after a lot of exercise in this direction has come out with this proposal by appointing a very senior I. A. S. Officer; a retired I.A.S. Officer only to create a sense of credibility in the minds of NRIs who have to ultimately come and invest. Not only that, they have to bring along with them the advanced technology. The second objective in creating this ANRICH was to serve the down-trodden, the semi-skilled and skilled artisans by trying to help them and assisting them in sending them to gulf countries and also Middle East, because the middle men through various, fradulent agencies with their nefarious intentions have been duping and exploiting many innocent people in our state by taking money and by giving false addresses and landing them in great trouble. To avoid

this exploitation, We thought that ANRICH would be able to assist these people through this Government agency. In fact, it has been doing yeoman service in this direction. Various People have gone. We have to think about this, because Andhra Pradesh is the second State in the whole country after Kerala where the remittances through various earnings have been really enormous We have been trying to induce and tempt them to bring that money here and see it is not wasted but invested into various things so that the resources of the State can multiply and at the same time the individual can be benefitted. These are the two laudable objectives with which it was found. This would also help us. The Governmet of India's policy has been similar. I may say with a sense of pride that Andhra Pradesh is the first one which has created this type of Corporation in the entire country and only after this the Government of India have come forward thinking that it will be an additional incentive for people living in foreign countries, those of Indian origin to come and invest, not only invest but bring the various technologies which will promote the industrial development and more so in the electronic products etc. It is because, they have been associated themselves with various multi-national corporations there and the advanced technology which they have learnt, they would be able to import in our country. If the Government has already taken a decision it is well and good and will continue and I have nothing to add but supposing it is in the form of a negative approach, denying this and amalgamating it with other development corporation, it will defeat its own self-purpose. Recently the Prime Minister has made a declaration that they would create a technological city to attract non-residential Indians to come forward with their investment and with the advanced technology, and so many concessions were announced i. e. in certain cases 40% concessions to be repatriated in certain other products about 74%, I am subject to correction when I say that the Chief Minister also has written a letter by taking initiative to the Prime Minister requesting her to locate that type of technological city in our state so that it would not only benefit the State in particular but the country in general. If it is going to be amalgamated with other industrial development board, certainly it would defeat the very purpose.

The last thing is, it is my experience and the experience of the Chief Minister and even from outside because of the red tape and various delays. Now I am happy that the State Government has taken a decision through single window delivery and it has to be done under one roof and if you really mean this, I think the very purpose of creating Sick Industries Centre at that time when our

Government was in existance, was only to serve this purpose. Now when it becomes so invitable, becomes so laudable and when it becomes relevant to those living in our own country-it becomes much more relevant on the people who are investing, sitting some where-else that is outside our country, because they will not be able to come and waste so much of time, and energy and while investing and also bringing the advanced technology to run to this office and to that office - I think under these circumstances, it is but natural that the State Government should make a second thought, if it has already thought that it should be amalgamated to keep its independent entity, so that it can serve better.

7-00 p. m. శ్రీ ఎన్. టి. రామారావు :—అధ్యక్షా, గౌరవనీయ సభ్యుల సూచనను గమనించాను. ఈ విషయములో ప్రధాన మంత్రిగారికి యిదివరకే వ్రాయడం కూడ జరిగిందని వారికి తెలియజేస్తున్నాను. టెక్నలాజికల్ సిటి ఫర్ నాన్ రెసిడెంట్సు ఆఫ్ యిండియన్ ఆరిజిన్ మన హైదరాబాదులో ఏర్పర్చాలని, దాని విషయములో అన్ని సదుపాయిలు, సౌకర్యాలు ప్రభుత్వం యిస్తుందని వారికి తెలియజేశాను, వారి దగ్గర నుండి సరైన సమాధానం ప్రోత్సాహకరంగా వస్తుందని నేను ఆశిస్తున్నానని మనవి చేస్తున్నాను. పోతే నాన్ రెసిడెంట్సు-యిండియన్స్ విషయములో ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ యిండస్ట్రియల్ డెవలప్ మెంటు కార్పొరేషన్ సంస్థ ద్వారా వారి సమస్యలన్ని పరిశీలించడం, పరిష్కరించడం జరుగుతుందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. ఎంతో మంది మనవారు స్టేట్సులో వున్నవారు, సైంటిస్టు యిన్ అమెరికా అని ప్రత్యేకంగా వ్యక్తుల పేరుతో ఎన్నో వుత్తరాలు నాకు వస్తున్నవి. వారెంతో ఆతురతతో, ఆశతో, ఉత్సాహాముతో మేమందరం వస్తాము. మా పెట్టుబడి యిక్కడ యీ రాష్ట్రములో పెడుతాము, పరిశ్రమలు అన్ని పెడుతామని వుత్సాహంతో ముందుకు వస్తున్నారు. అవి అన్ని కూడ పరిశీలించడం జరుగుతుంది. ఏదైనా, అవసరం వస్తే ప్రత్యేకంగా ఒక టీమ్‌గా ఒక కమిటీని అక్కడికి పంపించి యీ ప్రభుత్వం చేయదలచుకున్నటువంటి విధానాలు, మనకున్నటువంటి వనరులు మనకు కావలసినటువంటి పరిశ్రమలన్నింటిని కూడ ఒక బ్రోచర్ విధంగా ముద్రించాలని ఎ పి ఐ డి సి వారికి తెలియజేయడం జరిగింది. దాని విషయములో కృషి జరుగుతున్నది. ఆ బ్రోచర్ తయారు కాగానే వెంటనే 500 కాపీలు స్టేట్సుకు పంపించి మన వారందరికి వాటిని పంపిణి చేసి, దానిలో ప్రభుత్వ విధానం, ఏ విధంగా వారి నుండి పరిశ్రమలకు సంబంధించనటువంటి ప్రోత్సాహాన్ని ఆశిస్తున్నాము, ఏ విధమైనటువంటి వనరులు వారికి కల్పిస్తాము అనే విధానాల మీద వారికి తెలియచెప్పడానికి ప్రయత్నం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఇకపోతే యీ మధ్యన ఆబిది అనే అయన గౌరవ మంత్రిగారి ద్వారా వచ్చారు. బొంబాయిలో ఒకటి, కేరళలో ఒకటి మాత్రం యీనాడు మ్యాన్ పవరు ఎక్స్ పోర్టు కార్పొరేషన్ అనేది నిర్వహించబడుతున్నది. అది

యిక్కడ కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందని, హైదరాబాదునుండి ఎక్కువ మంది అరబ్ దేశాలకు, గల్ఫ్ కంట్రీస్‌కు వెడుతున్నారు గాబట్టి వారి సంక్షేమం కోసం ఒక వ్యవస్థను యిక్కడ పెడితే బాగుంటుందని కొన్ని సూచనలు యిచ్చారు. ఆయనను నేను ప్రత్యేకంగా ఆహ్వానించాను ఒకటి రెండు రోజులు యిక్కడ వుండడానికి-మేము యీనాడు శాసనసభ సమావేశాల్లో వున్నాము, మీరు తిరిగ్గా వస్తే రెండు రోజులు మీతో కాలక్షేపం చేసి ఏ విధంగా అది రూపొందించడానికి అవకాశం వుంటుందో పరిశీలిస్తామని వారికి తెలియజేయడం జరిగింది. ఏ విధంగా కూడ నాన్ రెసిడెంటు యిండియన్స్ విషయములో-మన దేశము నుండి యితర దేశాలకు వెళ్ళే వారి సంక్షేమం గురించి ప్రభుత్వం అశ్రద్ధ చూపడం లేదు, తగిన చర్యలు తీసుకుంటామని గౌరవసభ్యులకు మీద్వారా తెలియచేస్తున్నాను.

Sri A. Madan Mohan :— Sir, he has not answered my point. What I have said "ANRICH" ("Andhra Pradesh Non-residents Investment Corporation Hyderabad"–subject to correction if I am correct)-if it is kept as a separate entity which has been serving well and which has really gained the confidence and which has created a credibility for itself among the minds of those who would like to invest from outside-if it has to be kept as an independent entity, then only the State here is likely to be benefitted. If it has to be amalgamated with the APIDC or other Development Boards, probably it will loose its credibility because they are much more sensitive and I think they are justified in being sensitive because in everybody's mind, who would like to invest from outside, they feel that whenever they come to our country or our State - because of red-tape, because of bureaucracy and of bureauctatic delays, they will not be able to waste so much of time and it serves no purpose. So I have said this for two reasons. One thing is that the Chief Minister was pleased to write a letter requesting the Prime Minister to locate the technological city here. If it is so, if he is going to amalgamate ANRICH with the devolopment corporation, Sir, it defeats its own purpose. So, the independent existence of ANRICH should be continued in order to attract these two things. One thing - to attract further investment from outsiders - secondly which is already serving as an agency to send these youngsters outside and to attract again foreign exchange to our State - and thirdly to attract the Technological city.

Sri N.T. Rama Rao:—Sir, to-day ANRICH has become a cell with APIDC with a separate entity. ఈనాడు మనము ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు అనుకుంటున్నాము, యింతవరకు ఏమీ లేదు. ఏదైనా అటువంటి ఒక నిర్ణీతమైనటువంటి కార్యక్రమం చేపట్టినప్పుడు తప్పకుండా గౌరవ సభ్యులు సూచించినటువంటి దానిని ఒక ప్రత్యేక విభాగంగా ఏర్పరచేటటువంటి విషయం ఆలోచిస్తామని మనవి చేస్తున్నాను.

Sri A. Madan Mohan :—Sir, I would like to make one observation. If the Chief Minister would like to insist and persists upon it, well-I have nothing to say, because he is the head of the Government and he has to think about his policies. But mark my words. I would like to go on record. I am saying this with a specific purpose - of trying attract people towards a different ageney. The moment you make it a cell in the APIDC,—we have seen many such things in our State where such types of experiments have failed us and they would not attract results.

But, Sir, it is unfortunate that sometimes when we caution the Government or somebody, well intime, they would not believe. If this has to be amalgmated with the APIDC and it is made a cell, I am afraid, it will not attract results.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ:—అధ్యక్షా, రాష్ట్రం పారిశ్రామికవంతం కావాలని తద్వారా నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేస్తామని వారు చెప్పారు. దానిలో భేధాభిప్రాయం లేదు. మదన్ మోహన్‌గారు చెప్పినట్లుగా నూతన ప్రాజెక్టులను సాధించడానికి ముఖ్యమంత్రిగారు చొరవ ఏమి తీసుకుంటారు, వారి సలహాను ఎంతవరకు పాటిస్తారు? నేను అడగదలచుకున్నది, అనేక కష్టాలు పడి మనము విశాఖ ఉక్కు కర్మాగారాన్ని సాధించుకున్నాము, అనన్యమైన త్యాగాలు చేయడం జరిగింది తెలుగు దేశము ప్రభుత్వం చేయగలిగింది ఒకటే. దాని సత్వర నిర్మాణానికి తోడ్పడే పద్ధతిలో కేంద్రనిధుల కేటాయింపులు లేకుండా కోతలు పెడుతున్నారు. మన రాష్ట్రంలో నిరుద్యోగం బాగా పెరిగిపోయింది. వాస్తవంగా దానిని నిర్మూలించాలనే సదుద్దేశం వుంటే మన నిధులు లేకపోయినా అక్కడి నుండి తీసుకరావడానికి ప్రయత్నం చేయాలి. అనేక సందర్భాలలో చెప్పడం జరిగింది. వారు కనీసం సెంటరును తన పరంగా ఎప్రోచ్ కాకపోయినా యిక్కడ వున్నటువంటి వారితో అఖిలపక్ష కమిటీని ఒక దానిని వేసి తెలుగు దేశము పార్టీ అధికారములో వుంది గనుక అది రాయబారానికి నాయకత్వం వహించి యినీషియేటివ్ చేయగలిగినటువంటి ఒక ప్రకటన కూడ యిందులో లేదు. ఏమైనా రాష్ట్రంలో అనేక మంది నిరుద్యోగులు ఉన్నారు. వేల మందికి ప్రొవైడ్ చేయడానికి అవకాశం కలిగినటువంటి ప్రాజెక్టు. ఆ నిధుల కొరత గురించి మీరు తీసుకున్నటువంటి చర్య ఏమిటో చెప్పలేదు. ఆ విషయంలో ప్రభుత్వం ఏమి ఆలోచిస్తుంది ? సత్వర నిర్మాణానికి సెంటరు కోత పెట్టేదానిని సాధించడానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి అని అడుగుతున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు:—విశాఖ ఉక్కు కర్మాగారానికి యీ సంవత్సరము కేటాయించిన మొత్తం ఏమంత సంతృప్తికరంగా లేదు. ఈ విధంగా అయితే ఆలస్యం జరుగుతుంది. ఆ వ్యవస్థ నిర్మాణానికి అని ప్రభుత్వపరంగా ఆందోళన తెలియజేశాము. చాలా చిన్న మొత్తం 186కోట్లు కేటాయించారు. అది సరియైన మొత్తం కాదు, అక్కడ ఉన్నటువంటి ఖర్చులకే సరిపోతుంది, అభివృద్ధి

యీ విధంగా అయితే నిర్మాణం పూర్తి కాదు, ప్రతివారు యిక్కడ ఆందోళన చెందుతున్నారని నేను వ్యక్తం చేసినప్పుడు యింకొక 15 కోట్లు అదనంగా యీ సంవత్సరము మంజూరు చేశారు. అనుకున్న [illegible] లో దానిని పూర్తి చేస్తామని వారి వుత్తరములో నాకు వ్రాశారని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ పి. రామచంద్రా రెడ్డి :— ఇండస్ట్రీస్‌తో పాటు ఎర్ పొల్యూషన్, వాటరు పొల్యూషన్ ప్రివెన్షన్ కొరకు స్కీములు వుండాలి, లేకపోతే చిక్కులు వస్తాయి. దాని గురించి ఈ డిమాండ్‌లో లేదు, పబ్లిక్ హెల్త్‌లో గాని యింకేదైనా డిమాండులోగాని వస్తుందా? లేనిచో పొల్యూషన్ విషయంలో ఏమి ఏర్పాటు చేస్తున్నారు?

శ్రీ ఎన్.టి. రామారావు :— ఈనాడు తీవ్రముగా వున్నటువంటి సమస్య గాలి జలకాలుష్యం. ముఖ్యంగా సిమెంటు, కాగితపు పరిశ్రమలలో చూస్తే, కాగితము పరిశ్రమల ద్వారా జల కాలుష్యం, సిమెంటు పరిశ్రమల ద్వారా వాయు కాలుష్యం జరుగుతున్నది. వాటిని ఏ విధంగా నివారించాలనే విధానాలు, చట్టబద్ధమైనటువంటి సూచనలు వున్నవి. పరిశ్రమదారులు మేము కూడ తగిన సామాగ్రిని పరికరాలను కాలుష్య నివారణ కొరకు పెడుతున్నామని చెబుతున్నారు, కాని సక్రమంగా అమలు జరగడంలేదని నేను అనుకుంటున్నాను. ఏ సిమెంటు ఫ్యాక్టరీకి వెళ్లిచూసినా చట్టుప్రక్కల వున్న చెట్లు అన్ని తెల్లగా పొడితో కప్పబడి వుంటవి. యథార్థానికి అక్కడి ప్రజలు ఊపిరి పీల్చుకుంటే గుండెలోకి వెళ్లి లంగ్ క్యాన్సర్‌కు గాని మరో విధంగా గాని పరిణమించడానికి అవకాశం ఉంది. కాబట్టి వాటి నివారణకు ఏ విధమైనటువంటి గట్టి చర్యలు తీసుకోవాలనే విషయము ప్రభుత్వం పరిశీలిస్తుందని రామచంద్రా రెడ్డిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ యం. రామకృష్ణారావు :— కార్మిక సంక్షేమం గురించి అడిగితే రెండు రూపాయలకు కే.జి. బియ్యం అని చెప్పారు. పారిశ్రామిక కార్మికులకు అది ఎంతవరకు వుపయోగపడుతుంది. 500 రూపాయలకంటే తక్కువ ఆదాయం వున్నవారికి అది వర్తింపస్తుందని చెప్పారు. కార్మిక సంక్షేమం దృష్ట్యా నేను అడిగింది, ఎస్మా, నాసా చట్టాల గురించి మన రాష్ట్రంలో ప్రభుత్వపాలసీ ఏమిటి అనేది, దాని గురించి చెప్పలేదు.

మిస్టరు స్పీకరు :— దాని గురించి లేబరు మినిస్టరు గారు చెబుతారు.

శ్రీ వి. వెంకటేశ్వర రావు :— అధ్యక్షా, ఇప్పుడే ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతూ పేపరు ఫ్యాక్టరీస్ గురించి లోగడ ప్రభుత్వముతో వారు ఒప్పందం చేసుకున్నారు, అందుకని వ్యాల్యూబుల్ వుడ్‌ను కూడ యిప్పుడు సప్లయి చేసే పరిస్థితి ఏర్పడింది, యిది దురదృష్టకరం అన్నారు. నేను మనవి చేసేది, లోగడ ప్రభుత్వముతో ఒప్పందం ఏమున్నా, మీరు వుడ్ సప్లయి మానుకుంటే దానివల్ల ఏదైనా లీగల్ కాంప్లికేషన్సు వస్తాయేమో గాని in view of the prevailing prices, since the wood has become now the gold, you have

got every right to revise the rate and offer the same to the factory owners. దాని గురించి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా? నెంబర్ 1, నెంబర్ 2. This is with regard to the fixation of remunerative prices for sugar-cane for sugar-cane growers. It has been the practice in the past, by the previous Government to announce the supporting price at the State level, which is not being done this time here. I wanted to know, whether this Government reconsiders, in veiw of the assurance of the Telugu Desam Party given to the farmers that they would be given remunerative prices for all these products. Whether the Government prepare to revise their decision and offer supporting price to these sugar-cane growers ?

శ్రీ ఎన్.టి. రామారావు:-- ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత బ్యాంబూస్‌కు గాని కర్రలకు గాని పెంచడం జరిగింది. బ్యాంబూస్‌కు, వాసాలకు టన్నుకు 140 రూపాయలు మిగతా కర్రకు 60 రూపాయలు పెంచడం జరిగింది. ..వారు కోర్టుకు వెళ్ళారు కోర్టువారు ఒక పరిష్కృతమైనటువంటి ధరను నిర్ణయించారు. ఏదైనప్పటికీ యీనాడున్నటువంటి ప్రస్తుత మార్కెటు రేటుకు దానికి ఏమీ సంబంధం లేదు. దాని విషయములో గౌరవసభ్యులు చేసిన సూచనను పరిశీలన చేస్తామని మనవి చేస్తున్నాను షుగర్ కేన్ స్టేట్ ప్రైస్‌ను ఫిక్స్ చేసింది 230 రూపాయలు టన్నుకుగాను. 'సూచనమాత్రంగా ఆ ధర నిర్ణయించిందని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశామని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. లక్ష్మీనారాయణరావు: సిక్ యూనిట్సు గురించి ఏదైనా రివాల్వింగ్ ఫండు గాని స్పెషలు ఫండు గాని ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి వుందా?

శ్రీ ఎన్.టి. రామారావు:-- ఇంతవరకు ఫండు అనేది ప్రత్యేకంగా ఏర్పాటు చేయలేదు కాని ఆర్థికపరంగా సహాయం చేసే విషయం వుంది, ఎంతవరకు తిరిగి పునరుద్ధరించడానికి వీలు అవుతుందో ఆ విధంగా పునరుద్ధరించడానికి వీలు అయిన వాటిని పునరుద్ధరించడం, ఏవైనా విచారణలో వున్న వాటిని ఏవిధంగానైనా ఒక మంచి నిర్దుష్ట విధానములోకి తీసుకరావాలని ఆలోచించడం, యిక ఏది చేసినప్పటికి కూడ ముందుకు రానటువంటి వాటిని అయోమయస్థితిలో వదిలిపెట్టడం తప్ప ప్రభుత్వానికి వేరే గత్యంతరం లేదు. ఆ విషయములో ఏ విధంగా నిర్ణయం తీసుకోవాలో కట్టుదిట్టంగా ప్రభుత్వం ఆలోచిస్తుందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ యం. రామచంద్రరావు:-- అధ్యక్షా, కార్మిక మరియు ఉపాధి కల్పన డిమాండ్ల గురించి యీ రోజు గౌరవసభ్యులు చాలా మంది మాట్లాడారు. అయితే ముఖ్యంగా వారు చాలావరకు యిండస్ట్రీస్ గురించి మాట్లాడారు. కొద్ది మంది కార్మిక ఉపాధి గురించి కొన్ని సూచనలు చేశారు. అవి ప్రభుత్వానికి కార్మికులకు వుపయోగపడేవి అని నేను అనుకుంటున్నాను. ఈ రోజు

మాట్లాడినటువంటి గౌరవసభ్యులు ఎటువంటి ఆందోళన వెలిబుచ్చ లేదంటే మన రాష్ట్రములో యిండస్ట్రియల్ పీస్ చాలా బాగుందని నా నమ్మకం. సభ్యులు ఆందోళన చెందనందుకు మరియు మంచి సూచనలు యిచ్చినందుకు వారందరికి నా కృతజ్ఞతలు. ముఖ్యంగా గౌరవసభ్యులు రామచంద్రరెడ్డి గారు మాట్లాడుతూ పటంచెరువు ఏరియాలో యిండ్ల విషయం అడిగారు. ఆ ఏరియా యిప్పుడిప్పుడే యిండస్ట్రియల్‌గా అభివృద్ధి చెందుతున్నది. అక్కడ యిండస్ట్రియల్ హౌసింగు కాని అవసరమనే విషయం వుంది, దానికి ప్రభుత్వం తగు చర్య తీసుకొని వాటిని పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తుందని చెబుతూ కార్మికులకు యజమానులకు మధ్యన ఒక కమిటీలాంటిది ఏర్పాటు చేయాలని చేసిన వారి సూచన చాలా బాగుంది. ఇంతవరకు అటువంటి కమిటీలు ఏమి లేవు. వారి సూచన ప్రకారము అమలు చేయడానికి ప్రయత్నం చేస్తుంది యీ ప్రభుత్వం. లేబర్ యిండస్ట్రియల్ కమిటి – యింతకుముందు మహాదేవ్‌సింగ్ కమిటి వుండేది – ప్రభుత్వం వారిని బలవంతంగా తొలగించిందని చెప్పారు, కాని మహాదేవ్‌సింగ్ గారే ఎన్నికల తరువాత కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత వాలంటరిగా వదులుకోవడం జరిగింది. వారిని ఎవరు తీసివేయడం జరుగ లేదని చెబుతున్నాను. గౌరవ సభ్యురాలు ప్రసూన గారు మాట్లాడుతూ వారి ఏరియాలో చాలా యిండస్ట్రీస్ వున్నవి, వాటికి తగిన విధంగా యిండస్ట్రియల్ కాలనీలు, గృహాలు ఎక్కువ కావాలని చెప్పారు. కాని ముఖ్యంగా వారు వున్నటువంటి ఏరియాలోనే రాష్ట్రములోని గృహసముదాయాలన్నింటిలోకి పెద్దది, ఎక్కువ గృహాలు గల యిండస్ట్రియల్ కాలని వుందని తెలుపుతున్నాను. కిషన్ రావు గారు మాట్లాడుతూ కంకర రాళ్లు కొట్టే కాంట్రాక్టు లేబరు గురించి చాలా ఆందోళన వ్యక్తం చేశారు. ఇంతకుపూర్వము మన రాష్ట్రములోని కాంట్రాక్టర్ల వద్ద వున్నటువంటి లేబరుకు కనీస వేతనాలు లేవని, వారి గురించి ఎన్నో విధాల కిషన్ రావు గారు శ్రద్ధ, తీసుకొని బాండెడ్ లేబరును వదిలించడం జరిగింది. తరువాత ఒక కమిటిని ఏర్పాటు చేసి వారికి మళ్లీ రేట్లు పెంచడం జరిగిందని సభ్యులకు తెలుపుతున్నాను. గోక రామస్వామి గారు మాట్లాడుతూ ఎంప్లాయిమెంటును ఎత్తి వేయాలని సూచించారు. బహుశః : వారికి తెలిసినవిషయమే. క్యాండిడేట్సును స్పాన్సర్ చేయడానికే ఎంప్లాయిమెంటు ఆఫీసులు ఏర్పాటు చేయబడినవి. సెన్సస్‌లో పని చేసినటువంటివారికి ప్రియారిటి ఇవ్వాలని అన్నారు. 7-20 p. m.
ప్రియారిటి ఇవ్వాలని ప్రభుత్వం ఒక జి. ఓను పాస్ చేయడం జరిగింది. శ్రీ రామకృష్ణారావుగారు మాట్లాడుతూ ఎస్మా, నాసా చట్టాన్ని ఎత్తి వేయాలని అన్నారు. దానివల్ల కార్మికులెవ్వరికి అన్యాయం, నష్టం జరగడం లేదని మనవిచేస్తున్నాను. కొల్లేరు పేపరు బోర్డులో స్ట్రయికు జరుగుతున్నదని చెప్పారు. దానిని అసిస్టెంటు కమిషనరుగారు ఎగ్జామిన్‌చేసి లేబరు కోర్టుకు పంపించడం జరిగింది. ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజీలలో లంచాలు తీసుకొంటున్నారని చెప్పారు. స్పెసిఫిక్ ఇన్‌స్టాన్సెస్ ఏమైనా ఉంటే వాటిని మా దృష్టికి తీసుకొని వస్తే తప్పకుండా చర్య తీసుకోనడం జరుగుతుంది. మేము

కొన్ని ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలు తనిఖీ చేసి అవకతవకలు ఏమైనా ఉంటే తొలగించడం జరిగింది. వేరే ప్రయారిటీ లిస్టు మెయిన్‌టెయిన్ చేయడానికి ఏర్పాటులు చేయడం జరిగింది. ఇక అటువంటి అవకతవకలు జరుగవు. శ్రీ మల్లేష్ గారు మాట్లాడుతూ స్ట్రయికులలో శతదినోత్సవాలు జరుపుతున్నారని అన్నారు, అది వాస్తవమే. చిట్టివలస జూట్ మిల్లులో స్ట్రయికు జరిగినప్పుడు ప్రభుత్వం వారిని పిలిపించి మాట్లాడడం జరిగింది. అక్కడ 100 రోజులు స్ట్రయికు అయిన తరువాత ఆ ఫ్యాక్టరీని ఓపెన్ చేయడం జరిగింది. ఇకముందు శతదినోత్సవాలు జరుగకుండా తొందరగా తెరిపించడానికి ప్రయత్నం చేస్తామని సభ్యులకు మనవిచేస్తున్నాను. శ్రీ కె. వి. నారాయణ రావు గారు మాట్లాడుతూ కార్మికులకు బోర్డులు — సేవకు బోర్డు అని అదేవిధంగా ఇతర బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇప్పుడు అటువంటిది ప్రభుత్వం దృష్టిలో లేదు. వారు ఇప్పుడున్న ఈ చట్టాలను మార్చాలని సూచించారు. సెంట్రల్ గవర్నమెంటుకు, మనకు ఉన్నటువంటి ఇబ్బందులవల్ల వాటిని తొందరగా చేయడం సాధ్యం కాదు. చట్టాలు మార్పుటకు 8 2లో ఒక పరిశీలన జరపడం జరిగింది. కార్మిక సంక్షేమ కేంద్రాలు, లేబరు వెల్ఫేరు సెంటర్సు పని చేయడం లేదని చెప్పారు. వారి సంక్షేమ కార్యక్రమాలు జరుపుతున్నారు. అటువంటివి ఏమైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తే తక్షణం చర్య తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. శ్రీ వెంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ లేబరు ఆఫీసర్సు అసిస్టెంటు కమిషనర్స్ ఆఫ్ లేబరు, డెప్యూటీ కమిషనర్సు ఆఫ్ లేబరు తక్కువ మంది ఉన్నారని, ఆ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. వాటిని భర్తీ చేయక పోతే ఇండస్ట్రియల్ డిస్ప్యూట్సుకు ఇబ్బందులు ఉన్నాయని కూడా చెప్పారు. అసిస్టెంటు కమీషనర్స్ ఆఫ్ లేబరు డెప్యూటీ కమిషనర్సు ఆఫ్ లేబరు లేకపోయినా ఇతర అధికారులను టెంపరరీగా ప్రమోట్ చేసి ఆ పెండింగు విషయాలు చూడడానికి ఆర్డర్సు ఇవ్వడం జరిగింది అందుచేత అటువంటి ఆటంకాలు జరుగవని మనవి చేస్తున్నాను ఎన్నికల గురించి కూడా వారు చెప్పారు. ఒక సంవత్సరం ఎన్నికలైన తరువాత అధికారంలోకి వచ్చిన యూనియన్ నాయకులు మరల 7, 8 సంవత్సరాల వరకు ఎలక్షన్సు జరుగకుండా ఉంటున్నారని చెప్పారు. అది వాస్తవం. ప్రభుత్వం ఈ విషయం గమనించిన తరువాత ఏ కంపెనీలో అయినా రెండు సంవత్సరాల లోపల ఎన్నికలు జరపాలని ఒక చట్టం తీసుకొని రావాలనే ఆలోచన ఉందని మనవిచేస్తున్నాను. ఈ ప్రతిపాదించిన డిమాండును బలపరచాలని సభ్యులందరిని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. మల్లేష్:—కనీస వేతనాల గురించి నేను చెప్పాను. దానిని గురించి మంత్రిగారు సమాధానం చెప్పలేదు. కార్మిక సంఘాలు లేని గీత, నేత మొదలైన కార్మికులకు సరైన వేతనాలు లేకపోవడంవల్ల చాలా ఆందోళన చెందుతున్నారు. దానివిషయంలో మంత్రిగారు ఏమి చెబుతారు?

శ్రీ ఎమ్. రామచంద్రరావు:—కనీస వేతనాల చట్టం అమలులోకి వచ్చింది. వాటిని రివైజు చేయడం జరిగింది. జి. ఓలు కూడా ఇవ్వడం జరిగింది.

శ్రీ పి. రామచంద్రారెడ్డి: ఇండస్ట్రియల్ రిలేషన్సుకు సంబంధించి సెంట్రల్ గవర్నమెంటు ఒక కమిషను వేసింది. శ్రీ మహాదేవ్ సింగ్ గారు దానికి అధ్యక్షులుగా ఉన్నారు కేంద్రంలో ప్రభుత్వం మారిన వెంటనే ఆయన రాజీనామా చేసారు. మీరు అటువంటి కమిషను వేస్తున్నారా? అటువంటి సంస్థ అవసరం. అవసరమైతే ఆ మహాదేవ్ సింగుగారిని కాని ఇంకొకరిని కాని తీసుకొని అటువంటి కమిషను వేయాలని మీకు ఏమైనా ఉద్దేశం ఉందా?

శ్రీ ఎమ్. రామచంద్రరావు:—గౌరవసభ్యులు సూచించింది ఆలోచిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. రామకృష్ణారావు:— నేను ఎస్మా చట్టం గురించి చెప్పాను. దానివల్ల కార్మికులకు ఎటువంటి నష్టంలేదని మంత్రిగారు అన్నారు. కార్మికులకు సమ్మె హక్కు లేకుండా చేయడం కోసం అది ఉద్దేశించబడింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి దుర్మార్గాలకు వ్యతిరేకంగా నిలబడతామని చెప్పిన తెలుగుదేశం ప్రభుత్వం దానివల్ల నష్టం లేదని చెప్పడం మంచిది కాదు. కార్మికులకు కష్టం చేయము అనే ఉద్దేశం ఉంటే దానిని అమలు చేయమని చెప్పడంవల్ల నష్టం లేదు కదా.

శ్రీ ఎమ్. రామచంద్రరావు:—సభ్యులు సూచించిన ఎస్మా చట్టం గురించి కూడా ఆలోచిస్తాము.

శ్రీ ఎమ్. కిషన్ రావు:—నేను శాటిలైట్ కాలనీల గురించి చెప్పాను. ఈనాడు పెద్దపెద్ద పట్టణాలలో రద్దీ ఎక్కువగా ఉంది. దానిగురించి మంత్రిగారు ఏమీ చెప్పలేదు.

శ్రీ ఎమ్. రామచంద్రరావు:—సర్రౌండింగు సిటీ హుడా హడ్కో స్కీమ్సు ఎన్నో అమలు చేస్తున్నది. అది సభ్యులందరికీ తెలిసిన విషయమే.

శ్రీమతి కె ప్రసూన:—ఈ వేతనాల చట్టం అర్గనైజు సెక్టారుకు సంబంధించి మాత్రమే అమలు జరుగుతున్నది. అగ్రికల్చర్ సెక్టారు అన్ ఆర్గనైజు సెక్టారుగా ఉంది. ఈ అన్ ఆర్గనైజు సెక్టారును అర్గనైజు సెక్టారుగా మార్చడానికి ఏమైన పథకాలు ప్రవేశపెడుతున్నారా? కార్మిక వివాదాల చట్టం 1946లో వచ్చింది. ఇప్పుడు దానికి కొన్ని మార్పులు చేయవలసిన అవసరం ఉంది. అటువంటి మార్పులు చేర్పులు ఏమైనా ప్రవేశ పెట్టబోతున్నారా?

శ్రీ ఎమ్. రామచంద్రరావు:—కార్మిక వివాద చట్టం గురించి ఇంతకు ముందే చెప్పాను. ఇప్పుడు అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. దానిని మార్పులు, చేర్పులు చేయడానికి కొంత ఆలోచనలో ఉంది. ముఖ్యంగా కనీస

వేతనాలు వ్యవసాయదారులు చెల్లించడం లేదని గౌరవసభ్యులు చెబుతున్నారు. వ్యవసాయదారులకు కూడా వర్తించేట్లు రేట్లు ఫిక్సు చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ:—ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజీలలో జరుగుతున్నటువంటి కరప్షను ఎక్కువగా ఉందని సభ్యులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. పూర్వం దీనికి డిస్ట్రిక్టు లెవెల్‌లో అడ్వయిజరీ కమిటీలు ఉండేవి. కలెక్టర్సు వాటిని ఫంక్షను చేయించడం లేదు. వాటిని యాక్టిఫై చేయించడానికి ఏమి చర్య తీసుకొంటున్నారు?

శ్రీ ఎమ్. రామచంద్రరావు:—ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజీలలో డిస్ట్రిక్టు కమిటీలు ఉండేవి. వాటిని ఇప్పుడు మళ్ళీ రివైజు చేయడానికి ఆలోచన చేస్తున్నాము. తొందరలో కమిటీలు ఏర్పాటు అవుతాయని మనవిచేస్తున్నాను.

7-30 p.m. శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:—అధ్యక్షా, ఈ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలలో కరప్షను ఏ రకంగా ఉంది అంటే ఈ కాల్ లెటర్సు టైముకి పంపకుండా వాళ్ళ పేరు మీద పంపినాము అనిచెప్పి అక్కడ బోర్డు వేస్తూ అక్కడ వేరే వారికి ఈ కాల్ లెటర్సు అమ్ముకోవడం జరుగుతోంది కాబట్టి ఈ కాల్ లెటర్సు ఎవరెవరికి పంపుతున్నారో వారి లిస్టు ఒకటి బయట పబ్లిష్ చేస్తారు. ఆ బయట పబ్లిష్ చేసేటటువంటి లిస్టు లోకల్ ఎం.ఎల్.ఏస్‌కి పంపినట్లయితే వాళ్ళు అక్కడ వాళ్ళ డిస్ట్రిక్టులో ఉండేటటువంటి 10, 12మంది కాన్‌స్టిట్యుయన్సీలో ఉన్నటువంటి వారికి పంపించి పిలిపించడానికి వీలుంటుంది కాబట్టి ఆ రకంగా మీరు ఏమైన ఆలోచన చేస్తారా? అంటే బయట లిస్టు ఏదైతే పబ్లిష్ చేస్తారో అదే లిస్టు ఇతర ఎం.ఎల్.ఏ లకు కన్‌సర్న్డు ఎం.ఎల్.ఏ లకు పంపడానికి ఆలోచన చేస్తారా?

శ్రీ ఎం. రామచంద్రరావు:— అధ్యక్షా, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలో స్పాన్సర్ చేసినట్టి లిస్టును కూడా బోర్డు పైన పెట్టబడుతుంది. అయినా వాటి అన్నిటికి ప్రతి కాన్‌స్టిట్యూయన్సీలో ఎం.ఎల్. ఏలకు పంపాలి అంటే అది సాధ్యం కాదు. ఎందుకంటే ఇప్పుడు ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలలో డిస్ట్రిక్టు కమిటీస్ ఏర్పాడతాయి కనుక వారికి అధికారాలు ఉంటాయి చూడడానికి, అది సాధ్యం కాదని గౌరవ సభ్యులకు తెలియ జేస్తున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి:— అధ్యక్షా, జిల్లా స్థాయి సంఘంలో 1967 నుంచి నేను మెంబరునే. ఒక్కనాడు కూడా ఒక్క మీటింగుకి కూడా పిలవలేదు. 15 ఏళ్ళ ఎం.ఎల్.ఏ. జీవితంలో ఇప్పటికి కమిటీ వేయడం కలెక్టరుగారికి టైము లేక పోవడం పిలవక పోవడం. కాబట్టి కలెక్టరుగారిని రప్పించి మీరు కమిటి వేయండి. కలెక్టరు గారికి సైజాము నవాబుకి ఎంతమంది పెళ్ళాలో అట్లా అన్నిటికి అయిన చైర్మన్ కాబట్ట ఏ కమిటీకి కూడా ఆయన కాన్‌సెంట్రేట్ చేయలేకపోతాడు కాబట్టి దయ చేసి మీరు వేసేప్పుడు జాయింటు కలెక్టరుని వేసి కనీసం 2, 3 నెలలకి ఒక సారి మీటింగుకి, పిలిచేటట్లు ఏర్పాటుచేయండి. రెండవది

కాల్ లెటర్సు లేటుగా పంపే బదులు మీరు రిజిస్టర్డు పోస్టులో పంపండి లేదా మీ ప్రభుత్వం దివాళా తీసి డబ్బు లేదు అనుకుంటే వేరే జేంగు లెటరు సర్టిఫికెట్ ఆఫ్ పోస్టింగుతో పంపండి. అప్పుడు తప్పకుండా వారికి అందుతుంది. దానిని ఆలోచించండి.

(శ్రీ) ఎం. రామచంద్రరావు :— అధ్యక్షా, గౌరవ సభ్యులు కమిటీ పిలువలేదు అంటున్నారు. ఇంతకు ముందు కమిటీ సెలక్షన్ చేసిందో లేదో గాని ఇప్పుడు క్రొత్త కమిటి ఇంకా ఫారమ్ కాలేదు కాబోతుంది అని చెప్పాను; అప్పుడు తప్పకుండా వారి సజెషన్సు చేస్తామని చెబుతున్నాను.

Mr. Speaker: the question is:—

To reduce the allotment of Rs.40,15,31,000 for Industries by Rs. 100/-

విశాఖ ఉక్కు కర్మాగార నిర్మాణమును సత్వరం అమలు జరుపుటకై కేంద్రం జాపుతున్న అలక్ష్యానికి, మరియు నిరుత్సాహాన్ని, సాధించడానికై ప్రభుత్వం జరుపుతున్న నిర్లక్ష్య విధానానికి నిరసనగా

To reduce the allotment of Rs. 40,15,31,000 for Industries by Rs. 100/-

For failure of Government in establishing the Industries in each District to create employment potentialities to the people.

To reduce the allotment of Rs. 40,15,31,000 for Industries by Rs. 100/—

సముద్ర తీరంలో 20 టు 25 కిలోమీటర్ల పరిధి వరకు వెనుకబడిన ప్రాంతంగా కేంద్ర ప్రభుత్వంచేత గుర్తింపచేసి, ఆ తీరప్రాంత మత్స్య పారిశ్రామికులకు, ఇతర బలహీన వర్గాల అర్థికాభ్యుదయంకొరకు పరిశ్రమలు నెలకొల్పే కృషి చేపట్టనందుకుగాను

To reduce the allotment of Rs. 40, 15, 31, 000 for Industries by Rs. 100/—

రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్యను పరిష్కరించుటకు భారీ ఎత్తున మధ్య, కుటీర పరిశ్రమలను స్థాపించుటకు యత్నించనందుకుగాను

To reduce the allotment of Rs. 7,30,26,000/- for Mines and Minerals by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా మామిడిపల్లి గ్రామంలో గొర్రెలు పెంపక కేంద్రమునకు కేటాయించిన భూమినుండి కావలి శాసనసభ్యునికి అధికారుల అభిప్రాయాలకు విరుద్ధంగా 10 ఎకరాలలో క్వారి కొట్టు కొనుటకు లీజ్ యిచ్చినందుకుగాను

To reduce the allotment of Rs. 12,06,44,000/- for Labour and Employment by Rs. 100/-

సమగ్ర వ్యవసాయకార్మిక చట్టాన్ని రూపొందించి, వ్యవసాయకార్మికుల సంక్షేమానికై శ్రద్ధతీసుకోని ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా

To reduce the allotment of Rs. 12,06,44,000/- for Labour and Employment by Rs. 100/-

గ్రామ ప్రాంతాలలో వ్యవసాయ కార్మికులకు పని చూపటంలేదు. ఉచితముగా భోజనం పెట్టడంలాంటి సహాయక కార్యక్రమాలను చేపట్టనందున నిరసనగా

To reduce the allotment of Rs. 12,06,44,000/- for Labour and Employment by Rs. 100/-

For failure of the Government in providing Employment to educated youths in the State.

To reduce the allotment of Rs. 12,06,44,000/- for Labour and Employment by Rs. 100/-

ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజీలలో సీనియారిటీ, అనుభవం ప్రాతిపదికగా లిస్టులు తయారుచేయించుటలో శ్రద్ధవహించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 12,06,44,000 for Labour and Employment by Rs. 100/-

నిరుద్యోగ సమస్యను పరిష్కరించుటకు, ఎంప్లాయిమెంటులలో నమోదు అయిన నిరుద్యోగుల సంఖ్యను తగ్గించేందుకు వివిధ ప్రవేటు పరిశ్రమలలో పని చేస్తున్న సాంకేతిక సిబ్బందికి ప్రభుత్వంనిర్ణయించిన వేతనాలు ఇచ్చునట్లుచేయుటలో శ్రద్ధ వహించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 12,06,44,000 for Labour and Employment by Rs. 100/-

కరీంనగర్ జిల్లా మంథెన నియోజక వర్గంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించుటకు గ్రామీణ ఉపాధి పథకాలను చేపట్టనందుకుగాను

To reduce the allotment of Rs. 12,06,44,000 for Labour and Employment by Rs. 100/-

రంగారెడ్డి జిల్లాలోని ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజ్‌లో దొంగ ఎంప్లాయిమెంట్ కార్డ్స్ ఇచ్చినందుకు కాల్ లెటర్స్ ఇరెగ్యులర్‌గా పంపిస్తున్నందుకు

The cut motions were negatived.

Mr. Speaker:— The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 40,15,31,000 under Demand No. XLI - Industries."

"That the Government be granted a sum not exceeding Rs. 11,62,22,000 under Demand No. XLII-Village and small Industries.

"That the Government be granted a sum not exceeding Rs. 7,30,26,000 under Demand No. XLIII - Mines and Minerals.

"That the Government be granted a sum not exceeding Rs. 12,06,44,000 under Demand No XXV-Labour and Employment."

(Pause)

The Motion was adopted and the Demands were granted.

Mr. Speaker:— The House is adjourned to meet again at 8.30 a.m. to-morrow.

(The House adjourned at 7.36 p. m till 8.30 a. m. on Friday, the 2nd September, 1983.)